


సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16 వెల: ₹ 5.50

సంపుటి: 16 సంచిక: 330

మంగళవారం 20-2-2024

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



ట్యూషనమ్మ

మురికివాడ పిల్లలకు ట్యూషన్ చెబుతున్న విజయవాడ మహిళ - 13లో



సరికొత్త శిఖరానికి నిఫ్టీ

వరుసగా అయిదో రోజూ లాభాలు.. జీవితకాల గరిష్టం నమోదు - 15లో



అదే ప్రతిష్టంభన

కనీస మద్దతు ధరకు చట్టబద్ధత తదితర డిమాండ్లపై కేంద్రానికి, రైతులకు మధ్య ప్రతిష్టంభన కొనసాగుతోంది.

వివరాలు 6లో ▸



ఈడీని పట్టించుకోని కేజ్రీవాల్

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణకు ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ఆరోసారీ గైర్హాజరయ్యారు.

వివరాలు 6లో ▸



రైతులకు అండగా ప్రభుత్వం

వ్యవసాయ రంగాన్ని నూతన మార్గంలోకి తీసుకెళ్లడానికి తమ ప్రభుత్వం రైతన్నలకు తోడ్పాటునందిస్తోందని ప్రధాని మోదీ అన్నారు.

వివరాలు 6లో ▸



ఎన్నికల్లో ఒంటరి పోరే

ప్రజల కోసం వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీఎస్పీ ఒంటరిగానే బరిలో నిలుస్తుందని ఆ పార్టీ అధినేత్రి మాయావతి స్పష్టం చేశారు.

వివరాలు 6లో ▸

ఫ్యాక్ట్‌చెక్

ప్రభుత్వ బడులపైనే బండలా!

- నాడు–నేడు పనులు నిలిచి పోయాయంటూ రామోజీ మరో తప్పుడు కథనం
- రెండో విడతలో పనులు జరుగుతున్న స్కూళ్ల ఫొటోలతో పైశాచిక ఆనందం
- మొదటి విడతలో మారిన 15,715 స్కూళ్లు కనిపించలేదా?

12లో

సహించలేకే సిద్ధం సభలపై దుష్ప్రచారం



సీఎం జగన్‌కు ఉన్న ప్రజాదరణకు సిద్ధం సభలు అద్దం పడుతున్నాయని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతుల సునీత చెప్పారు. అంబేడ్కర్ స్ఫూర్తితో, వైఎస్సార్ ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి పథంలో సీఎం సుపరిపాలన అందిస్తున్నారన్నారు.

2లో





సందేహం లేదు సునామీయే

సార్వత్రిక ఎన్నికలకు ముందే కనిపిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభంజనం

- చరిత్రాత్మక రాప్తాడు ప్రజా సభే ఇందుకు నిదర్శనం అంటున్న రాజకీయ పరిశీలకులు
- ఉమ్మడి రాష్ట్రం, తెలుగు రాష్ట్రాల చరిత్రలో ఇదే అతి పెద్ద ప్రజా సభ
- 1982లో పుచ్చలపల్లి సుందరయ్య ఆధ్వర్యంలో విజయవాడలో 5 లక్షల మందితో సభ
- 1990లో వరంగల్‌లో 100 ఎకరాల్లో నిర్వహించిన పీపుల్స్ వార్ రైతు కూలీ సభకు 7 లక్షల మంది.. 1994లో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఐదు లక్షల మందితో ఎన్టీఆర్ సభ
- ఈ మూడు సభలకు ఉమ్మడి రాష్ట్రంలోని 23 జిల్లాల నుంచి తరలివచ్చిన ప్రజలు
- 2010లో వరంగల్‌లో నాటి టీఆర్‌ఎస్ సభకు ఏడు లక్షలకుపైగా హాజరైన జనం
- అనంతపురం జిల్లా రాప్తాడులో 250 ఎకరాల సువిశాల మైదానంలో సిద్ధం సభ
- ఈ సభకు 10 నుంచి 11 లక్షల మంది కార్యకర్తలు, అభిమానుల రాక
- అదీ రాయలసీమలోని ఉమ్మడి 4 జిల్లాల పరిధిలోని 52 నియోజకవర్గాల నుంచే..
- పార్టీ శ్రేణులను ఎన్నికలకు సన్నద్ధం చేసేందుకు వైఎస్సార్‌సీపీ నిర్వహిస్తున్న సభలు సూపర్ హిట్.. భీమిలికి మించి దెందులూరు.. ఆ రెండింటినీ మించి రాప్తాడు 'సిద్ధం' సభ
- సీఎం జగన్ నాయకత్వంపై కార్యకర్తల్లో ఉన్న విశ్వాసానికి అద్దంపట్టిన సిద్ధం సభలు
- టీడీపీ, జనసేన సభలు వెలవెల
- 175 శాసనసభ, 25 లోక్‌సభ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా కదం తొక్కుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

2లో

ఉత్పత్తికి సిద్ధమైన మరో భారీ

ఫార్మా యూనిట్

- కాకినాడ వద్ద రూ.2,205 కోట్లతో పెన్సులిన్ జి తయారీ కేంద్రం
- పీఎల్ఐ స్కీం కింద లిఫియస్ పేరుతో అరబిందో యూనిట్
- ఈ యూనిట్ ద్వారా ప్రత్యక్షంగా 3,000 మందికి ఉపాధి.. ఉద్యోగ నియామకాలు చేపట్టిన లిఫియస్
- ఫ్రెషర్స్ నుంచి 10 ఏళ్ల అనుభవం ఉన్న వారికి అవకాశం



కాకినాడలో ఉత్పత్తికి సిద్ధమైన లిఫియస్ ఫార్మా యూనిట్

3లో

జగన్‌కు సవాలు విసిరే అర్హత

నీకు ఎక్కడిది?



- చంద్రబాబును నిలదీసిన వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి
- చంద్రబాబుతో చర్చకు మేం సిద్ధం.. మా వాళ్లు వస్తారు
- ఎల్లో పత్రికలను అడ్డుపెట్టుకొని గోబెల్స్ ప్రచారం చేస్తూ వాటిపై చర్చకు రమ్మంటే ఎలా?
- జగన్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారు
- చంద్రబాబు పాలన అంతా వంచనతోనే సాగింది..
- సత్తా ఉంటే 2014–19 మధ్య ఏం మంచి చేశావో చెప్పాలి
- ఆయనది చెత్త పాలన అని ఆయన దత్తపుత్రుడు పవనే చెప్పారు
- వలంటీర్ వ్యవస్థ గొప్పదని మేం గర్వంగా చెబుతున్నాం
- జన్మభూమి కమిటీలు అత్యుత్తమం అని చంద్రబాబు చెప్పగలరా?

11లో

చదువులకు మరింత ఊతమిస్తూ..







అక్టోబర్ - డిసెంబర్ 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 10,132 జంటలకు "వైఎస్సార్ కళ్యాణమస్తు", "వైఎస్సార్ షాదీ తోఫా" క్రింద రూ. 78.53 కోట్ల ఆర్థిక సాయాన్ని నేడే సీఎం క్యాంపు కార్యాలయంలో బటన్ నొక్కి వధువుల తల్లుల ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

మన విద్యార్థులు పెద్ద చదువులు చదవాలన్న తపనతో..

- వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోఫా లకు పదవ తరగతి ఉత్తీర్ణత, వధువుకు కనీస వయోపరిమితి 18 ఏళ్లుగా, వరునికి 21 ఏళ్లుగా నిర్దేశించిన జగనన్న ప్రభుత్వం.. చిన్నారులు పదో తరగతికి వచ్చేసరికి వారికి 15 ఏళ్ల వయసు వస్తుంది. మన ప్రభుత్వం 1వ తరగతి నుండి ఇంటర్ వరకు ఇప్పటికే ఏటా అందిస్తున్న రూ.15 వేల "జగనన్న అమ్మఒడి" ప్రోత్సాహకంగా మారి వారికి 17 ఏళ్ల వయస్సు వచ్చేసరికి ఇంటర్ పూర్తి చేసేలా దోహదపడుతుంది..
- కళ్యాణమస్తు, షాదీ తోఫాలలో వధువుకు 18 ఏళ్లు, వరునికి 21 ఏళ్ల వయో పరిమితి ఉండటం, మన ప్రభుత్వం జగనన్న విద్యా దీవెన ద్వారా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్, జగనన్న వసతి దీవెన ద్వారా ఏటా రూ. 20,000 వరకు ఆర్థిక సాయం ఎలాగూ అందిస్తుండటంతో పాటు కళ్యాణమస్తు, షాదీతోఫా ప్రోత్సాహకాలు కూడా ఉండటంతో వారు గ్రాడ్యుయేషన్‌లో చేరి పూర్తి చేస్తారన్న సదుద్దేశ్యంతో పాటు బాల్య వివాహాలకు కూడా అడ్డుకట్ట వేయడం జరుగుతుందన్న తపన, తాపత్రయంతో పనిచేస్తున్న జగనన్న ప్రభుత్వం..

పూర్తి వివరాలు నవశకం బెనిఫిషియరీ మేనేజ్‌మెంట్ పోర్టల్ https//gsws-nbm.ap.gov.in వెబ్ సైట్ లో పొందవచ్చు..



పేద తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించి, వారి వివాహాన్ని గౌరవ ప్రదంగా జరిపించే తమ సామాజిక బాధ్యత నిర్వర్తించేందుకు అండగా నిలుస్తూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లలకు "వైఎస్సార్ కళ్యాణమస్తు" ద్వారా, మైనార్టీ వర్గాల ఆడపిల్లలకు "వైఎస్సార్ షాదీ తోఫా" ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

వివాహం జరిగిన త్రైమాసికం	జమ చేసిన తేదీ	లబ్ధిదారులు	అందించిన మొత్తం (రూ. కోట్లలో)
అక్టోబర్ - డిసెంబర్, 2022	10-02-2023	4,536	38.18
జనవరి - మార్చి, 2023	05-05-2023	12,132	87.32
ఏప్రిల్ - జూన్, 2023	09-08-2023	18,883	141.60
జూలై - సెప్టెంబర్, 2023	23-11-2023	10,511	81.64
అక్టోబర్ - డిసెంబర్, 2023	20-02-2024	10,132	78.53
మొత్తం		56,194	427.27

తేడా గమనించండి..!

క్రమ సంఖ్య	కేటగిరీ	గత ప్రభుత్వంలో (రూ.లలో)	జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సాయం (రూ. లలో)
1	ఎస్సీ	40,000	1,00,000
2	ఎస్సీ (కులాంతర వివాహం)	75,000	1,20,000
3	ఎస్టీ	50,000	1,00,000
4	ఎస్టీ (కులాంతర వివాహం)	75,000	1,20,000
5	బీసీ	35,000	50,000
6	బీసీ(కులాంతర వివాహం)	50,000	75,000
7	మైనార్టీలు, దూదేకుల, నూర్ బాషా	50,000	1,00,000
8	విభిన్న ప్రతిభావంతులు	1,00,000	1,50,000
9	భవన, ఇతర నిర్మాణ కార్మికులు	20,000	40,000

గత పాలనలో 17,709 మంది అర్హులకు రూ. 68.68 కోట్ల లబ్ధి ఇవ్వకుండా వదిలేసిన వైనం..

మరి జగనన్న ప్రభుత్వం వివిధ కేటగిరీలలో ఆర్థిక సాయాన్ని దాదాపు రెండింతలు పెంచి అందిస్తోంది..

వైఎస్సార్ కళ్యాణమస్తు / వైఎస్సార్ షాదీ తోఫా..

ఈ పథకం ప్రారంభించినప్పటి నుండి ఏ త్రైమాసికంలో వివాహం జరిగిందో ఆ త్రైమాసికం పూర్తయిన వెంటనే చెల్లిస్తూ, ప్రస్తుతం అందిస్తున్న సాయంతో కలిపి ఇప్పటి వరకు 56,194 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ. 427.27 కోట్లు జమ చేసిన జగనన్న ప్రభుత్వం..

శ్రీ. మేరుగు నాగార్జున, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు

గమనిక : రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి "వైఎస్సార్ కళ్యాణమస్తు", "వైఎస్సార్ షాదీ తోఫా" ఆర్థిక సాయాన్ని 20 ఫిబ్రవరి, 2024 నాడు ఉదయం 10 గంటలకు సీఎం క్యాంపు కార్యాలయం నుండి బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు..

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

భీమిలి 'సిద్ధం'



దెందులూరు 'సిద్ధం'



రాప్తాడు 'సిద్ధం'



సందేహం లేదు.. సునామీయే

సార్వత్రిక ఎన్నికల ముందే కనిపిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభంజనం



సాక్షి, అమరావతి: 'సందేహమే లేదు.. రాష్ట్రంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ సునామీ సృష్టించడం తథ్యం.. అందుకు తార్కాణమే చరిత్రాత్మక రాప్తాడు సభ' అని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం వైఎస్సార్‌సీపీ నిర్వహించిన 'సిద్ధం' సభకు సుమారు పది నుంచి 11 లక్షల మంది అభిమానులు, ప్రజలు, కార్యకర్తలు హాజరయ్యారని అంచనా. అదీ రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలోని 52 శాసనసభ స్థానాల పరిధి నుంచే ఇంత భారీ స్థాయిలో ప్రజలు కదలిరావడం గమనార్హం. రాప్తాడులో 250 ఎకరాల సువిశాల మైదానంలో 'సిద్ధం' సభను వైఎస్సార్‌సీపీ నిర్వహించింది. ఇందులో 200 ఎకరాల విస్తీర్ణంలో సభను వీక్షించడానికి ఏర్పాట్లు చేసింది. నేల ఈనిందా.. ఆకాశానికి చిల్లు పడిందా అన్న రీతిలో ఇసుకేస్తే రాలనంత స్థాయిలో సభా ప్రాంగణం జనంతో కిక్కిరిసిపోయింది. ఉమ్మడి రాష్ట్రంలో 1982లో పుచ్చలపల్లి సుందరయ్య నేతృత్వంలో విజయవాడలో కృష్ణా నది ఇసుక తిన్నెలపై సీపీఎం నిర్వహించిన సభకు 5 లక్షల మంది హాజరయ్యారని అప్పట్లో అంచనా. 1990లో వరంగల్‌లో వంద ఎకరాల మైదానంలో పీపుల్స్ వార్ నిర్వహించిన రైతు కూలీ సభకు పది లక్షల మంది హాజరయ్యారని నిర్వాహకులు ప్రకటించారు. కానీ.. వాస్తవంగా ఆ సభకు ఆరు నుంచి ఏడు లక్షల మంది వచ్చారని అంచనా. ఉమ్మడి రాష్ట్రంలో 1994లో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఎన్టీఆర్ ఆధ్వర్యంలో టీడీపీ నిర్వహించిన సభకు పది లక్షల మంది ప్రజలు హాజరయ్యారని నిర్వాహకులు చెప్పుకున్నారు. కానీ.. పరేడ్ గ్రౌండ్స్‌తోపాటు పక్కనున్న జింఖానా గ్రౌండ్స్, బొనస్‌పోలో గ్రౌండ్ కలిసినా దాని విస్తీర్ణం 90 ఎకరాలే. ఈ లెక్కన ఆ సభకు వాస్తవంగా హాజరైంది ఐదు లక్షల మందేనని అంచనా. ఈ మూడు సభలకు ఉమ్మడి రాష్ట్ర పరిధిలోని 23 జిల్లాల నుంచి ప్రజలను సమీకరించడం గమనార్హం. ఇక 2010లో వరంగల్‌లో వంద ఎకరాల విస్తీర్ణంలో టీఆర్‌ఎస్ నిర్వహించిన తెలంగాణ గర్జన సభకు పది లక్షల మంది హాజరయ్యారని నిర్వాహకులు చెప్పుకున్నారు. కానీ.. ఆ సభకు వాస్తవంగా హాజరైంది ఏడు లక్షల మందికి కాస్తా అటూ ఇటూ అని అంచనా. వీటిని పరిగణనలోకి తీసుకుంటే.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో, తెలుగు రాష్ట్రాల చరిత్రలో రాప్తాడు సభే అతి పెద్ద ప్రజా సభ అని రాజకీయ పరిశీలకులు స్పష్టం చేస్తున్నారు. పెత్తందారులపై పోరుకు సిద్ధమా? అంటూ సీఎం జగన్ పిలుపునిస్తే.. 10 నుంచి 11 లక్షల మంది ఒక్కసారిగా పిడికిలి పైకెత్తి, దిక్కులు పిక్కటిల్లేలా 'మేం సిద్ధమే' అంటూ ప్రతిస్పందించారు. ఇది రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జైత్ర యాత్రతో సునామీ సృష్టించడం ఖాయమనడానికి నిదర్శనమని రాజకీయ పరిశీలకులు స్పష్టం చేస్తున్నారు.



పెత్తందార్లపై యుద్ధానికి సిద్ధమేనా.. అన్న సీఎం జగన్ పిలుపునకు ప్రతిస్పందనగా తమ మొబైల్ ఫోన్‌ల టార్చ్‌లు ఆన్‌చేసి.. 'సిద్ధం' అంటున్న జనం

రణనినాదమై మారుమోగుతున్న 'సిద్ధం'

'మేమంతా సిద్ధం' అని వైఎస్సార్‌సీపీ శ్రేణుల ప్రతిస్పందన రణ నినాదమై రాష్ట్ర వ్యాప్తంగా మారుమోగుతోంది. పార్టీ కార్యకర్తలు, అభిమానులను ఎన్నికలకు సన్నద్ధం చేయడానికి జనవరి 27న భీమిలి.. ఈనెల 3న దెందులూరు.. ఆదివారం రాప్తాడులలో 'సిద్ధం' పేరుతో వైఎస్సార్‌సీపీ నిర్వహించిన సభలు ఒకదాన్ని మించి మరొకటి గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. భీమిలి సభకు సముద్రంతో పోటీపడుతూ ఉత్తరాంధ్ర ప్రజానీకం కదలివచ్చారు. దెందులూరు సభకు భీమిలి సభ కంటే రెట్టింపు స్థాయిలో ఉత్తర కోస్తా ప్రాంత అభిమానులు పోటెత్తారు. ఇక రాప్తాడు సభ తెలుగు రాష్ట్రాల చరిత్రలో అతి పెద్ద ప్రజా సభగా నిలిచింది. మూడు సభలు ఒకదానికి మించి మరొకటి గ్రాండ్ సక్సెస్ కావడంతో వైఎస్సార్‌సీపీ నేతలు, శ్రేణుల్లో సరి కొత్త జోష్ నింపింది. మూడు ప్రాంతాల్లో నిర్వహించిన మూడు సభల్లోనూ.. పెత్తందారులపై యుద్ధానికి సిద్ధమా? మరో చారిత్రక విజయాన్ని అందుకునేందుకు సిద్ధమా? పేదింటి భవిష్యత్తును మరింత గొప్పగా మార్చే పరిపాలన అందించేందుకు.. మరోసారి మన పార్టీ వైఎస్సార్‌సీపీని గెలిపించేందుకు సిద్ధమా? అని సీఎం జగన్ ప్రశ్నిస్తే.. మేం సిద్ధమే అంటూ ఒక్కసారిగా లక్షలాదిమంది ప్రతిస్పందించారు. పార్టీ అధ్యక్షుడు, సీఎం జగన్ చేసిన దిశా నిర్దేశం మేరకు 175కు 175 శాసనసభ.. 25కు 25 లోక్‌సభ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా జైత్ర యాత్రకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు సిద్ధమయ్యాయి.

సీఎం జగన్ నాయకత్వంపై విశ్వాసానికి ప్రతీక

ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో అధికారం చేపట్టిన తొలి ఏడాదే 95 శాతం సీఎం జగన్ అమలు చేశారు. ఇప్పటికి 99.5 శాతం హామీలు అమలు చేశారు. సంక్షేమాభివృద్ధి పథకాల ద్వారా అర్హతే ప్రామాణికంగా రాష్ట్రంలో 87 శాతం కుటుంబాలకు డీబీటీ (ప్రత్యక్ష నగదు బదిలీ) రూపంలో రూ.2.55 లక్షల కోట్లు నేరుగా ఖాతాల్లో జమ చేశారు. నాన్ డీబీటీ రూపంలో రూ.1.76 లక్షల కోట్ల ప్రయోజనం చేకూర్చారు. దేశ చరిత్రలో డీబీటీ, నాన్‌డీబీటీ రూపంలో రూ.4.31 లక్షల కోట్ల ప్రయోజనాన్ని పేదలకు చేకూర్చిన దాఖలాలు లేవు. ఓ వైపు సంక్షేమాభివృద్ధి పథకాలు.. మరో వైపు విద్య, వ్యవసాయ, వైద్య, పారిశ్రామిక రంగాల్లో సంస్కరణలు.. ఇంకో వైపు సుపరిపాలనతో ప్రతి ఇంట్లో.. ప్రతి గ్రామంలో.. ప్రతి నియోజకవర్గంలో సీఎం జగన్ తెచ్చిన విప్లవాత్మక మార్పులు కళ్లకు కట్టినట్లు కన్పిస్తున్నాయి. దాంతో సీఎం జగన్‌పై ప్రజల్లో మద్దతు రోజు రోజుకూ పెరుగుతోంది. 'మేం వైఎస్సార్‌సీపీ కార్యకర్తలం, అభిమానులం' అంటూ కాలర్ ఎగరేసుకుని గర్వంగా చెప్పుకునే రీతిలో సీఎం జగన్ పరిపాలిస్తుండటం ఆయన నాయకత్వంపై శ్రేణుల్లో విశ్వాసాన్ని మరింతగా పెంచింది. ఇది 'సిద్ధం' సభల్లో మరోసారి ప్రతిబింబించిందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

టీడీపీ-జనసేన శ్రేణులు కకావికలం

టీడీపీ-జనసేనల మధ్య పొత్తుల లెక్కలు ఇప్పటికీ తేలలేదు. రెండు పార్టీల మధ్య సిగపట్లు కొనసాగుతున్నాయి. రా కదలి రా.. పేరుతో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు.. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న సభలకు జనం మొహం చాటేస్తున్నారు. ఇటు 'సిద్ధం' సభల్లో లక్షలాది మంది ప్రజలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు 'పోరుకు మేం సిద్ధమే' అంటూ చేసిన రణనినాదం మోరుమోగుతుండగా.. అటు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సభలకు జన స్పందన కన్పించకపోవడంతో టీడీపీ-జనసేన అగ్రనేతల వెన్నులో వణుకు పుట్టించింది. సిద్ధం సభలు నింపిన జోష్‌తో ప్రజా క్షేత్రంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ముందుకు దూసుకెళ్తున్నాయి. మరో వైపు పొత్తులు తేలక, చంద్రబాబు-పవన్‌ల సభలకు జన స్పందన లేక టీడీపీ-జనసేన శ్రేణులు కకావికలమయ్యాయి. ఎన్నికల షెడ్యూలు వెలువడక ముందే వైఎస్సార్‌సీపీ శ్రేణులు చారిత్రక విజయమే లక్ష్యంగా కదం తొక్కుతుంటే.. టీడీపీ-జనసేన శ్రేణులు నైతిక స్థైర్యం కోల్పోయి చెల్లాచెదురయ్యాయి. ఇది 2019 ఎన్నికల కంటే వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించి సునామీ సృష్టించడం ఖాయమనడానికి నిదర్శనమని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.



ఇవిగో నవరత్నాల వెలుగులు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో నిర్విఘ్నంగా అమలు చేస్తున్న నవరత్న పథకాల ద్వారా కోట్లాది మంది జీవితాల్లో వెలుగు నిండింది. ఈ పథకాల వల్లే తాము ఆనందంగా జీవిస్తున్నామని ఊరూరా ప్రజలు సంతోషంగా చెబుతున్నారు. వారంతా ఏ విధంగా అభివృద్ధిపథం వైపు పయనిస్తున్నారో వారి మాటల్లోనే 'సాక్షి' మీ ముందుకు తెస్తోంది.

మా పిల్లల ప్రాణాలు జగనన్నచలువే



మాది నిరుపేద కుటుంబం. మా ఆయన వసంతరావు శ్రీకాకుళం జిల్లా కొత్తూరులో వ్యవసాయ కూలీగా ఉండేవారు. ఆయనకు నేను చేదోడుగా ఉండేదాన్ని. మా ఆయన అనుకోకుండా రెండేళ్ల క్రితం కాలం చేశారు. మాకు 12 ఏళ్ల బాబు, తొమ్మిదేళ్ల పాప ఉన్నారు. ఇద్దరూ సికిల్ సెల్ ఎనీమియా వ్యాధితో బాధ పడుతున్నారు. ఈ వ్యాధి ప్రభావం వల్ల పిల్లల్లో రక్తం తగ్గిపోవడంతో అనారోగ్యంతో బాధ పడేవారు. గత ప్రభుత్వ హయాంలో మాకు ఏ విధంగానూ సాయం అందలేదు. రక్తం తగ్గినప్పుడు అప్పు చేసి రక్తం ఎక్కించి పిల్లలను అతి కష్టం మీద బతికించుకునేవాళ్లం. రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత మా పిల్లలిద్దరికీ నెలకు రూ.10 వేలు వంతున ఇద్దరికీ రూ.20 వేలు పింఛన్ మంజూరు చేశారు. ఆ మొత్తంతో పిల్లలిద్దరికీ రక్తం ఎక్కిస్తున్నా. పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం పెడుతున్నా. అవసరమైన మందులు కొనుగోలు చేస్తున్నా. నాకు వితంతు పింఛన్ వస్తోంది. పిల్లల సంరక్షణ చూసుకుంటుండటంవల్ల ఏ పనికీ వెళ్లలేకపోతున్నా. అయినా వచ్చిన పింఛన్ డబ్బులతో పిల్లలను కంటికి రెప్పల్లా కాపాడుకుంటున్నా. ఈ రోజు మా పిల్లలు బతికే ఉన్నారంటే అదంతా జగనన్న చలవే. – అందవరపు భవాని, కొత్తూరు

(అల్లు నరసింహారావు విలేకరి, కొత్తూరు)

కుటుంబానికి చేదోడుగా..

మాది మధ్య తరగతి కుటుంబం. విశాఖపట్నంలోని అల్లిపురం వెంకటేశ్వరమెట్టలో నివాసం ఉంటున్న మేమంతా కష్టపడినా గతంలో కుటుంబం గడవడం కష్టంగా ఉండేది. ఆ సమయంలో ఈ ప్రభుత్వం అండగా నిలిచింది. టైలరింగ్ ప్రారంభించాను. ఈ మేరకు చేదోడు పథకానికి దరఖాస్తు చేసుకోగానే మంజూరైంది. రెండు సంవత్సరాలుగా ఈ పథకం కింద ఏటా రూ.10 వేల వంతున ఇప్పటికి రూ.20 వేలు వచ్చింది. ఈ మొత్తంతో కుట్టుమెషీన్ కొనుక్కొని టైలరింగ్ చేస్తూ కుటుంబానికి చేదోడుగా నిలుస్తున్నా. మా ఆయన ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. మా అబ్బాయి ఒకటో తరగతి చదువుతున్నాడు. అమ్మ ఒడి ద్వారా రూ.15 వేలు వచ్చింది. ఈ ప్రభుత్వం వచ్చాక మా మామగారికి 60 ఏళ్లు దాటడంతో వైఎస్సార్ ఆసరా ఫింఛన్ వస్తోంది. ఈ ప్రభుత్వం అందించిన సాయంతో ఆర్థికంగా కాస్త నిలదొక్కుకున్నాం.



– మునశాల కనక, అల్లిపురం, విశాఖపట్నం

(మద్దాల వెంకటసూరి అప్పారావు, విలేకరి, అల్లిపురం)

దేవుడిలా ఆదుకున్నారు



మా ఆయన రెడ్డి ప్రసాద్ రైతు. చిత్తూరు జిల్లా మదనపల్లెకు చెందిన మాకు ఇద్దరు పిల్లలు. బాబు కేతన్, పాప షన్విత. కేతన్‌కు ఆరేళ్ల వయస్సులో స్కూల్లో ఉన్నపుడు గుండె నొప్పి రావడంతో స్థానికంగా ఓ ఆస్పత్రిలో చేర్పించాం. వైద్యులు ప్లేట్‌లెట్స్ తగ్గాయని వైద్య పరీక్షల ద్వారా గుర్తించి పెద్దాస్పత్రిలో చేర్చాలని చెప్పారు. దీంతో బెంగళూరులోని రెయిన్‌బో చిన్నపిల్లల ఆస్పత్రికి వెళితే బ్లడ్ క్యాన్సర్‌గా నిర్ధారించారు. చికిత్సకు రూ.8 లక్షల వరకు ఖర్చవుతుందన్నారు. బిడ్డను ఎలాగైనా దక్కించుకోవాలని ఉన్న పొలాలు, నగలు అమ్మి వైద్యానికి ఖర్చు చేశాం. రూ.8 లక్షలు అనుకున్నది కాస్తా రెండేళ్లలో రూ.70 లక్షల వరకు ఖర్చయింది. బిడ్డ వైద్యం కోసం డబ్బుల్లేక ఇబ్బంది పడుతుంటే.. తెలిసిన వారు సీఎం సహాయనిధి గురించి చెబితే దరఖాస్తు చేసుకున్నాం. బ్లడ్ క్యాన్సర్‌తో రెండేళ్లు పోరాడి ఈ నెల 2న బాబు చనిపోయాడు. సరిగ్గా వాడు చనిపోయిన 12 రోజులకు సీఎం సహాయనిధి నుంచి రూ.10 లక్షలు మంజూరైనట్లు తెలిసింది. ఇప్పుడు మాకు అదే ఆధారం. బిడ్డ పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న మాకు సీఎం సహాయ నిధి ఆదుకుంది. కేతన్‌కు అమ్మ ఒడి పథకం కింద రెండు విడతల్లో రూ.30 వేలు అందింది. రెండో బిడ్డను ఇప్పుడు కంటికి రెప్పలా కాపాడుకుంటున్నాం. జగనన్న ప్రభుత్వం మాలాంటి ఎందరికో మేలు చేస్తోంది. మళ్లీ మేము మామూలుగా మారడానికి ప్రయత్నిస్తున్నాం. ప్రజలందరికీ మంచి చేస్తున్న ప్రభుత్వం మళ్లీ అధికారంలో ఉండాలన్నది నా ఆకాంక్ష.

– రోజారమణి, మదనపల్లె

(వంశీధర్ సూరమాల, విలేకరి, మదనపల్లె)

పచ్చ ముఠా ఢమాల్ !

- 'సిద్ధం' సభలతో బాబు అండ్ కో ఉలికిపాటు
- రాప్తాడు సభలో జనాన్ని చూసి టెన్షన్
- వెంటనే చర్చకు సిద్ధమా అని సీఎం జగన్‌కు సవాలు
- సిద్ధం సభలను డైవర్ట్ చేయడమే లక్ష్యం
- తమ సభలకు జనం రాక ఆందోళన

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ నిర్వహిస్తున్న 'సిద్ధం' ఎన్నికల సన్నాహక సభలు అంచనాలకు మించి విజయవంతం అవుతుండడంతో చంద్రబాబు ఉలిక్కిపడుతున్నారు. రాయలసీమ జిల్లాలన్నింటికీ కలిపి రాప్తాడులో ఆదివారం జరిగిన సభకు జనం పోటెత్తిన తీరు చంద్రబాబుని కలవరానికి గురి చేసిందని విశ్లేషకులు చెబుతున్నారు. అందుకే ఆయన వెంటనే తనకు అలవాటైన డైవర్షన్ రాజకీయాన్ని అందుకున్నారు. రాప్తాడు జన సునామీ దృశ్యాన్ని చూసి తట్టుకోలేక దాన్ని పక్కదారి పట్టించేందుకు సవాళ్లకి తెర దీశారు. దమ్ముంటే తనతో బహిరంగ చర్చకు సిద్ధమా ? అని సవాల్ విసరడం చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమేనని స్పష్టమవుతోంది. ఏ అంశం మీదైనా, ఎక్కడైనా, ఏ రోజైనా తాను సీఎంతో చర్చకు సిద్ధమని ఆదివారం ప్రకటన విడుదల చేశారు. వాస్తవానికి సీఎం వైఎస్ జగన్‌తో చర్చించలేక అసెంబ్లీ నుంచి చంద్రబాబు పారిపోయారు. తన సతీమణిని ఎవరూ ఏమీ అనకుండానే తిట్టారనే సాకు చూపించి అసెంబ్లీ నుంచి బయటకు వచ్చి మీడియా సమావేశం పెట్టి విలపించారు. నిజంగా అంత ధైర్యం ఉన్న నేత అయితే అసెంబ్లీ నుంచి పారిపోవడం, బయటకు వచ్చి ఏడవడం వంటి పనులు చేసేవారు కాదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

'సిద్ధం' సక్సెస్.. 'రా కదలిరా' అట్టర్ ఫ్లాప్..

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న సభలు ఊహించని విధంగా భారీ జన సందోహాలతో ఔరా అనిపిస్తున్నాయి. చంద్రబాబు నిర్వహిస్తున్న 'రా కదలిరా' సభలు మాత్రం అట్టర్ ఫ్లాప్ అవుతున్నాయి. 18కిపైగా సభలు పెట్టిన చంద్రబాబు ఒక్కదానితో కూడా సంతృప్తి చెందలేకపోయారు. జనం నుంచి స్పందన లేక ఖాళీ కుర్చీలకు ఉపన్యాసం చెప్పుకుపోతున్నారు. ఆయన కుమారుడు లోకేశ్ 'శంఖారావం' సభలతో మరీ తేలిపోతున్నాయి. చినబాబు 'శంఖారావం' తమ నెత్తిన గుదిబండగా మారిందని అది జరుగుతున్న ప్రాంతంలోని నేతలు వాపోతున్నారు. తమ సభలు విఫలమవుతూ అధికార పార్టీ నిర్వహిస్తున్న సభలు విజయవంతమవుతుండడం చంద్రబాబుకు, టీడీపీ నేతలకు వణుకు పుట్టిస్తోంది. మొట్టమొదట భీమిలిలో నిర్వహించిన 'సిద్ధం' సభ కేక పుట్టించగా, దెందులూరులో జరిగిన సభ అంతకు మించి అనేలా జరిగింది. ఆదివారం రాప్తాడు సభ అయితే చూడ్డానికి కళ్లు సరిపోలేదు. దీంతో చంద్రబాబులోని అక్కసు కట్టలు తెంచుకుంది. ఆ సభలను డైవర్ట్ చేసేందుకు ఎత్తుగడగా సీఎంతో చర్చకు సవాల్ విసిరారు. దానికి ఎల్లో మీడియా వంత పాడుతోంది. అసెంబ్లీలో చర్చించకుండా పారిపోయిన వ్యక్తి ఇప్పుడు సీఎంతో బహిరంగ చర్చకు సవాల్ విసరడం విడ్డూరంగా ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

సహించలేకే సిద్ధం సభలపై దుష్ప్రచారం

- జగన్‌కు ఉన్న ప్రజాదరణకు సిద్ధం సభలే నిదర్శనం
- చంద్రబాబు సవాల్‌కు సీఎం జగన్ రావాల్సిన అవసరం లేదు
- మేమే చంద్రబాబుకు సమాధానం ఇస్తాం
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ పోతుల సునీత

సాక్షి, అమరావతి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఉన్న ప్రజాదరణకు సిద్ధం సభలు అద్దం పడుతున్నాయని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతుల సునీత చెప్పారు. అంబేడ్కర్ స్ఫూర్తితో, వైఎస్సార్ ఆశయాలకు అనుగుణంగా అన్ని వర్గాలను అభివృద్ధి పథంలో నడిపిస్తూ సీఎం జగన్ సుపరిపాలన అందిస్తున్నారని, అందుకే సిద్ధం సభలకు భారీగా జనం తరలి వస్తున్నారని తెలిపారు. ఆమె సోమవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. సీఎం జగన్‌పై ప్రజలు విశ్వాసంతో ఉన్నారని ఈ సభల ద్వారా అందరికీ అర్థమైందన్నారు. దీనిని సహించలేకే చంద్రబాబు, ఎల్లో మీడియా సిద్ధం సభలపై దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబుకు మరోసారి బుద్ధి చెప్పి, వైఎస్సార్‌సీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. చంద్రబాబుకు భయపడాల్సిన అవసరం సీఎం జగన్‌కు లేదన్నారు. చంద్రబాబు సవాల్‌కు జగన్ రావాల్సిన అవసరం లేదని, తామే సమాధానం ఇస్తామని చెప్పారు. వేదిక ఎక్కడైనా పర్వాలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్ అందిస్తున్న సుపరిపాలనను, సంక్షేమాన్ని తాము గడప గడపకు వెళ్లి వివరిస్తున్నామని చెప్పారు. ఇంత ధీమాగా చంద్రబాబు ఓట్లడగగలరా అని ప్రశ్నించారు. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ, నా పేదలు అంటూ సీఎం జగన్ మేలు చేశారని తెలిపారు. రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మలను చంద్రబాబు నిలువునా మోసం చేశారని చెప్పారు. చంద్రబాబు హయాంలోనే సారాను ఏరులై పారించారని ధ్వజమెత్తారు. ఇసుక అక్రమ రవాణా చేసి కోట్లాది రూపాయలు గడించింది చంద్రబాబు అండ్ కోనే కదా అని అన్నారు. జన్మభూమి కమిటీలు, అమరావతి పేరుతో దోచుకోవటం, దాచుకోవటమే కదా బాబు పాలనలో జరిగిందని అన్నారు. పక్క రాష్ట్రాల్లో స్థిర నివాసాల్లో తలదాచుకొని ఎప్పుడో ఒకసారి వచ్చి పాలన చేస్తాం అంటే కుదరదన్న విషయం బాబు గుర్తు ఉంచుకోవాలని చెప్పారు. అనంతపురం జిల్లాకు చెందిన టీడీపీ మహిళా నేత ఒకరు ముఖ్యమంత్రి జగన్‌ను విమర్శిస్తున్నారని, ముందు ఆమె స్థాయి ఏమిటో తెలుసుకొంటే బాగుంటుందని చెప్పారు.

23న ఒంగోలుకు సీఎం జగన్

- 22వేల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేయనున్న సీఎం
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు మేరుగు, ఆదిమూలపు, మాజీ మంత్రి బాలినేని

ఒంగోలు అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 23వ తేదీన ఒంగోలు రానున్నారు. నగరంలోని 22వేల మంది పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగా నగర శివారు అగ్రహారం వద్ద నిర్వహించనున్న సభ ఏర్పాట్లను సోమవారం మంత్రులు మేరుగు నాగార్జున, ఆదిమూలపు సురేష్, స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ తలశిల రఘురాం, కలెక్టర్ దినేష్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ 'నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు' పథకం ద్వారా అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి తీరుతామని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని చెప్పారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. మల్లేశ్వరపురం, అగ్రహారం, వెంగముక్కలపాలెం గ్రామాల్లోని జగనన్న టౌన్‌షిప్‌లలో అర్హులైన 22వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని వివరించారు. ఈ మేరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా వేగంగా జరుగుతోందని చెప్పారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని ఆలోచనల మేరకు నగర పరిధిలో అర్హులైన 22 వేల మంది పేదలకు సీఎం చేతుల మీదుగా చేపడుతున్న పట్టాల పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో జగనన్న టౌన్‌షిప్‌లను అర్బన్ డెవలప్‌మెంట్ టౌన్‌గా ఏర్పాటు చేయడంతోపాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు మల్లేశ్వరపురం, అగ్రహారం, వెంగముక్కలపాలెం గ్రామాల్లో 536 ఎకరాలు భూసేకరణ చేశామన్నారు. పట్టాల పంపిణీ పూర్తి పారదర్శకంగా చేపట్టడంతోపాటు నగరంలోని 70 సచివాలయాల పరిధిలో కన్వేయడ్ డీడ్ ప్రక్రియ జరుగుతున్నట్లు తెలిపారు. ఆర్డీవో విశ్వేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఒంగోలు నగర శివారు అగ్రహారం వద్ద సభ ఏర్పాట్లు పరిశీలిస్తున్న మేరుగు నాగార్జున, ఆదిమూలపు సురేష్, బాలినేని శ్రీనివాసరెడ్డి, తలశిల రఘురాం తదితరులు

రేపు సీఎం జగన్ విశాఖ జిల్లా పర్యటన

రాజశ్యామల అమ్మవారిని దర్శించుకోనున్న ముఖ్యమంత్రి

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 21(బుధవారం) విశాఖపట్నం జిల్లాలో పర్యటించనున్నారు. చినముషిడివాడలోని శ్రీ శారదా పీఠంలో రాజశ్యామల అమ్మవారిని సీఎం దర్శించుకోనున్నారు. ఉదయం 10 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి చినముషిడివాడ చేరుకుంటారు. శ్రీ శారదా పీఠంలో రాజశ్యామల అమ్మవారిని దర్శించుకున్నాక మధ్యాహ్నం తాడేపల్లి చేరుకుంటారు.



నేడు ఐఐఎం విశాఖ ప్రారంభం

- వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని మోదీ, సీఎం వైఎస్ జగన్
- ఐఐటీ, ఐఐఎస్ఈఆర్‌లను కూడా జాతికి అంకితం చేయనున్న ప్రధాని



గంభీరంలో నిర్మించిన ఐఐఎం విశాఖపట్నం క్యాంపస్

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం/రేణిగుంట (తిరుపతి జిల్లా): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన బిల్లులో పొందుపరిచిన కేంద్ర విద్యా సంస్థల్లో ఒకటి అయిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)– విశాఖపట్నం శాశ్వత క్యాంపస్‌ను మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నారు. 2015 నుంచి ఐఐఎం–విశాఖ కార్యకలాపాలను ఆంధ్రా విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్నారు. శాశ్వత భవన నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం విశాఖ శివారు ఆనందపురం–గంభీరం పరిసర ప్రాంతాల్లో 241.50 ఎకరాల్ని ఉచితంగా కేటాయించింది. ఇందులో శాశ్వత భవన నిర్మాణం పూర్తి చేసే పనుల్ని రెండు దశల్లో చేపట్టారు. మొదటి దశలో రూ.472.61 కోట్లతో పనులు పూర్తయ్యాయి. మొత్తం 62,350 చదరపు మీటర్ల విస్తీర్ణంలో బిల్డప్ ఏరియాని అభివృద్ధి చేశారు. ప్రపంచ ప్రసిద్ధ హార్వర్డ్ విశ్వవిద్యాలయాన్ని మించేలా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలను ఈ నిర్మాణాల్లో మిళితం చేయడం విశేషం. అడుగడుగునా అద్భుతమనేలా హరిత భవనం (గ్రీన్ బిల్డింగ్), స్మార్ట్ భవనంగా దీన్ని తీర్చిదిద్దారు. 1,500 కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ విద్యుత్ ప్లాంటును నిర్మించారు. దీని ద్వారా సంవత్సరానికి 22.59 లక్షల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి కానుంది. హార్వర్డ్ విశ్వవిద్యాలయ నమూనాను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు 'యు' ఆకారంలో కూర్చొనేలా తరగతి గదులు నిర్మించారు.

తిరుపతి ఐఐటీ, ఐఐఎస్ఈఆర్ శాశ్వత క్యాంపస్‌లు కూడా..

తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఈఆర్) శాశ్వత క్యాంపస్‌లను కూడా మంగళవారం ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్ విధానంలో జాతికి అంకితం చేయనున్నారు. ఈ మేరకు ఏర్పేడు సమీపంలోని రెండు క్యాంపస్‌లలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఏర్పేడు సమీపంలో రెండు విద్యా సంస్థలకు 895 ఎకరాలను వేర్వేరుగా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. జాతికి అంకితం చేసే కార్యక్రమంలో తిరుపతి ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కేఎన్ సత్యనారాయణ, ఐఐఎస్ఈఆర్ డైరెక్టర్ శంతాను భట్టాచార్య పాల్గొంటారు.

ఆర్టీసీ ఉద్యోగుల కోసం సర్కారు కీలక నిర్ణయం

- ఆర్ఈఎంఎస్, ఈహెచ్ఎస్ పథకాల వర్తింపు
- ఈహెచ్ఎస్ పరిధిలోకి విజయవాడ, కడప ఆర్టీసీ ఆస్పత్రులు

సాక్షి, అమరావతి: ఆర్టీసీ ఉద్యోగుల ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానంగా రిటైర్డ్ ఉద్యోగుల ఆరోగ్య పథకంపై ఉన్న సందిగ్ధతను తొలగించింది. అందుకోసం రెండు ఆరోగ్య పథకాలను వర్తింపజేయాలని నిర్ణయించింది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేనాటికి రిటైరైన ఉద్యోగులు, తరువాత రిటైరైన ఉద్యోగులకు వేర్వేరుగా ఆరోగ్య పథకాలను వర్తింపజేసింది. 2020, జనవరి 1 నాటికి రిటైరైన వారికి రిటైర్డ్ ఉద్యోగుల మెడికల్ స్కీమ్ (ఆర్ఈఎంఎస్)ను అమలు చేస్తుంది. ఆ పథకం కింద దాదాపు 25 వేల మంది రిటైర్డ్ ఉద్యోగులకు ఆరోగ్య సేవలు అందిస్తారు. ఇక ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన తరువాత రిటైరైన ఉద్యోగుల ఆరోగ్య పథకంపై ఉన్న సందిగ్ధతను తొలగిస్తూ విధాన నిర్ణయం తీసుకుంది. వారికి రిటైర్డ్ ఉద్యోగుల కోసం అమలు చేస్తున్న ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని (ఈహెచ్ఎస్) వర్తింపజేయాలని నిర్ణయించింది. 2020 జనవరి 1 తరువాత ఇప్పటి వరకు దాదాపు 750 మంది రిటైరయ్యారు. వారంతా ఈహెచ్ఎస్ పథకం కింద ఉచితంగా వైద్య సేవలు పొందవచ్చు. దాంతోపాటు రిటైర్డ్ ఉద్యోగుల ఆరోగ్య భద్రత కోసం మరికొన్ని కీలక విధాన నిర్ణయాలను ఖరారు చేస్తూ ఆర్థిక శాఖకు రవాణా శాఖ ఫైల్ పంపించింది. ఆర్థిక శాఖ ఆమోదం తరువాత దీనిపై విధివిధానాలను వెల్లడించనుంది. అందులో తొలి అడుగుగా రెండు ఆర్టీసీ ఏరియా ఆస్పత్రులను ఈహెచ్ఎస్ పరిధిలోకి తీసుకువస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. విజయవాడ విద్యాధరపురంలోని ఆర్టీసీ సెంట్రల్ ఆస్పత్రి, కడపలోని ఆర్టీసీ ఏరియా ఆస్పత్రిని ఈహెచ్ఎస్ పరిధిలోకి తీసుకువచ్చారు. రాష్ట్రవ్యాప్తంగాఈహెచ్ఎస్ పథకాన్ని అమలు చేస్తున్న ప్రభుత్వ, కార్పొరేట్ ఆస్పత్రులతోపాటు ఈ రెండు ఆస్పత్రులలో కూడా ఆర్టీసీ ఉద్యోగులు ఉచితంగా వైద్య సేవలు పొందవచ్చు. విజయవాడ, కడపలోని ఆస్పత్రులు ప్రత్యేకంగా ఆర్టీసీ ఉద్యోగుల కోసం నిర్దేశించారు. అక్కడ ఐదు రకాల ప్రత్యేక వైద్య సేవలతోపాటు సాధారణ వైద్య సేవలను సైతం అందిస్తారు. జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, గైనకాలజీ, ఒబెస్ట్రెట్రిక్స్ (ప్రసూతి సేవలు), ఆర్థోపెడిక్, ఆప్తల్మాలజీ (కంటి) వైద్య సేవలను ఉద్యోగులకు కల్పించారు.

రేపు సీడాప్, డీడీయూ జీకేవై పూర్వవిద్యార్థుల సమ్మేళనం

సాక్షి, అమరావతి: సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (సీడాప్), దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన(డీడీయూ–జీకేవై) ద్వారా శిక్షణ పొంది వివిధ బహుళ జాతి కంపెనీల్లో ఉన్నత ఉద్యోగాలు పొందిన యువతతో విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఫిబ్రవరి 21న పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించనున్నట్లు స్కిల్ డెవలప్మెంట్ అండ్‌ట్రైనింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్ తెలిపారు. ఈ సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్‌ను సోమవారం అమరావతి సచివాలయంలో ఏపీ ప్రభుత్వ సలహాదారు (స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ ఫెయిర్) గాది శ్రీధర్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కలలు సాకారం చేయడానికి ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను యువత సద్వినియోగం చేసుకుని ఆయారంగాల్లో స్థిరపడటం హర్షణీయమన్నారు.

ఉన్నత విద్యా సంస్థల్లో కోటాతో ఉపయోగం లేదు

- రాష్ట్ర విభజన చట్టంలో రెండు రాష్ట్రాల్లో ఉన్నత విద్యలో పదేళ్ల కోటా తొలగింపునకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం
- ఇప్పటికే తెలంగాణ అన్ని మెడికల్ సీట్లు తెలంగాణాకే రిజర్వ్
- రాష్ట్ర విద్యార్థులకు లబ్ధి చేకూరేలా రాష్ట్రపతి ఉత్తర్వుల్లో సవరణలు, కొత్త ఉత్తర్వులకు ప్రతిపాదన
- అధ్యయనం కోసం సీఎస్ అధ్యక్షతన ఉన్నతస్థాయి కమిటీ

సాక్షి, అమరావతి: రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా సంస్థల్లో ఇరు రాష్ట్రాల విద్యార్థుల ప్రవేశాలకు కోటా పొడిగింపు వల్ల ఉపయోగం ఉండదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభిప్రాయపడింది. కోటా కొనసాగింపు వల్ల వివాదాలు తప్ప ఫలితం ఉండదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి వచ్చింది. ఈ నిబంధన ఈ ఏడాది జూన్ 2తో ముగియనుంది. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఈ నిబంధనను తొలగించి, తెలంగాణ విద్యార్థులకు అన్ని మెడికల్ సీట్లను రిజర్వ్ చేసింది. ఈ నేపథ్యంలో ఈ నిబంధన పొడిగింపు వల్ల వివాదాలు తప్ప ఉపయోగం లేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) ఇటీవల నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశం కూడా అభిప్రాయపడింది. దీంతో ఈ కోటా తొలగింపుతో పాటు రాష్ట్ర విద్యార్థులకు లబ్ధి చేకూరేలా రాష్ట్రపతి ఉత్తర్వుల్లో సవరణలు, కొత్తగా రాష్ట్రపతి ఉత్తర్వులను ప్రతిపాదించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఉన్నతాధికారులతో అధ్యయన కమిటీని నియమించింది. ఈ కమిటీలో వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక సీఎస్, వ్యవసాయ శాఖ ప్రత్యేక సీఎస్, పశుసంవర్ధక శాఖ ప్రత్యేక సీఎస్, ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి, న్యాయ శాఖ కార్యదర్శి సభ్యులుగా ఉంటారు. సాధారణ పరిపాలన (సర్వీసెస్) కార్యదర్శి సభ్య కన్వీనర్‌గా ఉంటారు. ఈ కమిటీ ఎవ్వరైనా నిష్ణాతులను సభ్యులగా ఆహ్వానించవచ్చు. ఈ మేరకు సీఎస్ డా.కె.ఎస్.జవహర్‌రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ అవసరాలు, రాష్ట్ర విద్యార్థులకు లబ్ధి చేకూర్చేలా సవరణలపై అధ్యయనం చేసి రెండు నెలల్లో నివేదిక ఇవ్వాలని ఈ కమిటీని ప్రభుత్వం ఆదేశించింది.

ఉత్పత్తికి సిద్ధమైన మరో భారీ ఫార్మా యూనిట్

కాకినాడ వద్ద రూ.2,205 కోట్లతో పెన్సులిన్ జి తయారీ కేంద్రం


కాకినాడలో ఉత్పత్తికి సిద్ధమైన లిఫియస్ ఫార్మా యూనిట్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో మరో భారీ ఫార్మా సంస్థ ఉత్పత్తికి సిద్ధమైంది. చైనా నుంచి ఫార్మా దిగుమతులను తగ్గించడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలు (పీఎల్ఐ) స్కీం కింద లిఫియస్ పేరుతో అరబిందో గ్రూపు పెన్సులిన్ జి తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. పెన్సులిన్ తయారీలో కీలక ముడిపదార్థంగా పెన్సులిన్ జి వినియోగిస్తారు. కాకినాడ సమీపంలోని తొండంగి వద్ద 250 ఎకరాల్లో సుమారు రూ.2,205 కోట్లతో ఏర్పాటు చేసిన ఈ యూనిట్ శరవేగంగా నిర్మాణాన్ని పూర్తి చేసుకొని, ఉత్పత్తి ప్రారంభానికి సిద్ధమైంది. ఈ కర్మాగారంలో ఏటా 15,000 టన్నుల పెన్సులిన్ జి యూనిట్, 2,000 టన్నుల సామర్థ్యంతో 7–ఏసీఏ యూనిట్‌ను అరబిందో గ్రూపు ఏర్పాటు చేసింది. ఈ యూనిట్‌లో 3,000 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించనుంది. ఈ ప్లాంట్ వాణిజ్య ఉత్పత్తికి సిద్ధమవడంతో లిఫియస్ ఉద్యోగ నియామకాలు చేపట్టింది. బీఎస్సీ, ఎంఎస్సీ, బీటెక్ (బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీ) కోర్సులు పూర్తి చేసిన వారిని వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయనున్నట్లు లిఫియస్ ప్రకటించింది. ఈ నెల 22న హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్టు వద్ద ఉన్న మనోహర్ హోటల్‌లో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. ఫెర్మెంటేషన్స్‌లో ప్రొడక్షన్, మైక్రోబయాలజీ రంగాల్లో నియామకాలకు తాజాగా కోర్సు పూర్తి చేసిన వారి (ఫ్రెషర్స్) దగ్గర నుంచి 10 ఏళ్ల అనుభవం ఉన్నవారికి అవకాశం కల్పిస్తోంది. వాటర్ ట్రీట్‌మెంట్ అసిస్టెంట్ పోస్టులకు కనీసం రెండేళ్ల అనుభవం నుంచి పదేళ్ల వారికి అవకాశం కల్పిస్తోంది.

మరో రెండు ఫార్మా యూనిట్లు

లిఫియస్‌కు సమీపంలోనే పీఎల్ఐ స్కీం కింద మరో రెండు ఫార్మా యూనిట్లు ఏర్పాటవుతున్నాయి. అరబిందో గ్రూపు క్యూలే పేరుతో సుమారు రూ.2,000 కోట్ల పెట్టుబడితో 159 ఎకరాల్లో ఎరిత్రోమైసిన్ థియోసేనేట్ యూనిట్‌ని ఏర్పాటు చేస్తోంది. దీని ఉత్పత్తి సామర్థ్యం 1,600 టన్నులు. దీనికి సమీపంలోనే దివీస్ సంస్థ ఓ ఫార్మా యూనిట్ ఏర్పాటు చేస్తోంది. దీని పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఈ మూడు యూనిట్లతో కాకినాడ మేజర్ ఫార్మా హబ్‌గా ఎదగనుంది.

ఏపీఐఐసీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన జంకె వెంకటరెడ్డి

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలికవసతుల సంస్థ (ఏపీఐఐసీ) చైర్మన్‌గా జంకె వెంకటరెడ్డి సోమవారం పదవీబాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ నేతృత్వంలో రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించే విధంగా పారిశ్రామికపార్కుల్లో మౌలికవసతులు కల్పనకు పెద్దపీట వేయనున్నట్లు తెలిపారు. చైర్మన్‌గా బాధ్యతలను స్వీకరించిన జంకె వెంకటరెడ్డిని ఏపీఐఐసీ అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి అభినందనలు తెలియజేశారు.



సాక్షి ఉద్యోగ అవకాశాలు

FUNFIRST — JOB OPPORTUNITY VIJAYAWADA

Recruitment of Vocational Trainers (Contractual Basis)

Funfirst Global Skillers Pvt. Ltd., an NSDC empanelled Training Partner, invites Applications from candidates with prescribed qualification & experience for deployment as Vocational Trainers in Electronics and Hardware Trade in 56 Govt.Secondary & Higher Secondary Schools in the State of Andhra Pradesh in the following District-wise vacancies: Anakapalli (7), Annamayya (7), Bapatla (3), Chittoor (5), East Godavari (5), Kadapa (6), Palnadu (1), Prakasam (2), Sri Satyasai (5), Srikakulam (4), Tirupati (9) & Vizianagaram (2).

Eligibility Criteria: Qualification: Bachelor Degree in Computer Science/Engineering OR Electronics OR Graduate with Diploma in Electronics/Computer OR SSC Certified on the said job role. He/ She should be able to communicate in English & Local Language.

Age Limit: 18-37 years (as on 16th Feb. 2024) Age relaxation as per Govt. rules.

Note: All communication for job application to be done through e-mails All Positions are on Contractual basis. This is not a Government job and the selection process is strictly based on merit and Management reserves the Right to accept/reject an Application without assigning any reasons whatsoever.

How to apply: Eligible candidates must send CV's at pkawalkar@funfirst.in or apply by using the below link https://forms.gle/sF15tNudcK2oroz29
Last date for receipt of CV: 24 Feb 2024
Only shortlisted candidates will be called for Written Test

Gram Tarang Employability Training Services
CUTM Campus, Ramachandrapur, Jatni, Khordha, Odisha-752050
CENTURION UNIVERSITY

RECRUITMENT

Applications are invited from eligible candidates (Andhra Pradesh Residents only) for Vocational Trainers in various Govt. Zilla Parishad High Schools of Andhra Pradesh for implementation of Vocational Education

Contractual on a fixed CTC Rs. 20,000/- per month

Sector: Agriculture — ELIGIBILITY & EXPERIENCE

Graduate OR Diploma in Horticulture or Agriculture from a recognized Institute / University, with at least 1 year work / teaching experience.

Anakapalli-3, ASR-3, Bapatla-4, Guntur-1, Kadapa-1, Manyam-2, Nellore-2, NTR-1, Palnadu-1, Prakasam-3, Srikakulam-1, Tirupati-1, Vizianagaram-1.

MINIMUM COMPETENCY: Effective Communication (oral and written), Computing, Technical Competency in respective field.

AGE LIMIT: 18-37 years as on 16 Feb. 2024. Age relaxation as per Govt. rules.

SELECTION PROCEDURE: Candidates short listed on the basis of CV/Resume / Biodata will have to go through a written test.

Last Date for receipt of application: 24.02.2024. Interested candidates can send CV & Documents on recruitment@gramtarang.org.in

ట్రిమ్స్ సెంటర్ ఫర్ లెర్నింగ్ లిమిటెడ్‌లో ఉద్యోగ అవకాశాలు

ఆంధ్రప్రదేశ్‌లోని సెకండరీ, హయ్యర్ సెకండరీ, కె.జి.బి.వి. మరియు మోడల్ స్కూల్‌లో ఒకేషనల్ ట్రైనర్స్‌గా నియమించబడేందుకు నిర్దిష్టమైన అర్హత మరియు అనుభవం కలిగిన అభ్యర్థుల నుండి ట్రిమ్స్ సెంటర్ ఫర్ లెర్నింగ్ లిమిటెడ్ వారు దరఖాస్తులు కోరుచున్నారు.

వయో పరిమితి : 18-37 సంవత్సరాలు (16-2-2024 నాటికి). ప్రభుత్వ నియమాల ప్రకారం వయో సడలింపు ఉంటుంది.

ఉద్యోగ దరఖాస్తుల కోసం అన్ని ఉత్తర ప్రత్యుత్తరాలు మెయిల్స్ ద్వారా చేయబడును. అన్ని ఉద్యోగాలు పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన ఉండును. ఇది ప్రభుత్వ ఉద్యోగం కాదు మరియు ఎంపిక ప్రక్రియ ఖచ్చితంగా మెరిట్ ఆధారంగా ఉంటుంది. సి.వి. స్వీకరణ కోసం ఆఖరి తేది : 25 ఫిబ్రవరి 2024. షార్ట్‌లిస్ట్ చేయబడిన అభ్యర్థులు మాత్రమే వ్రాతపరీక్ష కోసం పిలువబడతారు.

ఇ-మెయిల్ : tcllrecruitment@gmail.com

TIRUMALA విద్యాసంస్థలు — DAY & RESIDENTIAL
RAJAMAHENDRAVARAM | VISAKHAPATNAM | BHIMAVARAM | PAYAKARAOPETA | TANUKU

WALK-IN-INTERVIEW

We transform teachers as real Gurus

TIRUMALA, having left a strong footprint in the field of education in A.P. by producing marvellous results in JEE Advanced, JEE Mains, NEET and other scholastic competitions, has been practising ethics, commitment and hardwork to nurture the young ones as achievers. This has been possible because of our dedicated team. We are looking for a talented personnel who can empower young minds and have zeal and passion for teaching. If you are one, you may attend an interview followed by a demo between 9:00 AM and 2:00 PM on Feb 24th or 25th at Asilmetta, Opp. Sampath Vinayaka Temple, Behind Jos Alukkas, VISAKHAPATNAM, on March 2nd or 3rd at RAJAMAHENDRAVARAM, on March 9th or 10th at BHIMAVARAM, on March 16th or 17th at RAJAMAHENDRAVARAM.

S.No.	Post	Subjects/ Qly.	Salary in Rs.
1.	Sr. Lecturers for JEE (Adv) and NEET	Maths, Physics, Chemistry, Botany, Zoology	No Limit for the Deserving
2.	Sr. Lecturers for JEE (Mains)	Maths, Physics, Chemistry	1,00,000 - 1,80,000
3.	Faculty for IIT/ OLYMPIAD (6th to 10th)		75,000 - 1,25,000
4.	Jr. Lecturers for EAMCET and IPE	Maths, Physics, Chemistry, Botany, Zoology, English, Sanskrit	30,000 - 75,000
5.	High School Teachers (6th-10th)	All Subjects	25,000 - 50,000
6.	Primary School Teachers (LKG - 5th)	All Subjects	15,000 - 30,000
7.	Teacher cum Wardens	Any Graduation	15,000 - 20,000
8.	Warden cum Asst. Teachers	Any Graduation	15,000 - 16,000
9.	Assistant Teachers	Any Graduation	10,000 - 12,000
10.	Co-Ordinators	Any Graduation	15,000 - 20,000
11.	Physical Education Teachers	BPEd/ MPEd	15,000 - 20,000
12.	Trainee/ Jr. Accountant	B.Com/ M.Com	15,000 - 25,000
13.	Computer Operators	Any Graduation	15,000 - 20,000
14.	Receptionists	Any Graduation	13,000 - 16,000
15.	Nurse (M/F)	ANM/GNM	10,000 - 15,000

Free accomodation and food are provided for resident Staff Members

Note: (1) Those who wish to join at Payakaraopeta can attend at Visakhapatnam or Rajamahedravaram. (2) Those who wish to join at Tanuku can attend at Bhimavaram or Rajamahedravaram.

RAJAMAHENDRAVARAM : 79970 71672, 83090 76048
VISAKHAPATNAM : 98489 86450, 98489 86451
BHIMAVARAM : 91826 23317, 98853 50289
TANUKU : 73866 20777, 73966 26777
PAYAKARAOPETA : 80084 78777, 85209 26777

SREE DATTHA INSTITUTE OF ENGINEERING & SCIENCE — SREE DATTHA GROUP OF INSTITUTIONS
AUTONOMOUS INSTITUTIONS
SHERIGUDA, SAGAR ROAD, HYDERABAD-501510

WALK-IN INTERVIEW

Teaching — 24th & 25th February 2024: Directors/Deans/Professors/Heads/Asst. Professors In CSE, CSIT, AIML, DATA SCIENCE, EEE, MBA, TPO's, Maths, Physics, English, Soft Skills, Aptitude & Coding Trainers

Non-Teaching — 2nd & 3rd March 2024: Administrative Officers, Admissions Coordinators, Physical Directors, Jr.Accountant (Tally), CC Camera Technicians, Network Administrators, Data Entry Operators, Hardware Assistants, Hostel Wardens-Boys, Supervisors-House Keeping, Supporting Staff & Cooks

Eligibility: As Per the AICTE Norms
Those who cannot attend the interview can send resumes to: recruitment@sreedattha.ac.in
Higher Salaries for Deserving Candidates
Prof. Dr. S. Venkata Achuta Rao, Dean-Academics & Director - Recruitment
dean.academics@sreedattha.ac.in & 86867 78686
NOTE: Who will be selected in the interview can join after FFC inspection as per your notice period or immediately as per your convenience

VEMU INSTITUTE OF TECHNOLOGY
AUTONOMOUS || NAAC A+(CGPA 3.48) || NBA
(Approved by AICTE,New Delhi & Affiliated to JNTUA,Anantapur)
P.Kothakota, Puthalapattu(M),Near Pakala-517112,Chittoor District

FACULTY REQUIREMENT

We are looking for the Candidates for the following positions.The interested candidates may share their resume to jobs@vemu.org within 7 days
- Professors & Assistant Professors in CSE,MCA ,MBA,Physics,Chemistry,English & Mathematics
- Assistant Professors for Diploma(Computer Science)
- Trainers-Technical/Aptitude/Communication and Soft skills
- Non-Teaching Positions: Lab Assistants, Bus Drivers & Hostel Wardens (Boys)
- ATTRACTIVE SALARY FOR DESERVING CANDIDATES
- For Diploma (Computer Science) - Candidates with B.Tech Computers Science & MSc (Computer Science) Qualification can also apply
- Qualifications as per AICTE Guidelines

- Principal

Yug Shakti — JOB OPPORTUNITY

Applications are invited for eligible candidates for the deployment of Vocational Trainers in the schools of Andhra Pradesh under NSQF Project.

Beauty and Wellness: Positions- 2. Qualification- Degree with Diploma in Cosmetology/ Beauty Therapy/ Beauty culture from recognized institute with Minimum 1 year Teaching/work experience in relevant field. Locations: Asr-1,Srikakulam-1

Automotive: Positions- 37. Qualifications- Degree in Automobile Engineering/ Mechanical Engineering from a recognized Institute/ University with at least 1 year Teaching/work experience Or Diploma in Automobile Engineering/ Mechanical Engineering from a recognized Institute/ University with at least 3 years Teaching/work experience Or B. Voc (Bachelor in Vocational) in Automobile with at least 2-year Teaching/work experience in recognized institutes/organization. Locations: Asr-4, Srikakulam-2, Bapatla-7, Konaseema-5,Manyam-4, Palnadu-3, Visakhapatnam-1, Vizianagaram-4, West Godavari- 7.

Health care: Positions- 11. Qualifications- B.Sc. Nursing and Midwifery (4 years) or 3½ years Diploma in GNM with one year experience. Locations: Asr-1, Bapatla-1, Kurnool-2, Nandyal-1, Vizianagaram-6. Minimum Competency: Domain Knowledge, Effective Communication Skills, Soft skills. Age Limit-18-37 years (As on 16/02/2024). Age relaxation as per Govt. rules. Only shortlisted candidates will be called for written test.

Gross Honorarium – RS. 20,000/- Per Month Fixed For all the post's

How to apply –Apply and upload documents at https://forms.gle/frQFJoiXovDrLPy5A link or Scan the QR code by 24/02/2024 till 5 PM. For any query, please mail on vcap@yugshakti.in
All positions are purely on contractual basis and selection process is strictly based on Written test, Interview and Merit. Do not use any unfair means.

PRISM EDUCATIONAL SOCIETY — Recruitment of Vocational Trainers

Join Our Team as a Vocational Trainer!

Prism Educational Society inviting applications for Vocational Trainers (VTs) specialized in the IT/ITeS Trade, as part of the NSQF Program. We are expanding our team to serve 48 Government Secondary & Higher Secondary Schools across various districts of Andhra Pradesh, including Annamayya(3), Bapatla(3), Chittoor(4), Eluru(4), Guntur(3), Kadapa(2), Kurnool(2), Nellore(6), Palnadu(4), Prakasam(5), Satyasai(4), Tirupati(4), and West Godavari(4).

Eligibility Criteria for VTs: B.E./B.Tech/M.Tech in Computer Science or IT, M.C.A or M.Sc in Computers or IT or NIELIT "B" Level Certificate and 1 to 2 years of relevant experience in the field. Age Limit :18 -37 years (As on 16/02/2024). Age relaxation as per Govt. rules.

To Apply: Submit your CV to prismeducationalsocietyhr@gmail.com and complete the application form at https://shorturl.at/cvyM1 Last date: 24-02-2024. Shortlisted candidates will be invited for the Written Examination.

for more info@prismmultimedia.com or visit prismeducationalsociety.in
Join us in empowering the future generation with valuable vocational skills!

ICA — JOB OPPORTUNITIES (IT/ites/Retail/Electronics and Automotive)
Recruitment of Vocational Trainer (Contractual Basic)
ICA EDU SKILLS PVT. LTD., Hyderabad - 500 013.

Applications are invited from eligible candidates for the deployment as Vocational Trainers in various Govt. schools of Andhra Pradesh, for the implementation of CSS-VSE in Alignment with NSQF.

No.of Vacancies-157 , Salary-20000/- ,Age-18-37 years as on 1st-Jan-2024.

IT/ITeS (45) : B.Tech in CSE/IT or MCA or MSc Computers / IT or NIELIT "B" Level Certificate. Anakapalli – 5, Anantapur – 8, Chitoor – 4, Guntur – 4, Kakinada – 3, Kurnool – 3, Nandyal – 1, Palnadu – 4, Prakasham – 5,Satya Sai – 3, Vishakhapatnam – 1 , Vizianagaram – 4.

Automotive (39) : Degree in Automobile /BTech in M.E. OR Diploma in Automobile/M.E from a recognized Institute/University ...

Electronics (41) : B.Tech in ECE,EEE OR Graduate with Diploma in Electronics or SSC Certified on the said job role.Kakinada -7, Konaseema – 5, Krishna – 6, Kurnool – 4, Nandyal – 5, Nellore – 4, NTR – 3, Palnadu – 1, Prakasham – 4,Srikakulam – 2.

Retail (32) : Graduate in Retail Management or P.G. Diploma in Marketing with at least 50% marks and 1 year teaching / work experience. Preference given to higher education with MBA (Retail Marketing& Finance) and/ or PG Diploma in Retail Management Chitoor – 12, Kadapa – 6, Prakasham – 9, Tirupathi – 5.

Last date for receipt of application is 24th Feb 2024. Only shortlisted candidates will be called for written test / personal interview.

JOB OPPORTUNITY — SKILL TREE CONSULTING PVT LTD
Corporate Lotus Park, Goregaon, Mumbai-400063, INDIA

Recruitment of Vocational Trainer (On Fixed Honorarium Basis)

Skill Tree Consulting (P) Limited, an NSDC empaneled Training Partner, invites Applications from candidates with prescribed qualification & experience for deployment as Vocational Trainers in Secondary & Higher Secondary, APSWRS, APTWRS Schools in State of Andhra Pradesh

Trade: Agriculture (14): Graduation in Horticulture or Agriculture from a recognized Institute / University, with at least 1 year work / teaching experience Or Diploma in Horticulture or Agriculture from a recognized Institute / University, with at least 1-year work / teaching experience

Trade: Beauty & Wellness (17): Diploma in Cosmetology / Beauty Therapy / Beauty Culture after graduation from a recognized Institution Minimum 1 year work / teaching experience in the relevant field

Trade: Healthcare (19): B.Sc. Nursing and Midwifery (4 years) or 3 1/2 years Diploma in GNM with 1 year experience.

Trade: IT/ITeS (25): Bachelor of Engineering / Technology in Computer Science / Technology OR Master of Computer Application (MCA) OR Master of Science (Computer Science) OR Master of Science (Information Technology) OR NIELIT "B" Level Certificate.

Minimum Competency: Effective communication skills (oral and written), Basic Computing Skills, Technical competency, Soft Skills, Facilitation Skills. Age Limit: 18-37 years (as on 16-02-2024). Age relaxation as per Govt. rules.

Note: All communication for job application to be done through e-mails. All Positions Purely on a Contractual Basis. This is not a Government job and The selection process is strictly based on merit and Management reserves the Right to accept/reject an Application without assigning any reason whatsoever. The Candidate should be domicile of Andhra Pradesh.

All-inclusive Gross Honorarium 20000/- per month
Last date for receipt of CV: 24th Feb 2024
Email: recruitment@skilltree.org.in

LEARNET SKILLS FOR LIFE — VIJAYAWADA

Recruitment of Vocational Trainers (Contractual Basis)

Learnet Skills Ltd, a NSDC empanelled vocational training partner invites the applications for the position of Vocational Trainers for Sector Apparel & Made up's, Automotive, Electronics & Hardware and Healthcare to be engaged in the Secondary and Higher Secondary Government Schools of Andhra Pradesh.

- Application to be sent to: learnetskillsap.nsqf@gmail.com
- Monthly remuneration of Rs. 20,000/- inclusive of all statutory deductions
- Last date of receiving duly filled application is 24-02-2024 up to 5.30 PM. Application received post the deadline will not be considered
- Only short-listed applicants will be called for the written examination.

How to Apply: Eligible candidates can send their updated CV's and other related documents in the Google form give below: https://forms.gle/5xZyXQudQW9Encns8
Email: learnetskillsap.nsqf@gmail.com
For more information log on to: www.learnetskills.com

JOB OPPORTUNITY — Under Indus Edutrain Private Limited
Indus Edutrain Private Limited Salt Lake City, Kolkata-700091, W.B., India.

Recruitment of Vocational Trainers (Contractual Basis)

Indus Edutrain Private Limited, an NSDC empaneled Training Partner, invites Applications from candidates with prescribed qualification & experience for deployment as Vocational Trainers in Secondary & Higher Secondary, Tribal, Social Welfare & ModelSchool in Andhra Pradesh

Agriculture (17) – Graduation in Horticulture or Agriculture from a recognized Institute /University, with at least 1 year work/ teaching experience Or Diploma in Horticulture or Agriculture from a recognized Institute /University, with at least 1-year work / teaching experience.

Beauty & Wellness (12) - Diploma in Cosmetology/ Beauty Therapy/ Beauty Culture after graduation from a recognized Institution Minimum 1 year work/teaching experience in the relevant field.

IT / ITeS (20) - Bachelor of Engineering / Technology in Computer Science / Technology OR Master of Computer Application (MCA) OR Master of Science (Computer Science) OR Master of Science (Information Technology) OR NIELIT "B" Level Certificate.

Minimum Competency: Effective Communication Skills (oral and written), Basic Computing Skills, Technical Competency, Soft Skills, and Facilitation Skills, Age limit 18-37 years (As on 16/02/2024). Age relaxation as per Govt. rules.

All-inclusive Gross Honorarium - 20,000/- per month.

All communications for job applications to be done through - mails. All positions are purely on contractual basis. This is not a government job, and the selection process is strictly based on merit.

Note: - Last date for receipt of CV:24-Feb-2024. On 25-Feb-2024 mail will be sent to only Shortlisted candidates and then will be called for Written Test and Personal Interview on 27-Feb-2024.

AISECT — Recruitment of Vocational Trainers For Implementing Vocational Education across Govt. schools in Andhra Pradesh

Contractual Institutional Positions for following sectors/traders: "Electronics and Hardware, Apparel & Made-Ups and Home Furnishing, Retail, Banking, Financial Services & Insurance (BFSI)

Applications are invited from eligible candidates for Vocational Trainers for above mentioned Sectors/Traders in various Govt. schools of Andhra Pradesh for Implementation of Centrally sponsored Scheme for Vocationalization of Schools in alignment with NSQF.

Age Limit-18-37 years (As on 16/02/2024). Age relaxation as per Govt. rules

Sr.No.	Sector	Eligibility
1.	Apparel	Graduation in Textiles and Clothing or relevant area from a recognized Institute / University, with at least 01 year work/teaching experience in the relevant area Or Diploma in Textiles and Clothing or relevant area from a recognized Institute /University, with at least 01-year work/teaching experience in the relevant area.
2.	Electronics	Bachelor Degree in Computer Science / Engineering OR Electronics OR Graduate with Diploma in Electronics / Computer OR SSC Certified on the said job role.
3.	Retail	Graduate in Retail Management or P.G. Diploma in Marketing with at least 50% marks and 1-year teaching / work experience. Preference given to higher education with MBA(Retail Marketing & Finance) and / or PG Diploma in Retail Management.
4.	Banking, Financial Services & Insurance (BFSI)	Graduate in Commerce / management / Finance from a recognized institute / university and 1-year teaching / work experience. Preference given to higher education with MBA (Finance)

How to Apply: Eligible candidates can send Cvs and other related documents to aisectnsqfap@gmail.com
Last date for application submission: 24th February 2024 by 04.00 PM
Only Shortlisted candidates will be called for the Written Examination & Personal Interview
The selection will be done on the basis of written examination.
In case of any queries kindly reach out at aisectnsqfap@gmail.com

Note: All Communication for Job application to be done through e-mails. All positions are purely on Contractual basis. This is not a Government job and the selection process is strictly based on Merit and Management reserves the Right to accept/reject an Application without assigning any reasons whatsoever.

APPOINTMENTS
ప్రతి మంగళ, శుక్రవారాలలో ప్రత్యేక ఫలంకి సాక్షిలో ఉద్యోగ ప్రకటనలు
SAKSHI



భవిష్యత్తు గురించి నువ్వు ఆందోళన చెందకు.
తప్పనిసరైతే దాన్ని ఎలాగూ ఎదుర్కొంటావు... వర్తమానాన్ని ఎదుర్కోవడానికి
ఈ రోజు అనేది నీకు ఇచ్చిన అవే తార్కిక ఆయుధాలతోనే!
– మార్కస్ అరేలియస్

సాక్షి
మంగళవారం, 20 ఫిబ్రవరి 2024

పారదర్శకత అవసరం!

భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఈ ఫిబ్రవరి 15 చరిత్రాత్మక దినమని ప్రజాస్వామ్య ప్రియుల అభిప్రాయం. కేంద్రంలోని మోదీ సర్కార్ తెచ్చిన ఎన్నికల బాండ్ల పథకం (ఈబీఎస్) రాజ్యాంగ విరుద్ధమనీ, పారదర్శకత లోపించిన ఈ పథకం కింద వివిధ పార్టీలకు బాండ్ల రూపంలో నిధులిచ్చిన దాతల వివరాలను భారతీయ స్టేట్ బ్యాంక్ వెల్లడించాలనీ సుప్రీమ్ కోర్ట్ చరిత్రాత్మక తీర్పునివ్వడమే అందుకు కారణం. 2018 నుంచి రాజకీయ పార్టీలకు పాడి ఆవుగా మారిన ఈ పథకం రాజ్యాంగంలోని 19 (1)(ఎ) అధికరణాన్ని ఉల్లంఘిస్తోందనీ, దాతలకుండే గోప్యత హక్కు కన్నా పౌరుల సమాచార హక్కే ముఖ్యమనీ కోర్ట్ అభిప్రాయపడింది. బాండ్ల రూపంలో డబ్బులిచ్చిన దాతలు, అందుకున్న పార్టీలు, అందిన నిధులతో సహా మొత్తం వివరాల్ని భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) వెల్లడించాలన్న సుప్రీమ్ ఆదేశం పాలక వర్గాలకు దెబ్బే! గత ఆరేళ్ళుగా జనం దృష్టి పడకుండా తప్పించుకున్న వివరాలన్నీ ఇక ప్రజాక్షేత్రంలోకి వస్తాయి. అలాగే, కొన్నేళ్ళుగా అనుమానిస్తున్న కార్పొరేట్ల– రాజకీయపార్టీల క్విడ్ ప్రోకో బంధంపై ఎంతో కొంత బయటపడవచ్చు.

ఈ పథక రూపకల్పనలో ప్రధాన పాత్ర పోషించిన ఆర్థిక శాఖ, ప్రధానమంత్రి కార్యాలయం కోర్ట్ తీర్పుపై ఇంకా మౌనముద్ర వీడలేదు. న్యాయశాఖ మంత్రి మాత్రం తీర్పును పరిశీలిస్తున్నామనీ, సవాలు చేయదలిచినదీ లేనిదీ నిర్ణయిస్తామనీ వెల్లడించారు. నిజానికి, ఎన్నికల్లో లెక్క చూపని అక్రమ ధన ప్రవాహానికి అడ్డుకట్ట వేయడానికి ఎన్నికల బాండ్లను తెచ్చామన్నది పాలకుల వాదన. కోర్ట్ తీర్పుతో మళ్ళీ అదే ధన ప్రవాహ పరిస్థితి తలెత్తుతుందని వారి మాట. కానీ, ఏ కార్పొరేట్ సంస్థల నుంచి, ఏ పార్టీకి, ఎంత నిధులు బాండ్ల రూపంలో వస్తున్నాయో తెలియని గోప్యమైన ఎన్నికల బాండ్ల వ్యవస్థ వల్ల కూడా మరో రకంగా జరుగుతున్నది అదే! అంతా గోప్యమే గనక సంస్థలు స్వప్రయోజనాలు ఆశించి బాండ్ల రూపంలో పార్టీకి నిధులు కట్టబెట్టడం, ప్రతిగా వాటి ప్రయోజనాలను పాలకులు నెరవేర్చడమన్నది అచ్చమైన 'క్విడ్‌ప్రోకో'యే! వివరాలు వెల్లడించాలన్న కోర్ట్ తాజా ఆదేశంతో ఈ 'నీ కిది... నాకది' పందేరాలు బట్టబయలవుతాయి. ఈ తలనొప్పి ఎందుకని బాండ్ల బదులు నేరుగా డబ్బులిస్తే అడ్డుకోవడం అప్పుడైనా, ఇప్పుడైనా కష్టమే. అందుకే, కోర్ట్ తీర్పు సర్వరోగ నివారిణి కాకున్నా, ఎన్నికల నిధుల్లో పారదర్శకతనే అంశంపై మరోసారి చర్చ రేపగలిగింది.

లెక్క తీస్తే, 2017–18 నుంచి 2022–23 వరకు 12 వేల కోట్ల పైచిలుకు విలువైన ఎన్నికల బాండ్లు అమ్మకమయ్యాయి. చిత్రమేమిటంటే అందులో 55 శాతం, అంటే రూ. 6,564 కోట్ల మేర నిధులు అధికార బీజేపీకే దక్కాయి. ఈ అయిదేళ్ళలో ప్రతిపక్ష కాంగ్రెస్‌కు దక్కిన బాండ్లు 9.5 శాతమే. మరో మాటలో రూ. 1,135 కోట్లే. ఈ మొత్తం డబ్బులు ఎవరిచ్చారు, ఎంతిచ్చారన్నది దేవరహస్యం. ఆ గోప్యత చెల్లనేరదన్నది సుప్రీమ్ తాజా ఆదేశం. ఆ ఆదేశాలను పాటిస్తామంటూ భారత ఎన్నికల సంఘం ప్రకటించింది. నిజానికి, ఎన్నికల బాండ్ల విషయంలో ఎన్నికల సంఘం (ఈసీ) సైతం రోజుకో రకం అభిప్రాయం వ్యక్తం చేసింది. మొదట్లో బాండ్లపై అభ్యంతరం చెబుతూ, ఇది పట్టి తిరోగమన చర్య అని పేర్కొంది. కారణాలేమో కానీ, తీరా సుప్రీమ్ ముందు తన మాట మార్చేసి, ఎన్నికల బాండ్లను సమర్థించింది. పథకాన్ని ఆపు చేయరాదని వాదించింది. ఇప్పుడేమో సుప్రీమ్ ఆదేశాల్ని పాటిస్తామంటోంది. వెరసి, బాండ్లపై ఈసీకి ఏపాటి నిర్దిష్టమైన అభిప్రాయముందో అర్థమైపోతోంది.

చెల్లిస్తున్న వారి పేరేమీ లేకుండా ఏ సంస్థ అయినా వెయ్యి, పదివేలు, లక్ష, పది లక్షలు, కోటి రూపాయల వంతున ఎంతైనా ఓ పార్టీకి ఇచ్చే వీలు ఈ బాండ్ల పథకం కల్పించింది. అందుకు తగ్గట్టే, అపరిమిత రాజకీయ విరాళాలకు వీలు కల్పిస్తూ, కంపెనీస్ యాక్ట్‌లోని 182వ సెక్షన్‌ను 2017లో ప్రభుత్వం సవరించింది. గతంలో రూ. 20 వేల పైన వచ్చే ప్రతి విరాళానికీ పార్టీలు రికార్డులు సమర్పించాలని ఆదాయపన్ను చట్టం. పాలకులు దాన్నీ మార్చేశారు. ఆర్థిక సంవత్సరంలో వచ్చిన విరాళాల మొత్తం ఎంతన్నది చెబితే చాలంటూ ఎన్నికల బాండ్లకు మినహాయింపు కల్పించారు. ఈ సవరణల్ని సుప్రీమ్ తాజాగా కొట్టేసింది. గత మూడేళ్ళలో సదరు సంస్థకొచ్చిన సగటు నికర లాభంలో 7.5 శాతమే గరిష్ఠంగా ఇవ్వాలనే మునుపటి పరిమితిని మళ్ళీ తెచ్చింది. అపరిమిత కార్పొరేట్ ఫండింగ్ దోవలో డొల్ల కంపెనీలతో అక్రమ ధనాన్ని పార్టీలకు చేరవేయకుండా అడ్డుకట్ట వేసింది.

గత 2019 లోక్‌సభ ఎన్నికల ఖర్చు రూ. 2,994 కోట్లని చెబుతున్నా, అసలు ఖర్చు 55 – 60 వేల కోట్లని అంచనా. అందుకే, ఎన్నికల బాండ్ల కథ గోప్యంగా సాగుతోందంటూ సుప్రీమ్ కొట్టేయడం సరైనదే! నిర్ద్వంద్వమైన, సమగ్రమైన ఆ తీర్పును స్వాగతించాల్సిందే! అంత మాత్రాన ఇకపై అంతా పారదర్శకత నెలకొంటుందనుకోలేం. అలాగే, సుప్రీమ్ మాట సర్కార్‌కు ఎదురుదెబ్బే అయినా, కావాలనుకుంటే భవిష్యత్తులో పార్లమెంట్‌లో చట్టం ద్వారా కొత్త రూపంలో బాండ్లకు పాలకులు తెర తీసినా ఆశ్చర్యం లేదు. అయితే, కోర్ట్ తన పని తాను సమర్థంగా చేసింది గనక, ఇప్పుడా తీర్పు స్ఫూర్తిని అందిపుచ్చుకొని, ఆచరణలో పెట్టాలి. చట్టబద్ధమైన ఎస్బీఐ, రాజ్యాంగబద్ధమైన ఈసీ అందులో ముందుండాలి. ఎన్నికల్లో అక్రమ ధనాన్ని అడ్డుకట్టాలంటే పాలకులు సైతం చిత్తశుద్ధి చూపాలి. పార్టీ విరాళాలిచ్చేందుకు వీలుగా సంస్థలు ప్రత్యేక ట్రస్టుల ఏర్పాటు లాంటి ఆలోచన చేయాలి. పారదర్శకత నెలకొల్పడం పెను సవాలే కానీ, ప్రజలు, పార్టీలు, బడా సంస్థలు... అందరూ త్రికరణశుద్ధిగా ప్రయత్నిస్తే అది అసాధ్యమేమీ కాదు. సుప్రీమ్ తీర్పు ఆ దిశలో తొలి అడుగైతే అంతకన్నా కావాల్సింది ఏముంటుంది!

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు మాఘ మాసం, **తిథి:** శు.ఏకాదశి ప.12.03 వరకు, తదుపరి ద్వాదశి, **నక్షత్రం:** ఆరుద్ర ప.2.20 వరకు, తదుపరి పునర్వసు, **వర్జ్యం:** రా.2.57 నుండి 4.37 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.8.44 నుండి 9.32 వరకు తదుపరి రా.11.00 నుండి 11.48 వరకు, **అమృతఘడియలు:** లేవు, భీష్మ ఏకాదశి.

సూర్యోదయం : 6.29
సూర్యాస్తమయం: 5.57
రాహుకాలం : ప.3.00 నుండి 4.30 వరకు
యమగండం : ఉ.9.00 నుండి 10.30 వరకు

మరణానంతర ప్రదానం మంచిదేనా?


సందర్భం



గోపాలకృష్ణ గాంధీ

ఇటీవల ప్రకటించిన భారతరత్న పురస్కారాల్లో ముగ్గురికి మరణానంతరం ఇచ్చారు. ఆ ముగ్గురూ దానికి పూర్తి అర్హులు. కానీ వీటిని వారు బతికి ఉన్నప్పుడే ఇచ్చివుంటే ఎంత బాగుండేది! 53 మంది ఇప్పటివరకు 'భారతరత్న'తో అలంకృతులయ్యారు. వారిలో 18 మందికి మరణానంతరం ప్రకటించారు. మరణానంతర ప్రదానంలోని ఇబ్బంది ఏమిటంటే, ఫలానావాళ్లకు ఎందుకు ఇవ్వలేదనే ప్రశ్నకు సమాధానం ఉండదు. కర్పూరీ ఠాకూర్‌కు ఇచ్చినప్పుడు, అన్నాదురైకి ఎందుకు ఇవ్వకూడదు? మరి రాంమనోహర్ లోహియాను ఎలా విస్మరిస్తారు? మొదటి నుంచీ మరణానంతరం ఇవ్వడాన్ని ఒక నియమంగా కాక, ఒక మినహాయింపుగా మాత్రమే చూశారు. జీవించి ఉన్నప్పుడు ఇవ్వడమే భారతరత్నకు ప్రమాణంగా ఉండటం మంచిది.

చౌధురీ చరణ్ సింగ్, పీవీ నరసింహారావు, ఎం.ఎస్. స్వామినాథన్ – ముగ్గురికీ మరణానంతరం 'భారతరత్న' పురస్కారం ప్రకటించడమే ఈ వ్యాసం రాయడానికి నన్ను పురిగొల్పింది. ఈ ముగ్గురూ దానికి పూర్తిగా అర్హులు, ప్రశంసించదగినవారు. వాస్తవానికి వీరికి అత్యున్నత పురస్కారం ప్రకటించడంపై ప్రతిపక్ష కాంగ్రెస్ కూడా 'సెల్యూట్' చేసింది. కానీ రెండు యూపీఏ (యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్) ప్రభుత్వాలూ లేదా రెండు ఎన్డీయే (నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్) ప్రభుత్వాలూ ఇన్నేళ్లుగా వీరిని ఈ రత్నాలతో ఎందుకు సత్కరించలేదనేది ప్రశ్న. నిజంగానే రత్నాలైన వీరిని దేశం కృతజ్ఞతతో అధికారికంగా కూడా అలాగే పరిగణిస్తుందనే విషయాన్ని వారి జీవితకాలంలోనే చెప్పవలసింది కదా!



అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కుమార్తె ఇందిరా గాంధీ 1954 ఆగస్టు 15న మొదటి భారతరత్న సి. రాజగోపాలాచారికి ఇలా రాశారు: 'మీరు మొదటి భారతరత్న అయినందుకు మేమంతా చాలా సంతోషిస్తున్నాము. చాలా ఏళ్లుగా భారత్‌కు 'రత్నం'గా మీరు గుర్తింపు పొందారు. అది ఇప్పుడు అధికారికంగా ప్రకటించడం చాలా మంచి విషయం.'

53 మంది ఇప్పటివరకు 'భారతరత్న'తో అలంకృతులయ్యారు. వారిలో 18 మందికి మరణానంతరం ప్రకటించారు. నేను 'ఇప్పటి వరకు' అని నొక్కి చెబుతున్నాను. ఎందుకంటే గత కొన్ని రోజులుగా, ఈ గుర్తింపులు వెంటవెంటనే వచ్చేస్తున్నాయి. నేను ఈ అంశంపై మరింతగా చెప్పడానికి ముందు, కొన్ని గణాంకాలను చూద్దాం.

భారతరత్న పురస్కారాలన్నింటినీ వరుస రాష్ట్రపతులే ప్రదానం చేశారు. అయినప్పటికీ ఈ విషయంలో దాదాపుగా దేశ ప్రధానులదే అధికారం. వీరిలో కొందరు ప్రధానులు తాము కూడా దీన్ని పొందారు. నెహ్రూ (1947–64) తనతో కలుపుకొని, 13 మందికి అవార్డును ప్రదానం చేశారు. గుల్జారీలాల్ నందా పరివర్తనా కాలపు బాధ్యత (1966)లో ఉన్నప్పుడు ఒక్క భారతరత్నను ఇచ్చారు. ఇందిరా గాంధీ తన మొదటి ప్రధానమంత్రి పదవీ కాలంలో (1965–77) తనకు ఒకటి, మూడు ఇతరులకు ప్రదానం చేశారు. ఆమె రెండోసారి ప్రధానిగా ఉన్నప్పుడు (1980–84) ఇద్దరికి ఇచ్చారు. రాజీవ్ గాంధీ (1984–89) ఇద్దరికీ, వీపీ సింగ్ (1989– 90) ఇద్దరికీ, పీవీ నరసింహారావు (1991– 96) ఆరుగురికీ, ఐకే గుజ్రాల్ (1997–98) నలుగురికీ, అటల్ బిహారీ వాజ్‌పేయి (1999–2004) ఏడుగురికీ, మన్మోహన్ సింగ్ (2004–14) ముగ్గురికీ ఇచ్చారు. నరేంద్ర మోదీ (2014–) హయాంలో పదిమందికి ప్రకటించారు.

ఇప్పటివరకు అత్యధిక కాలం ప్రధానిగా ఉన్న నెహ్రూ తన పదవీ కాలంలో అత్యధిక సంఖ్యలో 13 భారతరత్నలను ప్రదానం చేశారు. నరేంద్ర మోదీ ఆ తర్వాత అత్యధిక సంఖ్యలో పదిమందికి ఇచ్చారు. భారత రత్నలు ప్రకటించడం 1954లో ఉనికిలోకి వచ్చిందని గుర్తుంచుకుంటే, 'సాంద్రత' పరంగా ఇద్దరు ప్రధానులూ సమానంగా పదేళ్లలో పది మందికి ఇచ్చారు. మరణానంతరం ప్రదానం చేసిన భారతరత్నల సంఖ్యలో మాత్రం మోదీ ముందున్నారు. మరణానంతరం ప్రకటించిన 18 భారతరత్నాలలో మోదీ స్కోరు ఏడు. తదుపరి అత్యధికం పీవీ నరసింహారావుది– మూడు.

భారతరత్న అసలు ప్రకాశాన్ని రెండు పరిణామాలు ప్రభావితం చేశాయి: ఒకటి, మరణానంతరం బహూకరించడం. ముందుగా ఈ అంశాన్ని చేపడదాం. దీనిని 1955 జనవరి 15న, నాటి భారత ప్రభుత్వ గెజిట్ నంబర్ 222 ద్వారా ప్రారంభించారు. అయితే దీన్ని ఒక నియమంగా కాక, ఒక మినహాయింపుగా మాత్రమే చూశారు. ఈ 'సడలింపు' అమలులోకి రావడానికి పదేళ్లు పట్టింది. 1966 జనవరి 11న తాష్కెంట్‌లో అప్పటి ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి మరణించిన కొన్ని గంటల్లోనే ఆయనకు రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ తొలి మరణానంతర భారతరత్నను ప్రకటించారు. రెండవ మరణానంతర భారతరత్నకు మరో పదేళ్లు పట్టింది. ప్రధాని ఇందిరాగాంధీ దాన్ని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కె. కామరాజ్‌కు ప్రకటించారు. అయితే, ఆయన జీవించి ఉంటే, ఆయన జీవిత కాలంలో ఆమె ఆ గౌరవం ఇచ్చివుండేవారు కాదు.

కాంగ్రెస్‌వాద మూలాలతో కూడిన మరణానంతర భారతరత్న కొనసాగుతోంది. అదే సమయంలో 'జీవించి ఉండగా' ఇవ్వడాన్ని అధిగమించింది. మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వాల హయాంలో ప్రదానం చేసిన పదింటిలో ఏడు మరణానంతరమైనవి. అయితే 'అర్హత'కు సంబంధించిన ప్రశ్నలు అనివార్యంగా తలెత్తుతాయి. మరణానంతర గ్రహీతల్లో ప్రధానులు వీపీ సింగ్, చంద్రశేఖర్‌లను వదిలివేయవచ్చా? బిహార్ దివంగత ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు ఈ పురస్కారం లభించినందున, సీఎన్ అన్నాదురైనీ, సాటిలేని ఈఎంఎస్ నంబూద్రిపాద్‌నూ విస్మరించగలమా? మరి మన కాలానికి దగ్గరగా ఉండే ఎం.కరుణానిధి, జ్యోతి బసు సంగతి? ఆచార్య వినోబా భావే మరణానంతరం పొందారు. అలాంటప్పుడు జేబీ కృపలానీ, నరేంద్ర దేవ్ వంటి ఆచార్యులను మరచిపోగలమా? జయప్రకాశ్ నారాయణ్, నానాజీ దేశ్‌ముఖ్ వంటి రాజకీయ చింతనాపరులు మరణానంతరం పొందినప్పుడు, పెరియార్‌కు ఇవ్వకూడదా?

కల్లోల తుఫాన్‌లను దాటి దూసుకొచ్చే సముద్ర పక్షి లాంటి అరుణా అసఫ్ అలీ భారతరత్నను పొందారు. మరింత 'తుఫాను లాంటి' కమలాదేవీ ఛటోపాధ్యాయను వదిలివేయవచ్చా? కాంగ్రెస్ వాళ్లు ఈ ఆలోచనంటేనే విరుచుకుపడతారేమోగానీ ఏ సోషలిస్టు, ప్రజాస్వామ్యవాది రాంమనోహర్ లోహియాను మరచిపోతారు? పునరాలోచన, అధికార రాజకీయ ప్రేరణలతో ఉండే 'ఇబ్బంది' ఇదీ!

భారతరత్న ప్రకాశాన్ని ప్రభావితం చేసిన రెండవ పరిణామం ఏమిటంటే, దానిపై అహంభావపు స్పర్శ. నెహ్రూ, ఇందిరా గాంధీలు ఇద్దరూ తమ పదవీకాలంలో దానిని అంగీకరించకపోయి ఉంటే పురస్కార గొప్పదనాన్ని పెంచి, తమ గొప్పతనాన్నీ పెంచుకునేవారు. వారు దానిని పొందడం అంటే తమకు తామే దండలు మెడలో వేసుకున్నట్టు. మరణానంతర ప్రదానాలు లోపాలకు సంబంధించిన ప్రశ్నలను లేవనెత్తితే, అధికారంలో ఉన్నప్పుడు పొందే ప్రదానాలు వ్యవహారాలకు సంబంధించిన ప్రశ్నలను లేవనెత్తుతాయి. మౌలానా ఆజాద్‌కు కేబినెట్ మంత్రిగా ఉన్నప్పుడు భారతరత్నను ఆఫర్ చేసినప్పుడు ఆయన ఇలా చెప్పారని ప్రతీతి: 'మేము ఇచ్చేవాళ్లలో ఉన్నాం, తీసుకునేవాళ్లలో కాదు.'

నేను ఇలా చెప్పడం ద్వారా ఈ వ్యాసాన్ని పూర్తి చేయాలని అనుకుంటున్నాను: జీవించి ఉన్నప్పుడు ఇవ్వడమే భారతరత్నకు ప్రమాణంగా ఉండనివ్వండి. మరణానంతర ఎంపిక ఒక మినహాయింపుగా ఉండాలి. ఆమె లేదా అతను పదవిలో ఉండేవరకు 'ఇచ్చేవారు'గానే ఉండాలి తప్ప, 'గ్రహీత'లు కావాలని కలలు కనకూడదని ఆశిద్దాం. పదవిలో లేనట్టయితే పురస్కార విలువ పెరుగుతుంది.

అంతర్జాతీయంగానూ, జాతీయ స్థాయిలోనూ గౌరవం పొందిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను ఇటీవల పార్లమెంటులో ప్రధాని మోదీ ప్రశంసించారు. బహుశా ఆయనకు భారతరత్నను ప్రతిపాదించి ఉండొచ్చు, సలక్షణమైన వినమ్రతతో ఆయన తిరస్కరించి ఉండొచ్చు. ఆయనను 'రత్నం'గా చూసిన చాలామందికి అది అధికారికం అయినప్పుడు ఒక సంతృప్తి ఉండదా?

వ్యాసకర్త పశ్చిమ బెంగాల్ మాజీ గవర్నర్, మాజీ దౌత్యవేత్త
('ది హిందుస్థాన్ టైమ్స్' సౌజన్యంతో)

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!



సోషల్ మీడియా

మహానుభావులు



విశ్వాన్ని నియంత్రించే సూత్రాలను గణిత శాస్త్రవేత్తలు ఛేదిస్తారు. మానవ జాతిని నియంత్రించే చట్టాలను తాత్వికులు రూపొందిస్తారు.

– జోసెఫ్ టి. నూనీ, థింకర్

అంతకుమించి...



హిట్లర్ కంటే ముందు బెల్జియంకు చెందిన కింగ్ లియోపోల్డ్ ఉండేవాడు. ఆయన కోటి మంది కాంగోలీయులను హత్యగావించాడు. ప్రపంచంలో అత్యంత నిర్దయుడు హిట్లర్ కాదు, లియోపోల్డ్.

– అడేమోలా, పాన్-ఆఫ్రికనిస్ట్

అందరికీ సొంతం



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ)లో సోరా లాంటి సాఫ్ట్‌వేర్ వచ్చాక, ఇక తర్వాతి తరం ఫిలిం మేకర్స్ ఎవరూ మన ఫిలిం స్కూళ్ల నుంచి రారు. ధారావి లాంటి మురికివాడల్లో యానిమేషన్, కంప్యూటర్స్ చదివే ప్రదేశాల నుంచి వస్తారు.

– శేఖర్ కపూర్, దర్శకుడు

చదువులు - పెళ్లిళ్లు



వైద్యుల్లో, ప్రత్యేకించి రెసిడెంట్లలో పెళ్లయిన బ్యాచిలర్లు ఉండటం సహజం. భర్త పీజీ చదువుతూ ఒక కాలేజీలో, భార్య పీజీ చదువుతూ మరో కాలేజీలో, ఒక్కోసారి వేరే రాష్ట్రంలో ఉంటుంటారు. పెళ్లి వల్ల చదువు దెబ్బతినడం కన్నా, చదువు వల్ల పెళ్లి దెబ్బతింటుంటుంది.

– కార్తీక్ బాలచంద్రన్, వైద్యుడు

ఏమనుకోవాలి?



ఉత్తరప్రదేశ్ గత అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపు మొత్తం ముస్లింల ఓట్లను అందుకున్న సమాజ్‌వాదీ పార్టీ తమ మూడు రాజ్యసభ స్థానాలకు ఒక్క ముస్లింను కూడా నామినేట్ చేయకూడదని నిర్ణయించుకుంది. ముస్లింలకు ఆ పార్టీ ఏం సందేశం ఇవ్వాలని అనుకుంటోంది?

– అర్ఫా ఖానమ్ షేర్‌వానీ, జర్నలిస్ట్

నీరే ప్రాణం



గత ఏడాది ఏప్రిల్ 14 తర్వాత నీటి సరఫరా చేయలేనని అక్కడి ప్రభుత్వం చేతులు ఎత్తేయడంతో ప్రపంచంలో నీళ్లు లేని తొలి నగరంగా కేప్‌టౌన్ నిలిచింది. నీటిని కాపాడుకోకపోతే హైదరాబాద్‌లో కూడా ఆ తరహా సంక్షోభం రావొచ్చు. అలాంటి ప్రతికూల ఫలితం రాకుండా ఉండాలంటే, ప్రతి ఒక్కరూ నీటిని, వాననీటిని సంరక్షించుకోవడానికి పాటుపడాలి.

– కల్పనా రమేశ్, వాననీటి యాక్టివిస్ట్

మారే వయసు



బెనారస్‌లో జరిగినట్టుగా ఇంతకు ముందెప్పుడూ నేను ఇంత వేగంగా వయసు పెరగడం, తగ్గడం జరగలేదు. శ్రీరామ్ భండార్‌కు బ్రేక్‌ఫాస్ట్‌కు బయలుదేరినప్పుడు ఆటోడ్రైవర్ నన్ను 'మాతాజీ' అన్నాడు. వెళ్లాక నాతో కలిసి తినమన్న తర్వాత థ్యాంక్స్ చెబుతూ 'ఆంటీజీ' అన్నాడు. మళ్లీ తిరిగి వచ్చేటప్పుడు 'దీదీ' (అక్క) అన్నాడు. అంతా పూరీ – సబ్జీ మహిమ.

– ఘజాలా వాహెబ్, సంపాదకురాలు

ఇన్ బాక్స్

ఈ ఎమ్మెల్యేకు న్యాయం కావాలి

రాజకీయ ప్రత్యర్థుల కుట్రలో భాగంగా హత్య కేసులో ఇరికించబడి ఎమ్మెల్యే పదవి కోల్పోయి న్యాయం కోసం పోరాడుతున్నాడు ఓ ఎమ్మెల్యే. అతని పేరు కామ్రేడ్ మనోజ్ కుమార్ మంజిల్. నిరుపేద దళిత కుటుంబం నుంచి వచ్చాడు. 36 ఏండ్లకే బిహార్ రాష్ట్రంలోని అజియోన్ (ఎస్సీ) నియోజకవర్గం నుంచి 2020లో సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ అభ్యర్థిగా గెలుపొందాడు. కపుర్డిహారా (దేవ్)కు చెందిన నిరుపేద దళిత కూలీ దంపతులకు మనోజ్ 1984లో జన్మించాడు. 1970 ప్రాంతంలో వారి గ్రామం హదియబాద్ భూస్వామ్య శక్తుల చేతుల్లో బూడిదయ్యింది. అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. అటువంటి పరిస్థితుల్లో మనోజ్ తల్లి ప్రాణాలతో బయటపడింది. భూస్వామ్య శక్తులు, 'రణవీర్ సేన' ఆరాచకాలకు ఆ కుటుంబం ఎదురొడ్డి నిలబడింది. విద్యార్థి సంఘం నాయకునిగా గ్రామీణ పేద కుటుంబాల పిల్లలకు విద్యను నిజమైన హక్కుగా మార్చడానికి 'సడక్ పే స్కూల్' ఉద్యమం నడిపాడు మనోజ్. అధ్వాన్నమైన పాఠశాలల దుఃస్థితిపై రోడ్లపై సింబాలిక్ తరగతులు నిర్వహించడం ద్వారా నిరసన వ్యక్తం చేసేవారు. అప్పటి నితీష్ కుమార్ ప్రభుత్వం దిగిరాక తప్పలేదు. ప్రాథమిక విద్యా పథకాల అమలుకు ఈ పోరాటం ప్రభుత్వాన్ని కదిలించింది. ఆ తర్వాత విప్లవ యువజన సంఘం (ఆర్‌వైఏ) జాతీయ అధ్యక్షుడిగా ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నాడు మనోజ్. బిహార్ శాసన సభకు 2020 నవంబర్‌లో జరిగిన ఎన్నికలలో రెండో ప్రయత్నంలో అజియాన్ నియోజక వర్గం నుంచి విజయభేరి మోగించాడు.

ప్రజా జీవితంలో 30కి పైగా కేసులు ఎదుర్కొన్నాడు. ఐదు సార్లు జైలుకెళ్లాడు. 2015 ఎన్నికల సమయంలో భోజ్పూర్ జిల్లా అజింబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఓ హత్య కేసులో మనోజ్‌తో పాటు 22 మందిని నిందితులుగా చేర్చారు. జైలు నుంచి మొదటిసారి పోటీ చేసి 35 వేల పైచిలుకు ఓట్లను సాధించి మూడో స్థానంలో నిలిచాడు. ఈ ఫిబ్రవరి 13న మనోజ్ మంజిల్‌తో పాటు 22 మంది ఇతర సహచరులకూ 'అరా' సివిల్ కోర్టు... పైన పేర్కొన్న కేసులో దోషులుగా పేర్కొంటూ జీవిత ఖైదు విధించింది. దీంతో ఎమ్మెల్యేపై అనర్హత వేటు పడింది. ఇప్పుడు అతడి తరఫున ప్రజలు న్యాయపోరాటం చేస్తున్నారు.

– మామిండ్ల రమేష్ రాజా । సీపీఐ (ఎమ్ఎల్) లిబరేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి

తప్పు చేస్తే... చర్యలు తప్పవు!

అభిప్రాయం



శ్యామ్ సుందర్ వరయోగి

'చట్టం ముందు అందరూ సమానమే', 'చట్టం ఎవరికీ చుట్టం కాదు', 'చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది' లాంటి మాటలు ఎక్కువగా చెప్పేది రాజకీయ నాయకులే. అయితే తాము చేసిన నేరాల విషయంలో చట్టం కల్పించుకునే సరికి చట్టాన్ని వారే విమర్శించడం కనిపిస్తోంది.

దేశంలో ప్రధానిగా నెహ్రూ ఉన్న కాలంలోనే 1956లో జరిగిన దాదాపు కోటి 2 లక్షల రూపాయల ముంద్రా స్కామ్ మొట్ట మొదటి కుంభకోణంగా చెప్పవచ్చు. ఆ తర్వాత మారుతి కుంభకోణం లాంటివి జరిగినా రాజీవ్ గాంధీ హయాంలో జరిగిన బోఫోర్స్ కుంభకోణం, 1992లో జరిగిన స్టాక్ ఎక్స్ఛేంజ్ కుంభకోణం, 200 కోట్ల విలువైన స్టాంప్ పేపర్ల కుంభకోణం, 2జీ స్పెక్ట్రమ్ కుంభకోణం, బొగ్గు కుంభకోణం, దక్కన్ హెరాల్డ్ కుంభకోణం, హవాలా కుంభకోణం, కామన్వెల్త్ గేమ్స్ కుంభకోణం ఇలా చెప్పుకుంటూ పోతే బోలెడన్ని ఉన్నాయి. అయితే ప్రధాన కుంభకోణాలన్నింటిలోనూ కాంగ్రెస్ అధినాయకులైన రాజీవ్ గాంధీ, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రాతో పాటు ఆ పార్టీ ముఖ్యనాయకులు నిందితులుగా ఉండడం గమనార్హం. అలాగే బిహార్‌లో 1985 నుంచి 1995 మధ్య జరిగిన రూ. 930 కోట్ల విలువైన పశువుల దాణా కుంభకోణంలో అప్పటి బిహార్ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ జైలు పాలయ్యారు.

అయితే లాలూప్రసాద్ యాదవ్ కేంద్ర రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో నిరుద్యోగుల నుంచి భూమిని లంచంగా తీసుకొని ఉద్యోగాలు ఇచ్చినట్లు లాలు ప్రసాద్ యాదవ్, ఆయన భార్యా పిల్లలపై సీబీఐ జూలై 2023లో చార్జిషీట్ దాఖలు చేసింది. ఇటీవల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా చార్జిషీట్ దాఖలు చేసి విచారణ చేపట్టింది. అయితే కేంద్రం పక్షపాతంతో వ్యవహరిస్తోందంటూ ఈ కుంభకోణానికి



రాష్ట్రీయ జనతా దళ్ రాజకీయ రంగు పులిమే ప్రయత్నం చేస్తున్నది.

అలాగే పశ్చిమబెంగాల్‌లో ప్రజాపంపిణీ వ్యవస్థలో జరిగిన దాదాపు రూ. 10,000 కోట్ల కుంభకోణంలో నిందితుడైన తృణమూల్ కాంగ్రెస్ (టీఎమ్‌సీ) పార్టీ నాయకుడు షాజహాన్ షేక్ ఇంటికి విచారణకు వెళ్ళిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులపై అదే పార్టీకి చెందిన కార్యకర్తలు దాడి చేసి తీవ్రంగా గాయపరచడం సంచలనం కలిగించింది. భూ కుంభకోణంలో అరెస్టయిన జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్ తన పదవికి రాజీనామా చేయాల్సి రాగా తనపై కేంద్రం కక్ష సాధిస్తుందనడం నేటి నేతల మనస్తత్వాలను తెలియజేస్తుంది. మరో సంచలనమైన ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఏకంగా కేజ్రీవాల్ ప్రభుత్వం ప్రయివేట్ సంస్థలకు లబ్ధి చేకూరేలా కొత్త మద్యం పాలసీనే తీసుకువచ్చినట్లు విచారణ సంస్థలు చెబుతున్నాయి. ఈ కుంభకోణంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు కవితతోపాటు పలు సంస్థలకు చెందిన ప్రముఖులు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక ఎమ్‌పీ, అతని కుమారుడు విచారణ ఎదుర్కొన్నారు. ఇదే లిక్కర్ స్కాంలో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, ఆ రాష్ట్ర మంత్రి సత్యేంద్ర జైన్ అరెస్టయ్యారు.

ఇటీవల కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక ఎమ్‌పీ సంస్థలో దొరికిన రూ. 600 కోట్లకు పైగా నగదును లెక్కించడానికే 5, 6 రోజులు పట్టిందంటే కాంగ్రెస్ నాయకుల బ్లాక్ మనీ ఇంకెంత ఉందో అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఈ రకంగా ఆ యా పార్టీల నాయకులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ కూడా కేంద్ర ప్రభుత్వం, విచారణ సంస్థలు తమపై రాజకీయంగా కక్ష సాధిస్తున్నాయని ఎదురుదాడి చేయడం దారుణం. తాము సక్రమంగా ఉంటే ప్రజల ముందు తలదించుకొని, జైలు పాలు కామనే సత్యాన్ని నిందితులంతా గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్

వివేకవంతుల లక్షణం

అంతా బాగున్నప్పుడు ఏమో కానీ... తలపెట్టిన పని ఏదీ సరిగా ముందు కెళ్ళక, ఊహించని విధంగా మధ్యలో ఇబ్బందులు ఎదురై, పెట్టిన డబ్బు నష్టమై, ధైర్యం కోల్పోయేలా చేసే ఆపదలో మాత్రం దేవుడు తప్పనిసరిగా గుర్తుకొస్తాడు. అందుకే ఆనందంలో గడిచేది అసలు జీవితమే కాదని విజ్ఞులు అంటారు. కష్టాల్లేని జీవితాన్ని గడపడానికి ఏ విశేషమైన ప్రతిభ అవసరం లేదు. కళ్ళు మూసుకుని

జ్యోతిర్మయం

కూర్చున్నా గడిచిపోతుంది. అయితే, కాలం ఎప్పుడూ ఒకేలా వుండదు. చూస్తూండగానే సుఖాల కాలం అంతమై పోయి, కష్టం కరుకుదనం మనసుకు, శరీరానికి తగలడం మొదలవుతుంది. అప్పుడు దేవుని గురించిన ఆలోచనల వైపు మనసు మళ్ళుతుంది. ఏ పూజలు చేస్తే కష్టాల కాలం నుంచి తొందరగా బయటపడి, మళ్ళీ సుఖాలలోకి అడుగు పెడతామా అని ఎదురు చూస్తాం.

కానీ, ఎదురు చూసినంత తొందరగా పరిస్థితులలో మార్పులు రావు. రేపు తెల్లవారితే ముంగిట్లో అంతా మునుపటి సుఖమే అన్న భావనతో ముందు రోజు రాత్రి నిద్ర పోతాం. తెల్లవారి చూస్తే మళ్ళీ అదే పరిస్థితి గోచరిస్తుంది. నిరుత్సాహం కలుగుతుంది. అలా కష్టాల కాలం పెరిగే కొలదీ సహనం కోల్పోయి 'ఏం తప్పు చేశామని, ఇన్ని కష్టాలు పెడుతున్నాడు దేవుడు!' అని ఏకంగా దేవుడినే నిదించడం మొదలు పెడతాం. అదిగో, సరిగ్గా అదే చేయదగిన పని కాదని సారంగు తమ్మయ రచించిన 'వైజయంతీ విలాసం' కావ్యం ప్రథమాశ్వాసంలోని ఈ క్రింది పద్యంలో సరళమైన మాటలలో చెప్పబడింది.

కారణము లేక చెందవు /ధారుణి నాపదలు సంపదలు, నిందులకై
యారటపడి సర్వేశ్వరు/దూఱుట గోరుటయు వలదు తోయజ నయనా!

ఈ లోకంలో కష్టాలు సంభవించడం కానీ, సుఖసంపదలు దక్కడం కానీ కారణం లేకుండా జరగవు. ఆ సత్యాన్ని గ్రహించలేక కష్టం వచ్చినపుడు పరమాత్ముని నిందించడం, సుఖంగా కాలం గడుస్తున్న రోజులలో మితిలేని కోరికలు కోరడం తగదు. అది గ్రహించి సంయమనంతో మెలగడం వివేకంతో కూడిన పని అవుతుంది.

– భట్టు వెంకటరావు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 425 9899

తెలంగాణలో గ్రూప్‌-1 నోటిఫికేషన్‌ రద్దు

సాక్షి, హైదరాబాద్‌: వివిధ ప్రభుత్వ శాఖల్లో 503 గ్రూప్‌-1 ఉద్యోగాల భర్తీ కోసం 2022 ఏప్రిల్‌ 26న జారీ చేసిన ఉద్యోగ నియామకాల ప్రకటనను తెలంగాణ స్టేట్‌ పబ్లిక్‌ సర్వీస్‌ కమిషన్‌ (టీఎస్‌పీఎస్సీ) రద్దు చేసింది. తాజాగా 563 గ్రూప్‌-1 ఉద్యోగాల భర్తీకి సోమవారం సాయంత్రం నోటిఫికేషన్‌ జారీ చేసింది. ఈ మేరకు 18 శాఖల్లో 563 పోస్టులకు సంబంధించిన ప్రిలిమ్స్‌ రాత పరీక్ష కోసం ఈ నెల 23 నుంచి ఆన్‌లైన్‌ పద్ధతిలో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు కమిషన్‌ వెల్లడించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత తొలిసారిగా భారీ సంఖ్యలో గ్రూప్‌-1 ఉద్యోగాల భర్తీకి టీఎస్‌పీఎస్సీ 2022 ఏప్రిల్‌ 26న నోటిఫికేషన్‌ జారీ చేయడం తెలిసిందే. అవకతవకలకు తావు లేకుండా ఉద్యోగాల భర్తీ కోసం అప్పటి ప్రభుత్వం ఇంటర్వ్యూలను రద్దు చేసింది. 503 ఉద్యోగాల కోసం ఏకంగా 3,80,081 మంది దరఖాస్తు చేసుకున్నారు. 2022 అక్టోబర్‌ 16న గ్రూప్‌-1 ప్రిలిమినరీ పరీక్షలను నిర్వహించింది. 2023 ఏడాది ఆగస్టులో మెయిన్‌ పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. కానీ ఆ తర్వాత అనేక ఆసక్తికరమైన సంఘటనలు జరిగాయి. ఈ క్రమంలో కాంగ్రెస్‌ పార్టీ అధికారంలోకి రావడం, టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన చేపట్టడం, కొత్త కమిషన్‌ను ఏర్పాటు చేయడం లాంటి పరిణామాలు వరుసగా చోటు చేసుకున్నాయి. తాజాగా గ్రూప్‌-1 నోటిఫికేషన్‌ను రద్దు చేస్తున్నట్లు టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది.

దక్షిణ మధ్య రైల్వే
ఇ-టెండరు కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా)
PUB/0171
భారత రాష్ట్రపతి తరఫున చీఫ్‌ ఎలక్ట్రికల్‌ ఇంజినీర్‌ (కన్‌స్ట్రక్షన్‌), దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్‌ వారు దిగువ తెలిపిన పనుల కోసం సింగిల్‌ ప్యాకెట్‌ టెండరింగ్‌ విధానంలో ఇ-టెండరు కోరుతున్నారు.
క్ర.సం. 01, NIT No. : E(GS)/CN/2023-24, తేది : 19.02.2024. పని పేరు : టెండరు నం. 18-2023-24-E-CN-GS : GNT-GTL డబ్లింగ్‌ మరియు KZJ-KI 3వ లైన్‌ పనులకి సంబంధించి SC, GTN, GTL డివిజన్‌లో వివిధ ప్రదేశాల వద్ద ట్రాక్‌ మెషిన్‌ సైడింగ్స్‌కు ఎలక్ట్రికల్‌ అరేంజ్‌మెంట్స్‌. వివరాలు : అంచనా వ్యయం : రూ. 93705174.34. బయానా : రూ. 618500.00. డాక్యుమెంట్‌ ధర : లేదు. పూర్తిచేయు కాల వ్యవధి: 12 (నెలలు). ముగింపు తేది: 11.03.2024న 15.00 గం.లు.
1) బిడ్‌ డాక్యుమెంట్‌ మరియు ఇతర వివరాల కోసం వెబ్‌సైట్‌ https://ireps.gov.inకు లాగిన్‌ కావలెను.
2) బయానా డిపాజిట్‌ మరియు టెండరు డాక్యుమెంట్‌ ధర చెల్లింపును IREPS లో లభించే నెట్‌ బ్యాంకింగ్‌ / పేమెంట్‌ గేట్‌వే సదుపాయాల ద్వారా మాత్రమే చేయవలెను.
3) టెండరుదారులు తమ ఆఫర్లను టెండరు దాఖలు కాలంలో ఆన్‌లైన్‌లో దాఖలు చేయాలి. అది టెండరు ముగింపునకు పదిహేను రోజులు ముందు ఉటుంది.
4) టెండరుదారులు టెండరు దాఖలు కాలం ప్రారంభ తేదీ వరకు ఏవైనా సవరణలు (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేసినవి) కోసం చూడవలెను.
దిప్యూటీ చీఫ్‌ ఎలక్ట్రికల్‌ ఇంజినీర్‌ (కన్‌స్ట్రక్షన్‌), సికింద్రాబాద్‌
A0201
తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌ కోసం దర్శించండి వెబ్‌సైట్‌ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in

మానసిక ఆరోగ్య సంరక్షణలో ఏపీ భేష్‌

రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు కేంద్ర ఆరోగ్య శాఖ ప్రశంస

- త్వరలోనే ప్రత్యేకంగా తెలుసుకుంటామన్న ఆ శాఖ అడిషనల్‌ సెక్రటరీ
- ఇటీవల ఢిల్లీలో మెంటల్‌ హెల్త్‌ వర్క్‌ షాప్‌
- రాష్ట్రాల్లో మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం అమలుపై సమీక్ష

సాక్షి, అమరావతి: ప్రజల మానసిక ఆరోగ్య సంరక్షణకు ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు భేషుగ్గా ఉంటున్నాయని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రశంసించింది. దేశంలో మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సేవలందించడం, వారి హక్కులను కాపాడటమే లక్ష్యంగా మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టాన్ని 2017లో కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. చట్టం అమలుపై రాష్ట్రాలకు పలు మార్గదర్శకాలిచ్చింది. కాగా, చట్టం అమల్లో భాగంగా సీఎం జగన్‌ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలను ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉన్నాయని ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన నేషనల్‌ మెంటల్‌ హెల్త్‌ వర్క్‌షాప్‌లో కేంద్ర ఆరోగ్య శాఖ కితాబిచ్చింది. మన రాష్ట్రం అవలంభిస్తున్న విధానాలను త్వరలో ప్రత్యేకంగా తెలుసుకుంటామని కేంద్ర ఆరోగ్య శాఖ అడిషనల్‌ సెక్రటరీ ఎల్‌ఎస్‌ ఛాంగ్సన్‌ పేర్కొన్నారు.


నేషనల్‌ మెంటల్‌ వర్క్‌షాప్‌లో రాష్ట్రానికి ఇచ్చిన మెమెంటోతో ఎస్‌ఎంహెచ్‌ఏ సీఈవో డీఎంఈ నరసింహం, ప్రత్యేకాధికారి డాక్టర్‌ నీలిమ

ప్రత్యేక బోర్డ్‌ల ఏర్పాటు

మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం అమల్లో భాగంగా ప్రభుత్వం ఇప్పటికే స్టేట్‌ మెంటల్‌ హెల్త్‌ అథారిటీ(ఎస్‌ఎంహెచ్‌ఏ)తో పాటు, విశాఖపట్నం, ఎన్టీఆర్‌, వైఎస్సార్‌, తిరుపతి జిల్లాల్లో రీజినల్‌ రివ్యూ బోర్డ్‌ల ఏర్పాటును చేపట్టింది. ఎస్‌ఎంహెచ్‌ఏలో రాష్ట్రంలో మానసిక రోగులకు చికిత్సలు అందించేలా ఆస్పత్రుల రిజిస్ట్రేషన్‌ ప్రక్రియ మొదలైంది. ఇప్పటి వరకూ 52 మెంటల్‌ హెల్త్‌ ఇన్‌స్టిట్యూషన్‌లు రిజిస్టర్‌ చేసుకున్నాయి. మరోవైపు మానసిక స్థితి సరిగా లేక, రోడ్లపై తిరిగే నిరాశ్రయులను ఆదుకునే చర్యల్లో భాగంగా శ్రద్ధ రిహెబిలిటేషన్‌ ఫౌండేషన్‌తో వైద్య శాఖ ఎంవోయూ చేసుకుంది. మానసిక స్థితి సరిగా లేక రోడ్లపై తిరిగే వారిని గుర్తించి శ్రద్ధ ఫౌండేషన్‌ ద్వారా చికిత్సలు అందిస్తున్నారు. ఇలా ఇప్పటి వరకూ వంద మంది బాధితులకు చికిత్సలు అందించి, వారి కుటుంబ సభ్యుల వద్దకు చేర్చారు. మరోవైపు యువతలో ఆత్మహత్యల నియంత్రణకు ఎమోషనల్‌ అసెస్‌మెంట్‌ ఆఫ్‌ స్టూడెంట్స్‌ బై ఎడ్యుకేటర్స్‌, రెఫరల్‌ ఇన్‌ ఏపీ(ఈఏఏస్‌ఈ) కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. నిమ్‌హాన్స్‌, అమెరికన్‌ అసోసియేషన్‌ ఆఫ్‌ ఫిజిషియన్స్‌ ఆఫ్‌ ఇండియా ఆరిజన్‌(ఆపీ) వంటి ప్రముఖ సంస్థలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నాయి. ఇప్పటి వరకూ మూడు వేల మందికిపైగా ఎంబీబీఎస్‌ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు.

పెళ్లింట.. 'సిద్ధం' నగారా!

గోరింటాకుతో పండిన అక్షరాలు




ఎమ్మెల్యే శివకుమార్‌ సమక్షంలో 'సిద్ధం' అంటున్న వధూవరులు

తెనాలి: ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ శ్రేణుల ను ఎన్నికలకు సమాయత్తం చేస్తూ నిర్వహిస్తున్న 'సిద్ధం' సభలు పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ఆయా సభల్లో ఒకదానికి మించి మరొకదానిలో లక్షలాదిగా జనం పాల్గొంటూ తమ ఉత్సాహాన్ని చాటుతున్నారు. సభల్లో పాల్గొనలేనివారు కూడా ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించేందుకు తాము కూడా సిద్ధం అని చెబుతున్నారు. స్థానిక లెక్చరర్స్‌ కాలనీలోని మమత కన్వెన్షన్‌ హాల్లో సోమవారం జరిగిన డాకా వారి పెళ్లి సందడి ఇందుకో నిదర్శనం. వధూవరులను ఆశీర్వదించేందుకు వెళ్లిన స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌కు వధూవరుల కుటుంబ సభ్యులు గోరింటాకుతో అరచేతుల్లో పండించిన 'సిద్ధం' అన్న అక్షరాలను ప్రదర్శించి ఆశ్చర్యానికి గురిచేశారు. ఎన్నికలకు తామూ సిద్ధంగా ఉన్నామని చెప్పడం, వధూవరులు గళం కలపడంతో ఎమ్మెల్యే శివకుమార్‌, ఆయనతో ఉన్న పార్టీ నేతలు సంతోషంతో మురిసిపోయారు.

నయనానందం.. నారసింహుని కల్యాణం

అంతర్వేదికి పోటెత్తిన భక్తజనం



సాక్షి, అమలాపురం: డాక్టర్‌ బీఆర్‌ అంబేద్కర్‌ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అంతర్వేదిలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి వార్షిక తిరు కల్యాణోత్సవం నయనానందకరంగా సాగింది. వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు, వేలాది మంది భక్తుల గోవింద నామస్మరణల మధ్య కల్యాణం వైభవంగా జరిగింది. సోమవారం అర్ధరాత్రి 12.29 గంటలకు అరుద్ర నక్షత్రయుక్త వృశ్చిక లగ్న పుష్కరాంశంలో అంగరంగ వైభవంగా కల్యాణ వేడుక నిర్వహించారు. వైష్ణవ సంప్రదాయబద్ధంగా వైఖానస ఆగమానుసారం ప్రధానార్చకుడు పాణింగిపల్లి శ్రీనివాస కిరణ్‌ ఆధ్వర్యంలో స్థానాచార్య వింజమూరి రామ రంగాచార్యులు, వేదపండితుడు చింతా వెంకటశాస్త్రి పర్యవేక్షణలో అర్చక బృందం కల్యాణ క్రతువును నిర్వహించింది. ఆనవాయితీ ప్రకారం అన్నవరం, టీటీడీ దేవస్థానం తరఫున స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. తొలుత స్వామివారికి పంచముఖ ఆంజనేయస్వామి, కంచుగరుడ వాహనాలపై గ్రామోత్సవం నిర్వహించారు. కాగా, మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు రథోత్సవం నిర్వహించనున్నారు. అంతర్వేదికి కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురం, నరసాపురం, భీమవరం నుంచి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేశారు.

ఎస్టీయూ అధ్యక్షుడిగా లంకలపల్లి సాయి శ్రీనివాస్‌

రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక



సాక్షి, అమరావతి/భీమవరం: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి శ్రీనివాసరావు, ఎన్నికల పరిశీలకులు ప్రతాప్‌రాజు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం 77వ వార్షిక కౌన్సిల్‌ సమావేశాలు పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జరిగాయని తెలిపారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా లంకలపల్లి సాయి శ్రీనివాస్‌, ప్రధాన కార్యదర్శిగా మల్లు రఘునాథరెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా కె.కోటేశ్వరరావు, ఉపాధ్యాయ వాణి సంపాదకుడిగా గాజుల నాగేశ్వరావు ఎన్నికయ్యారని పేర్కొన్నారు. ఆరుగురు అసోసియేట్‌ అధ్యక్షులు, 13 మంది ఉపాధ్యక్షులు, అదనపు కార్యదర్శులు, కార్యదర్శులు, ఆర్థిక కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కౌన్సిల్‌ సమావేశాల్లో 12వ పీఆర్సీ ఆలస్యం అవుతున్నందున వెంటనే 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని, జీవో 117 రద్దుపై తీర్మానించినట్లు పేర్కొన్నారు.

ఎన్నికలపై 'ఫేక్‌' ప్రచారం

సాక్షి, అమరావతి: సామాజిక మాధ్యమాల్లో ఎన్నికల షెడ్యూల్‌పై అసత్య ప్రచారం జరుగుతోందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఏపీ సీఈవో పేరుతో చేస్తున్న ఫేక్‌ షెడ్యూల్‌ న్యూస్‌ను తీవ్రంగా ఖండించింది. సామాజిక మాధ్యమాల్లో ప్రచారంలో ఉన్న సమాచారానికి తమకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేసింది.

టెండర్‌ ప్రకటన
ఆంధ్రప్రదేశ్‌ ప్రభుత్వము దేవదాయ ధర్మదాయ శాఖ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
శ్రీ నాగేశ్వరస్వామి వారి దేవస్థానము
గ్రిద్దలూరు గ్రామము, సైదాపురం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
శ్రీ నాగేశ్వర స్వామి వారి దేవస్థానము పునః నిర్మాణము చేయుట కొరకు ఈ-ప్రొక్యూర్‌మెంట్‌ ద్వారా టెండర్లు పిలిచి వున్నారు. ఆసక్తి కలిగిన వారు క్రింది వెబ్‌సైటు నందు టెండర్‌ వివరముల కొరకు చూడవచ్చును. వెబ్‌సైటు అడ్రస్‌ https://tender.apeprocurement.gov.in// అను వెబ్‌సైటు నందు టెండర్‌ వివరములు చూడవచ్చును.
ఇట్లు : పర్సన్‌ - ఇన్‌ - మేనేజ్‌మెంట్‌

శ్రీశారదా పీఠానిది జ్ఞాన పరంపర

- శ్రీశారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి
- ఘనంగా ముగిసిన పీఠం వార్షికోత్సవాలు


పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న స్వామీజీలు

పెందుర్తి: వేల ఏళ్ల చరిత్ర లేకపోయినా రాజశ్యామల అమ్మవారి అనుగ్రహంతో ఉద్భవించిన పీఠం శ్రీశారదా పీఠమని పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి చెప్పారు. వారసత్వపు ఆస్తి లాంటిది కాకపోయినా పీఠానిది జ్ఞాన పరంపర అని అన్నారు. విశాఖ శ్రీశారదా పీఠం వార్షికోత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. మహారుద్ర సహిత రాజశ్యామల యాగానికి మహా పూర్ణాహుతి జరిగింది. స్వామీజీ అనుగ్రహ భాషణం చేస్తూ.. పరమ గురువులు సచ్చిదానందేంద్ర స్వామి సంస్కృత గ్రంథాలను ఆక్స్‌ఫర్డ్‌ సంస్థ ప్రచారం చేస్తోందన్నారు. ఈ కారణంగానే తమ పీఠం వారసత్వపు హక్కుగా వచ్చిన ఆస్తి కన్నా గొప్పదని చెప్పారు. యావత్‌ భారతావనిలో రాజశ్యామల గురించి శోధిస్తే గూగుల్‌ కూడా విశాఖ శ్రీశారదా పీఠాన్నే చూపిస్తుందని తెలిపారు. రాజశ్యామల అమ్మవారు ఎవరికీ తెలియని నిగూఢమైన ఉపాసన దేవత అని చెప్పారు. మరుగున పడిన రాజశ్యామల ఉపాసనా విధానాన్ని తెరమీదకు తీసుకు వచ్చిందీ.. కీర్తించింది తమ పీఠమేనన్నారు. దైవిక, ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో విశాఖ శ్రీశారదా పీఠం పేరు గడించిందంటే అది అమ్మవారి కృప మాత్రమేనన్నారు. కొందరు దుర్మార్గపు మనస్తత్వంతో విశాఖ శ్రీశారదాపీఠాన్ని చిదిమేయాలని చూసినా అమ్మవారి కృపతో అది సాధ్యం కాలేదని చెప్పారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత, మహా మహోపాధ్యాయ డాక్టర్‌ గొల్లపల్లి శ్రీరామకృష్ణశర్మ రచించిన రాజశ్యామల గద్యాన్ని స్వామీజీ, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి ఆవిష్కరించారు. ప్రవచన కర్త విభీషణ శర్మకు విశాఖ శ్రీశారదాపీఠం ప్రవచన విశారద బిరుదును ప్రదానం చేసింది. పలువురు పండితులను స్వామీజీలు సత్కరించారు.

టెట్‌, టీఆర్‌టీ నిర్వహణపై విచారణ రేపటికి వాయిదా

ఎస్జీటీ పోస్టుల భర్తీపై విచారణ నేటికి వాయిదా

సాక్షి, అమరావతి: ఏపీ ఉపాధ్యాయ భర్తీ పరీక్ష (టీఆర్‌టీ), ఏపీ టీచర్‌ అర్హత పరీక్ష (టెట్‌) నిర్వహణకు సంబంధించిన పూర్తి వివరాలను తమ ముందుంచాలని హైకోర్టు సోమవారం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్‌ గన్నమనేని రామకృష్ణప్రసాద్‌ ఉత్తర్వులు జారీ చేశారు. టీఆర్‌టీ, టెట్‌ పరీక్షల నోటిఫికేషన్లను సవాల్‌ చేస్తూ శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఎం.పెద్దిరాజు, మరో నలుగురు హైకోర్టులో పిటిషన్‌ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై జస్టిస్‌ రామకృష్ణ ప్రసాద్‌ సోమవారం విచారణ జరిపారు. పిటిషనర్ల తరఫున సీనియర్‌ న్యాయవాది బి.ఆదినారాయణరావు వాదనలు వినిపిస్తూ.. టీఆర్‌టీ నిర్వహణ కోసం ఈ నెల 12న, టెట్‌ పరీక్ష నిర్వహణకు 8న నోటిఫికేషన్లు జారీ చేశారని తెలిపారు. టెట్‌లో అర్హత సాధించిన వారు టీఆర్‌టీకి హాజరయ్యేందుకు అర్హులన్నారు. టెట్‌ ఫలితాలను మార్చి 14న విడుదల చేస్తారని, ఆ మరుసటి రోజే అంటే మార్చి 15న టీఆర్‌టీ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. టెట్‌ పరీక్ష సిలబస్‌ చాలా ఎక్కువని, ఆ పరీక్షకు హాజరయ్యేందుకు ఉన్న గడువు కేవలం 19 రోజులు మాత్రమేనన్నారు. ఇది ఎంత మాత్రం సరిపోదన్నారు. టీఆర్‌టీ పరీక్షకు సైతం తక్కువ సమయమే ఉందన్నారు. అధికారులు హడావుడిగా రెండు పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. వాదనలు విన్న న్యాయమూర్తి పూర్తి వివరాలను తమ ముందుంచాలని ప్రభుత్వ న్యాయవాదిని ఆదేశించారు. విచారణను బుధవారానికి వాయిదా వేశారు. ఇదిలా ఉంటే, సెకండరీ గ్రేడ్‌ టీచర్‌ (ఎస్‌జీటీ) పోస్టుల భర్తీకి బీఈడీ అభ్యర్థులను అనుమతించడాన్ని సవాల్‌ చేస్తూ దాఖలైన వ్యాజ్యంలో విచారణ మంగళవారానికి వాయిదా పడింది.

'సిద్ధం' సభలతో ప్రతిపక్షాల వెన్నులో వణుకు: మంత్రి సీదిరి



వజ్రపుకొత్తూరు : సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్న రాప్తాడు, భీమిలి, ఏలూరు సిద్ధం సభలతో ప్రతిపక్షాల వెన్నులో వణుకు పుడుతోందని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి డాక్టర్‌ సీదిరి అప్పలరాజు అన్నారు. శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం చినవంక గ్రామంలో సోమవారం గ్రామ సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాప్తాడు సిద్ధం సభ దేశ చరిత్రలోనే నిలిచిపోతుందని, ఇది సభ కాదని మహాసభగా అభివర్ణించారు. విజయవంతమైన మహాసభలను చూసి ఓర్వలేక ఎల్లో మీడియా దిగజారుడు రాతలు రాసి సభల స్థాయిని తగ్గించాలని చూస్తోందని మండిపడ్డారు. వైఎస్‌ జగన్‌ను మళ్లీ సీఎం చేయడానికి జనమంతా సిద్ధంగా ఉన్నారన్నదానికి సంకేతమే రాప్తాడు సభగా చెప్పారు. రానున్న రోజులు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలవని మంత్రి తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌ ప్రభుత్వం
పంచాయతీరాజ్‌ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్‌ టెండరు ప్రకటన
నెం.24/2023-24/టి2, నిట్‌ నెం.322 టు 399 తేది: 17.02.2024
గుంటూరు జిల్లా పరిధిలోని వివిధ నియోజకవర్గములో రోడ్ల మరమ్మతులు మరియు పునరుద్ధరణ నిధుల క్రింద మంజూరైన 78 పనులకు అంచనా విలువ: రూ.1066.80 లక్షలకు టెండర్లు తేది. 20-02-2024 నుండి ఇ-మార్కెట్‌ ప్లేస్‌ www.apeprocurement.gov.in. ద్వారా కోరబడుచున్నవి.
సం/- కార్యనిర్వాహక ఇంజినీర్‌ (పి.ఆర్‌), పి.ఐ.యు డివిజన్‌, గుంటూరు
DIPR RO No.13070/CL/Advt/1/1/2021-22, Dt: 19.02.2024

ఆంధ్రప్రదేశ్‌ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
నిట్‌ నెం. 32/టి.ఓ/23-24, ఇ-ప్రొక్యూర్‌మెంట్‌ టెండరు నోటీస్‌ తేది :16.02.2024
కార్యనిర్వాహక ఇంజినీరు (ర.భ) డివిజను, ఏలూరులో 10 రోడ్ల పనులకు మరియు 2 భవనముల పనులకు అంచనా విలువ : రూ.300.00 లక్షలకు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు స్వీకరించు తేదిలు : 22.02.2024 నుండి 28.02.2024 వరకు. ఇతర వివరాలను http://tender.apeprocurement.gov.in లో చూడవచ్చును. ఫోన్‌. 08812-230361
సం/- కార్యనిర్వాహక ఇంజినీర్‌, (ర.భ), ఏలూరు
DIPR RO No.13061/CL/Advt/1/1/2021-22, Dt: 19.02.2024

ఆంధ్రప్రదేశ్‌ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్‌ టెండరు ప్రకటన
NIT No.62-72/TA/SE(R&B) NLR/2023-24 తేది: 14.02.2024
SPSR నెల్లూరు మరియు తిరుపతి జిల్లాలలో 11 PHC బిల్డింగ్‌ పనుల కోసం ఇ-ప్లాట్‌ఫామ్‌ ద్వారా ఆన్‌లైన్‌ టెండర్లు కోరబడుచున్నవి. అంచనా విలువ: రూ.550.00 లక్షలు. టెండర్లను ఏపిఇ-మార్కెట్‌ ప్లేస్‌ అంటే www.apeprocurement.gov.in నుండి 20.02.2024 మ.3 గం. నుండి డౌన్‌లోడ్‌ చేసుకోవచ్చును. టెండర్ల స్వీకరణకు ఆఖరి తేది: 06.03.2024 మ.3 గం. వరకు.
సం/- సూపరింటెండింగ్‌ ఇంజినీర్‌ (R&B) సర్కిల్‌, నెల్లూరు
DIPR RO No.13056/CL/Advt/1/1/2021-22, Dt: 19.02.2024

తిరుమల తిరుపతి దేవస్థానములు: తిరుపతి, చీఫ్‌ ఇంజినీర్‌ ఆఫీస్‌
ఇ-ప్రొక్యూర్‌మెంట్‌ టెండరు ప్రకటన
ADV No.98/D3/CE/TTD/2023-24 Dt:19/02/2024
TTD ఇంజినీరింగ్‌ డిపార్ట్‌మెంట్‌లో యాభై మూడు (53) పనుల కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్‌ ద్వారా ఇ-టెండర్లు కోరబడుచున్నవి. SE-I, NIT నం.:401 నుండి 413/SE-I/2023-24(13 పనులు). SE-III, NIT నం.:166 నుండి 167/SE-III/2023-24(2 పనులు). SE(Elec), NIT నం.:108 నుండి 110/SE(Elec)/2023-24(3 పనులు). EE-II, NIT నం.:196 నుండి 200/EE-II/2023-24(5 పనులు). EE-VII, NIT నం.:75 నుండి 76/EE-VII/2023-24(2 పనులు). EE-X, NIT నం.:46/EE-X/2023-24(1 పని). EE-XI, NIT నం.:131 నుండి 132/EE-XI/2023-24(2 పనులు). EE-XIV, NIT నం.:189 నుండి 191/EE-XIV/2023-24(3 పనులు). DE(Elec)-I, NIT నం.: 359 నుండి 364/DE(Elec)-I/2023-24(6 పనులు). DE(Elec)-II, NIT నం.:788 నుండి 799/DE(Elec)-II/2023-24(12 పనులు). DE(Elec)-TML, NIT నం.:368 నుండి 371/DE(Elec)-TML/2023-24(4 పనులు). వివరాల కోసం www.tirumala.org కి లాగిన్‌ చేయండి మరియు పని వివరాల కోసం https://tender.apeprocurement.gov.in కు లాగిన్‌ చేయండి.
Roc No.PR4/13963/Adv.No.378/PRO/2024, Dt:19.02.2024 ఎగ్జిక్యూటివ్‌ ఆఫీసర్‌

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
మార్కెటింగ్‌ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్‌ టెండరు ప్రకటన
మార్కెటింగ్‌ శాఖ, T.T.దేవస్థానముల వారికి PS దుప్పటాలు (సిల్క్‌ X సిల్క్‌) 18,000 నంబర్లు సరఫరా కోసం ప్రముఖ తయారీదారు/ వీవర్స్‌/ కో-ఆపరేటివ్‌ సొసైటీలు/ గవర్నమెంట్‌ అథరైజ్డ్‌ ఏజెన్సీస్‌/ అథరైజ్డ్‌ సోల్‌ డిస్ట్రిబ్యూటర్స్‌/ ట్రేడర్స్‌ (సిల్క్‌ మార్క్‌ లేబుల్‌/ ట్యాగ్‌ హోల్డర్స్‌ కలిగినవారు) నుండి ఇ-టెండర్స్‌-కమ్‌-రివర్స్‌ టెండరింగ్‌ ద్వారా మరియు ఇ-టెండర్స్‌ ద్వారా 8,400 కిలోగ్రాముల బాదంపప్పు సరఫరా చేసేందుకు ఇ-టెండర్లు కోరబడుచున్నవి. టెండరు ప్రకటన మరియు టెండరు వివరాల కొరకు వెబ్‌సైట్‌ http://www.tirumala.org మరియు https://tender.apeprocurement.gov.in కి లాగిన్‌ కావలెను. తదుపరి వివరాల కోసం సంప్రదించండి ఫోన్‌ నంబర్లు: 0877-2264079, 2264555, ఫ్యాక్స్‌ నం.0877-2264554.
Roc No.PR4/13963/Adv.No.377/PRO/2024, Dt:19.02.2024 ఎగ్జిక్యూటివ్‌ ఆఫీసర్‌

KURNOOL MUNICIPAL CORPORATION
e-Procurement Notice
Tender Notice No. 72-1 to 72-11/General Funds/EE&SE/Knl/23-24, dt. 07-02-2024 (7 days short tender) & Tender Notice No. 26-1 to 26-22/ GGMP Funds/EE&SE/Knl/23-24, dt. 07-02-2024 (3 days short tender)

Name of the Scheme	General Funds (7 days short tender)	GGMP Funds (3 days short tender)
No of Works	11	22
Bid document download starting date	21/02/2024 at 5:30 P.M	20/02/2024 at 5:30 P.M
Bid document download end date	29/02/2024 at 4:00 P.M	23/02/2024 at 4:00 P.M
Last Date & Time for receipt of Bids	29/02/2024 at 5:00 P.M	23/02/2024 at 5:00 P.M
Commercial Bid Opening Date	29/02/2024 at 5:30 P.M	23/02/2024 at 5:30 P.M

Further details and Corrigendum can be seen @ e procurement market place at www.tender.apeprocurement.gov.in, For Contact: 9849908497, 9849908470.
Sd/- A.Bhargav Teja, I.A.S., Commissioner, Kurnool Municipal Corporation, Kurnool.

శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానము
అన్నవరం, కాకినాడ జిల్లా.
ఈ-ప్రొక్యూర్మెంటు టెండరు ప్రకటన
నెం. ఎఫ్‌1/446225/2023 తేది.19/02/2024
ఈ క్రింది పనుల కొరకు ఈ- టెండరులు కోరబడుచున్నవి.
శ్రీ స్వామి వారి దేవస్థానమునకు దత్తత దేవాలయమైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానము, కోరుకొండ నందు ఉపాలయమైన శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయమును నల్ల గ్రానైట్‌ రాయితో, పురావస్తుశాఖ వారి ప్రమాణముల ప్రకారము పునః నిర్మాణము చేయుటకు,
మిగిలిన వివరముల కొరకు https://www.apeprocurement.gov.in లో చూడవచ్చును. ఫోన్‌ :84401 47520 & 70138 73555 సంప్రదించండి.
అడిషనల్‌ కమీషనరు మరియు కార్యనిర్వాహణాధికారి

HIGH COURT OF ANDHRA PRADESH :: AMARAVATHI
NOTIFICATION
ROC No.130/2024-RC, Dt: 16-02-2024
Applications are invited from the eligible candidates who fulfill the eligibility criteria prescribed in the Guidelines for appointment of 08 Law Clerks, on contract basis, to assist The Hon'ble Judges, High Court of A.P., as per Gazette Notification no.88, Dated 18-07-2020 and Gazette Notification No.63, Dated 21-06-2023 issued by the Government of A.P. The Honorarium for the appointed Law Clerks is fixed at Rs.35,000/- per month. The Duly filled in applications along with attested copies of necessary documents shall be sent to the undersigned Applications shall reach the undersigned on or before 05-03-2024 by 5pm. The prescribed proforma of the application and guidelines are uploaded on Official Website: https://aphc.gov.in
Sd/- Registrar (Recruitment), High Court of Andhra Pradesh
DIPR RO No.13066/CL/ADVT/1/1/2021-22, Dt: 19/02/2024

The Andhra Pradesh Mineral Development Corporation Limited
APMDC
Door No.294/1D, 100 feet Road, Kanuru, Vijayawada-521137, Andhra Pradesh.
Tel: +91-866-2429999, Fax: +91-866-2429977
Email: contracts-ho@apmdc.in
NOTICE INVITING TENDER
NOTICE INVITING TENDER FOR SELECTION OF MANAGEMENT CONSULTANT FOR BUSINESS TRANSFORMATION
Tender No:APMDC/Consultancy Services/2024 Dt:20.02.2024
APMDC Ltd. invites tenders from reputed agencies for the appointment of Management Consultants for Business Transformation. For more information on the tender, eligibility criteria, tender fees, timelines and other details, please visit the e-procurement portal of GoAP (www.tender.apeprocurement.gov.in) or APMDC website www.apmdc.ap.gov.in. The tender document is available for download from 20.02.2024 and last date for bid submission is 04.03.2024.
Place: Vijayawada Sd/- Vice Chairman and Managing Director
Date: 20th Feb' 2024 The A.P. Mineral Development Corporation Limited

Azadi Ka Amrit Mahotsav



https://joinindiancoastguard.cdac.in ద్వారా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ లభ్యత
19 ఫిబ్రవరి 24 (1100 గం.) నుండి 06 మార్చి 24 (1730 గం.)

గమనిక: 1. సవివరమైన ప్రకటన మరియు ఆన్‌లైన్ దరఖాస్తు పూరించే విధానం కోసం దర్శించండి https://joinindiancoastguard.cdac.in 2. మీ ఆన్‌లైన్ దరఖాస్తు ఫారం దాఖలు చేసేముందు వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన సూచనలను జాగ్రత్తగా చదవండి. ఇది సూచనాత్మకమైన ప్రకటన మాత్రమే.

డిస్‌క్లెయిమర్: వివిధ దినపత్రికలలో ప్రచురితమైన సమాచారం మార్గనిర్దేశం కోసం మాత్రమే. అర్హతా ప్రమాణాలు, తేదీ, పరీక్ష సమయం మరియు ఇతర విధానాలకు సంబంధించి ఏదైనా సందిగ్ధత నెలకొంటే, కోస్ట్ గార్డ్ నియామక వెబ్‌సైట్ https://joinindiancoastguard.cdac.inలో ఇవ్వబడిన విషయాలే ప్రామాణికంగా ఉంటాయి.

హెచ్చరిక: కోస్ట్ గార్డ్‌లో ఎంపిక పారదర్శకం మరియు ప్రతిభ ఆధారంగా మాత్రమే ఉంటుంది. నియామక ఏజెంట్లుగా చెలామణి అయ్యే మోసకారుల వలలో అభ్యర్థులు పడొద్దు. అట్టి మోసకారులపై ఫిర్యాదు చేయడానికి అభ్యర్థులు డైరెక్టరేట్ ఆఫ్ రిక్రూట్‌మెంట్, కోస్ట్ గార్డ్ హెడ్‌క్వార్టర్స్, నోయిడా వారిని టెలిఫోన్: 0120-2201340 మరియు ఇమెయిల్ ఐడి: dte-rectofficer@indiancoastguard.nic.in లో తప్పనిసరిగా సంప్రదించవలెను.

Scan this QR Code to apply Online
CBC 10119/13/0008/2324

గ్రహశకలాలపై నీటి జాడలు


తొలిసారిగా వెలుగులోకి • అంతరిక్ష శోధనలో మేలిమలుపు

గ్రహశకలాలు పూర్తిగా పొడి శిలలతో కూడుకుని ఉంటాయని ఇప్పటి దాకా సైంటిస్టులు భావించేవారు. కానీ అంతరిక్ష పరిశోధన చరిత్రలోనే తొలిసారిగా వాటిపై నీటి అణువుల జాడలను గుర్తించారు! సోఫియా (స్ట్రాటోస్పియరిక్ అబ్జర్వేటరీ ఫర్ ఇన్‌ఫ్రా రెడ్ ఆస్ట్రానమీ ఎయిర్‌బోర్న్ టెలిస్కోప్) టెలిస్కోప్ అందించిన డేటాను అధ్యయనం చేసిన మీదట వారు ఈ మేరకు ధ్రువీకరణకు వచ్చారు. ఈ అధ్యయన ఫలితాలు ప్లానెటరీ సైన్స్ జర్నల్లో సోమవారం ప్రచురితమయ్యాయి.

ఇలా చేశారు...

గ్రహశకలాలపై నీటిజాడను కనిపెట్టేందుకు సైంటిస్టులు పెద్ద ప్రయాసే పడాల్సి వచ్చింది...

- ముందుగా ఇన్‌ఫ్రా రెడ్ కిరణాలను దాదాపుగా పూర్తిగా అడ్డుకునే భూ వాతావరణానికి ఎగువన ఉండే స్ట్రాటోస్పియర్‌ను తమ కార్యక్షేత్రంగా ఎంచుకున్నారు.
- అవసరమైన మార్పుచేర్పులు చేసిన బోయింగ్ 747ఎస్‌పీ విమానంలో స్ట్రాటోస్పియర్ గుండా సోఫియా టెలిస్కోప్‌ను సుదీర్ఘకాలం ప్రాటు పయణింపజేశారు.
- ఎట్టకేలకు వారి ప్రయత్నం ఫలించింది. ఐరిస్, మస్సాలియా అనే గ్రహశకలాలపై నీటి అణువుల జాడను సోఫియా తాలూకు ఫెయింట్ ఆబ్జెక్ట్ కెమెరా (ఫోర్‌కాస్ట్) స్పష్టంగా పట్టిచ్చింది!
- సోఫియా కెమెరా కంటికి చిక్కిన నీటి పరిమాణం కనీసం 350 మిల్లీలీటర్ల దాకా ఉంటుందని అధ్యయన బృందం నిర్ధారించింది.
- ఈ గ్రహశకలాలు సూర్యుడి నుంచి ఏకంగా 22.3 కోట్ల మైళ్ల దూరంలో గురు, బృహస్పతి గ్రహాల మధ్యలోని ప్రధాన ఆస్టిరాయిడ్ బెల్ట్‌లో ఉన్నాయి.
- ఈ ఉత్సాహంతో సోఫియా కంటే అత్యంత శక్తిమంతమైన జేమ్స్ వెబ్ టెలిస్కోప్ ద్వారా మరో 30 గ్రహశకలాలపై నీటి జాడలను మరింత స్పష్టంగా కనిపెట్టే పనిలో నాసా సైంటిస్టులు తలమునకలుగా ఉన్నారు.



ఏమిటీ గ్రహశకలాలు...

ఒక్కమాటలో చెప్పాలంటే మన సౌర వ్యవస్థ రూపొందే క్రమంలో మిగిలిపోయిన అవశేషాలు. ఒకరకంగా సూర్యుడు, తన నుంచి నిర్ధారిత దూరాల్లో గ్రహాలు ఒక్కొక్కటిగా రూపొందే క్రమంలో మిగిలి విడిపోయిన వ్యర్థాల బాపతువన్నమాట. సౌర వ్యవస్థ ఏర్పడే క్రమంలో సూర్యుడికి కాస్త దూరంలో ఉన్న భూమి వంటి గ్రహాలు రాళ్లు తదితరాలకు ఆలవాలంగా మారితే సుదూరంలో ఉన్న యురేనస్, నెప్ట్యూన్ వంటివి నింపాదిగా చల్లబడి మంచు, వాయుమయ గ్రహాలుగా రూపుదిద్దుకుంటూ వచ్చాయట. గ్రహశకలాలు కోట్లాది ఏళ్ల క్రితం భూమిని విపరీతమైన వేగంతో ఢీకొన్న ఫలితంగానే మన గ్రహంపై నీరు ఇతర కీలక మూలకాలు పుట్టుకొచ్చాయని సైంటిస్టులు చాలాకాలం క్రితమే సిద్ధాంతీకరించారు. గ్రహశకలాలపై నీటి అణువుల ఉనికి దానికి బలం చేకూర్చేదేనని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ గ్రహశకలాల పరమాణు కూర్పును మరింత లోతుగా పరిశోధిస్తే అంతరిక్షంలో నీటి జన్మస్థానంపై ఇంకాస్త కచ్చితమైన నిర్ధారణకు రావచ్చన్నది సైంటిస్టుల భావన. అది అంతరిక్షంలో ఇతర చోట్ల నీరు తదితర కీలక మూలకాలతో పాటు జీవం ఉనికి కోసం చిరకాలంగా చేస్తున్న పరిశోధనలకు ఎంతగానో ఉపయోగపడగలదని వారంటున్నారు.

జాబిలిపై నీటి జాడలే స్ఫూర్తి...

గతంలో చంద్రునిపై నీటి జాడలను కనిపెట్టింది కూడా సోఫియానే! ఆ స్ఫూర్తితోనే అదే టెలిస్కోప్ సాయంతో గ్రహశకలాలపైనా నీటి జాడల అన్వేషణకు పూనుకున్నారు. నిజానికి ఈ అధ్యయనానికి సహ సారథ్యం వహించిన నాసా సైంటిస్టు డాక్టర్ మాగీ మెక్ ఆడమ్ ఈ గ్రహశకలాలపై గతంలోనే ఆర్ద్రీకరణ(హైడ్రేషన్) జాడలను కనిపెట్టారు. కానీ దానికి కారణం నీరేనా, లేక హైడ్రోక్సిల్ వంటి ఇతర అణువులా అన్న దానిపై మాత్రం స్పష్టతకు రాలేకపోయారు. ఆ అనుమానాలకు తాజా అధ్యయనం తెర దించిందని దానికి సారథిగా వ్యవహరించిన రీసెర్చ్ సైంటిస్ట్ డాక్టర్ అనీసియా అరెడొండో తెలిపారు. ''నిజానికి డాక్టర్ మెక్ ఆడమ్ తన పరిశోధనకు ఎంచుకున్న ఈ రెండు గ్రహశకలాలు పూర్తిగా సిలికేట్‌మయం. కనుక అవి పూర్తిగా పొడిబారినవే అయ్యుంటాయని తొలుత అనుకున్నాం. కానీ వాటిపై కనిపించింది నీరేనని మా పరిశోధనల్లో స్పష్టంగా తేలింది'' అని వివరించారు. 2020లో చంద్రుని దక్షిణార్ధ గోళంలో నీటి జాడలను సోఫియా నిర్ధారించింది.

- సాక్షి, నేషనల్ డెస్క్

బ్యాలెట్‌పై 'ఎక్స్' మార్కు ఎందుకేశారు?

- చండీగఢ్ రిటర్నింగ్ అధికారిని నిలదీసిన చీఫ్ జస్టిస్
- ప్రాసిక్యూట్ చేయాల్సిందేనని స్పష్టీకరణ
- నేటి విచారణకు రావాలంటూ అనిల్ మసీహ్‌కి ఆదేశం



న్యూఢిల్లీ: చండీగఢ్ మేయర్ ఎన్నిక సమయంలో బ్యాలెట్ పత్రాలను పాడుచేసిన ఆరోపణలను సుప్రీంకోర్టు సీరియస్‌గా తీసుకున్న విషయం తెలిసిందే. ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకున్నందుకు గాను రిటర్నింగ్ అధికారి అనిల్ మసీహ్‌ను ప్రాసిక్యూట్ చేయాలని పేర్కొంది. అనిల్ మసీహ్‌ను ప్రశ్నించడం ద్వారా, రిటర్నింగ్ అధికారిని దేశ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ క్రాస్ ఎగ్జామినేట్ చేయడం స్వతంత్ర భారత చరిత్రలో మొదటిసారిగా భావిస్తున్నారు. చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై సోమవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ సారథ్యంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. చండీగఢ్ మేయర్‌గా ఎన్నికైన మనోజ్ సోంకార్ రాజీనామా, ఆప్ కౌన్సిలర్లు ముగ్గురు ఆదివారం బీజేపీ పంచన చేరినట్లు వచ్చిన వార్తలపై స్పందిస్తూ.. అభ్యర్థులను ప్రలోభ పెట్టడాన్ని తీవ్రమైన అంశంగా పేర్కొంది. తాజాగా ఎన్నికలు జరపటానికి బదులుగా కొత్త రిటర్నింగ్ అధికారి పర్యవేక్షణంలో మరోసారి ఓట్లను లెక్కించడం మంచిదని భావిస్తున్నట్లు తెలిపింది. అయితే, మంగళవారం బ్యాలెట్ పత్రాలను పరిశీలించాకే ఈ అంశంలో నిర్ణయం తీసుకుంటామని పేర్కొంది.

నిజాయతీగా సమాధానమివ్వండి

సోమవారం విచారణ సందర్భంగా జస్టిస్ డీవై చంద్రచూడ్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన అనిల్ మసీహ్‌ను కొన్ని ప్రశ్నలు సంధించారు. 'ఇది చాలా తీవ్రమైన వ్యవహారం. నిజాయతీగా సమాధానాలు చెప్పకుంటే ప్రాసిక్యూట్ చేస్తాం. ఆ పుటేజీ చూశాం. మీరు బ్యాలెట్ పేపర్లపై క్రాస్ మార్కులు పెడుతూ కెమెరా వైపు ఎందుకు చూస్తున్నారు? ఎందుకు క్రాస్ మార్కులు పెట్టారు?' అని అడిగారు. ఎనిమిది బ్యాలెట్ పేపర్లపై క్రాస్ మార్కు పెట్టింది నిజమేనని మసీహ్ అంగీకరించారు. అవి అప్పటికే పాడైపోయి ఉన్నందున, వేరు చేసేందుకే అలా చేశాన'ని చెప్పారు. 'బ్యాలెట్ పేపర్లపై మీరు కేవలం సంతకం మాత్రమే చేయాలి. అలాంటప్పుడు వాటినెందుకు పాడు చేశారు? బ్యాలెట్ పేపర్లపై రిటర్నింగ్ అధికారులు ఇతరత్రా మార్కులు వేయొచ్చని ఏ నిబంధనల్లో ఉంది?'అని సీజేఐ అడిగారు. ఎన్నికల ప్రక్రియలో కలుగ జేసుకున్నందుకు మసీహ్‌ను ప్రాసిక్యూట్ చేయాల్సిందేనని చండీగఢ్ యంత్రాంగం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతానుద్దేశించి సీజేఐ పేర్కొన్నారు. మంగళవారం జరిగే విచారణకు కూడా హాజరుకావాలని అనిల్ మసీహ్‌ను ఆదేశించారు. ధర్మాసనంలో జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా ఉన్నారు.

బ్యాలెట్ పత్రాలు, కౌంటింగ్ వీడియో పరిశీలిస్తాం

బ్యాలెట్ పత్రాలతోపాటు ఎన్నిక ప్రక్రియకు సంబంధించిన మొత్తం వీడియో ఫుటేజీని తమకు పంపించాలని పంజాబ్, హరియాణా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను ఆదేశించింది. రికార్డులను సురక్షితంగా తీసుకువచ్చేందుకు ప్రత్యేకంగా ఒక న్యాయాధికారికి బాధ్యతలు అప్పగించాలని, పటిష్ట బందోబస్తు నడుమ ఆయన్ను ఢిల్లీకి పంపాలని స్పష్టం చేసింది.

ఏం జరిగిందంటే..?

జనవరి 30వ తేదీన మేయర్ ఎన్నికలో ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎనిమిది ఓట్లను చెల్లనివిగా రిటర్నింగ్ అధికారి అనిల్ మసీహ్ ప్రకటించడం, బీజేపీ అభ్యర్థి మనోజ్ సోంకార్ చేతిలో ఆప్-కాంగ్రెస్ ఉమ్మడి అభ్యర్థి నాలుగు ఓట్ల తేడాతో ఓటమిపాలవడం తెలిసిందే. బీజేపీ మైనారిటీ సెల్‌కు చెందిన అనిల్ మసీహ్ కావాలనే ఓట్లను చెల్లనివిగా ప్రకటించారని ఆప్ ఆరోపించింది. కెమెరా వైపు చూసుకుంటూ ఆప్ కౌన్సిలర్లకు చెందిన బ్యాలెట్ పేపర్లపై మసీహ్ 'ఎక్స్' మార్కువేస్తున్న ఫుటేజీని ఆప్ కోర్టుకు సమర్పించింది. ఈ నెల 5వ తేదీన జరిగిన విచారణ సందర్భంగా రిటర్నింగ్ అధికారి అనిల్ మసీహ్ చర్యలను సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది.

వధువుకి వరుడి పాదాభివందనం

గౌహతి: హిందూ సంప్రదాయంలో పెళ్లి తర్వాత వరుడి పాదాలను వధువు తన రెండు చేతులతో తాకి నమస్కరించడం ఆనవాయితీ. అస్సాం రాజధాని గౌహతిలో మాత్రం ఇందుకు విరుద్ధంగా జరిగింది. వివాహ ఘట్టంలో కల్లోల్ దాస్ అనే వరుడు నూతన వధువు కాళ్లను తాకి, శిరస్సు వంచి నమస్కరించాడు. చుట్టూ ఉన్న బంధుమిత్రులంతా చప్పట్లతో హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. కల్లోల్ దాస్ స్వయంగా షేర్ చేసిన ఈ వీడియో ఇప్పుడు ఇంటర్నెట్‌లో చర్చనీయాంశంగా మారింది. లక్షలాది మంది తిలకించారు. తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. పెళ్లిలో తొలుత నూతన వధువు తన భర్త కల్లోల్ దాస్‌కు పాదాభివందనం చేసింది. తర్వాత అతడు తన భార్యకు కాళ్లను తాకి నమస్కరించాడు. ఈ వ్యవహారాన్ని సోషల్ మీడియాలో కొందరు ప్రశంసిస్తుండగా, మరికొందరు విమర్శలు చేస్తున్నారు. తన భార్యను ఎంతగానో గౌరవిస్తున్నానని, అందులో భాగంగానే పెళ్లిలో ఆమెకు పాదాభివందనం చేశానని కల్లోల్ దాస్ ప్రతిస్పందించాడు.

సెనేట్ బరిలో భారతీయ అమెరికన్ అశ్విన్



వాషింగ్టన్: జనరేషన్ జెడ్‌కు చెందిన భారతీయ అమెరికన్ యువకుడు అశ్విన్ రామస్వామి(24) జార్జియా సెనేట్ సీటుకు పోటీ పడుతున్నాడు. తమిళనాడుకు చెందిన రామస్వామి తల్లిదండ్రులు ఐటీరంగ నిపుణులుగా 1990లో అమెరికాకు వలస వచ్చారు. 1997-2012 సంవత్సరాల మధ్య జన్మించిన వారినే జనరేషన్ జెడ్(జూమర్స్)గా పిలుస్తుంటారు. రాష్ట్ర, ఫెడరల్ చట్ట సభలకు పోటీ పడుతున్న మొట్టమొదటి భారతీయ అమెరికన్‌గా అశ్విన్ చరిత్ర సృష్టించాడు. రెండో తరానికి చెందిన భారతీయ అమెరికన్ అయిన అశ్విన్ జార్జియాలోని 48వ డిస్ట్రిక్ట్‌లో డెమోక్రాటిక్ పార్టీ తరఫున బరిలో నిలిచాడు. ఇతడు విజయం సాధించిన పక్షంలో జార్జియా సెనేట్‌లో జెన్ జెడ్‌కు చెందిన మొట్టమొదటి సెనేటర్‌గాను, కంప్యూటర్ సైన్స్‌తోపాటు లా డిగ్రీ కలిగిన ఏకైక జార్జియా సెనేటర్‌గా నిలుస్తాడు. ''నా తల్లిదండ్రులు ఇద్దరూ 1990లలో యూఎస్ వచ్చారు. అమ్మది చెన్నై, నాన్నది కోయంబత్తూరు.

కొత్తగా జూ, సఫారీలొద్దు: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: అటవీ భూమిలో కొత్తగా జూలు లేదా సఫారీలను ఏర్పాటు చేయాలంటే ఇకపై తమ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అటవీ పరిరక్షణ చట్టానికి కేంద్రం తీసుకువచ్చిన సవరణలను సవాల్ చేస్తూ దాఖలైన పలు పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాల ధర్మాసనం సోమవారం విచారించింది. చట్ట సవరణ అనంతరం దాదాపు 1.99 లక్షల చదరపు కిలోమీటర్ల అటవీ భూమిని ఇతర ప్రయోజనాల కోసం మళ్లించినట్లు ఈ సందర్భంగా న్యాయస్థానం దృష్టికి వచ్చింది. తమతమ పరిధిలో ఉన్న అటవీ భూముల వివరాలను మార్చి 31వ తేదీలోగా కేంద్ర అటవీ శాఖకు అందజేయాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ధర్మాసనం కోరింది.

యూపీలో కాంగ్రెస్‌కు 17 సీట్లు

ఓకే అంటేనే 'న్యాయ్' యాత్రలో పాల్గొంటా: అఖిలేశ్

లక్నో: ఉత్తరప్రదేశ్‌లోని మొత్తం 80 లోక్‌సభ స్థానాలకు గాను సీట్ల పంపిణీలో భాగంగా కాంగ్రెస్‌కు 17 స్థానాలను కేటాయిస్తున్నట్లు సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ)చీఫ్ అఖిలేశ్ యాదవ్ చెప్పారు. తమ ఆఫర్‌కు అంగీకరిస్తేనే ప్రస్తుతం రాష్ట్రంలో రాహుల్ గాంధీ సారథ్యంలో సాగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్రలో పాల్గొంటానని ఆయన తెగేసి చెప్పారు. పొత్తులు తేలేదాకా యాత్రలో పాల్గొనబోనని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌కు వదిలేసే స్థానాల వివరాలను మాత్రం అఖిలేశ్ వెల్లడించలేదు. న్యాయ్ యాత్ర సోమవారం యూపీలోని అమేథీలో సాగింది. మంగళవారం రాయ్‌బరేలీలోకి ప్రవేశించనుంది. రాయ్‌బరేలీలో రాహుల్‌తో కలిసి భారత్ జోడో న్యాయ్ యాత్రలో పాల్గొంటానని ఇంతకుముందే అఖిలేశ్ ప్రకటించారు. ఆలోగానే తమ ఆఫర్‌కు అంగీకరించాలని ఎస్పీ చీఫ్ కోరారు.

ఢిల్లీలో రాజ్యాంగ సంక్షోభం: కేజ్రీవాల్

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర రాజ్యాంగ సంక్షోభం నెలకొందని సీఎం కేజ్రీవాల్ పేర్కొన్నారు. సోమవారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ..బీజేపీ నుంచి ఎదురవుతున్న ఒత్తిళ్లు, బెదిరింపుల నేపథ్యంలో విధులు నిర్వర్తించలేమని అధికారులు చెబుతున్నారన్నారు. ఢిల్లీకి పూర్తిస్థాయి రాష్ట్ర హోదాను లేకపోవడం, వాస్తవ అధికారాలన్నీ వేరే పార్టీకి చెందిన కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉండటమే ఈ సమస్యలకు మూలకారణమని వ్యాఖ్యానించారు. ఆ పార్టీ ఎన్నికైన ప్రభుత్వం పనిచేయాలని కోరుకోవడం లేదని పేర్కొన్నారు. వాటర్ బిల్లును క్లియర్ చేసేందుకు తీసుకువచ్చిన వన్‌టైం సెటిల్‌మెంట్ పథకాన్ని కొందరు అధికారులు అడ్డుకుంటున్నట్లు కేజ్రీవాల్ ఆరోపించారు. బీజేపీ నుంచి వస్తున్న ఒత్తిళ్లే ఇందుకు కారణమన్నారు.

అదే ప్రతిష్టంభన

- ఐదేళ్లు మద్దతు ధర: కేంద్రం
- తిరస్కరించిన రైతు సంఘాలు
- రేపటి నుంచి 'ఢిల్లీ చలో' కొనసాగుతుందని ప్రకటన



కేంద్రం ప్రతిపాదనను తిరస్కరిస్తున్నట్లు ప్రకటిస్తున్న నేతలు పంథేర్, దల్లేవాల్

చండీగఢ్: కనీస మద్దతు ధర(ఎంఎస్పీ)కు చట్టబద్ధత తదితర డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వానికి, రైతు సంఘాలకు మధ్య ప్రతిష్టంభన కొనసాగుతోంది. సమస్య పరిష్కారానికి కేంద్ర మంత్రుల కమిటీ చేసిన తాజా ప్రతిపాదనలను కూడా రైతు సంఘాల నేతలు తిరస్కరించారు. అవి రైతులకు మేలు చేసేవి కాదని నేతలు జగ్‌జీత్‌సింగ్ దల్లేవాల్, శర్వాన్ సింగ్ పంథేర్ తదితరులు సోమవారం కుండబద్దలు కొట్టారు. ప్రతిపాదనలపై సంఘాలన్నీ చర్చించుకున్న మీదట ఈ నిర్ణయానికి వచ్చినట్టు స్పష్టం చేశారు. తమ 'ఢిల్లీ చలో' ఆందోళన బుధవారం ఉదయం 11 నుంచి శాంతియుతంగా కొనసాగుతుందని ప్రకటించారు. దాంతో సమస్య మొదటికొచ్చింది.

రైతు సంఘాలతో ఆదివారం సాయంత్రం మొదలైన కేంద్ర మంత్రుల కమిటీ నాలుగో దశ చర్చలు అర్ధరాత్రి తర్వాత ముగిశాయి. చర్చల్లో మంత్రులు పీయూష్ గోయల్, అర్జున్ ముండా, నిత్యానంద రాయ్‌తో పాటు పంజాబ్ ముఖ్యమంత్రి, ఆప్ నేత భగవంత్ మాన్ కూడా పాల్గొన్నారు. 'ఐదేళ్ల ఒప్పంద' ప్రతిపాదనను మంత్రులు తెరపైకి తెచ్చారు. ప్రభుత్వంతో కుదుర్చుకున్న రైతుల నుంచి పప్పు ధాన్యాలు, మొక్కజొన్న, పత్తి పంటలను ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని చెప్పారు. ఆ పంటలకు ఐదేళ్లపాటు ఎంఎస్పీ చెల్లింపుకు సుముఖత వ్యక్తం చేశారు. వారి నుంచి ఎంత పంటనైనా కొనుగోలు చేస్తామన్నారు. ఇది వినూత్నమైన ఆలోచన అని అనంతరం గోయల్ మీడియాతో చెప్పారు. ''ఐదేళ్లపాటు ఎంఎస్పీకి ఆయా పంటల కొనుగోలుకు ఎన్‌సీసీఎఫ్, నాఫెడ్ వంటి ప్రభుత్వ రంగ సహకార సంఘాలు రైతులతో ఒప్పందం కుదుర్చుకుంటాయి. ఇందుకు ఒక పోర్టల్ అభివృద్ధి చేస్తాం'' అని చెప్పారు. కనీస మద్దతు ధరకు ఇప్పటికిప్పుడు చట్టబద్ధత అసాధ్యమని తేల్చిచెప్పారు. ఈ ప్రతిపాదనపై రైతులు, నిపుణులతో చర్చించి రెండు మూడు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని పంథేర్ సోమవారం ఉదయం చెప్పారు. అప్పటిదాకా 'ఢిల్లీ చలో' కార్యక్రమాన్ని నిలిపేస్తున్నామన్నారు. కానీ ప్రతిపాదనలను తిరస్కరిస్తున్నామంటూ రైతు నేతల నుంచి రాత్రికల్లా ప్రకటన వెలువడింది.

ఫ్రాన్స్ పాస్‌పోర్టు చాలా పవర్‌ఫుల్

న్యూఢిల్లీ: ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్టుల జాబితాలో ఫ్రాన్స్ పాస్‌పోర్టు అగ్రస్థానంలో నిలిచింది. 'హెన్లీ పాస్‌పోర్టు ఇండెక్స్ ర్యాంక్స్-2024' ఈ మేరకు పేర్కొంది. ఇందులో భారత పాస్‌పోర్టు 85వ స్థానంలో ఉంది. 2023 కంటే ఈసారి ఒక స్థానం పడిపోయింది. గతేడాది ఇండియా పాస్‌పోర్టుతో 60 దేశాలకు వీసా లేకుండా ప్రయాణించే వీలుండేది. ఈ ఏడాది అది 62కు పెరిగినా ర్యాంకు మాత్రం పడిపోయింది! అత్యంత శక్తివంతమైన ఫ్రాన్స్ పాస్‌పోర్టు కలిగి ఉంటే 194 దేశాలకు వీసా లేకుండా ప్రయాణించవచ్చు. ఈ ఏడాది అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్టుల జాబితాలో ఫ్రాన్స్ తర్వాత జర్మనీ, ఇటలీ, జపాన్, సింగపూర్, స్పెయిన్ నిలిచాయి. పాకిస్తాన్ పాస్‌పోర్టు ఈసారి కూడా 106వ స్థానంలో నిలిచింది. బంగ్లాదేశ్ పాస్‌పోర్టు ర్యాంకు 101 నుంచి 102కు పడిపోయింది. చిన్నదేశమైన మాల్దీవుల పాస్‌పోర్టు ర్యాంకు 58. ఈ పాస్‌పోర్టు ఉంటే 96 దేశాలకు వీసా రహిత ప్రయాణం చేయవచ్చు.

ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్టు అసోసియేషన్(ఐఏటీఏ) డేటా ఆధారంగా పాస్‌పోర్టులకు ర్యాంకులు ఇస్తుంటారు. ఇందుకోసం గత 19 ఏళ్ల డేటాను పరిగణనలోకి తీసుకుంటారు. మొత్తం 199 పాస్‌పోర్టులకు ర్యాంకులు ఇస్తారు. వీసా లేకున్నా తమ దేశంలో పర్యటించే అవకాశం కల్పిస్తున్న దేశాల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. 2006లో సగటున 58 దేశాల్లో వీసా రహిత ప్రయాణ సౌలభ్యం ఉండేది. ఇప్పుడు ఆ సంఖ్య 111కు చేరింది.

మాది రైతు ప్రభుత్వం

- ప్రకృతి సాగు, తృణధాన్యాలకు మరింత ప్రోత్సాహం: మోదీ
- తృణధాన్యాలపై భారీగా పెట్టుబడులకు ఇదే సమయం
- ప్రకృతి వ్యవసాయంతో మన నదులను కాపాడుకోవాలి



లక్నో/సంభాల్/న్యూఢిల్లీ: భారతీయ ఆహార ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా డైనింగ్ టేబుళ్లపై ఉండాలన్నదే మనందరి ఉమ్మడి లక్ష్యమని, ఆ దిశగా కలిసికట్టుగా కృషి చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగాన్ని నూతన మార్గంలోకి తీసుకెళ్లడానికి మన ప్రభుత్వం రైతన్నలకు తోడ్పాటునందిస్తోందని చెప్పారు. వారికి అన్ని విధాలా అండగా నిలుస్తున్నట్లు స్పష్టం చేశారు. దేశంలో ప్రకృతి వ్యవసాయం, తృణధాన్యాల సాగును ప్రోత్సాహిస్తున్నట్లు చెప్పారు. సూపర్ ఫుడ్ అయిన తృణధాన్యాలపై పెట్టుబడులకు ఇదే సరైన సమయమని సూచించారు. ఉత్తరప్రదేశ్‌లో రూ.10 లక్షల కోట్లకుపైగా విలువైన 14,000 ప్రాజెక్టులకు ప్రధాని మోదీ సోమవారం శంకుస్థాపన చేశారు. మరికొన్నింటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఉత్తరప్రదేశ్‌లో గంగా నది పరివాహక ప్రాంతంలో ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. దీనివల్ల రైతులు లబ్ధి పొందడంతోపాటు నది సైతం కాలుష్యం నుంచి బయటపడుతుందని పేర్కొన్నారు. మన నదుల పవిత్రను కాపాడుకోవాలంటే ప్రకృతి వ్యవసాయం చాలా ముఖ్యమని స్పష్టం చేశారు. ఆహార శుద్ధి రంగంలో లోపాలు అరికట్టాలని సంబంధిత పరిశ్రమ వర్గాలకు సూచించారు. స్వచ్ఛమైన ఉత్పత్తులు అందించాలని కోరారు. 'జీరో ఎఫెక్ట్, జీరో డిఫెక్ట్' అనే విధానంతో పనిచేయాలన్నారు. సిద్ధార్థనగర్ జిల్లాలో పండిస్తున్న కలానమాక్ బియ్యం, చందౌలీలో పండిస్తున్న బ్లాక్ రైస్ గురించి ప్రధాని మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ రెండు రకాల బియ్యం విదేశాలకు పెద్ద ఎత్తున ఎగుమతి అవుతున్నట్లు తెలిపారు. మన ఆహార ఉత్పత్తులను ప్రపంచం నలుమూలలకూ చేర్చే సమ్మిళిత ప్రయత్నంలో ఇదొక భాగమని అన్నారు. వ్యవసాయ రంగంలో రైతులతో కలిసి పనిచేయాలని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు విజ్ఞప్తి చేశారు. యూపీలో ప్రభుత్వ అలసత్వానికి చరమగీతం పాడి పెట్టుబడులకు రెడ్ కార్పెట్ పరుస్తున్నామన్నారు. సంభాల్ జిల్లాలో శ్రీకల్కీ ధామ్ ఆలయ నిర్మాణానికి ప్రధాని శంకుస్థాపన చేశారు. మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

లోక్‌సభ ఎన్నికల్లో బీఎస్పీ ఒంటరి పోరు

లక్నో: ఇతర కూటములతో బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) జట్టుకట్టనుందంటూ వస్తున్న వార్తలను ఆ పార్టీ అధినేత్రి మాయావతి ఖండించారు. ఇటువంటి పుకార్లను నమ్మొద్దని ఆమె పార్టీ శ్రేణులను సోమవారం కోరారు. 'రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోబోమని బీఎస్పీ ఇప్పటికే పలుమార్లు ప్రకటించింది. అయినప్పటికీ, పొత్తుపై నిత్యం పుకార్లు షికారు చేస్తున్నాయి. బీఎస్పీ సాయం లేకుండా కొన్ని పార్టీలు మను గడ సాగించలేవనేందుకు ఇదే రుజువు' అని ఆమె 'ఎక్స్'లో పేర్కొన్నారు.

ఆధార్ రద్దుపై ప్రధానికి మమత లేఖ

కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో కొందరి ఆధార్ కార్డులను కేంద్రం తొలగిస్తోందంటూ ఆదివారం సీఎం మమతా బెనర్జీ ఆరోపించిన విషయం తెలిసిందే. ఆధార్ తొలగింపునకు కారణాలు తెలపాలంటూ సోమవారం ప్రధాని మోదీకి ఆమె లేఖ రాశారు. సామాన్య ప్రజలు ముఖ్యంగా ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీ వర్గాల వారి ఆధార్ తొలగింపుతో తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని అందులో పేర్కొన్నారు. ఆధార్ కార్డుల డీయాక్టివేషన్ నిబంధనలకు విరుద్ధమని, ప్రజల హక్కులకు భంగం కలిగించడమేనని తెలిపారు.

అంగారకుడిపైకి 'ఇస్రో' హెలికాప్టర్!

న్యూఢిల్లీ: అరుణ గ్రహంపై మరిన్ని పరిశోధనలకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) శ్రీకారం చుడుతోంది. ఇందులో భాగంగా అంగారకుడిపైకి మానవ రహిత ఎగిరే వాహనం(హెలికాప్టర్)ను పంపించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అమెరికా చెందిన 'నాసా' అభివృద్ధి చేసిన క్వాడ్‌కాప్టర్ తరహాలోనే ఇది పనిచేయనుంది. అంగారక గ్రహంపై పరిశోధనలకు అవసరమైన పేలోడ్లతో దానిపై ఉపరితలం ఇస్రో హెలికాప్టర్ చక్కర్లు కొడుతుంది. ఉపరితలం నుంచి 100 మీటర్ల ఎత్తు వరకు ఎగరగలదు. నాసా క్వాడ్‌కాప్టర్ అంగారకుడిపై 72 సార్లు చక్కర్లు కొట్టింది. భారత్ చేపట్టిన మంగళ్‌యాన్ మిషన్ జీవితకాలం 2022లో ముగిసింది. అందుకే హెలికాప్టర్ పంపించాలని నిర్ణయించారు. ఇందులోని పేలోడ్లలో టెంపరేచర్ సెన్సార్, హ్యూమిడిటీ సెన్సార్, ప్రెషర్ సెన్సార్, విండ్‌స్పీడ్ సెన్సార్, ఎలక్ట్రిక్ ఫీల్డ్ సెన్సార్‌తోపాటు అత్యాధునిక కెమెరాలు ఉంటాయి.

పుతిన్‌పై పోరాటమే..

రష్యా ప్రతిపక్ష నేత నవాల్నీ భార్య ప్రతిన



మాస్కో: రష్యా ప్రభుత్వం, అధ్యక్షుడు పుతిన్‌పై పోరాటం కొనసాగిస్తానని ఇటీవల మృతి చెందిన ప్రతిపక్ష నేత అలెక్సీ నవాల్నీ భార్య యూలియా నవాల్నయా ప్రతిజ్ఞ చేశారు. సోమవారం బెల్జియం రాజధాని బ్రస్సెల్స్‌లో పలువురు ఈయూ నేతలను కలిశారు. ఈ సందర్భంగా ఆమె మీడియా ఎదుట కన్నీటిపర్యంతమయ్యారు. భర్త నవాల్నీ అడుగుజాడల్లోనే నడుస్తానన్నారు. ఆయన్ను సుదూర ప్రాంతంలో ఉండే జైలుకు పంపి పొట్టన పెట్టుకున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పుతిన్‌ను, ఈ పాపంలో పాలు పంచుకున్న వారందరినీ శిక్షించేదాకా పోరాటం కొనసాగిస్తానన్నారు. నవాల్నీ మృతదేహాన్ని ఆయన తల్లికి అప్పగించేందుకు కూడా అధికారులు నిరాకరిస్తున్నారని, సాక్ష్యాలు దొరక్కుండా చేయడమే వారి ఉద్దేశమని ఆరోపించారు.

ప్రజల భాగస్వామ్యం లేనిదే అభివృద్ధి అసాధ్యం

కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ

అమేథీ: దేశ బడ్జెట్‌లో వెచ్చించే ప్రతి వంద రూపాయల్లో జనాభాలో మూడింట రెండొంతులున్న దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు, పేదలకు దక్కేది కేవలం రూ.6 మాత్రమేనని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ఈ వర్గాలకు ఇంతటి తీవ్ర అన్యాయం జరుగుతున్నందువల్లే దేశం పురోగతి సాధించడం లేదన్నారు. తాము అధికారంలోకి వస్తే కులగణన చేపట్టి, సంపద వనరులు అందరికీ సమానంగా అందేలా న్యాయం జరిగేలా చూస్తామన్నారు. సంపద వనరుల మ్యాపింగ్ ద్వారా ఎవరికి ఎంత సంపద ఉందో తెలుసుకుంటామన్నారు. దేశాన్ని పరిపుష్టంగా మార్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఈ చర్య చర్యలు తీసుకుంటుందని వివరించారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా సోమవారం రాహుల్ గాంధీ అమేథీలో జరిగిన ర్యాలీలో మాట్లాడారు. అనంతరం కార్యక్రమంలో కాంగ్రెస్ చీఫ్ ఖర్గే మాట్లాడారు. ప్రధాని మోదీ ఇచ్చే గ్యారెంటీలు ఆయన సన్నిహితులైన ఇద్దరు ముగ్గురు బడా పారిశ్రామికవేత్తలకే తప్ప రైతులు, కార్మికులు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల ప్రజలకు కాదని వ్యాఖ్యానించారు. అధికారంలోకి వస్తే రైతుల పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామన్నారు.



సోమవారం యూపీలోని ప్రతాప్‌గఢ్‌లో భారత్ జోడో న్యాయ్ యాత్రలో అభిమానులతో రాహుల్

ఒంటరిగా పోటీకి దిగండి: స్మృతి ఇరానీ

కేంద్ర మంత్రి, బీజేపీ నేత స్మృతి ఇరానీ కూడా సోమవారం అమేథీలో పర్యటించారు. అమేథీలో పర్యటిస్తున్న రాహుల్‌కు నిర్మానుష్యంగా ఉన్న వీధులే స్వాగతం పలికాయన్నారు. రాహుల్‌కు చేతనైతే అమేథీలో ఒంటరిగా పోటీ చేసి గెలవాలని ఆమె సవాల్ విసిరారు. 2019 ఎన్నికల్లో ఇరానీ చేతిలో రాహుల్ ఓటమి పాలైన విషయం తెలిసిందే. అంతకుముందు 15 ఏళ్లపాటు రాహుల్ అమేథీ ఎంపీగా కొనసాగారు.

కేజ్రీవాల్ ఆరో'సారీ'...

ఈడీ సమన్లను పట్టించుకోని వైనం

న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం విధానం కేసులో ఈడీ ఆరో విడత సమన్లకు కూడా సీఎం కేజ్రీవాల్ స్పందించలేదు. సోమవారం విచారణకు హాజరుకాలేదు. పదేపదే నోటీసులిచ్చే బదులు కోర్టు ఉత్తర్వులు వెలువడేదాకా ఈడీ వేచి ఉండాలని కేజ్రీవాల్ అన్నారు. ఈడీ నోటీసులపై చట్ట ప్రకారమే బదులిస్తామని చెప్పారు. అయితే, ఆయనకు ఏడో విడత నోటీసులివ్వాలని ఈడీ యోచిస్తోంది. తమ నోటీసులను ఉద్దేశపూర్వకంగానే కేజ్రీవాల్ పట్టించుకోవడం లేదన్న ఈడీ వాదనను 17న జరిగిన విచారణ సందర్భంగా కోర్టు పరిగణనలోకి తీసుకుంది. కేజ్రీవాల్ వైఖరి ప్రాథమికంగా అపరాధంగా భావించాల్సి ఉంటుందని కోర్టు పేర్కొన్నట్లు ఈడీ వర్గాలు చెబుతున్నాయి. ఢిల్లీ అసెంబ్లీ సమావేశాల్లో సీఎం కేజ్రీవాల్ బిజీగా ఉన్నందున ఈ కేసు విచారణను మార్చి 16వ తేదీ వరకు కోర్టు వాయిదా వేసింది. 16న కోర్టు ఎదుట కేజ్రీవాల్ హాజరవుతారని ఆయన లాయర్ హామీ ఇచ్చారు.

పపువా న్యూగినీ అల్లర్లలో 64 మంది బలి

పోర్ట్‌మోర్స్‌బీ: పసిఫిక్ ద్వీప దేశం పపువా న్యూగినీలో గిరిజన తెగల మధ్య జరిగిన పోరాటంలో 64 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఇంగా ప్రావిన్స్‌లోని మారుమూల కొండప్రాంతంలో ఆదివారం ఈ దారుణం చోటుచేసుకుంది. రోడ్డు పక్కన తెగి పడి ఉన్న మృతదేహాలు, ఓ పోలీస్ ట్రక్కు నిండా మృతదేహాలున్న ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. చెట్ల నడుమ మరిన్ని మృతదేహాలు ఉండి ఉంటాయని ఓ అధికారి తెలిపారు. ఆ చుట్టుపక్కల ప్రాంతంలో తెగల పోరు ఇంకా కొనసాగుతున్నట్లుగా భావిస్తున్నామన్నారు. స్థానిక సికిన్, అంబులిన్, కేకిన్ తెగలకు తరతరాలుగా వైరం కొనసాగుతోంది. ఇటీవలి కాలంలో ఏకే-47, ఎం4, ఏఆర్ 15, ఎం16 వంటి ఆధునిక రైఫిళ్లు వారి చేతుల్లో పడటంతో హింస తీవ్రరూపం దాల్చింది.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా
మంగళవారం । 20 । ఫిబ్రవరి । 2024




నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ఇంద్రకీలాద్రి: దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న నిత్యాన్నదానానికి విజయవాడ మహానాడు రోడ్డుకు చెందిన వెలగలేటి వెంకట ఆదిలక్ష్మి కుటుంబం సోమవారం రూ.1,01,116 విరాళం సమర్పించింది.



అభివృద్ధి పనులు ప్రారంభం

గంపలగూడెం: మండలంలోని ఆరు గ్రామాల్లో అభివృద్ధి పనులను ఎంపీ కేశినేని నాని సోమవారం ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ తిరువూరు సమన్వయకర్త నల్లగట్ల స్వామిదాను పాల్గొన్నారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం సోమవారం 517.20 అడుగుల వద్ద ఉంది. శ్రీశైలం జలాశయ నీటిమట్టం 817.30 అడుగుల వద్ద ఉంది.

న్యూస్‌రీల్

దుర్గమ్మకు బంగారు గిన్నె, నవరత్నాల నత్తు సమర్పణ



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మకు బంగారు గిన్నె, నవరత్నాలతో చేయించిన నత్తును దాతలు సోమవారం సమర్పించారు. రావులపాలెంనకు చెందిన లూమీరైజ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తరపున 113 గ్రాముల బంగారంతో తయారు చేయించిన మట్టు గిన్నె, నవ రత్నాలు, ఆరు గ్రాముల బంగారంతో చేసిన నత్తును దాతలు ఆలయ ఈఓ కె.ఎస్.రామారావుకు అందజేశారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితుల ఆశీర్వచనం అనంతరం దాతలకు ఆలయ ఈఓ అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

రేపు మాతృభాషల ప్రాధాన్యంపై సదస్సు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): స్థానిక లయోల కళాశాల సెమినార్ హాలులో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా బుధవారం మాతృభాషల ప్రాధాన్యంపై సదస్సు జరుగుతుందని కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పాపినేని శివశంకర్, లయోల కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ జి.ఎ.పి. కిషోర్, తెలుగు విభాగం అధ్యాపకుడు గారపాటి ఉమామహేశ్వరరావు ప్రారంభ సభలో పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం మాతృభాష పరిరక్షణపై బృంద చర్చ జరుగుతుందని వివరించారు. వేంకటేశ్ మాచకనూర్ (కన్నడ), ఇందుమీనన్ (మలయాళం), ఎల్. రామమూర్తి (తమిళం) పాల్గొంటారని తెలిపారు. అనంతరం జరిగే కవితా పఠనంలో భట్టు నాగేశ్వరరావు (బంజారా), అక్షత రాజ్ పేర్ల (తుళు), ఆర్.ఆనందన్ (బదగ), ఆత్రం మోతీరామ్ (కోలామి), గార రంగనాథం, బండ్ల మాధవరావు, మందరపు హైమవతి (తెలుగు), వాసమల్లి (తోడ), ముల్లేంగడ మాధోశ్ పూవయ్య (కొడవ), రామచంద్రన్ కందమల (ముల్లుక్కురుమ), కొట్నాక్ సాయికుమార్ (గోండి) కవితలు వినిపిస్తారని వివరించారు.

బందరు డీఎస్పీగా సుభాన్



కోనేరుసెంటర్: బందరు డీఎస్పీగా మహమ్మద్ అబ్దుల్ సుభాన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా నెల్లూరు ట్రాఫిక్ డీఎస్పీగా పనిచేస్తున్న సుభాన్‌ను బందరు డీఎస్పీగా బదిలీ చేస్తూ రాష్ట్ర డీజీపీ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. సుభాన్ బందర్ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. సార్వత్రిక ఎన్నికలను సమర్థంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఎస్పీ ఆయనకు సూచించారు.

ఎన్నికల పర్యవేక్షణ బృందాల నియామకం

చిలకలపూడి(మచిలీపట్నం): వచ్చే సార్వత్రిక ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు సోమవారం నియోజకవర్గాల వారీగా ఎన్నికల పర్యవేక్షణ బృందాలను నియమించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 16 మంది నోడల్ అధికారులను ఇప్పటికే నియమించారు. వీడియో సర్వైలెన్స్ టీమ్ (వీఎస్‌టీ), వీడియో వీవింగ్ టీమ్ (వీవీటీ), అకౌంటింగ్ టీమ్ (ఏటీ), ఫ్లయింగ్ స్క్వాడ్ (ఎఫ్ఎస్), స్టాటిక్ సర్వైలెన్స్ (ఎస్ఎస్‌టీ) బృందాలను నియోజకవర్గాల వారీగా నియమించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలను గుర్తించేందుకు వీడియో బృందాలు, అభ్యర్థుల ప్రచార కార్యక్రమాలను చిత్రీకరణ చేస్తాయని కలెక్టర్ తెలిపారు. వీటిని వీడియో వీవింగ్ బృందాలు క్షుణ్ణంగా పరిశీలించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు గుర్తించి నివేదికలు సిద్ధం చేస్తాయన్నారు. అకౌంటింగ్ టీమ్ ఎన్నికల నిబంధనల మేరకు అభ్యర్థుల ఎన్నికల వ్యయం పరిశీలించి జిల్లా ఎన్నికల అధికారి, రిటర్నింగ్ అధికారులకు నివేదికలు అందజేస్తుందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై అందించే ఫిర్యాదులను వీడియోబృందాల సహాయంతో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం ఆకస్మిక తనిఖీలు చేస్తుందని వివరించారు. ఆయా నియోజకవర్గాల పరిధిలో, జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి డబ్బు, మద్యం, కానుకలు అక్రమ రవాణా కాకుండా స్టాటిస్టిక్స్ సర్వైలెన్స్ టీం పర్యవేక్షిస్తుందని పేర్కొన్నారు.

దేదీప్యం

వైభవంగా ఉయ్యూరు వీరమ్మతల్లి తిరునాళ్లు ప్రారంభం



ఎదురుగండ దీపాలతో వీరమ్మతల్లికి స్వాగతం పలుకుతున్న భక్తులు

అడుగడుగునా ఎదురుగండ దీపాలు.. డప్పు వాయిద్యాల హోరు.. బాణసంచా వెలుగుల నడుమ శ్రీ కనక చింతయ్య సమేతంగా వీరమ్మతల్లి పల్లకిలో ఊరెగి భక్తుల పూజలు అందుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లికి వేలాది మంది భక్తులు ఎదురుగండ దీపాలతో హారతులు ఇచ్చారు. అమ్మా వీరమ్మతల్లీ.. చల్లంగ చూడమ్మా అంటూ వేడుకున్నారు. తిరునాళ్ల అంకురార్పణకు తరలివచ్చిన భక్తులతో ఉయ్యూరు పట్టణం జన సంద్రంగా మారింది.

- మెట్టినింటి నుంచి పల్లకీలో ఊరేగింపుగా తరలిన అమ్మవారు
- ఉత్సవాలకు అంకురార్పణ చేసిన మంత్రి జోగి రమేష్
- పసుపు – కుంకుమ సమర్పించిన పోలీసుశాఖ
- ఎదురుగండ దీపాలతో హారతులు పట్టిన భక్తులు

ఉయ్యూరు(పెనమలూరు): ఉయ్యూరు వీరమ్మతల్లి తిరునాళ్లు సోమవారం రాత్రి వైభవంగా ప్రారంభమయ్యాయి. సంప్రదాయం మేరకు పట్టణ పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ గణేష్‌కుమార్ దంపతులు పూజలు నిర్వహించి పసుపు కుంకుమ, చలువ కావిళ్లతో ఊరేగింపుగా అమ్మవారి మెట్టినింటికి చేరుకున్నారు. మెట్టినింటిలో కొలువైన అమ్మవారికి చీర సారె సమర్పించి తొలి పూజలు చేశారు. పారుపూడి, నెరుసు వంశస్తులు పూజలు జరిపించి మొక్కులు చెల్లించారు. అనంతరం రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించి ఉత్సవాలను ప్రారంభించారు. మెట్టినింటిలోని శ్రీకనక చింతయ్య వీరమ్మతల్లి



శ్రీకనక చింతయ్య, వీరమ్మతల్లి

విగ్రహాలను పారుపూడి, నెరుసు వంశస్తులు బయటకు మోసుకొచ్చి పల్లకీలో ప్రతిష్ఠించడంతో ఊరేగింపు మొదలైంది.

ఎదురుగండ దీపాలతో హారతులు

అమ్మవారి తిరునాళ్ల ఏటా మాఘశుద్ధ ఏకాదశి (బీష్మ ఏకాదశి)న ప్రారంభమై 15 రోజులు కొనసాగుతుంది. తొలి రోజు ఎదురుగండ, తిరుగుడుగండ దీపాలతో భక్తులు చల్లని తల్లికి హారతులు పట్టి భక్తి పారవశ్యం చెందారు. అమ్మవారు పల్లకిలో మెట్టినింట నుంచి ఊరేగింపుగా బయలుదేరగా రావి



తిరునాళ్లలో పాల్గొన్న మంత్రి జోగి రమేష్

చెట్టు సెంటరు, గౌడ రామాలయం సెంటరు, ప్రధాన రహదారి, కాటూరు రోడ్డులో అశేష భక్త జనం వీరమ్మతల్లీ చల్లంగ చూడమ్మా అంటూ వేడుకున్నారు. అఖండ దీపాలతో హారతులు పట్టి అమ్మకు జేజేలు పలికారు. ఉభయ తెలుగురాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఉయ్యూరు భక్తజన సంద్రంగా మారింది. రాత్రంతా భక్తులు అమ్మ ఊరేగింపులో నడిచి మొక్కులు చెల్లించుకున్నారు. దారి పొడవునా పసుపు నీళ్లు ఓరబోసి పసుపు కుంకుమ సమర్పించారు. ప్రధాన సెంటరులో బాణసంచా కాల్చి పల్లకీపై పూల వర్షం కురిపించారు.

అందరికీ అమ్మవారి ఆశీస్సులు

వీరమ్మతల్లి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ ఆకాంక్షించారు. అమ్మవారిని దర్శించుకుని తిరునాళ్లను ప్రారంభించిన మంత్రి రమేష్ మాట్లాడుతూ.. అమ్మవారి చల్లని దీవెనలు ప్రభుత్వానికి , ప్రజలకు ఉండాలని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖశాంతులు, భోగ భాగ్యాలతో జీవించేలా అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అమ్మవారికి పూజలు చేశామన్నారు.

భారీ బందోబస్తు

తిరునాళ్లలో పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించింది. డీఎస్పీ జయసూర్య పర్యవేక్షణలో సీఐలు, ఎస్ఐలు, 200 మందికి పైగా సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భద్రతా చర్యలు చేపట్టి రోప్ పార్టీతో ఊరేగింపు జరిపించారు. విద్యుత్ ఈఈ కృష్ణ నాయక్ ప్రత్యేకంగా సిబ్బందిని నియమించి విద్యుత్ సరఫరాలో అంతరాయంలేకుండా చర్యలు తీసుకున్నారు. మునిసిపల్ కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. పట్టణంలో అన్ని రహదారుల్లో భక్తులకు పట్టణ ప్రజలు అల్పాహారం, పాలు అందించి సేవాభావం చాటారు. పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఊరేగింపులో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.



ఎదురుగండ దీపాలతో యువతులు



పల్లకీ సేవలో పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

యువతలో ఉద్యోగాల జోష్

- గ్రూప్–1, గ్రూప్–2, మెగా డీఎస్సీ నోటిఫికేషన్లు
- వైద్యశాఖలో నిరంతరాయంగా ఖాళీ పోస్టుల భర్తీ
- ఉద్యోగమే లక్ష్యం శిక్షణ పొందుతున్న అభ్యర్థులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): రాష్ట్రంలోని యువతలో ఉద్యోగాల జోష్ నెలకొంది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ గ్రూపు–1, గ్రూప్–2 నోటిఫికేషన్‌లు విడుదల చేసింది. తాజాగా ప్రభుత్వం 6,100 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ ప్రకటించింది. వైద్య ఆరోగ్యశాఖలో ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 56 వేల ఖాళీలను భర్తీచేసింది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో నాలుగు వేల మంది ఉద్యోగాలు పొందారు. వైద్యశాఖలో నిరంతరం నోటిఫికేషన్లు విడుదల అవుతూనే ఉన్నాయి. ఏదో ఒక పోస్టును సొంతం చేసుకునేందుకు నిరుద్యోగులు ఆసక్తి చూపుతున్నారు. ఇప్పుడు రాష్ట్ర యువత ఉద్యోగాలు కొట్టేందుకు పట్టుదలగా కృషి చేస్తున్నారు.

నోటిఫికేషన్ల జోరు

ఒకప్పుడు ఉద్యోగాల నోటిఫికేషన్లు రెండు మూడేళ్లకోసారి విడుదలయ్యేవి. ఒకసారి శిక్షణ పొందిన అభ్యర్థి ఆ నోటిఫికేషన్‌లో ఉద్యోగం రాకుంటే, మరో మూడేళ్లు వేచి చూడాల్సి వచ్చేది. దీంతో శిక్షణ పొందిన సిలబస్ మర్చిపోయేవారు. ప్రస్తుత ప్రభుత్వం వెంట వెంటనే నోటిఫికేషన్‌లు విడుదల చేయడం తమకు ఎంతో మేలు కలుగుతోందని అభ్యర్థులు పేర్కొంటున్నారు. ఏపీపీఎస్సీ గ్రూప్–1 నోటిఫికేషన్ 2022లో విడుదలైంది. తాజాగా గ్రూప్–1, గ్రూప్–2 నోటిఫికేషన్లు విడుదలయ్యాయి. పంచాయతీ సెక్రటరీ, ఎస్ఐ ఉద్యోగాలు భర్తీ చేశారు. తాజాగా మెగా డీఎస్సీతో 6,100 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నారు.

గ్రామీణ విద్యార్థుల్లోనూ ఆసక్తి

ఒకప్పుడు పట్టణాల్లో ఉండేవారే గ్రూపులకు శిక్షణ తీసుకుని ఉద్యోగాలు ఎక్కువగా పొందేవారు. ఇప్పుడు మట్టిలో మాణిక్యాల్లా గ్రామీణ ప్రాంత అభ్యర్థులు సివిల్స్, గ్రూప్స్‌తో పాటు, ఇతర ఉద్యోగాల్లో ముందుంటున్నారు. పట్టణాలకు వచ్చి శిక్షణ పొందేవారు కొందరైతే, టెక్నాలజీని ఉపయోగించుకుని ఆన్‌లైన్ శిక్షణ పొందుతున్న వారు మరికొందరు. అంతిమంగా ఉద్యోగ సాధనే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగుతున్నారు. పట్టణ విద్యార్థుల కంటే గ్రామీణ విద్యార్థులే ముందుంటున్నారని పలువురు చెపుతున్నారు.

శిక్షణ సంస్థలకు డిమాండ్

ప్రభుత్వం ఉద్యోగాలకు నోటిఫికేషన్‌లు ఇవ్వడంతో శిక్షణ సంస్థలకు డిమాండ్ పెరిగింది. ఒకప్పుడు గ్రూప్స్ శిక్షణకు హైదరాబాద్ వెళ్లేవారు. ఇప్పుడు విజయవాడలోనే ఐఏఎస్, గ్రూప్స్‌కు శిక్షణ ఇచ్చే సంస్థలు వెలిశాయి. అవి ఆన్‌లైన్‌లో కూడా శిక్షణ ఇస్తున్నాయి. దీంతో కొందరు ఇంటి వద్దనే ఉండి ఆన్‌లైన్‌లో శిక్షణ పొందుతుండగా, మరికొందరు నగరానికి వచ్చి, హాస్టల్స్‌లో ఉంటూ శిక్షణ పొందుతున్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఉపాధ్యాయ శిక్షణ సంస్థలకు డిమాండ్ పెరిగింది.



కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందుతున్న అభ్యర్థులు

సరైన ప్రిపరేషన్ అవసరం



గ్రూప్–1, గ్రూప్–2, డీఎస్సీ నోటిఫికేషన్లకు సరైన ప్రిపరేషన్‌తో ఉద్యోగం సాధించొచ్చు. కరెంట్ అఫైర్స్, మెంటల్ ఎబిలిటీపై ఎక్కువగా అధ్యయనం చేసిన వాళ్లు మంచి మార్కులు సాధించొచ్చు. గ్రూప్–1 మెయిన్స్‌లో ఎక్కువగా ఆన్సర్ రైటింగ్ ప్రాక్టీస్ ఎవరైతే చేశారో వారు ఎక్కువ మార్కులు సాధిస్తారు. గ్రూప్–2లో కొత్తగా ఇండియన్ సొసైటీ సబ్జెక్ట్ తీసుకొచ్చారు. డీఎస్సీలో ఎన్సీఈఆర్టీలో ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది.

– తోట శరత్‌చంద్ర, మేనేజింగ్ డైరెక్టర్, శరత్ చంద్ర ఐఏఎస్ అకాడమీ


చాలా సంతోషంగా ఉంది



నేను బీఈడీ పూర్తి చేసి ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీలో 6,100 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. స్కూల్ అసిస్టెంట్ పోస్టు కోసం సిద్ధమవుతున్నా. కచ్చితంగా టీచర్ పోస్టు సాధిస్తాననే నమ్మకం ఉంది. ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. ఇప్పుడు ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం స్వాగతించే విషయం.

– క్రాంతిరేఖ, విజయవాడ

వెంట వెంటనే నోటిఫికేషన్లు



ఇప్పటి వరకూ ఎప్పుడూ లేని విధంగా వెంట వెంటనే గ్రూప్–1, గ్రూప్–2 లకు నోటిఫికేషన్లు ఇవ్వడంతో మాలాంటి వారికి ఎంతో ప్రయోజనకరం. గత నోటిఫికేషన్‌లో ఇంటర్వ్యూ వరకూ వెళ్లినా ఉద్యోగ అవకాశం చేజారింది. ఈ సారి కచ్చితంగా ఉద్యోగం సాధిస్తాననే నమ్మకం ఉంది. ప్రభుత్వం వెంటనే నోటిఫికేషన్లు ఇవ్వడం అభినందనీయం. ఈ నోటిఫికేషన్లు నిరుద్యోగుల్లో ఉత్సాహం నింపుతాయి. సరైన సమయంలో నోటిఫికేషన్లు ఇచ్చారు.

– కె.సూర్య, మచిలీపట్నం

కార్పొ'రేట్'

విద్య ఉచితం



- విద్యా హక్కు చట్టం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు
- ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు చోటు
- 25 శాతం సీట్లు ఉచితంగా ఇచ్చేందుకు ఏర్పాట్లు
- వచ్చే విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదల
- ఒకటో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

సాక్షి, మచిలీపట్నం: కార్పొరేట్, ప్రైవేటు స్కూళ్లలో పేద విద్యార్థులకు ఉచితంగా సీట్లు లభించనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం విద్యా హక్కు చట్టాన్ని పక్కాగా అమలు చేస్తుండటంతో వేల రూపాయల డొనేషన్లు, ఫీజులు లేకుండా పేద విద్యార్థులకు చదువుకునే అవకాశం లభిస్తోంది. ఈ చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు ఉచితంగా లభిస్తున్నాయి. ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో ప్రవేశాలు కల్పిస్తున్నారు. గత ఏడాది నుంచే ఈ చట్టం అమల్లోకి తెచ్చిన ప్రభుత్వం తాజాగా వచ్చే విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ చర్యలతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. విద్యా రంగంలో ఎన్నో సంస్కరణలు తెచ్చిన ప్రభుత్వం తాజాగా జారీ చేసిన నోటిఫికేషన్ పేద విద్యార్థులకు వరంగా మారనుంది. ప్రైవేటు పాఠశాలల్లో ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన విద్యార్థుల జాబితాను విద్యాశాఖ సిద్ధం చేసింది. ఎంపికైన విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించనుంది. ఈ చట్టం కింద ఉచిత ప్రవేశాలు కల్పించేందుకు నిరాకరించిన యాజమాన్యాలపై చర్యలు తీసుకునేందుకు విద్యా శాఖ సిద్ధమవుతోంది.

పక్కాగా అమలు

ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఒకటో తరగతి నుంచి ఉచిత విద్య అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. నిబంధనల ప్రకారం అర్హత ఉన్న పేద విద్యార్థులకు అవకాశం కల్పించనున్నారు. ఎంపికైన విద్యార్థులు ఆయా మండలాల్లోని ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో ప్రవేశాలు ఉంటాయి. ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న వర్గాలకు విద్యాహక్కు చట్టం ప్రకారం 25 శాతం సీట్లు కేటాయించనున్నారు. ఎంపికైన వారి జాబితాను రాష్ట్ర విద్యాశాఖ డీఈఓల ద్వారా ఆయా పాఠశాలలకు పంపిస్తారు. ఆ విద్యార్థుల తల్లి దండ్రులు/సంరక్షకులకు సెల్ ఫోన్ల ద్వారా సమాచారం ఇచ్చి, ప్రవేశాల ప్రక్రియ పూర్తి చేస్తారు.

2024–25 విద్యా సంవత్సరానికి చర్యలు

విద్యా హక్కు చట్టం–2009 ప్రకారం ఏటా ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు ఇవ్వాల్సి ఉంది. గత ప్రభుత్వాలు దీనిని పట్టించుకోలేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యా హక్కు చట్టంతో ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో పేదలకు 25 శాతం సీట్లు రానున్నాయి. ఇకపై ఏటా ఒకటో తరగతిలో అర్హులైన పేద విద్యార్థులకు అవకాశం కల్పించేందుకు విద్యా సంవత్సరం ఆరంభానికి ముందే నోటిఫికేషన్ ఇస్తోంది. ఐబీ/ఐసీఎస్ఈ/ సీబీఎస్ఈ /స్టేట్ సిలబస్ అమలవుతున్న ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు ఒకటో తరగతి విద్యార్థులకు కేటాయించాల్సి ఉంది.

షెడ్యూల్ ఇలా..

- రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈ నెల 23 నుంచి మార్చి 14వ తేదీ వరకు కొనసాగుతుంది.
- సీఎస్ఈ.ఏపీ.జీఓవీ.ఇన్ పోర్టల్లో రిజిస్ట్రేషన్ ఆఫ్ ఐబీ/ఐసీఎస్ఈ/సీబీఎస్ఈ/స్టేట్ సిలబస్ అమలయ్యే ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలలు దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తుతో పాటు తల్లిదండ్రుల ఆధార్/ఓటరు కార్డు/రేషన్ కార్డు / భూమి హక్కు/ ఉపాధి జాబ్ కార్డు/ పాస్‌పోర్టు/ డ్రైవింగ్ లైసెన్స్/ విద్యుత్ బిల్లు /రెంటల్ అగ్రిమెంట్ కాపీ జత చేయాలి.
- ఈ నెల 23 నుంచి మార్చి 14 వరకు స్టూడెంట్ రిజిస్ట్రేషన్ విండో ఆన్ ది పోర్టల్ ఆరంభం అవుతుంది.
- మార్చి 20 నుంచి 22 వరకు అర్హులను గుర్తిస్తారు.
- ఏప్రిల్ ఒకటో తేదీన లాటరీ ద్వారా మొదటి విడత అర్హుల జాబితా తయారు.
- ఏప్రిల్ రెండు నుంచి పదో తేదీ వరకు ఆయా పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్ల ఖరారు చేస్తారు.
- ఏప్రిల్ 15న లాటరీ ద్వారా రెండో విడత జాబితా తయారు చేస్తారు.
- ఏప్రిల్ 16 నుంచి 23 వరకు ఆయా పాఠశాలల్లో అడ్మిషన్లు ఖరారు చేస్తారు.

అర్జీదారుల సమస్యలపై స్పందించిన కలెక్టర్



అర్జీదారులు సమస్యలు ఆలకిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): అధికారులకు శిక్షణ తరగతులు ఉండడంతో సోమవారం జరగాల్సిన స్పందన కార్యక్రమం రద్దయింది. స్పందన రద్దయిన విషయం తెలియని కొందరు సమస్యలపై అర్జీలు సమర్పించేందుకు కలెక్టరేట్‌కు వచ్చారు. అదే సమయంలో శిక్షణ తరగతులు ప్రారంభించి కలెక్టరేట్‌కు చేరుకున్న కలెక్టర్ ఢిల్లీరావుకు అర్జీదారులు తారసపడ్డారు. ఆయన స్పందించారు. వారిని స్పందన హాలులోకి పిలిచి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న అధికారులను పిలిచి వారి నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్య ఏ శాఖకు సంబంధించిందో ఆ శాఖ జిల్లాస్థాయి అధికారిని ఫోన్ ద్వారా సంప్రదించి సమస్య పరిష్కారానికి సూచనలిచ్చారు.



రేపు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

విజయవాడ కల్చరల్: ఎక్స్‌రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ, కామ్రేడ్ జీఆర్‌కే పోలవరపు సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో ఈనెల 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఎక్స్‌రే సాహిత్యసేవా సంస్థ ప్రధానకార్యదర్శి బోడి ఆంజనేయరాజు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ కళాశాలలో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి. విజయబాబు, తెలంగాణ రాష్ట్ర శాసన మండలి డెప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్, తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు జూలూరి గౌరీశంకర్, సెర్ప్ సీఈవో ఎండీ ఇంతియాజ్ పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా భాషా సేవకులైన పీవీఎల్ఎన్ రాజు, పిల్లి లక్ష్మీలను సత్కరిస్తున్నట్లు వివరించారు.

మార్చి 7 నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు



ఉత్సవాల ఆహ్వానపత్రిక ఆవిష్కరిస్తున్న దాత సంగానరసింహారావు, అధికారులు

పెనమలూరు: యనమలకుదురులో వేంచేసి ఉన్న పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామివారి దేవస్థానంలో మహాశివరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రిక సోమవారం ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.గంగాధరరావు వివరాలు తెలిపారు. మార్చి 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. మార్చి 8వ తేదీ రాత్రి స్వామివారి కల్యాణం రావి ఉదయ్‌కిరణ్, దీప్తి పుణ్య దంపతుల చేతుల మీదగా జరుగుతుందన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఆహ్వానపత్రిక ఆవిష్కరించిన వారిలో ఏపీ ధార్మిక పరిషత్ సభ్యుడు, ఆలయ నిర్మాణ దాత సంగా నరసింహారావు, ఆలయ ప్రధాన అర్చకుడు జీఆర్‌వీ సాగర్, కల్యాణం చేసే దంపతులు రావి ఉదయ్‌కిరణ్, దీప్తి, భక్తులు పాల్గొన్నారు.

దేవినేని దారెటు?

- మాజీ మంత్రి ఉమా స్థానానికి వసంత ఎసరు
- మైలవరంలో తానే ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తానంటూ సంకేతాలిచ్చిన దేవినేని
- ఇంతలో అధిష్టానం నుంచి పిలుపు వచ్చినట్లు సమాచారం
- అయోమయంలో టీడీపీ కేడర్



దేవినేని ఉమామహేశ్వరరావు



వసంత వెంకటకృష్ణప్రసాద్

జి.కొండూరు: నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి తెలుగుదేశం పార్టీలో రెండో స్థానం నాదే అని మేకపోతు గాంభీర్యం ప్రదర్శించే దేవినేని ఉమామహేశ్వరరావుకు ఎమ్మెల్యే అభ్యర్థిత్వంపై టీడీపీ అధిష్టానం గ్యారంటీ ఇవ్వకపోవడంతో పార్టీలో తన స్థానం ఏంటో అర్థంకాక అయోమయంలో పడినట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్ జిల్లా మైలవరం అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్‌ని పోటీ చేయించాలనే ఆలోచనలో టీడీపీ అధిష్టానం ఉన్నట్లు సంకేతాలు అందడంతో ఉమా డ్రామాలు మొదలు పెట్టారని సొంత పార్టీలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇటీవల టీడీపీ కేడర్‌తో ఏర్పాటు చేసిన సమావేశంలో దేవినేని ఉమా తీరు కూడా వసంత రాకను బలపరుస్తున్నాయి. రూ.100 కోట్లు ఇచ్చి మైలవరం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వసంత రావాలని చూస్తున్నారని ఉమా చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీలో కలకలం రేపాయి. దీనిని బట్టి చంద్రబాబు ఎమ్మెల్యే టికెట్‌లను అమ్ముకుంటున్నారా? అని సొంత పార్టీ నేతల నుంచే అనుమానాలు వ్యక్తమయ్యాయి. అప్పటి నుంచి పార్టీ నిర్ణయంపై అసంతృప్తిగా ఉన్న ఉమా తానే మైలవరం నుంచి పోటీ చేయబోతున్నానని, రెడ్డిగూడెం మండలం అన్నేరావుపేట నుంచి ఈ నెల 21న ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తానని పార్టీ కేడర్‌కు సంకేతాలు కూడా ఇచ్చారు. ఈ క్రమంలో చంద్రబాబు నుంచి ఉమాకు పిలుపు వచ్చినట్లు సమాచారం. ఈ నెల 20వ తేదీన తనని కలవాలంటూ చంద్రబాబు పిలిచినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఉమా సోమవారం ఇబ్రహీంపట్నంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం, విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి సాయిబాబా దేవాలయంలో పూజలు నిర్వహించి 'బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ' పేరుతో స్థానికులను కలవడం చూస్తే తాను ఎట్టి పరిస్థితులలో వెనక్కు తగ్గేది లేదని అధిష్టానానికి సంకేతాలు పంపుతున్నట్లు కనబడుతోంది. మరోవైపు వసంతకు టీడీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థిత్వం ఖరారైనట్లు పార్టీ శ్రేణుల్లో ఎక్కువ మంది భావిస్తున్నారు. దేవినేని 2014–19 వరకు జలవనరు శాఖ మంత్రిగా ఉన్నప్పుడు తన అనుచరులతో కలిసి సహజ వనరుల దోపిడీకి పాల్పడడం, కేడర్ పట్ల అగౌరవంగా ఉండటమే తనకు ఈ దుస్థితి వచ్చిందని సొంత పార్టీ నేతలు బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు.

వసంత రాకను వ్యతిరేకిస్తున్న కేడర్..

వసంత వెంకటకృష్ణప్రసాద్ టీడీపీ అభ్యర్థిగా రావడం పట్ల టీడీపీ కేడర్ నుంచి కూడా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. సీటు విషయంలో వైఎస్సార్ సీపీ అధిష్టానం నుంచి వ్యతిరేక సంకేతాలు రావడం వల్లనే వసంత టీడీపీలోకి చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారని, పూటకో పార్టీ మారే వ్యక్తులకు ఎలా సీటిస్తారంటూ టీడీపీ కేడర్ నుంచి అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇటీవల మైలవరంలో టీడీపీ పార్టీ ముఖ్య నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో వసంత రాకను వ్యతిరేకిస్తూ కొందరు నాయకులు సమావేశాన్ని బహిష్కరించడం కూడా అందుకు బలం చేకూరుస్తోంది.

చైల్డ్ లైన్‌కు చిన్నారిని అప్పగిస్తున్న డాక్టర్ వాణిశ్రీ, ఎస్‌ఐ దేవసుధా



అమ్మానుషం



చెత్త బుట్టలో దొరికిన శిశువు

చెత్త డబ్బాలో నవజాత శిశువు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): 'తొమ్మిది నెలలు భద్రంగానే చూశావే.. నేను లోపల నుంచి ఎంత తన్నినా భరించావే.. అటు ఇటూ తిరుగుతూ ఆట పట్టించినా కొంచెం కూడా విసుక్కోలేదే.. నా కోసం ఆత్రుతగా ఎదురుచూస్తావు అనుకుంటే.. ఏంటమ్మా ఇలా చేశావ్! నేనేం చేశాను నేరం.. నువ్వెందుకు చేశావీ ఘోరం.. నీ పొట్ట నుంచి అలా బయటకొచ్చానో లేదో.. పేగు తెంచేశావు.. చెత్తకుప్పలో పారేశావు.. నాకెందుకు ఇంతటి కఠినమైన శిక్ష.. ఈ 'అమ్మా'నుషాన్ని నాన్న కూడా ఆపలేకపోయాడా?' కొత్త పేట పోలీస్ స్టేషన్ పరిధి శ్రీనివాసమహల్ కొండ ప్రాంతంలోని ఓ చెత్త డబ్బాలో కనిపించిన నవజాత శిశువుకు మాటలు వస్తే ఇలాగే విలపించి ఉండేదేమో!

వివరాలు ఇవి..

కొండ ప్రాంతంలోని పడ్డాల వారి వీధిలో ఒక చిన్నారి ఏడుస్తున్న శబ్దం కలకలం రేపింది. స్థానికంగా ఉన్న ఇళ్లలో ఎవరో చిన్నారి ఏడుస్తున్నాడని అందరూ బావించారు. అయితే చిన్నారి ఏడుపు ఎంతకూ ఆపకపోవడంతో అందరూ ఇళ్లలో నుంచి బయటకు వచ్చి వెతకసాగారు. ఇంతలో వీధిలో ఉన్న ఓ ప్లాస్టిక్ చెత్త డబ్బా నుంచి చిన్నారి ఏడుపు రావడంతో స్థానికులు ఆ డబ్బా వద్దకు చేరారు. కొన్ని గంటల కిందటే పుట్టిన ఓ మగ శిశువును కనీసం బొడ్డుతాడు కూడా కోయకుండా పడేయడంతో.. ఆ బిడ్డను చేతుల్లోకి తీసుకుని స్థానికంగా ఆరా తీశారు. అయితే బిడ్డ ఎవరి తాలుకా తెలకపోవడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.

సంపూర్ణ ఆరోగ్యంతో..

కొత్తపేట సెక్టార్ ఎస్‌ఐ దేవసుధ, పోలీసు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని చిన్నారికి అక్కున చేర్చుకుని చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, ఆశా వర్కర్లకు సమాచారం అందించారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు వెంటనే కొత్తపేట షేక్ రాజా హాస్పిటల్‌కు తరలించి వైద్య పరీక్షలు చేయించారు. చిన్నారి పరిపూర్ణమైన ఆరోగ్యంతో ఉండటంతో షేక్ రాజా హాస్పిటల్ సూపరింటెంటెంట్ డాక్టర్ వాణిశ్రీ, సెక్టార్ ఎస్‌ఐ దేవసుధ సమక్షంలో చైల్డ్ లైన్‌కు అప్పగించారు. ఘటనపై అంగన్‌వాడీ టీచర్ బి. రామలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED
APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS:
* TRAINED TEACHERS at least with 5years of experience for Pre-Primary, Primary and High School sections for all the subjects. Fluency in English (both speaking and writing) is mandatory.
* OFFICE STAFF: with excellent communication skills in English, Telugu and Hindi with the knowledge of computers and typing is essential.
* OFFICE ATTENDER (Minimum qualification : SSC (or) equivalent.
* TRAINED MUSIC TEACHERS
Candidates may send their hand-written applications with affixed passport-size photo to the under mentioned address on or before 05-03-2024.
Correspondent
NIRMALA (E.M.) HIGH SCHOOL
Patamata, VIJAYAWADA - 520 010, A.P.

fincare Small Finance Bank
CAREER IN BANKING
HIRING FOR MULTIPLE LOCATIONS IN NTR & KRISHNA DISTRICT
NEED FIELD STAFF FOR RURAL MICRO LOANS - MALE / FEMALE
BRANCH MANAGER
Qualification For BMs is Graduation , Minimum 3- 5 Yrs Experience in Rural Banking, Micro Finance, Age Below 40 years, CTC best in the industry.
CENTRE MANAGERS
Quaification : SSC to Graduation, Freshers, Age Below 30 years, CTC best in the industry.
WALK - IN INTERVIEW ON 21.02.2024
Wednesday - From 10.00 AM to 4.00 PM
FINCARE SMALL FINANCE BANK
INTERVIEW @ TIRUVURU
6-89,1st Floor , Bose Center Revenue Ward No.6 TIRUVURU, NTR District.
INTERVIEW @ NANDIGAMA
1 ST Floor no 11-135 , Court Road, NANDIGAMA Near Central Bank of India, NTR District - 521185
Contact : 9603434336 / 7780203888 / 7550088809
mail us : tejesh.m@fincarebank.com & preetam.v@fincarebank.com
2 Wheeler and Driving License mandatory
Carry CV, DL, Aadhar and PAN for Interview

రేపు మెగా జాబ్‌మేళా

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): నిరుద్యోగ యువతకు ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగాలు చూపించేందుకు ఈ నెల 21వ తేదీ బుధవారం మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు విజయవాడ ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఆవరణలోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో జరిగే ఈ జాబ్‌మేళాలో 15 ప్రైవేటు కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై వారి కంపెనీల్లోని ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేస్తారన్నారు. వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, బీ జెడ్ ఫిన్సర్వ్, రిలయన్స్ జియో, సంతోష్ మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, కోటక్ బ్యాంక్, మెడ్‌ప్లస్, ఆదిత్య ఫార్మసీ, ముత్తూట్ ఫైనాన్స్, హెటిరో, జెన్యూన్ సెక్యూరిటీ సర్వీస్, నోవాటెల్, అరబిందో, ఆయుష్ ఆస్పత్రి, స్పందన స్ఫూర్తి సర్వీసెస్ మొదలైన కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. పదో తరగతి, ఐటీఐ, డిప్లొమా ఇన్ మెకానిక్స్‌తో పాటుగా ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన 18 నుంచి 35ఏళ్ల లోపు వయస్సు గల వారు ఈ జాబ్‌మేళాకు అర్హులని వివరించారు. బయోడేటా, విద్యార్హతా పత్రాలు వాటి జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డుతో నేరుగా జాబ్‌మేళాకు హాజరుకావాలని కోరారు. ఇతర వివరాలకు 81424 16211లో సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ.. ఒకరు మృతి

కంచికచర్ల: వేగంగా వస్తున్న బైక్ ఓ స్కూటర్‌ను ఢీకొన్న ఘటనలో వృద్ధుడు మృతి చెందగా, ఇద్దరు యువకులకు తీవ్రగాయాలైన ఘటన కంచికచర్లలో సోమవారం చోటు చేసుకుంది. ఏఎస్‌ఐ మంగ్యానాయక్ కథనం మేరకు మండలంలోని గనిఆత్కూరుకు చెందిన షేక్ జానీ (60) పరిటాల వైపు నుంచి కంచికచర్లకు స్కూటర్‌పై వస్తుండగా.. పరిటాల వైపు బైక్‌పై వేగంగా వస్తున్న పరిటాల గ్రామానికి చెందిన శనగవరపు సాయిరాం, గునిశెట్టి నాగుల్‌మీరా ఆయన స్కూటర్‌ను ఢీకొట్టారు. దీంతో జానితో పాటు ఇద్దరు యువకులకు తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ వాహన సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని జానీతో పాటు ఇద్దరు యువకులను వైద్య చికిత్స కోసం నందిగామ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ జానీ మృతిచెందాడు. మృతునికి భార్య నలుగురు సంతానం ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.

ఎమ్మెల్సీ అరుణకుమార్ పరామర్శ..

విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్, నందిగామ ఏఎంసీ చైర్మన్ షేక్ మస్తాన్‌తోపాటు పలువురు నాయకులు జానీ కుటుంబసభ్యులను పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

పోలీస్ స్పందనలో 90 అర్జీలు



విజయవాడస్పోర్ట్స్: పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి 90 అర్జీలు స్వీకరించినట్లు డీసీపీ కె.శ్రీనివాసరావు తెలిపారు. నగదు లావాదేవీలపై 18, కుటుంబ కలహాలపై 13, ఆస్తి వివాదాలపై 14, మోసాలపై ఎనిమిది, చిట్టీల వివాదాలపై రెండు, ఇతర వివాదాలపై 35 మంది ఫిర్యాదులిచ్చినట్లు చెప్పారు. ఈ ఫిర్యాదులను నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించాలని సంబంధిత స్టేషన్‌ల అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి



నాగరాజు మృతదేహం

పెనమలూరు: విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందటంతో పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ టీవీవీ రామారావు తెలిపిన వివరాల ప్రకారం వణుకూరు గ్రామానికి చెందిన గుమ్మల నాగరాజు (38) తాపీ పనులు చేస్తాడు. అతను పేరయ్య అనే తాపీ మేస్త్రీ వద్ద వణుకూరు కాలనీలో పని చేస్తున్నాడు. కాగా ఆదివారం ఊరు వెళ్లాలని తన సామాను పని ప్రదేశం నుంచి ఇంటికి తీసుకురావాలని మేస్త్రీ పేరయ్యకు ఫోన్ చేయగా అతను ఫోన్ తీయలేదు. దీంతో నాగరాజు సామాను తీసుకు వస్తానని కాలనీకి రాత్రి సమయంలో వెళ్లాడు. అతను తిరిగి ఇంటికి రాలేదు. కాగా సోమవారం ఉదయం మేస్త్రీ పేరయ్య తాను పని చేసే ఇంటి వద్దకు వచ్చి చూడగా నాగరాజు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెంది ఉండటాన్ని గమనించాడు. నిర్మాణం జరుగుతున్న ఇంటి వద్ద విద్యుత్ తీగల్లో విద్యుత్ సరఫరా అవడంతో ఈ ఘటన జరిగిందని గుర్తించి, మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. మృతుడి భార్య నాగలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

నేడు 5వ విడత 'కల్యాణమస్తు'

చిలకలపూడి(మచిలీపట్నం): వైఎస్సార్ కల్యాణమస్తు–షాదీతోఫా 5వ విడత నిధుల విడుదల కార్యక్రమం మంగళవారం జరగనుంది. ఇందుకు సంబంధించిన జిల్లాస్థాయి కార్యక్రమం సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లబ్ధిదారులకు బటన్ నొక్కి డీబీటీ ద్వారా విడుదల చేసే కార్యక్రమాన్ని వీక్షించనున్నారు. అనంతరం జిల్లాలో 363 మందికిగానూ రూ. 2.88 కోట్ల చెక్కును అందజేస్తారు. కలెక్టర్ పి. రాజాబాబు హాజరుకానున్నట్లు సాంఘికసంక్షేమశాఖ డీడీ షాహిద్ బాబు తెలిపారు.

బైక్‌తో సహా బావిలోకి..

గన్నవరం: ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇరువురు ప్రమాదవశాత్తూ బావిలో పడి తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని దావాజిగూడెం వద్ద సోమవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. దావాజిగూడెంకు చెందిన కారంపూడి సాంబశివరావు, మద్దినేని సత్యనారాయణ బైక్‌పై బుద్దవరం జరగనున్న రామాలయం ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవానికి వెళ్లారు. తిరిగి వస్తున్న క్రమంలో దావాజిగూడెం వంతెన వద్ద బైక్ అదుపుతప్పి 18 అడుగుల లోతు ఉన్న బావిలో పడిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని స్థానికుల సహాయంతో ఇరువురిని బయటకు తీశారు. ఇరువురికి గాయాలు కావడంతో ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

కృష్ణలంక(విజయవాడతూర్పు): ఉరేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు.. బందరు సమీపంలోని ముక్కోలు గ్రామానికి చెందిన కూతాడి నాగబాబు(40) రాణిగారితోటలోని తారకరామనగర్‌లో కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. ఈయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. రోజూ కూలీ పనికి వెళ్లి సాయంత్రం మద్యం తాగి ఇంటికి వచ్చేవాడు. అయితే ఆదివారం పనికి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉండి మద్యం తాగాడు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి 10.30 గంటలకు అతను భార్యతో గొడవపడి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. రిటైనింగ్ వాల్‌కు ఉన్న రంధ్రానికి తాడు కట్టి మెడకు తగిలించుకుని ఉరేసుకున్నాడు. సోమవారం ఉదయం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరు కుని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

పల్స్ పోలియోను విజయవంతం చేద్దాం

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు



మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): వచ్చే నెల మూడో తేదీన నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని 100 శాతం విజయవంతం చేసేందుకు సమన్వయ శాఖల అధికారులు కృషిచేయాలన్నారు. ఇందుకు ప్రణాళికతో పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. పల్స్ పోలియో కార్యక్రమ సన్నద్ధతపై సోమవారం కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అధ్యక్షతన వర్చువల్‌గా జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో పాటు ఐసీడీఎస్, కార్మిక శాఖ, పంచాయతీరాజ్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి, మెప్మా, ఆర్టీసీ, రైల్వే తదితర విభాగాల అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు మాట్లాడుతూ మార్చి 3న ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బూత్ లెవల్ పల్స్ పోలియో కార్యక్రమం, 4, 5 తేదీల్లో ఇంటింటి సర్వే నిర్వహించి, మిగిలిపోయిన చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తామన్నారు. జిల్లాలో 2,48,868 మంది 0–5 ఏళ్ల వయసు చిన్నారులు ఉన్నట్లు గుర్తించారన్నారు. వీరందరికీ పోలియో చుక్కలు వేసేందుకు 1,008 బూత్‌లతో పాటు 34 మొబైల్ బూత్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసేలా అధికారులు చూడాలన్నారు. ముఖ్యంగా హైరిస్క్ ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు తదితర చోట్ల కూడా పాయింట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డీఎంహెచ్‌ఓ ఎం.సుహాసిని, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి అమృత, జిల్లా ఎయిడ్స్ అండ్ లెప్రసీ, టీబీ అధికారి జె.ఉషారాణి, డీపీఎంవో పి.నవీన్, జిల్లా పాఠశాల విద్యాధికారి యూవీ సుబ్బారావు, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారి జి.ఉమాదేవి పాల్గొన్నారు.

నృత్య పోటీల్లో విజేతలకు బహుమతులు

విజయవాడ కల్చరల్: భరతముని జయంతి సందర్భంగా శని, ఆదివారాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి శాస్త్రీయ నృత్య పోటీల విజేతల వివరాలను సోమవారం సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పీవీఎన్ కృష్ణ, విజయవాడ మహానగర్ అధ్యక్షుడు పి. భాస్కర శర్మ ప్రకటించారు. సంస్కారభారతి సాంస్కృతిక సేవా సంస్థ, సుమధుర కళానికేతన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో భరతనాట్యం, కూచిపూడి అంశాల్లో ఈ పోటీలు జరిగాయన్నారు. ఆయా విభాగాల్లో సోలో, గ్రూప్ విభాగాల్లో ఫస్ట్, సెకండ్, థర్డ్ బహుమతులతో పాటు ప్రోత్సాహక బహుమతులు కూడా అందించినట్లు వారు తెలిపారు. వారికి అతిథుల చేతులమీదుగా బహుమతులు అందజేసినట్లు వివరించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ శ్రీనివాస టుటోరియల్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940

REAL ESTATE
PLOT FOR SALE
■ ఉయ్యూరు వీరమ్మతల్లి తిరునాళ్లకు విచ్చేయుచున్న భక్తులకు శుభాకాంక్షలు. నెప్పల్లిలో శ్రీ కృష్ణసాయి ఎన్క్లేవ్ వెంచర్స్ అప్రూవ్ CRDA ప్లాట్స్ గజం 6900/-. సంప్రదించండి. ✆ 89048 05198

SERVICES
GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 88024 89999
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 92814 06790, 98889 22273

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

WANTED
■ VJA సిటీలో ప్రముఖ MA కంపెనీ LED TV's అడ్వర్టైజ్‌మెంట్ చేయుటకు 30 సం.లోపు M/F కావలెను. శాలరీ: 15K-22K, డైలీ INC, Q: 10th-డిగ్రీ, రూంఫ్రీ, కృష్ణలంక. ✆ 98480 56575.
■ మా సెక్యూరిటీ సంస్థ నందు సెక్యూరిటీ గార్డ్స్ సూపర్‌వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, ఆయాలు, హౌస్ కీపర్స్, వార్డ్ బాయ్స్, పార్కింగ్ డ్రైవర్స్ కావలెను. ✆ 89194 17824, 81788 18122
■ విజయవాడ, ఆటోనగర్ నందు జాబ్ చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8 గం॥ మరియు 12 గం॥ డ్యూటీ కలదు. సంప్ర : ✆ 83674 60999, 83674 90999
■ Mukkanti Manufacturer's Company వారి Camphor Tablets Marketing చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ & డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ఆసక్తి గల వారు వాట్సప్ Or కాల్. ✆ 8688887223.
■ విద్యాధరపురంలో 2 సంవత్సరాల నుండి నడుపబడుచున్న మా CBSE స్కూల్ నందు పని చేయుటకు కేర్‌టేకర్స్ కావలెను. అర్జెంట్. ✆ 92483 85826
■ బాలాజీ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్లలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ.జీ. 16-18 వేలు, ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 63010 53500, 92814 52845
■ వర్క్‌ఫ్రమ్ హోమ్ డిజిటల్ వర్క్ వయస్సు 18 to 55 మధ్య Qul : 10th / ఇంటర్ / డిగ్రీ, ఆపైన. Part / Full అవకాశం. Deenarmai ✆ 95155 54748
■ విజయవాడ, పటమట, పోరంకి ప్రక్కన PA 1 హోమ్ అప్లయన్స్ స్పేర్స్ షాపు నందు పనిచేయుటకు 30 సం॥లోపు యువకులు కావలెను. శాలరీ 10,000/- ✆ 9494 551 514
■ English Speaking Qualified Teachers for Primary & Higher School & P.E.T. (for the year 2024-2025). Sal : Primary 15K, Higher 20K p.m. ✆ 95819 15746
■ VJA సింగ్‌నగర్ బుడమేరు వంతెన, రైల్వేస్టేషన్, సీతారామపురం సిగ్నల్స్, ఎనికేపాడు ఆటోనగర్ దగ్గర సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గం॥ డ్యూటీ, మంచి జీతం. Age :45-60 Yrs ✆ 94925 68685
■ Work form Home: రోజుకు 2, 3 గం. MNC కంపెనీలో మీరు కోరుకున్న ఆదాయం. Poor to Rich వెళ్ళే అవకాశం. ఫోన్, ఇంటర్నెట్, ఇతర పద్ధతుల ద్వారా. వ: 20+. ✆ 83418 68943
■ సెక్యూరిటీ గార్డ్స్: ప్రముఖ సంస్థలో పని చేయడానికి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8 hrs 10000/- ఆటోనగర్ గేట్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, విజయవాడ. ✆ 98481 32160
■ Wanted Female Telecallers to work in an abroad education consultancy in Vijayawada Contact: 7093113487
■ గుంటూరు, విజయవాడ ఆఫీసులో పని చేయుటకు టెలికాలింగ్‌కు ఆఫీస్ స్టాఫ్ కావలెను. జీ 15 వేలు–25 వేలు. అర్హత 10th, ఇంటర్(P/F) సంప్ర॥ 9010996160, 9392442511
■ Wanted Agency Collection Managers, Team Leaders, Field Exceutives and Lady Telecaller's. Contact: 99660 32226, 81218 18547
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520
■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ మేసేజీలు పంపుతూ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్. మీ పేరు, అడ్రస్ కాల్/వాట్సప్ చేయగలరు. 95027 12418, 90306 12463
■ AKSHAYA CAPITAL SERVICES Wanted Exp / Fresher Female Telecallers For New Company Fixed Sal: 8K - 12 + Incentives, Devi Nagar Main Road, VJA ✆ 7396999980, 7386207777
■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్ కలవు. మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సప్ చేయగలరు. 9030675274
■ క్వాలిటీ కాకు VIP ఇండ్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీలు / పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ: 15000-40000, ఫ్రీ రూమ్ + భోజనం, HYD. ఫోన్: 9391753308
■ ప్రముఖ ఎయిర్‌పోర్ట్‌లో పని చేయుటకు లోడింగ్ సూపర్‌వైజర్స్, హౌస్ కీపింగ్ సూపర్‌వైజర్స్, డ్రైవర్స్, కార్గో లోడర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. జీతం: 25000-35000/- రూం+భోజనం ఫ్రీ. ఫోన్: 7093769794
■ మెడ్విన్ ఫార్మసీ విజయవాడ లోని మెడికల్ షాపులో పని చేయుటకు ఫార్మాసిస్ట్ (PCI కలిగినా) D/B/M ఫార్మసీ మరియు మెడికల్ షాప్‌లో అనుభవం కలవారు కావలెను. గోడౌన్లో పని చేయుటకు పురుషులు మరియు సెక్యూరిటీ గార్డులు (పు) కావలెను. PH: 9392900473, 9014114439.
■ JOB Openings in Top Overseas Education Company. Need Hardworking and Sincere FEMALES only. Seeking Candidates who can Work Long Term, Salary Depends on Profile (15 k to 25 k & Incentives) (Designation: Student Counselor) training will be provided. Job Location : Mg Road, Vijayawada, Call: 7799833336.

గమనిక

సాక్షి క్లాసిఫైడ్స్ - ప్రకటన రోజే! స్పందన రోజే!!
సాక్షి దినపత్రికలలో ప్రకటనలకై మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి
విజయవాడ వెస్ట్ భవానీపురం విజయవాడ టౌన్ 7995092112
విజయవాడ సెంట్రల్ గాంధీనగర్, ఎస్.ఎన్. పురం, బెంజిసర్కిల్, సూర్యారావుపేట 9010131135
విజయవాడ ఈస్ట్ 9505507329
ఉయ్యూరు, కంకిపాడు 9010577706
గన్నవరం 9010210382
ఎన్టీఆర్ జిల్లా + కృష్ణాజిల్లా రూ.600/- రూ.150/- + 5% GST

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రభుత్వ సిద్ధార్థ మెడికల్ కళాశాల, విజయవాడ
వెహికల్ కావలెను
సిద్ధార్థ మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ గారికి నెలకు రూ.60,000/- అద్దె ప్రాతిపదికన INNOVA CRISTA 2019 తరువాత మోడల్ "కారు" కావలెను. కారుకు సంబంధించిన పత్రములు అన్ని కరెక్ట్‌గా ఉండవలెను. బిల్ పేమెంట్ CFMS ద్వారా చెల్లించబడుతుంది. మిగిలిన వివరములకు ఆఫీసు సమయము నందు 10.30 టు 5.00 PM కు వచ్చి సంప్రదించగలరు.
సం/- ప్రిన్సిపల్, SMC, విజయవాడ

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము
ద్వారకా తిరుమల (చిన్న తిరుపతి), ఏలూరు జిల్లా- 534426, ఫోన్: 08829 - 271427
Website: www.dwarakatirumala.org, e-mail: eo_dwarakatirumala@yahoo.co.in
REV65-OPOM0EOFF/1/2023-D1, Dt:18/02/2024
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
శ్రీ స్వామి వారి దేవస్థానమునకు అవసరమగు పూలు మరియు పూల దండలు ది.01-04-2024 నుండి ది.31-03-2025 వరకు ఒక సంవత్సర కాల పరిమితికి సప్లయి చేయుటకు గాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మరియు సీల్డ్ టెండరు ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. పూర్తి వివరములకు కొరకు www.apeprocurement.gov.in నందు తెలుసుకొనగలరు. ఇ-ప్రొక్యూర్‌మెంట్ మరియు సీల్డ్ టెండరు టెండర్ బాక్స్ నందు దాఖలు చేయు ప్రారంభ తేది:21-02-2024 ఉ॥ 10.00 గం॥ల నుండి చివరి తేది:27-02-2024 మ॥ 01.00 గం॥ వరకు. ఇతర వివరముల కొరకు ఫోన్: 9441845400, 8885652777, 9037567894 లను సంప్రదించగలరు.
శ్రీ యస్.వి. సుధాకరరావు, అధ్యక్షులు మరియు వ్యవస్థాపక ధర్మకర్త
శ్రీ స్వామి వారి సేవలో... సం/- వి. త్రినాథరావు, కార్యనిర్వహణాధికారి

కెనరా బ్యాంక్ Canara Bank
చాటపర్రు బ్రాంచ్ (1330)
మెయిన్ రోడ్డు, చాటపర్రు, ఏలూరు మండలం, ఏపీ-534004 . ✆ 08812-231063, 8331015651
స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.
సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, చాటపర్రు బ్రాంచ్ వారికి ఋణగ్రహీత(లు): శ్రీ అబ్దుల్ ముజీబ్, తండ్రి: జాఫర్, 15-72-13, మెయిన్ రోడ్డు, పెడన, కృష్ణా జిల్లా-521366 వారు తేది 12-02-2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 63,54,383.82 /- [illegible] + వడ్డీ మరియు ఖర్చులను కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, చాటపర్రు బ్రాంచ్ అధీకృత అధికారి చే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది 22-03-2024 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత(లు) మరియు హామీదారులకు తెలియజేయడమైనది.
ఇ-వేలం తేది: 22-03-2024, ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు
రిజర్వు ధరలో 10% సొమ్మును ధరావత్తుగా ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, చాటపర్రు బ్రాంచ్ వారి ఖాతా నెం. 209272434, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: CNRB0001330 కు తేది: 20-03-2024, సా॥ 5.00 గం.ల లోపుగా చెల్లించవలెను.
బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు ఆకట్టు రుణభారాలు లేని స్థిరాస్తి వివరములు:
కృష్ణా జిల్లా, పెడన మున్సిపల్ లిమిట్స్, ఆర్.ఎస్. నెం. 581, డి.నెం.15/72-13 నందు మొత్తం ఎ. 3.73 సెంట్లలో 63 చ॥గ॥ స్థలంలోని ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ గ్రౌండ్ ఫ్లోర్ (470 చ॥అ॥) మరియు ఫస్ట్ ఫ్లోర్ (470 చ॥అ॥) బిల్డింగ్ యావత్తు. హద్దులు: తూర్పు: మచిలీపట్నం-తిరుపూరు రోడ్డు – 9.06 అ॥, దక్షిణం: [illegible] – 58.00 అ॥, పడమర: [illegible] – 9.8 అ॥, ఉత్తరం: [illegible] – 58.00 అ॥.
రిజర్వు ధర: రూ. 66,10,000/- ధరావత్తు సొమ్ము: రూ. 6,61,000/-
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో పర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, చాటపర్రు బ్రాంచ్, మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 08812-231063, 8331015651
వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com శ్రీ పి. ధరణీకృష్ణ, మొబైల్: 9948182222
తేది: 12-02-2024, ప్రదేశం: చాటపర్రు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

క్లుప్తంగా

పేదలకు తోపుడుబండ్లు అందజేత



లబ్బీపేట(విజయవాడతూర్పు): నియోజకవర్గంలో దేవినేని నెహ్రూ పేరు నిలిపేలా చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు ట్రస్ట్ వైస్ చైర్‌పర్సన్ దేవినేని సుధీర అన్నారు. చిరు వ్యాపారాలతో స్వయం ఉపాధి పొందడానికి పేద మహిళలకు సోమవారం రూ. లక్ష విలువ చేసే టిఫిన్ బండి, నాలుగు తోపుడు బండ్లను అందజేశారు. రెండో డివిజన్ వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో దేవినేని సుధీర మాట్లాడుతూ విద్య, వైద్యం, స్వయం ఉపాధి కోసం ట్రస్టు తరఫున తమవంతు సేవలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అంబడిపూడి నిర్మలాకుమారి, మాజీ కార్పొరేటర్ కోటి నాగులు, నాయకులు రవిప్రకాష్, పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

కాపుల సంక్షేమానికి కృషి



కృష్ణలంక(విజయవాడతూర్పు): రాష్ట్రంలోని కాపులు ఐకమత్యంగా ఉండి పేద కాపుల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేయాలని ప్రజా కాపునాడు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యర్రంశెట్టి అంజిబాబు సూచించారు. కృష్ణలంక 22వ డివిజన్‌లో సోమవారం కాపు నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ నూతన కార్యవర్గాన్ని నియమించి నియామక పత్రాలు అందజేశారు. అధ్యక్షుడిగా కర్రి సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా జూపూడి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా బాలబొమ్మ రంగారావు, కార్యదర్శులుగా గోపిశెట్టి రాంబాబు, పలిశెట్టి రాజేష్, సమతం రవి నియమితులయ్యారు.

మళ్లీ వైఎస్సార్ సీపీదే అధికారం



ఆటోనగర్(విజయవాడతూర్పు): వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని దేవినేని క్రాంతి అన్నారు. ఆటోనగర్‌లోని జమాక్ భవన సముదాయంలో సోమవారం దేవినేని అవినాష్ సోదరి దేవినేని క్రాంతి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అవినాష్‌కు మా మద్దతు పూర్తిస్థాయిలో ఇస్తామని స్థానికులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దేవినేని క్రాంతి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ జరగని విధంగా అన్ని విధాలుగా ఈ ప్రాంతంలో అభివృద్ధి జరిగిందన్నారు. సుమారు 480 ఇళ్లకు వెళ్లి తన సోదరుడు అవినాష్‌కు మీ సహకారం అందించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో 11వ డివిజన్ ఇన్‌చార్జి పర్వతనేని పవన్‌కుమార్ జమాక్ హౌసింగ్ అధ్యక్షులు త్రిపురనేని హనుమాల్ నాగచంద్, జమ్ముల ప్రసాద్, మండల కన్వీనర్ రిజ్వాన్, జాన్‌పాడ్ తదితరులు పాల్గొన్నారు.

విజయ డెయిరీ పాడి రైతులకు ఉచిత వైద్య సేవలు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): కృష్ణా మిల్క్ యూనియన్(విజయ డెయిరీ) ఆధ్వర్యంలో పాడిరైతులకు సోమవారం ఉచిత వైద్య సేవలు అందించారు. మొగల్రాజపురంలోని అమెరికన్ గ్యాస్ట్రో కేర్ ఆస్పత్రిలో సోమవారం ఉదయం వైద్య సేవలు నిర్వహించారు. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన సుమారు 70 మంది పాడి రైతులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పాడిరైతులతో చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడారు. లివర్ ఆరోగ్యం తెలుసుకునేందుకు అత్యాధునికమైన ఫైబ్రోస్కాన్ పరీక్షలు చేయించారన్నారు. డాక్టర్ అట్లూరి శ్రీదేవి, ఆసుపత్రి సిబ్బంది తమ వైద్య సేవలను అందించారు. పాడి రైతుల సంక్షేమానికి కృష్ణా మిల్క్ యూనియన్ కృషి చేస్తోందని చైర్మన్ ఆంజనేయులు పేర్కొన్నారు. పాడి రైతులతో పాటు వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించామన్నారు. కార్యక్రమంలో కృష్ణా మిల్క్ యూనియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

నున్న(విజయవాడరూరల్): నున్న గ్రామంలోని కోటకట్ట సెంటర్‌లో హిందూ సమాజ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా శివాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు మాదు నాగ గోవర్ధన్, కార్యదర్శి ఆరేపల్లి శివ వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఆరేపల్లి రత్నాకర్, ఉపాధ్యక్షుడు మాదు మహేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

గద్దె..అభివృద్ధిపై చర్చించే దమ్ముందా..

- ఫ్లెక్స్ చెప్పు అభివృద్ధి, సంక్షేమం చెప్పడానికి సిద్ధం
- దిగజారుడు మాటలొద్దు
- అసమర్థ, జీరో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్
- షో రాజకీయాలు వద్దు.. ఏ ఇంటికెళ్లినా వారికి జరిగిన మేలు చెబుతారు
- వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి అవినాష్



మాట్లాడుతున్న దేవినేని అవినాష్, పక్కన డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, ఈశ్వరప్రసాద్, విజయ్ తదితరులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): దిగజారుడు వ్యాఖ్యలు చేసి, అక్కసు వెళ్లగక్కడం కాదు.. దమ్ముంటే 'తూర్పు'లో అభివృద్ధిపై చర్చిద్దాం అంటూ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌కు వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ సవాల్ చేశారు. గత ఐదేళ్లలో మీరు ఏం చేశారో, ఈ ఐదేళ్లు మా ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమంపై నువ్వు చెప్పిన ఫ్లెక్స్‌కు వచ్చి చెప్పడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పటమటలంకలో సోమవారం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అవినాష్ అనంతరం మీడియాతో మాట్లాడారు. సెటిల్మెంట్ వారసుడని నాపై నోరు పారేసుకోవడం కాదు, నీవు బుద్దా వెంకన్నతో చేసిన సెటిల్మెంట్‌లు చెబితే కృష్ణా నదిలో తలలు తీసుకెళ్లి ముంచుకుంటారని గద్దె రామ్మోహన్‌పై మండిపడ్డారు. కాల్‌మనీ, సెక్స్‌రాకెట్, కాల్‌నాగ్ అంటే గుర్తొచ్చేది రామ్మోహన్ అని, నీ బండారం త్వరలోనే బయట పెడతామన్నారు.

ఓటమి భయంతోనే..

భయంతోనే గద్దె రామ్మోహన్ పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నాడని.. రిటైనింగ్ వాల్ టీడీపీ హయాంలో పూర్తి చేస్తే, రామలింగేశ్వరనగర్, పోలీసు కాలనీలో నీళ్లు ఎందుకు వచ్చాయని అవినాష్ ప్రశ్నించారు. మేము చేసిన అభివృద్ధి ఏమిటో చంద్రబాబుతో అయినా చర్చించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. నియోజకవర్గంలో రూ.650 కోట్లు అభివృద్ధి, రూ.900 కోట్లు సంక్షేమ పథకాలు నేరుగా వారి ఖాతాల్లో వేశామని, అంకెల్తో సహా చెబుతామని పేర్కొన్నారు. 70 ఏళ్ల రామ్మోహన్ 35 ఏళ్లున్న నన్ను చూసి వణికిపోతున్నాడని ఎద్దేవా చేశారు. పార్కుల్లో మీటింగులు పెట్టి విమర్శిస్తున్నారని, వాటిని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అభివృద్ధి చేసిందని గుర్తుంచుకోవాలన్నారు. మీ ఇంటి నుంచి మెయిన్ రోడ్డుపైకి వచ్చే రోడ్డు కూడా వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో వేశారని గుర్తు చేశారు. అసెంబ్లీలో నియోజకవర్గ సమస్యలపై ఏ రోజైనా మాట్లాడావా అని ప్రశ్నించారు. అసమర్థ, జీరో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అని చెప్పారు. సిద్ధం సభలు చూసి, టీడీపీ నాయకుల మైండ్ బ్లాంకవుతోందని రోడ్డుపైకి రావడానికి భయపడుతున్నారని ఎద్దేవా చేశారు.

అండర్‌పాస్‌కు శంకుస్థాపన

పటమటలంక వాసుల ట్రాఫిక్ కష్టాలు తీరేలా పకీరుగూడెం స్క్యూబ్రిడ్జి వద్ద అండర్‌పాస్ ఏర్పాటు పనులకు సోమవారం డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గతో కలిసి దేవినేని అవినాష్ శంకుస్థాపన చేశారు. అవినాష్ మాట్లాడుతూ ఈ సమస్య పరిష్కరించాలని, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వల్లూరి ఈశ్వరప్రసాద్ ఎంతోకాలంగా కోరుతున్నట్లు తెలిపారు. పనులు ప్రారంభించి వీలైనంత త్వరలో అందుబాటులోకి తెస్తామన్నారు. ఆంధ్రజ్యోతిలో 'ఏర్పాటు చేస్తారా' అంటూ తప్పుడు వార్తలు రాసారని, ఇప్పుడు చేసి చూపిస్తున్నాం కళ్లుంటే చూడండని ఎద్దేవా చేశారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వరప్రసాద్, కార్యదర్శి చింతగుంట విజయ్, వై.సిద్ధార్థ్, 9వ డివిజన్ అధ్యక్షుడు గద్దె కల్యాణ్‌రామ్, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ హరీష్, సుబ్బారావు, పోతురాజు, కాళీ తదితరులు పాల్గొన్నారు.

చరిత్రలో చిరస్థాయిగా సంక్షేమాభివృద్ధి పథకాలు

కృష్ణలంక(విజయవాడతూర్పు): రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని ఆ పార్టీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. సోమవారం కృష్ణలంక 20వ డివిజన్‌లోని ద్వారకానగర్, మంటాడ వారి వీధి ప్రాంతాల్లో ఆయన గడప గడపకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గడప గడపకూ వెళ్లి నాలుగున్నర ఏళ్ల జగనన్న ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమాభివృద్ధిని వివరించారు. 2024లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చేపట్టబోయే అభివృద్ధిపై 'మీ అవినాష్ అన్న హామీ' పేరుతో ముద్రించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ వలంటీర్ వ్యవస్థ ద్వారా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ముంగిటకు పాలనను చేరువ చేశారని, పారదర్శకంగా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. జగనన్నకు పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీల నాయకులు తమ ఉనికి కోల్పోతున్నామనే భయంతో అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజల మధ్య గొడవలు సృష్టిస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల ఏళ్ల కాలంలోనే కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేయడమే కాకుండా వరద ముంపునకు శాశ్వత పరిష్కారంగా రిటైనింగ్ వాల్ నిర్మించామన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘన విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషగిరి, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్‌బోర్డు వైస్ చైర్మన్ సుభాని, వైఎస్సార్ సీపీ నాయకులు పళ్లెం రవి, ఎస్.ఎస్. రాజు, శర్మ తదితరులు పాల్గొన్నారు.

సేవా సైనికులు వలంటీర్లు



వలంటీర్లకు పురస్కారాలు ప్రదానోత్సవం కార్యక్రమంలో దేవినేని అవినాష్, డెప్యూటీ మేయర్ దుర్గ

కృష్ణలంక(విజయవాడతూర్పు): సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ ద్వారా ఎంతో మంది యువత సేవ భావంతో ముందుకు వచ్చి వలంటీర్లుగా ప్రజలకు సేవ చేస్తున్నారని వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. రాణిగారితోట, సిమెంట్ గోడౌన్స్‌లో 17,18,20,21,22 డివిజన్లకు చెందిన వలంటీర్లకు సోమవారం వందనం కార్యక్రమం నిర్వహించారు. అవినాష్.. ఉత్తమ ప్రతిభ కనబర్చిన వలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర పురస్కారాలు, ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో వలంటీర్ల సేవలు గురించి ఎంత మాట్లాడిన తక్కువేనన్నారు. వలంటీర్లే జగనన్న సైనికులని, ప్రతి వలంటీర్ ఒక వజ్ర అన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లోనూ ప్రాణాలను లెక్కచేయకుండా కుటుంబాన్ని సైతం వదిలి ఇంటింటికీ వెళ్లి ప్రజల బాగోగులు చూసుకొన్న ఘనత వలంటీర్లదేనని కొనియాడారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించి ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలపై ప్రజలకు వాస్తవాలు వివరించాలని వలంటీర్లకు సూచించారు. వలంటీర్లు సేవా దృక్పథంతో ప్రజలకు మంచి చేస్తుంటే ప్రతిపక్ష టీడీపీ, దాని తోక పార్టీలు వారిని విమర్శించడం సిగ్గుచేటన్నారు. జన్మభూమి కమిటీల మాదిరిగా ప్రజలను దోచుకోకుండా నిస్వార్థంగా సేవ చేయడమే వలంటీర్లు చేసిన తప్పా, అందుకే వారిని జైలుకు పంపిస్తావా అని చంద్రబాబును ప్రశ్నించారు. ప్యాకేజీ తీసుకొని పార్టీని తాకట్టు పెట్టే పవన్‌కల్యాణ్ వలంటీర్ల మీద అనుచిత వ్యాఖ్యలు చేసి వారిని కించపర్చడం అహంకార ధోరణికి నిదర్శనం అని ఎద్దేవా చేశారు. వలంటీర్ల సేవలను గుర్తించి వారిని సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కార్పొరేటర్లు తంగిరాల రామిరెడ్డి, పుప్పాల కుమారి, తాటిపర్తి కొండారెడ్డి, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దాసాంజనేయ విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ



ధ్వజస్తంభ ప్రతిష్ఠ చేస్తున్న దృశ్యం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): కేబీఎన్ కళాశాల ప్రాంగణంలోని దాసాంజనేయస్వామి దేవస్థానంలో స్వామి వారి విగ్రహ పునఃప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ సోమవారం శాస్త్రోక్తంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక వైదిక కార్యక్రమాలను పూర్ణాహుతితో సోమవారం ముగించారు. సుమారు 50 అడుగులకు పైగా ఉన్న ధ్వజస్తంభాన్ని క్రేన్ సాయంతో తీసుకొచ్చి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రతిష్ఠించారు. ఆలయంలో స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠను రుత్వికుల వేద పఠనం మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. సుమారు 40 మంది పండితులు వేదపఠనాలను గావిస్తుండగా ఆగమ పండితుల ఆధ్వర్యంలో ఆయా కార్యక్రమాలు చేశారు. అనంతరం స్వామివారి శాంతి కల్యాణాన్ని రుత్వికులు చేయించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాన్ని కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు తొమ్మండ్రు శేషయ్య, తూనికుంట్ల శ్రీనివాసు, సహాయ కార్యదర్శి జీవీ రామారావు నిర్వహించారు. ఎస్‌కేపీవీవీ హిందూ హైస్కూల్స్ కమిటీ ప్రధాన కార్యదర్శి గోపిశెట్టి మల్లయ్య, కోశాధికారి బాబా విజయకుమార్, పొట్టిశ్రీరాములు ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి లక్ష్మణస్వామి, కోశాధికారి కొత్తమాసు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గాయత్రి సొసైటీ సేవలు అభినందనీయం

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): గాయత్రీ సొసైటీ ఆధ్వర్యాన సత్యనారాయణపురంలోని శ్రీగాయత్రి కల్యాణ మండపంలో సోమవారం బ్రాహ్మణ బాలురకు సామూహిక ఉపనయనాల కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ కప్పగంతు సుబ్బరామ సోమయాజులు సమక్షంలో వేద పండితులు, ధార్మిక విద్యాధికుల మంత్రోచ్ఛరణల మధ్య 22 మంది వటువులకు యజ్ఞోపవీత ధారణ చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు ముఖ్య అతిథిగా విచ్చేసి వటువులకు ఆశీస్సులు అందజేశారు. భిక్షాటన, యజ్ఞోపవీతం ధరించిన అనంతరం ఆచరించవలసిన నియమాలను వటువులకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే విష్ణు మాట్లాడుతూ బ్రాహ్మణ సామాజికవర్గ అభ్యున్నతికి దశాబ్దానికి పైగా గాయత్రీ సొసైటీ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ప్రతీ ఒక్క వటువు త్రికాల సంధ్యావందనం, గాయత్రీ మంత్రోపాసనం తప్పనిసరిగా ఆచరించాలని సూచించారు. అప్పుడే వారి జీవన స్థితిగతులు ఉన్నత స్థాయికి చేరుకుంటాయన్నారు. ఈ సందర్భంగా త్రికాల సంధ్యావందన విశిష్టతను ఎమ్మెల్యే వివరించారు. సంధ్యావందనం సమయంలో సూర్య శక్తిని పొందేందుకు మనిషికి ఉన్న శక్తి చాలదు కనుక గాయత్రీ మంత్రాన్ని ఉచ్చరించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్క బ్రాహ్మణుడు తన దైనందిన జీవితంలో ఎంత బిజీగా ఉన్నప్పటికీ త్రికాల సంధ్యావందనాన్ని మరువకూడదని పేర్కొన్నారు. అలాగే 16 ఏళ్ల వయసులోపే ఉపనయనాలను పూర్తి చేసుకోవలసిందిగా బ్రాహ్మణ బాలురకు ఆయన సూచించారు. అనంతరం బ్రహ్మశ్రీ కప్పగంతు సుబ్బరామ సోమయాజులు మాట్లాడుతూ గురుముఖంగా అగ్నికార్య సాక్షిగా చెప్పబడే మంత్రమే గాయత్రీ మంత్రమని తెలిపారు. పిన్న వయసులో ఉపనయనం జరిగిన వారికి గాయత్రీ మాత అనుగ్రహం పుష్కలంగా ఉంటుందన్నారు. నిత్యం గాయత్రీ మంత్ర జపం అనేక సత్ఫలితాలనిస్తుందని.. త్రికాల సంధ్యావందనం ద్వారా అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని తెలిపారు. అలాగే ఉపనయనం జరిగిన వారు మాత్రమే పితృ కార్యక్రమాలకు అర్హులని చెప్పుకొచ్చారు. ప్రతీ ఒక్క వటువు క్రమం తప్పకుండా సంధ్యావందనం ఆచరించే విధంగా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శర్వాణీమూర్తి, బ్రాహ్మణ కార్పొరేషన్ సీఈఓ నాగసాయి, గాయత్రీ సొసైటీ సెక్రటరీ చల్లా హరికుమార్, ట్రెజరర్ జేకే సుబ్బారావు, మాజీ మేయర్ జంధ్యాల శంకర్, సభ్యులు లక్ష్మీనారాయణ, ఎస్ రవికుమార్, మారుతీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణ పరమహంస జయంతి



మధురానగర్(విజయవాడసెంట్రల్): ముత్యాలంపాడు శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలో సోమవారం రామకృష్ణ పరమహంస జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, హారతులు, పారాయణం నిర్వహించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాలను ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కుంచనపల్లి రవిశంకర్ పర్యవేక్షించారు.

ఘనంగా చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే



మధురానగర్(విజయవాడసెంట్రల్): సత్యనారాయణపురం రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్‌లో సోమవారం సాయంత్రం చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే ఘనంగా జరిగింది. చిన్నారులు అతిథుల చేతుల మీదుగా పట్టాలు అందుకుంటూ మురిసిపోయారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహూతులను రంజింపచేశాయి. ముఖ్య అతిథిగా ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ ఏ సత్యగోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పట్టాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులన్నారు. చిన్నతనం నుంచే ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పాఠశాల డైరెక్టర్ వీరమాచినేని వంశీకృష్ణ, అకడమిక్ డైరెక్టర్ వీరమాచినేని శాంతి, ప్రిన్సిపాల్ హెప్సీబా చిన్నారులను అభినందించారు. రమేష్, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు చర్యలు

రామవరప్పాడు: రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడులో సురక్షిత తాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పంచాయతీ కార్యదర్శి ఘంటా రామ్మోహనరావు తెలిపారు. గ్రామంలోని పలు వాటర్ ట్యాంకులను పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందితో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా రామ్మోహనరావు మాట్లాడుతూ.. ప్రధాన గ్రామంతో పాటు కాల్వగట్టు ప్రాంతాల్లో మొత్తం 4 వాటర్ ట్యాంకులు, మోటారు బోర్ల సాయంతో తాగునీటిని సరఫరా చేస్తున్నామన్నారు. గ్రామంలో మరో 4 కొత్త వాటర్ ట్యాంకుల నిర్మాణానికై ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. సిండికేట్ బ్యాంక్ కాలనీలో 2, సాయినగర్, హనుమాన్ నగర్‌లో ఒక్కో వాటర్ ట్యాంకు నిర్మాణానికి త్వరలో టెండర్లు ఆహ్వానిస్తామన్నారు. అలాగే గ్రామంలో వాటర్ పైప్‌లైన్ల విస్తరణ నిమిత్తం డ్వాక్రా గ్రూపులతో కమిటీలు ఏర్పాటు చేస్తామని చెప్పారు.

విద్యాభివృద్ధితోనే సమాజ ప్రగతి

పెనమలూరు: విద్యాభివృద్ధితోనే సమాజ ప్రగతి ముడిపడి ఉందని డీసీఎంఎస్ చైర్‌పర్సన్, రక్ష ఫౌండేషన్ చైర్‌పర్సన్ పడమట స్నిగ్ధ అన్నారు. పెనమలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సోమవారం అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్నిగ్ధ మాట్లాడుతూ విద్య ద్వారా కుటుంబాలు ఉన్నత స్థాయికి చేరుకుంటాయన్నారు. చదువు విలువ తెలిసిన సీఎం జగనన్న విద్యాభివృద్ధి చర్యలు తీసుకున్నారని చెప్పారు. విద్య ఒక్కటే భవిష్యత్తులో ఇచ్చే విలువైన ఆస్తి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యలో అనేక విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చి విద్యాభివృద్ధికి పాటుపడుతుందన్నారు. ఆంగ్లమాధ్యమం ప్రవేశపెట్టడంతో పాటు నాడు–నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధికి సీఎం జగనన్న కృషి చేశారన్నారు. జగనన్నే స్ఫూర్తిగా విద్యాభివృద్ధికి రక్ష ఫౌండేషన్ చేయూత అందిస్తోందని చెప్పారు. పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం భవాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ

విజయవాడరూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పేదలకు పంపిణీ చేసిన ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ గ్రామ సచివాలయాల్లో కొనసాగుతున్నాయి. సోమవారం నున్న గ్రామంలోని మూడు సచివాలయాలతో పాటు మిగిలిన గ్రామ సచివాలయాల్లో కూడా లబ్ధిదారుల పేరిట ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు జరిగాయి. రూరల్ మండలంలో 10,670కి 6,450 ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు జరిగాయని తహసీల్దార్ పి.జాహ్నవి తెలిపారు.

రేపు ఉచిత వైద్యశిబిరం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): అయాన్ హాస్పిటల్స్ ఫౌండేషన్ ఆధ్వర్యాన ఈ నెల 21వ తేదీన హెడ్‌పోస్టాఫీస్ ప్రాంగణంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ వావిలాల రజనీకాంతశర్మ తెలిపారు. 21వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటల నుంచి వైద్య శిబిరం ఉంటుందని పేర్కొన్నారు. పోస్టల్ శాఖ సిబ్బంది పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

రీసెర్చి సెంటర్‌గా ధనేకుల కాలేజీ గుర్తింపు

పెనమలూరు: గంగూరు ధనేకుల ఇంజినీరింగ్ కాలేజీని రీసెర్చి సెంటర్‌గా (పరిశోధనా కేంద్రంగా) గుర్తిస్తూ జేఎన్‌టీయుకే ఉత్తర్వులు జారీ చేసిందని కాలేజీ డీన్ డాక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. ఆయన సోమవారం వివరాలు తెలుపుతూ ధనేకుల ఇంజినీరింగ్ కాలేజీలో కంప్యూటర్ సైన్స్(సీఎస్‌సీ) విభాగాన్ని రీసెర్చి సెంటర్‌గా గుర్తిస్తూ ఆదేశాలు ఇచ్చాయన్నారు. దీంతో పరిశోధనా పత్రాలను ప్రసిద్ధి జనరల్స్‌లో ప్రచురించే అవకాశం ఏర్పడిందని,

250 మందికి వైద్య పరీక్షలు

జి.కొండూరు(మైలవరం): ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని మైలవరం ఆర్‌సీఎం చర్చి విచారణ గురువు కే అనిల్ ఫ్రాన్సిస్ తెలిపారు. మైలవరం ఆర్‌సీఎం చర్చి, స్థానిక తేజస్వీ ఆసుపత్రి యాజమాన్యం సంయుక్త ఆధ్వర్యంలో బీమవరప్పాడు గ్రామంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 250 మందికి వైద్య పరీక్షలు చేశారు.

దుర్గమ్మ సేవలో మాడుగుల



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ద్విసహస్ర అవధాని మాడుగుల నాగఫణిశర్మ సోమవారం ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన నాగఫణిశర్మకు ఆలయ ఈవో రామారావు సాదరంగా స్వాగతం పలికారు. దుర్గామల్లేశ్వరస్వామివార్లను దర్శించుకున్న నాగఫణిశర్మకు ఆలయ ఈవో రామారావు అమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు. అనంతరం చైర్మన్ కర్నాటి రాంబాబును నాగఫణిశర్మ, ఈవో రామారావు మర్యాదపూర్వకంగా కలిశారు.

వినతిపత్రం అందజేత



పూర్ణానందంపేట(విజయవాడ పశ్చిమ): పాఠశాలలు, కళాశాలలు ఉన్న ప్రభాస్ కాలేజీ రోడ్డు మీదుగా రోజూ పదుల సంఖ్యలో హెవీ లోడుతో లారీలు పండ్ల మార్కెట్‌కు వస్తుండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వీటిని అడ్డుకోవాలని ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, 34వ డివిజన్ కార్పొరేటర్ బండి పుణ్యశీల కోరారు. ఈ మేరకు సోమవారం నగర కమిషనర్ స్వప్నిల్‌దినకర్‌పుండ్కర్‌కు వినతిపత్రం సమర్పించారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): రానున్న పదో తరగతి పరీక్షలు విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి యూవీ సుబ్బారావు అన్నారు. పాతబస్తీ ఇస్లాంపేటలోని మౌలానా ఆజాద్ ఉర్దూ కాంప్లెక్స్‌ను డీఈవో సుబ్బారావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మక విద్య నేర్పాలని, బడి మానేసిన డ్రాపౌట్ విద్యార్థులను తిరిగి బడిలో చేర్పించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం విద్యార్థులు విధిగా తీసుకునేలా చూడాలని, ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు ప్రతి గురువారం తీసుకునేటట్లు జాగ్రత్తగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ చైర్మన్ నాగలింగేశ్వరరావు, మండల విద్యా అధికారి సోమశేఖర్ నాయక్, కాంప్లెక్స్ సెక్రటరీ నయ్ మహమ్మద్, ఉపాధ్యాయులు ఇర్ఫాన్ పాషా రజియా సుల్తానా బాజీ, ఆలియా, హఫీజ్ పాల్గొన్నారు.

అంకమ్మతల్లికి ప్రత్యేక పూజలు



మధురానగర్(విజయవాడసెంట్రల్): మధురానగర్ నేతాజీకాలనీ అంకమ్మతల్లి శక్తిపీఠంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఠం వ్యవస్థాపకుడు అన్నాబత్తుల శరాబందీరావు అమ్మవారికి ప్రీతికరమైన కుంకుమార్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.







టీడీపీ మాజీ ఎంపీ ఎంవీవీఎస్ మూర్తికి చెందిన గీతం విద్యాసంస్థలు ఆక్రమించిన ప్రభుత్వ భూములను పోలీసుల సహకారంతో స్వాధీనం చేసుకుంటున్న రెవెన్యూ అధికారులు (ఫైల్)

కబ్జా కోరులు టీడీపీ నేతలే!



పచ్చ పార్టీ నేతలే విశాఖలో భూ రాబందులు

ఎంవీవీఎస్ మూర్తి గీతం కళాశాలలో కలిపేసుకున్నది 42.51 ఎకరాలు	టీడీపీ నేత పల్లా, ఆయన బంధుగణం నుంచి స్వాధీనం చేసుకున్నది 38.45 ఎకరాలు

కబ్జాకోరు గంటా అంటూ సిట్‌కు ఫిర్యాదు చేసిన టీడీపీ మాజీ మంత్రి అయ్యన్న

బండారు కంటబడ్డ ఏ భూమైనా కబ్జానే...

విశాఖ భూములను కబ్జాకోరుల చెర నుంచి విడిపిస్తున్న జగన్ సర్కారు

- ఇలా గత నాలుగున్నరేళ్లలో 430.81 ఎకరాలు స్వాధీనం
- ఈ భూముల రిజిస్ట్రేషన్ విలువ రూ.2,638 కోట్లు
- మార్కెట్ విలువ రూ.5 వేల కోట్ల పైమాటే!
- టీడీపీ కబ్జాదారుల కోరలు పీకేస్తే ఓర్వలేకపోతున్న చంద్రబాబు, రామోజీ.. విషపు రాతలతో విశాఖ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్న ఈనాడు

(కేజీ రాఘవేంద్రారెడ్డి, సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం)

కుక్కకి చెప్పు రుచి తెలుసు కానీ.. చెరకు తీపి తెలుస్తుందా? టీడీపీ నేతలూ అంతే. టీడీపీ నాయకులకు విశాఖ నగరంలో భూములను మేయడం తెలుసు కానీ, అదే విశాఖ నగరాన్ని రాజధానిగా ప్రపంచ పటంలో నిలిపితే రాష్ట్రానికి ఒనగూరే ప్రయోజనాలు తెలియవు. పైపెచ్చు.. విశాఖ భూముల్ని కొల్లగొట్టిన టీడీపీ నాయకులే... భూములు ఆక్రమించడానికే వైఎస్సార్‌సీపీ విశాఖను రాజధాని అంటోందంటూ గొంతు చించుకుంటున్నారు. అచ్చం దొంగే.. దొంగా.. దొంగా.. అని అరిచినట్టుగా. ఆర్థిక రాజధానిగా వెలుగొందుతున్న విశాఖ నగరం, చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎన్నో ఏళ్లుగా వేల కోట్ల రూపాయల భూముల్ని చెరపట్టారు టీడీపీ నేతలు. గయాలు, పోరంబోకు, గోర్జి, వాగులు, కాలువలు, గెడ్డలు, ఇనాం, జిరాయితీ, గ్రామకంఠాలు, చెరువులు.. ఇలా ఏ భూమి కనిపిస్తే దానిని చెరబట్టారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ టీడీపీ రాబందుల ఆటలు సాగలేదు సరికదా... వారి చెర నుంచి వందలాది ఎకరాలను విడిపించింది. ఇలా టీడీపీ కబ్జాదారుల కోరలు పీకడమే రామోజీ కడుపు మంటకు కారణం. టీడీపీలోని భూ కబ్జాదారులను వెనకేసుకొచ్చేందుకు ఈనాడు పత్రికలో ప్రభుత్వంపై నిందలు వేస్తూ ఓ పెద్ద కథే వేశారు. విషపు రాతలతో విశాఖ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారు. వాస్తవానికి వైఎస్ జగన్ ప్రభుత్వం రాగానే విశాఖ నగరం, చుట్టుపక్కల మండలాల్లో ఆక్రమణలకు గురైన విలువైన ప్రభుత్వ భూముల సంరక్షణపై దృష్టి సారించింది. ప్రత్యేక దర్యాప్తు బృందాలతో క్షుణ్ణంగా పరిశీలన జరుపుతోంది. ఇప్పటివరకు 270 ప్రాంతాల్లో రూ.2,600 కోట్లు విలువైన 430.81 ఎకరాల భూముల్ని స్వాధీనం చేసుకుంది. వీటి విలువ బహిరంగ మార్కెట్లో ఏకంగా రూ.5 వేల కోట్లకు పైగానే ఉంటుందని అధికారుల అంచనా.

మాజీ ఎంపీ ఎంవీవీఎస్ కబ్జా పర్వం

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ ఎంవీవీఎస్ మూర్తి రుషికొండ ప్రాంతంలో 42.51 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారు. గీతం యూనివర్సిటీకి సమీపంలోని ఈ స్థలంలో 2 ఎకరాల్లో కళాశాల భవనం, మిగిలిన స్థలానికి కాంపౌండ్ వాల్ నిర్మించారు. రూ.500 కోట్లు విలువ చేసే ఈ ప్రభుత్వ భూమిని దశాబ్దాల పాటు కబ్జా చేసినప్పటికీ, టీడీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ కాంపౌండ్ వాల్‌ను తొలగించి కబ్జాలో ఉన్న 40.51 ఎకరాలను స్వాధీనం చేసుకుంది.



గీతం విద్యాసంస్థలు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన బోర్డు



దళిత మహిళ దుర్గమ్మను వివస్త్రను చేసి స్థలంలో నుంచి బయటకు ఈడ్చేస్తున్న టీడీపీ నాయకులు(ఫైల్)

దళిత మహిళని వివస్త్రను చేసిన బండారు!

కన్ను పడితే చాలు.. ఎంతకైనా తెగించి ఆ భూమిని లాక్కోవాలన్నదే టీడీపీ మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, ఆయన కొడుకు అప్పలనాయుడు నైజం. పెందుర్తి మండలం జెర్రిపోతులపాలెంలో ప్రభుత్వం కేటాయించిన 80 సెంట్ల భూమిని రంజా దుర్గమ్మ, దువ్వాడ అక్కమ్మతోపాటు 14 దళిత కుటుంబాలు సాగు చేసుకుంటున్నాయి. 'ఎన్టీఆర్ గృహకల్ప' పేరుతో ఆ భూమిని ఆక్రమించుకునేందుకు బండారు ముఠా ప్రయత్నించింది. అడ్డుకున్న దళిత మహిళలపై దాడులకు తెగబడి వివస్త్రలను చేశారు. ఈ అమానవీయ దౌర్జన్యకాండపై బాధితులు పోలీసులను ఆశ్రయించారు.

ఏ ప్రతిఫలంతో జీవో ఇచ్చారు.?

రుషికొండ వద్ద రేడియంట్ భూముల విషయంలో గత టీడీపీ ప్రభుత్వమే జీవో జారీ చేసిందని ఈనాడే స్పష్టంగా పేర్కొంది. ఏ ప్రతిఫలంతో ఆ జారీ చేశారు? బాబు హయాంలో జరిగితే ప్రైవేటు వ్యవహారం, ఈ ప్రభుత్వంలో జరిగితే కబ్జాలా? ఇదేమి వాదన?



అడివివరం–శొంఠ్యాంలో ఆక్రమిత భూములను స్వాధీనం చేసుకుని బోర్డులు ఏర్పాటు చేసిన రెవెన్యూ సిబ్బంది (ఫైల్)

టీడీపీ నేతల నుంచి స్వాధీనం చేసుకున్న కబ్జా భూములు

- ఆనందపురం–శొంఠ్యాం సమీపంలో మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే గంటా బంధువు, జనసేన నాయకుడు పరుచూరి భాస్కరరావు సహా పలువురు టీడీపీ నేతలు టైటిల్ డీడ్ నం.1180లో ఆక్రమించుకున్న రూ.256 కోట్లు విలువ చేసే 64 ఎకరాల భూముల్ని 2020 నవంబర్‌లో స్వాధీనం చేసుకున్నారు.
- టీడీపీ మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఆనందపురం మండలం భీమన్నదొరపాలెంలో సర్వే నం.156లో 60 ఎకరాల భూమిని ఆక్రమించుకోగా.. 2020 డిసెంబర్‌లో రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ భూముల మార్కెట్ విలువ రూ.300 కోట్లు ఉంటుందని అంచనా.
- టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆక్రమించిన రుషికొండ బీచ్‌రోడ్డులో సర్వే నం.21లోని సుమారు రూ.3 కోట్లు విలువ చేసే 6 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.
- టీడీపీ మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఆయన బంధువర్గం పేరుతో గాజువాక నియోజకవర్గంలోని మూడు గ్రామాల పరిధిలో ఆక్రమించుకున్న సుమారు రూ.669.26 కోట్లు విలువైన 38.45 ఎకరాల్ని 2021లో అధికారులు స్వాధీనం చేసుకున్నారు.
- సీతమ్మధారలోని రేసపువానిపాలెం సర్వే నంబర్ 7లో సుమారు రూ.3 కోట్లు విలువైన 212 చదరపు గజాల ప్రభుత్వ స్థలాన్ని టీడీపీ సీనియర్ నేత సబ్బం హరి కబ్జా చేసి ప్రహరీ, రెస్ట్ రూమ్‌లు నిర్మించేసినట్లు గుర్తించిన జీవీఎంసీ అధికారులు వాటిని 2020 అక్టోబర్ 3న తొలగించారు.
- టీడీపీ హయాంలో ఆనందపురంలో సర్వే నంబర్ 122, 123లోని రూ.15 కోట్లు విలువ చేసే 2.5 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్లే గ్రౌండ్‌గా మార్చి దర్జాగా కబ్జా చేసిన విశ్వనాథ విద్యా సంస్థల నుంచి 2021 నవంబర్‌లో అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

నీతులు చెప్పేటందుకే.. పాటించడానికి కాదన్నది రామోజీరావు ప్రధాన సిద్ధాంతం. కుటుంబ సభ్యుల్ని కూడా మోసం చేసే వ్యక్తిగా, వ్యవస్థల్ని మేనేజ్ చేసే పెద్దమనిషిగా, బంధువులను సైతం కోర్టుల చుట్టూ తిప్పించి వాళ్ల భూములను కారుచౌకగా కొట్టేసే వ్యాపారిగా ప్రసిద్ధుడు. విశాఖ స్థలాన్నీ అలానే కొట్టేయాలని చూసి భంగపడ్డారు. ఆ కథ ఇదీ..

రామోజీ గ'లీజు'లు



1974లో విశాఖ సీతమ్మధారలో 2.78 ఎకరాల భూమిని, 40 వేల చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన 10 భవనాలను నెలకు రూ.3 వేలు అద్దె చొప్పున 33 ఏళ్లకు మంతెన ఆదిత్యవర్మ నుంచి రామోజీరావు లీజుకు తీసుకున్నారు. లీజు గడువు ముగిసినా ఖాళీ చెయ్యకపోగా, కోర్టులో కేసు వేశారు. 1985లో ఈ స్థలానికి ఉత్తరం వైపున కొంత స్థలాన్ని రోడ్డు విస్తరణకు ప్రభుత్వానికి అప్పగించినందుకు ప్రతిగా వెనక ఉన్న స్థలాన్ని కేటాయించాలని రామోజీ లేఖ రాయగా, ప్రభుత్వం 1986లో ఆయన కోరిన స్థలాన్ని కేటాయించింది. దాన్ని రామోజీ తన కుమారుడి పేరిట రిజిస్టర్ చేయించుకున్నారు. స్థలం తనది కాకపోయినా, ప్రభుత్వానికి అప్పగించడం, దానికి ప్రతిగా మరో స్థలాన్ని పొందడం పక్కా మోసమే. ఇదే విషయాన్ని పేర్కొంటూ రామోజీపై స్థల యజమాని ఆదిత్యవర్మ క్రిమినల్ కేసు వేశారు. దీని నుంచి తప్పించుకునేందుకు ఏకంగా విశాఖపట్నం జోనల్ డెవలప్‌మెంట్ ప్లాన్‌ని రామోజీరావు ఫోర్జరీ చేశారు. మొత్తం వివరాల్ని పరిశీలించిన న్యాయస్థానం.. ఫోర్జరీకి ప్రాథమిక ఆధారాలున్నాయని, రామోజీపై కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించింది. కుట్ర, ఫోర్జరీ, మోసపూరిత చర్యలకు గాను ఐపీసీ 120బి, 193, 196, 471, 465, 466 సెక్షన్ల కింద కేసు నమోదయింది. కోట్ల రూపాయలు విలువ చేసే స్థలాన్ని ఖాళీ చేసేందుకు ఇష్టపడని రామోజీరావు హైకోర్టులో స్టే తెచ్చుకున్నారు. మరోవైపు అద్దె సక్రమంగా చెల్లించకపోవడంతో వర్మ విశాఖలోని రెంట్ కంట్రోల్ కోర్టు (ఆర్‌సీసీ)ని ఆశ్రయించారు. నెలలో భవనాన్ని ఖాళీ చేయాలని కోర్టు రామోజీరావును ఆదేశించింది. ఈ వ్యవహారం హైకోర్టు వరకు నడిచింది. అప్పటి స్థలం విలువపై 5 శాతం అద్దెను ప్రతినెలా చెల్లించాలని హైకోర్టు ఆదేశించింది. రామోజీరావు స్థల యజమాని వర్మకు రూ.17 లక్షల చొప్పున ప్రతినెలా 10వ తేదీ లోపు అద్దె చెల్లించాలని, అద్దె బకాయిలు రూ. 2.57 కోట్లు ఇవ్వాలని ఆదేశించింది. ఈ తీర్పుపై స్టే విధించాలన్న రామోజీరావు వినతిని సుప్రీంకోర్టు కూడా తిరస్కరించింది. 2014 ఫిబ్రవరి 10లోగా అద్దెతోపాటు బకాయిలు రామోజీరావు చెల్లించాల్సి ఉందని స్పష్టం చేసింది. ఎక్కడా తన పప్పులు ఉడకకపోవడంతో చివరికి ఆ స్థలాన్ని యజమాని వర్మకు అప్పగించారు రామోజీ.

అక్రమాల 'పల్లా'.. ఆక్రమణల పర్వం



పల్లా శ్రీనివాసరావు ఆక్రమించిన ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు తొలగిస్తున్న రెవెన్యూ అధికారులు (ఫైల్)

అధికారాన్ని అడ్డం పెట్టుకొని టీడీపీ మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఆయన బంధుగణం దోచుకున్న భూముల బాగోతాన్ని కూకటివేళ్లతో సహా పెకిలించింది వైఎస్ జగన్ ప్రభుత్వం. నగర శివారు ప్రాంతాల్లోని ఆ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాల్ని తొలగించింది. రూ.669 కోట్ల విలువైన 38.45 ఎకరాల ఆక్రమిత భూముల్ని స్వాధీనం చేసుకుంది. జగ్గరాజుపేటలో 1.26 ఎకరాలు వాగు స్థలం, తుంగ్లాంలో 0.92 ఎకరాల పోరంబోకు రాస్తా, 6.15 ఎకరాల యూఎల్‌సీ ల్యాండ్, 1.85 ఎకరాల పోరంబోకు చెరువు, 21.67 ఎకరాల పోరంబోకు చెరువు, 0.70 ఎకరాల ఈనాం భూములు, 0.80 ఎకరాల పోరంబోకు బంద, 2.04 ఎకరాల గయాలు భూములు, 1.50 ఎకరాల పోరంబోకు రాస్తా, 0.24 ఎకరాల పోరంబోకు భూములను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కూర్మన్నపాలెంలో 1.35 ఎకరాల పోరంబోకు భూమిలోని ఆక్రమణలను కూడా తొలగించారు.

'భూ'చోడు గంటా అంటూ అయ్యన్న ఫిర్యాదు.!

టీడీపీ హయాంలో విశాఖలో భారీ భూకుంభకోణమే జరిగింది. దీనిని అధికారులే బహిర్గతం చేయడంతో చంద్రబాబు ప్రభుత్వం ఉలిక్కిపడింది. సిట్ పేరుతో హడావుడి చేసింది. ఈ కుంభకోణంలో తమ పార్టీ నాయకులే ఉన్నారంటూ ఆధారాలతో సహా సిట్ బృందానికి టీడీపీ సీనియర్ నేత, అప్పట్లో మంత్రిగా ఉన్న చింతకాయల అయ్యన్న పాత్రుడు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూముల పత్రాల్ని ట్యాంపరింగ్ చేసి ఇండియన్ బ్యాంకులో రుణాలు తీసుకునేందుకు అక్రమాలకు పాల్పడ్డారంటూ బహిరంగంగానే ఆరోపించారు. ఇదంతా గంటా శ్రీనివాసరావు నిర్వాకమేనంటూ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. గంటాపై స్వయంగా తమ మంత్రే అయిన అయ్యన్న ఫిర్యాదు చేసినా, టీడీపీ ప్రభుత్వం బుట్ట దాఖలు చేసింది.



టీడీపీ నేత గంటా శ్రీనివాసరావు భూ ఆక్రమణలపై సిట్‌కు ఫిర్యాదు చేస్తున్న మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు (ఫైల్)

దసపల్లాపై ఇదేమి దందా!

దసపల్లా భూములపై ఈనాడు సిగ్గూ ఎగ్గూ లేని రాతలు రాసింది. ఈ భూములపై సర్వోన్నత న్యాయ స్థానం కూడా తీర్పు ఇచ్చిన తర్వాత ప్రభుత్వం చేయగలిగేది ఏముంటుంది? అసలు ఈ భూముల వ్యవహారం కోర్టులో ఉండగానే, సీఎంగా ఉండి, ఆ భూములను సొంత పార్టీకే కేటాయించేసుకుని పార్టీ కార్యాలయాన్ని నిర్మించేసుకున్నదే చంద్రబాబు. దిగువ కోర్టులు, హైకోర్టు కూడా ఆ భూములు ప్రైవేటు వ్యక్తులవేనని తీర్పునిచ్చాయి. మునుపటి ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో అప్పీలు చేశాయి. సుప్రీంకోర్టు కూడా ఆ అప్పీలును, ఆ తర్వాత వేసిన రివ్యూ పిటిషన్‌ను, చిట్ట చివరి అస్త్రం 'క్యూరేటివ్' పిటిషన్‌ను కూడా కొట్టేసింది. ఆ తీర్పు ప్రకారం నడవటం తప్ప ప్రభుత్వం చేయగలిగిందేమీ లేదని ఏజీ వేణుగోపాల్ కూడా చంద్రబాబు ప్రభుత్వానికే చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఇప్పటిదాకా తీర్పును అమలు చేయలేదు. అందుకు కోర్టు ధిక్కారం కింద ఇద్దరు అధికారులకు జైలు శిక్ష కూడా పడింది. సర్వోన్నత న్యాయస్థానం వరకు తీర్పులు అనుకూలంగా ఉన్నాయి కనకే భూ యజమానులు డెవలపర్లతో ఒప్పందం చేసుకున్నారు. ఎవరికెంత శాతమన్నది ఇరుపక్షాల ఇష్టం. డెవలపర్లతో ఒప్పందం చేసుకున్న భూ యజమానుల్లో రామోజీ కుమారుడి వియ్యంకుడూ ఉన్నారు. ఒకవేళ తక్కువ వాటా వచ్చిందని భావిస్తే మీ వియ్యంకుడైనా ఒప్పందం ఎలా చేసుకుంటారు?

రామోజీకి అలవాటైన అబద్ధం

కూర్మన్నపాలెంలో 15 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలోని నిర్మాణాల్లో భూ యజమానులకు 0.96 శాతం వాటా.. అంటే 14,400 చదరపు అడుగులే ఇస్తున్నారని మరో అబద్ధాన్ని ఈనాడు కుమ్మరించింది. ఇది కేవలం గొట్టిపల్లి శోభారాణి, ఇతరులకు ఇచ్చిన వాటానే. ఈ భూమిపై వివాదం ఉన్న డాక్ లేబర్ బోర్డు ఉద్యోగులకు 160 మందికి 1,000 చదరపు అడుగుల ఫ్లాట్ చొప్పున మొత్తం 1,60,000 చదరపు అడుగులు, కొప్పిశెట్టి శ్రీనివాస్‌కు మరో 30 వేల చదరపు అడుగులు ఇవ్వాలని ఒప్పందం ఉంది. మొత్తం కలిపి 2,04,400 చదరపు అడుగులు. కూర్మన్నపాలెం భూమిని అభివృద్ధి చేసి పరిష్కరించాలని డాక్ లేబర్ బోర్డు ఉద్యోగులు 2012లో కోరారని, అప్పటి నుంచి మొదలై 2017లో అందరితో మాట్లాడి ఒప్పందం కుదిరిందని డెవలపర్, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ చెప్పారు. ఆ పార్టీలకు 2 లక్షల చదరపు అడుగుల నిర్మాణాలతోపాటు దాదాపు రూ.10 కోట్ల నగదు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరిందని వెల్లడించారు. ఇదంతా పూర్తిగా ప్రైవేటు వ్యవహారమని, ఎక్కడా ప్రభుత్వానికి సంబంధం లేదని ఆయన స్పష్టంచేశారు.

ఉమ్మడి విశాఖ జిల్లాలో వైఎస్ జగన్ ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూముల వివరాలు

మండలం	మొత్తం ఆక్రమణలు	విస్తీర్ణం (ఎకరాల్లో)	బేసిక్ విలువ (రూ.లలో)
అనకాపల్లి	07	2.3850	50,34,500
ఆనందపురం	25	104.35	105,35,31,060
అచ్యుతాపురం	02	0.28	5,83,000
భీమునిపట్నం	47	58.78	137,13,99,300
గాజువాక	70	50.5661	274,05,35,800
గోపాలపట్నం	01	0.0150	43,56,000
కశింకోట	02	0.25	4,30,000
నర్సీపట్నం	01	1.56	32,76,000
పద్మనాభం	12	11.55	36,25,00,000
పరవాడ	16	32.30	48,38,16,080
పెదగంట్యాడ	17	0.402	2,50,80,880
పెందుర్తి	08	16.12	4,60,72,000
రాంబిల్లి	11	8.02	1,40,57,000
సబ్బవరం	22	28.86	7,80,20,000
సీతమ్మధార	01	0.0723	1,92,50,000
విశాఖ రూరల్	23	114.27	2,016,97,78,380
యలమంచిలి	05	1.08	27,00,000
మొత్తం	270	430.8169	2,638,04,20,000

వెన్నుపోటుకు ప్రతిరూపం చంద్రబాబు

- ఉప ముఖ్యమంత్రి ముత్యాలనాయుడు



ఎల్ఎన్‌పేట: పిల్లనిచ్చిన మామకు, రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచిన దుర్మార్గుడు చంద్రబాబు అని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. పాతపట్నం మండలం కాగువాడ వద్ద రూ.265 కోట్లతో పాతపట్నం నియోజకవర్గ ప్రజలకు తాగునీరు అందించే ప్రాజెక్టు పనులకు నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌తో కలసి సోమవారం మంత్రి శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో అధికారంలోకి రావడం కోసం చంద్రబాబు 600 హామీలు ఇచ్చారని, కానీ అధికారంలోకి వచ్చాక అన్నింటినీ మర్చిపోయారని గుర్తు చేశారు. వైఎస్ జగన్ ఐదేళ్ల పాలనలో విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేసిన ఘనత జగనన్నకు దక్కిందన్నారు. పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి, శ్రీకాకుళం పార్లమెంటు నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పేరాడ తిలక్ తదితరులు పాల్గొన్నారు.

పొత్తుల కోసం బాబు వెంపర్లాట: ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

ఒంటరిగా పోటీ చేసే దమ్ములేని చంద్రబాబు పొత్తుల కోసం ఇతర రాజకీయ పార్టీల అధినేతల ప్రాపకం కోసం వెంపర్లాడుతున్నారని వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ఇప్పటికే జనసేనతో పొత్తు పెట్టుకోగా, బీజేపీతో పొత్తు కోసం ఢిల్లీకి పరుగులు తీస్తున్నారని ఎద్దేవా చేశారు.

ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట

- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఒక్కటీ నెరవేర్చలేదు
- మేనిఫెస్టోలో ఇచ్చిన, ఇవ్వని హామీలను నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దే
- బాబుకు ఖాళీ కుర్చీలు మడతపెట్టుకునే రోజు దగ్గర్లోనే ఉంది: మాజీ మంత్రి పేర్ని నాని ఫైర్



చిలకలపూడి (మచిలీపట్నం): ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట అని మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ప్రజలకు వేల సంఖ్యలో హామీలిచ్చిన చంద్రబాబు ఒక్కదాన్ని కూడా నెరవేర్చలేదని ధ్వజమెత్తారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో పేర్ని నాని సోమవారం మీడియాతో మాట్లాడారు. గతంలో పిట్టలదొరలా 600 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయని మోసగాడు చంద్రబాబు అని దుయ్యబట్టారు. ఆరునెలల్లో బందరు పోర్టు నిర్మాణం పూర్తి చేస్తానని చెప్పిన చంద్రబాబు.. కనీసం పనులు కూడా ప్రారంభించలేదన్నారు. బందరును ఆక్వా హబ్‌గా మారుస్తానని చెప్పి ఆ హామీని కూడా మరిచారన్నారు. పేదలకు మూడు సెంట్లు స్థలాలు ఇస్తానని చెప్పి మూడు గజాలు కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. హైదరాబాద్ నుంచి నిరుద్యోగులు మచిలీపట్నం వలస వచ్చేలా చేస్తానని చెప్పిన మాట కూడా నెరవేర్చలేదన్నారు. గురివిందగింజ కింద మాత్రమే నలుపు ఉంటుందని, ఈ రాజకీయ గురివింద గుంజ చంద్రబాబుకు ఒళ్లంతా మచ్చేనన్నారు. అటువంటి వ్యక్తికి సీఎం వైఎస్ జగన్‌ను విమర్శించే అర్హత లేదన్నారు. నిర్లజ్జగా సొంత మామను వెన్నుపోటు పొడిచి.. 14 ఏళ్లు అధికారంలో ఉండి ఒక్కటంటే ఒక్క హామీనైనా నెరవేర్చారా.. అని పేర్ని నాని ప్రశ్నించారు. ఎన్టీఆర్, వైఎస్సార్ పేర్లు చెబితే పథకాలు గుర్తొస్తాయని.. చంద్రబాబు పేరు చెబితే ఏ ఒక్క పథకం గుర్తుకురాదన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన, ఇవ్వని హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ జెండా మోసే ప్రతి కార్యకర్త చొక్కాలను మడతపెట్టి పనిచేసి రాబోయే ఎన్నికల్లో సీఎం జగన్‌ను అధికారంలోకి తెస్తారని పేర్ని నాని తెలిపారు. చంద్రబాబు మాత్రం షామియానా కంపెనీలో కుర్చీలు అద్దెకు తెచ్చుకుని స్టేజీలపై మడతపెట్టి చూపిస్తున్నారని ఎద్దేవాచేశారు. 2019లో రాష్ట్ర ప్రజలు టీడీపీని 23 స్థానాలకే మడత పెట్టేశారన్నారు. రాష్ట్ర ప్రజల గుండెల్లో సీఎం జగన్ చిరస్థాయిగా ఉండిపోయారు కాబట్టే సిద్ధం సభలకు భారీ ఎత్తున జనం తరలివస్తున్నారని చెప్పారు. చంద్రబాబుకు ఖాళీ కుర్చీలు మడత పెట్టుకునే రోజు దగ్గరలోనే ఉందన్నారు. వాటిని ఎక్కడ పెట్టుకోవాలో ఆయన ఆలోచించుకోవాలన్నారు.

అభివృద్ధిపై చంద్రబాబు చర్చిద్దామనడం హాస్యాస్పదం

- డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



తాడేపల్లిగూడెం రూరల్: అభివృద్ధిపై చర్చిద్దామంటూ చంద్రబాబు సవాల్ విసరడం హాస్యాస్పదంగా ఉందని, దీనికి సీఎం జగన్ ఎందుకు? తాను చర్చకు సిద్ధమని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ప్రతి సవాల్ విసిరారు. సోమవారం పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం నందమూరులో సకల జనసమ్మేళన పాదయాత్ర నిర్వహించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌కు సవాల్ విసిరే స్థాయి చంద్రబాబుకు లేదని స్పష్టం చేశారు. ఫ్యాన్ ఆగిపోతే వెంటనే బాగు చేయిస్తారని, అదే సైకిల్ ఆగిపోతే పదికో, పాతికకో అమ్ముకోవాల్సిందేనని ఎద్దేవాచేశారు. అధికారాన్ని దుర్వినియోగం చేసి, విచ్చలవిడిగా అవినీతికి పాల్పడిన వ్యక్తి చంద్రబాబు అని విమర్శించారు. ఆయన సభలకు ప్రజలు రావడం లేదని, అందుకే మతిభ్రమించి ఏదేదో మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. తన పాలనను చూసి ఓటెయ్యమని అడిగే దమ్ము, ధైర్యం చంద్రబాబుకు ఉందా.. అని నిలదీశారు.

సీఎం జగన్ ఆదేశిస్తే ఎన్నికల్లో పోటీ: అలీ



సాక్షి, రాజమహేంద్రవరం: సీఎం వైఎస్ జగన్ ఆదేశిస్తే రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధమని సినీ నటుడు, ఏపీ ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు అలీ స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో పోటీపై ఇంకా స్పష్టత రాలేదన్నారు. వారం రోజుల్లో సీఎంవో నుంచి పిలుపు రావొచ్చని చెప్పారు. గతంలో సినీ రంగం నుంచి మురళీ మోహన్, కృష్ణంరాజు లాంటి వాళ్లు పోటీ చేశారని గుర్తుచేశారు. పోటీ చేసే వ్యక్తి మంచివాడైతే ఏ ప్రాంతంలో అయినా ప్రజలు బ్రహ్మరథం పడతారని అలీ అన్నారు.

అక్కచెల్లెమ్మలకు ఇది స్వర్ణయుగం

ఏకంగా రూ.11.41 లక్షల కోట్ల సంపదనిచ్చిన సీఎం

మహిళా సాధికారతలో దేశంలో మనమే నెంబర్‌వన్

'జగన్ పాలన - మహిళా స్పందన' సదస్సులో వక్తల స్పష్టీకరణ

జగన్‌ను గెలిపించుకునేందుకు తాము సైతం సిద్ధమంటూ ప్రతిన



జగన్ పాలన -మహిళా స్పందన కార్యక్రమంలో అభివృద్ధిపై పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వాసిరెడ్డి పద్మ తదితరులు

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన రాష్ట్రంలో మహిళలకు స్వర్ణ యుగమని, మహిళలే కేంద్రంగా వారి సంక్షేమం, అభివృద్ధికి సీఎం విప్లవాత్మక కార్యక్రమాలు చేపట్టారని పలువురు మహిళా మేధావులు, వివిధ సంస్థల ప్రతినిధులు స్పష్టం చేశారు. విజయవాడలోని ఒక హోటల్‌లో ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'జగన్ పాలన-మహిళా స్పందన' అంశంపై నిర్వహించిన రాష్ట్ర స్థాయి సదస్సులో పలువురు వక్తలు మాట్లాడుతూ.. సీఎం జగన్ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రంలో 90 శాతం మహిళలకు సంక్షేమ ఫలాలు అందాయని పేర్కొన్నారు. ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీవీఆర్ కృష్ణంరాజు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు యునిసెఫ్ ప్రతినిధి బండ్లమూడి రోజారాణి సమన్వయకర్తగా వ్యవహరించారు. రాష్ట్రంలో మహిళా సాధికారత, సంక్షేమంపై మారుతీ మహిళా సొసైటీ అధ్యక్షురాలు సునీత లఖంరాజు రూపొందించిన నివేదికను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. రాష్ట్రంలో 'జగన్ సంక్షేమ పాలన కావాలో.. బాబు దోపిడీదారుల పాలన కావాలో' తేల్చుకునే సమయం ఆసన్నమైందని, మళ్లీ జగన్‌ను గెలిపించుకునేలా తాము సిద్ధమంటూ పలువురు వక్తలు ప్రతినబూనారు.

మహిళా సంస్కర్త జగన్

మహిళా సాధికారతతోనే సమాజం వృద్ధి చెందుతుందని నమ్మిన గొప్ప నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అత్యధికం మహిళలే కేంద్రంగా అమలు చేస్తున్నారు. మహిళను హోంమంత్రిగా చేయడంతోపాటు ప్రతి మహిళ ఆర్థికంగా నిలదొక్కుకునేలా సున్నా వడ్డీ అమలు చేసిన గొప్ప నాయకుడు వైఎస్సార్. ఇప్పుడు ఏ రాష్ట్రంలో చేయని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు అన్ని రంగాల్లో పెద్ద పీట వేసింది సీఎం జగన్ ఒక్కరే. పేదలు, మహిళల అభ్యున్నతికి జగన్ ఒక మహర్షిలా పాటు పడుతున్నారు.

–డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతి, తెలుగు అకాడమీ చైర్‌పర్సన్

జగన్ పాలనలో రూ.11.41 కోట్ల సంపద

సీఎం జగన్ 58 నెలల పాలనలో రాష్ట్రంలోని మహిళలకు సుమారు రూ.11.41 లక్షల కోట్ల సంపద సమకూరింది. మరే రాష్ట్రంలో ఏ సీఎం కూడా మహిళల కోసం ఇంతలా చేయలేదు. 31 లక్షల మంది మహిళలకు ఇళ్ల పట్టాలు ఇచ్చారు. ఒక్కో సెంటు విలువ రూ.2.50 లక్షలకు పెరిగింది. ఈ లెక్కన ఇళ్ల స్థలాల విలువ రూ.7.75 లక్షల కోట్లు. 31 సంక్షేమ పథకాలతో మహిళా లబ్ధిదారులకు రూ. 2.66 లక్షల కోట్లు అందించారు. సుమారు రూ.లక్ష కోట్లతో లక్షలాది గృహాలు నిర్మించి ఇస్తున్నారు. మహిళా సాధికారతలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శమని 'జర్నల్ ఆఫ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ అండ్ ఇన్నొవేటివ్ రీసెర్చ్' పుస్తకంలో కూడా పేర్కొన్నారు.

–వీవీఆర్ కృష్ణంరాజు, ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు

జగన్ ప్రభుత్వం వచ్చాకే ప్రాధాన్యం

నేను 25 ఏళ్లుగా సర్వీస్ సెక్టార్‌లో పనిచేస్తున్నాను. ఏపీలో జగన్ ప్రభుత్వం వచ్చాకే మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత పెరిగింది. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో జగన్‌లా మహిళలకు ఎవరూ పెద్దపీట వేయలేదు. సీఎం జగన్ దార్శనికతతో మహిళలు సాధికారత దిశగా ఆడుగులు వేశారు.

–బండ్లమూడి రోజారాణి, యునిసెఫ్ ప్రతినిధి

పెరిగిన మహిళల తలసరి ఆదాయం

జగన్ ప్రభుత్వం వచ్చాకే మహిళలకు తలసరి ఆదాయం పెరిగిందని నివేదికలే చెబుతున్నాయి. గతంలో ఏ ప్రభుత్వం కూడా నేరుగా మహిళల ఖాతాలకు నగదు జమ చేయలేదు. 58 నెలల జగన్ పాలనలో మహిళలకు సంపద సృష్టించి రికార్డు నెలకొల్పారు.

–సునీత లఖంరాజు, మారుతీ మహిళా సొసైటీ అధ్యక్షురాలు

వైద్యానికి అధిక ప్రాధాన్యం

జగన్ ప్రభుత్వం వచ్చాక వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇచ్చింది. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 17 మెడికల్ కాలేజీలు పెట్టడంతో జగన్ చరిత్ర సృష్టించారు. ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ చాలా గొప్ప నిర్ణయం. గడప గడపకు వైద్యులు వెళ్లి వైద్యం అందించడం గొప్ప పని.

–డాక్టర్ షమా, హోప్ విన్ హాస్పిటల్స్ ఫౌండర్

లా చదివేందుకు మహిళల ఆసక్తి

న్యాయవాదులను ప్రోత్సహించేలా సీఎం జగన్ లా నేస్తం ద్వారా నెలకు రూ.5 వేలు అందిస్తున్నారు. లా నేస్తం పథకంలో మహిళా లాయర్లు ఉండటంతో వారికి ప్రోత్సాహంగా ఉంది. దీని వల్ల లా చదివేందుకు మహిళల్లో ఆసక్తి పెరిగింది.

–నరహరశెట్టి జ్యోతి, బెజవాడ బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ

మహిళా సాధికారతకు ఐకాన్ జగన్

మహిళా సాధికారతలో సీఎం జగన్ ఐకాన్‌గా నిలిచారు. జగన్‌ను మళ్లీ సీఎం చేయడం ద్వారా రానున్న రోజుల్లో మహిళలు మరింత సాధికారత దిశగా అడుగులు వేస్తారు.

–అరవింద రాజా గాలి, సామాజిక కార్యకర్త

జగన్ దయతో బిడ్డల్ని చదివిస్తున్నా

నా ఇద్దరు బిడ్డల్లో ఒకరినే చదివిద్దామనుకున్నా. జగన్ దయ వల్ల ఇద్దరు బిడ్డల్ని చదివించుకోగలుగుతున్నాను. ఫీజు రీయింబర్స్‌మెంట్, సంక్షేమ పథకాలతో నేను ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడ్డాను

– నక్కా సుసన్న, గృహిణి

మళ్లీ జగన్ రావాలి

జగన్ పాలన మళ్లీ వస్తేనే మహిళలకు భద్రతతోపాటు మరింత మేలు చేకూరుతుంది. మహిళలకు మేలు చేస్తున్న జగన్‌ను మనమంతా గుర్తించుకోవాలి. జగన్ రాకపోతే మళ్లీ దోపిడీకి గురవుతాం.

– పులుగు సుశీలా రెడ్డి, సామాజిక కార్యకర్త

మహిళల భద్రతకు భరోసా

అయోధ్యలో రాముడి కోసం ఎదురు చూసినట్లు మహిళలంతా జగన్ కోసం చూశారు. జగన్ అందించిన భరోసా వల్లే మహిళలు నేడు తలెత్తుకుని తిరుగుతున్నారు. దిశా బిల్లు వంటి అనేక కార్యక్రమాలతో జగన్ ప్రభుత్వం మహిళలకు భరోసా ఇచ్చింది.

– శిష్ఠా ధనలక్ష్మి, బ్యాంకింగ్ రంగ నిపుణులు

జగన్‌కు సవాలు విసిరే అర్హత నీకు ఎక్కడిది?

చంద్రబాబును నిలదీసిన వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి

చంద్రబాబుతో చర్చకు మేం సిద్ధం.. మా వాళ్లు వస్తారు

- ఎల్లో పత్రికలను అడ్డుపెట్టుకొని గోబెల్స్ ప్రచారం చేస్తూ వాటిపై చర్చకు రమ్మంటే ఎలా?
- సీఎం జగన్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారు
- చంద్రబాబు పాలన అంతా వంచనతోనే సాగింది
- ప్రజల్లోకి వెళ్లి ఓటు వేయమని అడిగే దమ్ము చంద్రబాబుకు ఉందా?
- వాలంటీర్ వ్యవస్థ గొప్పదని మేం గర్వంగా చెబుతున్నాం
- జన్మభూమి కమిటీలు అత్యుత్తమం అని చంద్రబాబు చెప్పగలరా?



సాక్షి, అమరావతి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సవాలు విసిరే అర్హత చంద్రబాబుకు లేదని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. సీఎం జగన్‌ను విమర్శించే నైతిక హక్కు బాబుకు లేదని స్పష్టం చేశారు. ఆయన సోమవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. 14 ఏళ్లు సీఎంగా చంద్రబాబు ఏం చేశారని ప్రశ్నించారు. 2014 –19 మధ్య బాబు పాలన అంతా వంచనతోనే సాగిందని చెప్పారు. చంద్రబాబుది చెత్త పాలనే అని ఆయన దత్తపుత్రుడు పవనే 2018లో చెప్పాడన్నారు. బాబు అవకతవకలను తాము బయటపెడుతూనే ఉంటామని చెప్పారు. సీఎం జగన్‌పైన, ప్రభుత్వంపైన పచ్చి అబద్ధాలతో పచ్చ పత్రికల్లో తప్పుడు కథనాలు అచ్చేయించి, గోబెల్స్ ప్రచారం చేసి వాటిపై చర్చకు రమ్మంటే రావాలా అంటూ మండిపడ్డారు. బాబు అధికారంలోకి రారు కాబట్టి ఎన్ని ఛాలెంజ్‌లైనా చేస్తారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు కారు కూతలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని సీఎం జగన్ వదిలేశారని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధిపై బాబు అడుగుతున్నారు కాబట్టి చర్చకు తాము సిద్ధమేనన్నారు. ప్రజాస్వామ్యంలో చర్చలకు సరైన వేదిక శాసన సభ అని, చంద్రబాబు ఆ సభకే రాకుండా వెళ్లిపోయారని అన్నారు. చంద్రబాబు అడిగారు కాబట్టి చర్చకు తమ వాళ్లను పంపుతామన్నారు.

ప్రజలు మరోసారి చంద్రబాబుకు బుద్ధి చెబుతారు

సిద్ధం సభలకు జన స్పందన చూస్తే సీఎం వైఎస్ జగన్‌కు ఉన్న ప్రజాదరణ అర్థమవుతుందని తెలిపారు. చంద్రబాబు సభలు ఎందుకు నిర్వహిస్తున్నారో ఎవరికీ తెలీదని వ్యాఖ్యానించారు. సీఎం జగన్‌కు ప్రజాదరణ లేదని బాబు భావిస్తే పొత్తుల కోసం పాకులాడటం దేనికని, ఒంటరిగా పోటీ చేయొచ్చు కదా అని నిలదీశారు. ఏం చూసి చంద్రబాబుకు ప్రజలు ఓటు వేస్తారని అన్నారు. అధికారంపై చంద్రబాబువి పగటి కలలేనని చెప్పారు. ప్రజలు చంద్రబాబుకు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రజలంతా సీఎం జగన్ వైపే ఉన్నారని, ఈసారి కూడా వైఎస్సార్‌సీపీ ఘన విజయం తథ్యమని స్పష్టం చేశారు. రోజూ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేసే రామోజీకి కూడా చంద్రబాబు అధికారంలోకి రారని తెలుసునని చెప్పారు.

సంక్షేమ పథకాల అమలు వాస్తవం కాదా?

చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలేనని ప్రపంచమంతా తెలుసునని చెప్పారు. టీడీపీ వారే దొంగ ఓట్లు చేర్చి వైఎస్సార్‌సీపీకి ఆపాదిస్తున్నారని తెలిపారు. అవినీతికి పాల్పడ్డారు కాబట్టే చంద్రబాబు జైలుకెళ్లారని, రకరకాల జబ్బులు ఉన్నాయని గగ్గోలు పెట్టి, బెయిల్ పొందారని అన్నారు. ఇప్పుడు బయటకు వచ్చి చంద్రబాబు ఏం చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. ప్రజలను పక్కదారి పట్టించేందుకే బాబు ప్రయత్నిస్తున్నారని, కానీ వారు ఆయన అనుకున్నంత అమాయకులు కాదని అన్నారు. నారా లోకేశ్ ఏం మాట్లాడుతున్నారో అతనికే తెలీదని వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్‌పై క్రిమినల్ కేసుల విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు.

ఇలా ఓట్లడిగే దమ్ము చంద్రబాబుకు ఉందా?

గత 57 నెలల్లో అందించిన సంక్షేమాన్ని చూసి ఓటు వేయమని సీఎం జగన్ అడుగుతున్నారన్నారు. గత 57 నెలల్లో రాష్ట్రంలో 87 శాతం కుటుంబాలకు రూ.2.55 లక్షల కోట్లను డీబీటీ రూపంలో వారి ఖాతాల్లో నేరుగా జమ చేసింది వాస్తవం కాదా అని అన్నారు. సీంఎ జగన్ మేనిఫెస్టోలోని 99 శాతం హామీలు నెరవేర్చారని తెలిపారు. దశలవారీగా మద్య పాన నియంత్రణ, సీపీఎస్ రద్దు ఎందుకు చేయలేదో సహేతుకమైన కారణాలను చెప్పామన్నారు. మంచి చేశాం కాబట్టే ధైర్యంగా ఓట్లు అడుగుతున్నామని తెలిపారు. ఇలా ఏం చేశామో చెప్పుకొని ధీమాగా ప్రజల్లోకి వెళ్లి ఓటు వేయమని అడిగే దమ్ము చంద్రబాబుకు ఉందా అని ప్రశ్నించారు. చంద్రబాబు పేరు చెప్తే ఒక్క పథకం కూడా గుర్తుకు రాదన్నారు. అందుకే సీఎం జగన్‌ను తిట్టడం తప్పిస్తే ఆయన ఏదీ మాట్లాడటం లేదని, నోరు తెరిస్తే తిట్లు, బూతులే అని అన్నారు. అధికారంలోకి రారని తెలిసి అడ్డగోలుగా హామీలిస్తున్నారని చెప్పారు. చంద్రబాబుకు తెలిసింది మోసం చేయడం ఒక్కటేనని అన్నారు. వాలంటీర్ వ్యవస్థ గొప్పదని తాము గర్వంగా చెబుతున్నామన్నారు. జన్మభూమి కమిటీలు అత్యుత్తమం అని చంద్రబాబు చెప్పగలరా అని ప్రశ్నించారు.

సీఎం సాయం.. శరవేగం

అనంతపురం జిల్లాకు చెందిన పలువురు బాధితులకు ఆర్థిక సాయం



సీఎం జగన్‌కు సమస్య వివరిస్తున్న సుజాత



సుజాతకు రూ.2 లక్షల చెక్కు అందజేస్తున్న కలెక్టర్



రుూన్సీకి రూ.లక్ష చెక్కు అందిస్తున్న డీఆర్‌వో

అనంతపురం: మరోసారి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. సిద్ధం సభ కోసం ఆదివారం అనంతపురం జిల్లా రాప్తాడులో సీఎం వైఎస్ జగన్ పర్యటించారు. ఈ క్రమంలో పలువురు బాధితులు సీఎంను కలిసి తమను ఆదుకోవాలని వినతిపత్రాలు అందజేశారు. దీంతో బాధితులకు ఆర్థిక సాయం అందించాలని సీఎం జగన్ కలెక్టర్ గౌతమికి ఆదేశాలు జారీ చేశారు. సీఎం ఆదేశాల మేరకు 24 గంటలు గడవకముందే బాధితులకు చెక్కులు అందించారు.

▲ అనంతపురం నగరంలోని కమలానగర్‌కు చెందిన పర్లపాటి సుజాత తన భర్త చనిపోయాడని, తనకు కూడా ఆరోగ్య పరిస్థితి బాగోలేదని సీఎం వైఎస్ జగన్ ఎదుట వాపోయింది. ఇద్దరు పిల్లలున్నారని, ఆర్థిక సాయం అందించాలని అభ్యర్థించింది. సమస్యను సావధానంగా విన్న ముఖ్యమంత్రి.. కలెక్టర్ గౌతమిని పిలిచి వెంటనే ఆదుకోవాలని ఆదేశించారు. ఈ క్రమంలో సోమవారం కలెక్టరేట్‌లో బాధితురాలు సుజాతకు రూ.2 లక్షల చెక్కును కలెక్టర్ అందజేశారు. బాధితురాలికి ఇంటి పట్టా ఇవ్వాలని, ఆరోగ్యశ్రీ కార్డు, పింఛన్ మంజూరు చేయాలని ఆదేశించారు.

▲ అనంతపురం రూరల్‌లోని విద్యారణ్య నగర్‌కు చెందిన దివ్యాంగురాలు రాచూరి ఝాన్సీ సీఎం వైఎస్ జగన్‌ను కలిసి తన గోడు వెళ్లబోసుకుంది. సీఎం ఆదేశాల మేరకు బాధితురాలికి రూ.లక్ష చెక్కును జిల్లా కలెక్టర్ ఆదేశాలతో డీఆర్‌వో రామకృష్ణారెడ్డి అందజేశారు. ఆరోగ్యశ్రీ కార్డు అందిస్తామని భరోసా ఇచ్చారు. సీఎంకు తమ సమస్యలను చెప్పుకుని 24 గంటలు గడవక ముందే ఆదుకోవడంపై బాధితురాలు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

ఎంపీ రఘురామ పిటిషన్‌పై విచారణ వాయిదా

సాక్షి, న్యూఢిల్లీ: నరసాపురం ఎంపీ రఘురామకృష్ణరాజు పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ వాయిదా వేసింది. ఏపీ ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ ఫరూఖ్ బాషాపై దాడి ఘటనలో నమోదైన ఎఫ్ఐఆర్ కొట్టివేయాలంటూ రఘురామ దాఖలు చేసిన పిటిషన్ సోమవారం జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ సంజయ్ కరోల్‌తో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలన్న తెలంగాణ తరపు న్యాయవాది విజ్ఞప్తిని అనుమతించిన ధర్మాసనం విచారణను నాలుగు వారాలు వాయిదా వేసింది. గచ్చిబౌలిలో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలంటూ రఘురామ దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు గతంలో కొట్టివేసిన విషయం విదితమే.

విశాఖలో జనసేనకు 6 సీట్లు!

అభ్యర్థులను ఖరారు చేసిన పవన్

సాక్షి, విశాఖపట్నం: ఉమ్మడి విశాఖ జిల్లాలో 6 సీట్లకు జనసేన అభ్యర్థులను పవన్ కళ్యాణ్ ఖరారు చేసినట్లు సమాచారం. విశాఖ దక్షిణ, పెందుర్తి, భీమిలి, గాజువాక, అనకాపల్లి, యలమంచిలి స్థానాలకు పవన్ అభ్యర్థులను ఖరారు చేసినట్లు జనసేన వర్గాలు తెలిపాయి. ఆదివారం రాత్రి విశాఖకు వచ్చిన పవన్ సోమవారం సాయంత్రం వరకు ఇక్కడే ఉన్నారు. ఉమ్మడి విశాఖకు చెందిన జనసేన ముఖ్య నేతలతో విడివిడిగా సమావేశమయ్యారు. వీరు బయటకు వచ్చి తమకు సీటు ఖరారైందని అనుచరుల వద్ద వెల్లడించారు. విశాఖ దక్షిణ నియోజకవర్గానికి సాదిక్, పెందుర్తికి పంచకర్ల రమేష్‌బాబు, భీమిలికి వంశీకృష్ణ శ్రీనివాస్, గాజువాకకు సుందరపు సతీష్‌కుమార్, అనకాపల్లికి కొణతాల రామకృష్ణ, యలమంచిలికి సుందరపు విజయ్‌కుమార్‌ను అభ్యర్థులుగా పవన్ నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. దీంతో ఈ స్థానాల్లో పోటీకి ఆశిస్తున్న తెలుగుదేశం పార్టీ నేతలు కంగుతిన్నారు. తమ పరిస్థితి ఏమిటని అంటున్నారు. వాస్తవానికి ఉమ్మడి విశాఖ జిల్లాలో టీడీపీతో పొత్తులో జనసేనకు రెండు లేదా మూడు సీట్లకు మించి కేటాయించే అవకాశం లేదని ప్రచారం జరుగుతోంది. పవన్ ఆరు సీట్లకు అభ్యర్థులను ఖరారు చేయడంతో జిల్లా తెలుగుదేశం పార్టీలో అలజడి రేగింది.

రాష్ట్రానికి శాశ్వత సీఎం వైఎస్ జగనే..

- బాబు ఇక జీవితాంతం ఎక్స్ సీఎం
- ఎవరు ఎక్కడ పోటీ చేయాలో మా నేత జగనే చెబుతారు
- రామోజీ, రాధాకృష్ణ, బీఆర్ నాయుడు, పౌడర్ డబ్బాగాళ్లు కాదు
- ఎమ్మెల్యే కొడాలి నాని



గుడ్లవల్లేరు : ఏపీలో పేద ప్రజలకు సుపరిపాలన అందించేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం ప్రస్తుతమే కాకుండా.. శాశ్వతంగా ఉంటారని.. చంద్రబాబు జీవితాంతం ఎక్స్ సీఎంగానే ఉంటాడని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. కృష్ణా జిల్లా డోకిపర్రులో సోమవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన నాని.. మీడియాతో మాట్లాడారు. కిరణ్‌కుమార్‌రెడ్డి వంటి మాజీ ముఖ్యమంత్రుల పైనే ఎక్స్ సీఎం బాబు చాలెంజ్‌లు చేసుకోవాలని హితవు పలికారు. సంక్షేమాభివృద్ధిని ప్రజానీకానికి నిర్విరామంగా అందించిన జగన్‌పై చాలెంజ్ చేసే హక్కు బాబుకు లేదన్నారు. సిఫారసు చేస్తేనో.. బ్రోకర్ పనులు, పైరవీలు చేస్తేనో.. డబ్బుందనో వైఎస్సార్‌సీపీలో జగన్ సీట్లు ఇవ్వరని స్పష్టం చేశారు. సీఎం జగన్‌లా బాబు మగాడైతే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు సీట్లు ఇవ్వాలన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వ్యక్తులకు జగన్ సీటు ఇచ్చారని గుర్తు చేశారు. వినేవాళ్లు తెలుగు తమ్ముళ్లయితే చెప్పేవాడు చంద్రబాబులా చెలరేగిపోతాడని, వాటిని ఎల్లో మీడియా కథనాలుగా ప్రసారం చేస్తుందని ఎద్దేవా చేశారు. ఆ కుట్రలు, కుతంత్రాల్లో భాగంగానే తనకు, వంశీకి సీటు లేదన్న అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. టీడీపీలో అయితే వారి మీడియా చానళ్లే అభ్యర్థుల లిస్టులు ప్రకటిస్తున్నాయన్నారు. ఎవరు ఎక్కడ పోటీ చేయాలో తమకు సీఎం జగనే చెబుతారని, రామోజీ, రాధాకృష్ణ, బీఆర్ నాయుడు, పౌడర్ డబ్బాగాళ్లు కాదన్నారు. తమ పార్టీ అధినేత జగన్ ఆదేశిస్తే పోటీ చేస్తామని.. మధ్యలో ఈ పకోడీగాళ్లెవరని ప్రశ్నించారు. ఎవరో దురద ఉన్నవాడు రాత్రికి రాత్రి ఫ్లెక్సీ కట్టి ఉదయాన్నే తీసేశాడన్నారు. దమ్ముంటే తనను ఓడించడానికి చంద్రబాబు గుడివాడ అభ్యర్థిగా రావాలని చాలెంజ్ చేశారు. ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి, కొండలమ్మ ఆలయ మాజీ చైర్మన్ కనుమూరి రామిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శాయన రవి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ జెండా ఎత్తేసిన రమేష్‌రెడ్డి!

- రాయచోటి టికెట్ లేదన్నందుకు కినుక
- చంద్రబాబు ఫొటో, సైకిల్ గుర్తు లేకుండానే ఫ్లెక్సీలు



సాక్షి ప్రతినిధి, కడప: రాయచోటి టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎంఎల్ఏ రమేష్‌కుమార్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ జెండా ఎత్తేశారు. గత కొంత కాలంగా జరుగుతున్న, తాజాగా సోమవారం జరిగిన పరిణామాలు ఆయన పార్టీ వీడేందుకు సంకేతాలుగా పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అధినేత చంద్రబాబునాయుడి వైఖరి, తనకు టికెట్ నిరాకరణ, ఇందులో పొలిట్‌బ్యూరో సభ్యుడు, తన సోదరుడు శ్రీనివాసులరెడ్డి ప్రమేయం.. తదితరాలు ఆయన పార్టీ వీడేందుకు కారణాలుగా తెలుస్తోంది. కార్యకర్తలు, ఆత్మీయులతో రమేష్‌రెడ్డి సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశం దీనికి వేదికైంది. సమావేశ పరిసరాల్లో ఏర్పాటు చేసిన జెండాల్లో, ఫ్లెక్సీల్లో ఆయన చంద్రబాబునాయుడి ఫొటో వాడుకోలేదు. పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీయార్, తండ్రి రాజగోపాల్‌రెడ్డి ఫొటోలను మాత్రమే ముద్రించారు. పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసులరెడ్డి, జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్‌రాజు ఫొటోలు, తెలుగుదేశం పార్టీ సింబల్ కూడా వాడుకోలేదు. ప్రాంగణంలో ఎక్కడా టీడీపీ జెండా కూడా ఏర్పాటు చేయలేదు.

ఆత్మీయులతో ప్రత్యేక సమావేశం

సోమవారం సాయంత్రం లక్కిరెడ్డిపల్లె మండల నేతలతో సమావేశమైన ఆయన ఆరు మండలాల నేతలతో సంప్రదింపులు జరిపారు. రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తానని వారికి స్పష్టం చేశారు. తనకు టికెట్ నిరాకరణకు సోదరుడు శ్రీనివాసులరెడ్డి మౌనమే కారణమని ఆయన భావిస్తున్నారు. తెలుగుదేశం పార్టీనే అంటిపెట్టుకున్న తనను కాదని రాయచోటి టికెట్ మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి ఇస్తున్నారని, ప్రత్యామ్నాయంగా తనకేం పదవి కావాలో చెప్పాలని, అధినేత చంద్రబాబుతో చర్చిస్తామని రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పని చేయాలంటున్నారని, ఇక పార్టీలో ఉండలేనని సన్నిహితులతో రమేష్‌రెడ్డి చెప్పుకొచ్చినట్లు సమాచారం. రెడ్డెప్పగారి కుటుంబ సభ్యులు, బంధువులంతా మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి నిర్ణయానికి మద్దతుగా నిలిచేందుకు సంసిద్ధులైనట్లు తెలుస్తోంది.

ఒంగోలులో పీవీ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

ఒంగోలు సబర్బన్: భారతరత్న, దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెలుగు ప్రజల కీర్తిని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పారని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక రంగారాయుడు చెరువు వద్ద పీవీ విగ్రహ ఏర్పాటుకు బాలినేని సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు తెలుగు ప్రజల కీర్తిని ప్రపంచ వ్యాప్తంగా ఇనుమడింపజేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పీవీకి ఘనంగా నివాళులర్పించారు. రంగారాయుడు చెరువు రోడ్డును పీవీ నరసింహారావు రోడ్డుగా నామకరణం చేస్తున్నామన్నారు. అందుకు సంబంధించిన శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత పాల్గొన్నారు.



పీవీ నరసింహారావు విగ్రహ శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బాలినేని

టీడీపీపై బీజేపీకి సదభిప్రాయం లేదు

- బీజేపీ నేతలకు టీడీపీ నేతలతో పొత్తు ఇష్టం లేదు
- నేనే పట్టుబట్టి పొత్తు కుదిర్చా.. నేడో రేపో ప్రకటన
- విశాఖలో జనసేన నేతలతో పవన్



సాక్షి, విశాఖపట్నం: టీడీపీపై బీజేపీకి సదభిప్రాయం లేదని, అయినా తన వల్లే ఆ రెండు పార్టీల మధ్య పొత్తు ఖాయమైందని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చెప్పారు. ఆయన సోమవారం విశాఖలో జనసేన పార్టీ ముఖ్యనేతలు, ఉమ్మడి విశాఖ జిల్లా నియోజకవర్గాల ఇన్‌చార్జిలతో జరిగిన సమావేశంలో ఈ విషయం చెప్పారు. వాస్తవంగా టీడీపీతో పొత్తుకు బీజేపీ నేతలు ఇష్టపడలేదని, తానే పట్టుబట్టి పొత్తు కుదిర్చానని చెప్పారు. తాను ఢిల్లీ వెళ్తున్నానని, నేడో రేపో పొత్తుపై ప్రకటన వెలువడుతుందని తెలిపారు. సీట్ల సర్దుబాటుపై కూడా త్వరలో స్పష్టత వస్తుందని చెప్పారు. జనసేనకు ఎన్ని సీట్లు ఇస్తారన్నది కాకుండా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వచ్చే అవకాశాలను దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, పీఏసీఎస్ వంటి ఎన్నికల్లో అవకాశాలు, నామినేటెడ్ పదవులు దక్కుతాయని హామీ ఇచ్చారు. వ్యక్తిగతంగా తన విజయంకంటే కూటమి గెలుపు కోసమే మొదటి నుంచి అడుగులు వేస్తున్నానని పవన్ స్పష్టంచేశారు. అంతకు ముందు పార్టీ పక్షాన ఎన్నికల నిర్వహణకు తన స్వార్జితం రూ.10 కోట్లను నిధిగా ఇస్తున్నట్టు పవన్ ప్రకటించారు.

మూడ్రోజులు కాదు.. ఒక్కరోజే

మూడు రోజుల పాటు ఉత్తరాంధ్ర, తూర్పు గోదావరి జిల్లాల నాయకులతో సమావేశాల కోసం విశాఖ వచ్చిన పవన్.. ఒక్క రోజుకే తిరిగి వెళ్లిపోయారు. ఆదివారం రాత్రి విశాఖ చేరుకున్న పవన్.. విమానాశ్రయం నుంచి మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ఇంటికి వెళ్లారు. గంటకు పైగా ఆయనతోనే ఉన్నారు. అనంతరం హోటల్‌కు వెళ్లారు. అక్కడే పార్టీ ముఖ్య నేతలతో పవన్ సమావేశమవుతారని సమాచారం ఇవ్వడంతో విశాఖపట్నం, అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గాల నాయకులు అక్కడ వేచి ఉన్నారు. అప్పటికే బాగా పొద్దుపోవడంతో వారితో ముక్తసరిగానే మాట్లాడారు. టీడీపీ నేతలు తమను పట్టించుకోవడం లేదని, వారితో కలిసి పని చేయలేమని, కొత్తగా పార్టీలో చేరిన వారికే ప్రాధాన్యమిస్తున్నారని అనగా.. సర్దుకు పోవాల్సిందేనని పవన్ తెగేసి చెప్పారు. సోమవారం మధ్యాహ్నం ఉమ్మడి విశాఖ జిల్లా నాయకులతో భేటీ అయ్యారు. అనంతరం రాజమండ్రికి వెళ్లారు.

నాగబాబు కోసమే..

పవన్ విశాఖ పర్యటన ప్రధాన ఉద్దేశం మాజీ మంత్రి కొణతాల రామకృష్ణను కలవడమేనని జనసేన నేతలు చెబుతున్నారు. కొణతాల జనసేన నుంచి అనకాపల్లి లోక్‌సభ సీటు ఆశిస్తున్నారు. అదే సీటును పవన్ సోదరుడు నాగబాబు కూడా ఆశిస్తున్నారు. ఆ నియోజకవర్గంలో సమావేశాలు నిర్వహిస్తున్నారు. దీంతో కొణతాల అసంతృప్తిగా ఉన్నారన్న ప్రచారం జరుగుతోంది. అందువల్లే పవన్ కొణతాలకు సర్ది చెప్పడానికి విశాఖ వచ్చారని, ఆయనకు గాజువాక అసెంబ్లీ సీటు ఆఫర్ చేశారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

ప్రతి నోటా మూడు రాజధానుల మాటే

1,240వ రోజు రిలే దీక్షలో బహుజన నాయకులు



తాడికొండ: రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమాన అభివృద్ధి చెందాలంటే మూడు రాజధానులే శరణ్యమని ప్రజలంతా భావిస్తున్నారని బహుజన పరిరక్షణ సమితి నాయకులు స్పష్టం చేశారు. తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 1,240వ రోజుకు చేరాయి. పలువురు మాట్లాడుతూ.. రాజకీయంగా అన్ని పార్టీల నుంచి మూడు రాజధానులపైనే దేశవ్యాప్తంగా చర్చ నడుస్తుందంటే ఏపీలో మూడు రాజధానుల అంశానికి ఉన్న జన బలం ఎలాంటిదో చెప్పాల్సిన అవసరం లేదన్నారు. కులవాదమే అజెండాగా అమరావతి రాజధానిని భుజాలకు ఎత్తుకున్న చంద్రబాబు రైతులను నిండా ముంచి దోపిడీకి అడ్డాగా చేసుకున్నాడని మండిపడ్డారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బహుజన వర్గాలకు చేసిన ఒక్క మేలయినా ఉందా అని ప్రశ్నించారు. గత పాలకులు జన్మభూమి కమిటీల పేరుతో తమకు ఊడిగం చేసే నాయకులు, కార్యకర్తలనే అందలం ఎక్కించారని చెప్పారు. పెత్తందారులు, పేదలకు మధ్య జరుగుతున్న ఎన్నికల యుద్ధంలో.. కులవాదుల కుట్రలను తిప్పికొట్టి తోక పార్టీలను బంగాళాఖాతంలో కలుపుతామని హెచ్చరించారు. నాయకులు మాదిగాని గురునాథం, బూదాల సలోమీ, కొమరవల్లి కిషోర్ బాబు, బూదాల సౌమ్య, పులి దాసు, ఈపూరి ఆదాం, బొలిమేర శామ్యూల్, కారుమూరి పుష్పరాజు, బేతపూడి సాంబయ్య, చౌడవరపు స్వామి, బట్టు రవి, కొలకలూరి లోకేష్, నూతక్కి జోషి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడులపైనే బండలా!

నాడు-నేడు పనులు నిలిచిపోయాయంటూ రామోజీ మరో తప్పుడు కథనం

- రెండో విడతలో పనులు జరుగుతున్న స్కూళ్ల ఫొటోలతో పైశాచిక ఆనందం
- మొదటి విడతలో రూపురేఖలు మారిన 15,715 స్కూళ్లు కనిపించలేదా?
- ప్రభుత్వ విద్యా వ్యవస్థపై దేశవిదేశాలు ప్రశంసలు కురిపిస్తున్నా పట్టదా?
- 'ఈనాడు' విష కథనంపై వాస్తవాలు ఇవీ..





విజయనగరం జిల్లా గరికవలసలో కొనసాగుతున్న పాఠశాల నిర్మాణ పనులు

సాక్షి, అమరావతి: అచ్చోసిన ఆంబోతు తిని ఊరి మీద పడి తిరిగినట్టు.. ఎన్నికల ముందు ఈనాడు పత్రికాధినేత రామోజీరావు కూడా రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతి విషయంలోనూ విషం జిమ్మడమే పనిగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగానే పేదింటి పిల్లలకు ప్రపంచ స్థాయి విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలపై కత్తిగట్టారు. వాస్తవాలను వక్రీకరించి అసత్యాలతో తనకలవాటైన రీతిలో చెలరేగిపోయారు. ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యా సంస్కరణలు, పేద పిల్లల ప్రగతిపై ఏనాడూ అక్షరం ముక్క రాయని 'ఈనాడు' ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదులు లేవంటూ అబద్ధాలను అచ్చేసింది. మొదటి విడత మనబడి: నాడు-నేడుతో సమూలంగా రూపురేఖలు మార్చుకున్న 15,715 ప్రభుత్వ పాఠశాలల గురించి మాటమాత్రంగా ప్రస్తావించలేదు. కానీ నాడు-నేడు రెండోవిడతలో పనులు జరుగుతున్న పాఠశాలలపై రామోజీ విషం కక్కారు. గత ప్రభుత్వంలో సర్కారు బడి భవనాలు బీటలు వారి కూలిపోతున్నా అడిగింది లేదు.. విద్యార్థులకు కనీస వసతులైన పుస్తకాలు, తాగునీరు, యూనిఫామ్ ఇవ్వకున్నా నిలదీసింది లేదు. ఇప్పుడు నాడు-నేడు రెండో దశలో బడులకు కొత్త భవనాలు, అదనపు తరగతి గదులు నిర్మాణ పనులు సాగుతుండగా ఫొటోలు తీసి పనులు నిలిచిపోయాయంటూ రామోజీ దుష్ప్రచారం చేస్తున్నారు. ఇలా ఒకటీ రెండుసార్లు కాదు.. ఈ విద్యా సంవత్సరంలో 15 సార్లు ఒకే అంశంపై తప్పుడు రాతలు ప్రచురించడం ఆయన మానసిక దౌర్బల్యానికి నిదర్శనం. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పాఠశాలలు అద్భుతంగా ఉన్నాయని.. విద్యార్థులకు గొప్ప సదుపాయాలు కల్పిస్తున్నారని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అభినందించారు. ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు సైతం ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి కొనియాడారు. వివిధ దేశాల ప్రతినిధులు సైతం ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి ప్రశంసిస్తున్నారు. తమ దేశంలోనూ ఏపీ విధానాలను అమలు చేస్తామని చెబుతున్నారు. కానీ రామోజీ పచ్చ కళ్లకు మాత్రం ఇవేమీ కనిపించడం లేదు.

నాడు-నేడు రెండో దశలో 22,344 స్కూళ్ల అభివృద్ధి

రాష్ట్ర ప్రభుత్వం 2021-22 విద్యా సంవత్సరంలో నాడు-నేడు మొదటి దశ కింద 15,715 పాఠశాలలను రూ.3,669 కోట్లతో అభివృద్ధి చేసింది. నూతన భవనాలతో పాటు అవసరమైన 12 రకాల మౌలిక సదుపాయాలను కల్పించింది. ఇక 2022-23 విద్యా సంవత్సరంలో 22,344 పాఠశాలల్లో రూ.8,000 కోట్లతో రెండో దశ పనులు చేపట్టారు. ఇందులో మొదటి దశలో లేని అదనపు పనులు సైతం జోడించారు. ఇప్పటికే 99.79 శాతం స్కూళ్లల్లో పనులు ప్రారంభించారు. 2,755 స్కూళ్లలో అభివృద్ధి పనులు పూర్తవగా, 1,331 స్కూళ్లను నూరుశాతం అందుబాటులోకి తీసుకొచ్చారు. మరో 6,340 స్కూళ్లల్లో టాయిలెట్లు, 4,707 స్కూళ్లల్లో కిచెన్ షెడ్లు, 11,840 స్కూళ్లల్లో మేజర్, మైనర్ రిపేర్లు పూర్తి చేశారు. అంతేకాకుండా ఆ పనులు పూర్తిచేసిన కాంట్రాక్టర్లకు రూ.3,361 కోట్లు చెల్లించారు. వాస్తవం ఇదయితే ప్రస్తుతం పనులు కొనసాగుతున్న పాఠశాలల్లో ఫొటోలు తీసి, నిర్మాణ పనులు నిలిచిపోయాయంటూ ఈనాడు పత్రిక వక్రీకరిస్తోంది. ఇందుకోసం పార్వతీపురం మన్యం జిల్లాలోని మూడు స్కూళ్లు, ప్రకాశంలోని కొత్తపట్నం, ఏలూరు జిల్లా ఉంగుటూరు, ఎన్టీఆర్ జిల్లా నందిగామ, విజయనగరం జిల్లా గుర్ల మండలాల్లోని పాఠశాలను చూపించింది. వాస్తవానికి ఆ పాఠశాలల్లో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఎలాంటి గాయాలు కాకూడదని ఆరుబయట ఉంచారు. ఈ ఫొటోలను అచ్చేసి రామోజీ పైశాచిక ఆనందం పొందుతున్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇవే పాఠశాలల గోడలు బీటలు వారి, పైకప్పులు ఎప్పుడు కూలతాయోనన్న భయంతో చదువులు సాగాయి. కానీ తన శిష్యుడు చంద్రబాబు జమానా కావడంతో రామోజీకి ఒక్క ముక్క కూడా రాయాలనిపించలేదు. ఇప్పుడు అన్నీ బాగున్నా చంద్రబాబు ముఖ్యమంత్రిగా లేరు కాబట్టి అన్నీ తప్పులే ఆయనకు కనిపిస్తున్నాయి.

కౌలు రైతులకు మరింత చేయూతనివ్వండి

- కోళ్ల పెంపకం, ఆక్వా, మత్స్య రంగాల్లోని రైతులకు తగిన రుణాలందించండి
- పాడి పరిశ్రమ రంగం అభివృద్ధికి తోడ్పడండి
- ప్రభుత్వ పథకాలకు ప్రైవేటు బ్యాంకులు కూడా సహకరించండి
- వార్షిక రుణ ప్రణాళిక అమలులో 108 శాతం లక్ష్యాన్ని సాధించడం అభినందనీయం
- 226వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

సాక్షి, అమరావతి: కౌలు రైతులకు బ్యాంకులు మరింత చేయూతను అందించాలని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కోరారు. అలాగే కోళ్ల పెంపకం, ఆక్వా, మత్స్య రంగాల్లో రైతులకు కూడా తగిన రుణాలందించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో వార్షిక రుణ ప్రణాళిక అమలులో 108 శాతం లక్ష్యాన్ని సాధించినందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున బ్యాంకులను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం మంత్రి బుగ్గన అధ్యక్షతన 226వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. ఇందులో గత సమావేశం సందర్భంగా తీసుకున్న నిర్ణయాల అమలు, 2023-24 వార్షిక రుణ ప్రణాళికలో సాధించిన ప్రగతి, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ప్రాయోజిత పథకాలు, డిజిటల్ జిల్లాలు, కేంద్ర ప్రభుత్వం, ఆర్బీఐ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడుతూ కౌలు రైతులకు పెద్దఎత్తున రుణాలు అందించి వారిని ఆదుకోవాలనేది ప్రభుత్వానికి ప్రాధాన్యత అంశమని తెలిపారు. ఈ నేపథ్యంలో కౌలు రైతులకు రుణాలందించడంలో బ్యాంకులు పూర్తి స్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పాడిపరిశ్రమాభివృద్ధికి కూడా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. ఈ రంగంలో కూడా తగిన రుణాలు అందించాలని కోరారు. ముఖ్యంగా మూడు నాలుగు జిల్లాల్లో డెయిరీ రంగం అభివృద్ధికి ఎక్కువ అవకాశాలున్నాయన్నారు. ఏపీ టిడ్కో కింద జగనన్న నగరాల నిర్మాణంలో లబ్ధిదారులకు మరింత చేయూతనిచ్చి వేగంగా ఇళ్ల నిర్మించుకునేందుకు తగిన సహాయం అందించాలని కోరారు. ప్రభుత్వ పథకాల అమలులో వివిధ ప్రైవేటు బ్యాంకులు తమ వంతు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

గుడ్ గవర్నెన్స్‌లో ఉత్తమ రాష్ట్రంగా ఏపీ

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ రాజీవ్ మిశ్రా మాట్లాడుతూ రాష్ట్రంలో మెరుగైన ఈ-క్రాపింగ్ విధానాన్ని అమలు చేస్తున్నారని కొనియాడారు. గుడ్ గవర్నెన్స్‌లో ఆంధ్రప్రదేశ్ ఉత్తమ రాష్ట్రంగా నిలిచిందన్నారు. ఎస్ఎల్‌బీసీ కన్వీనర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ ఎం.రవీంద్రబాబు మాట్లాడుతూ 2023-24 వార్షిక రుణ ప్రణాళిక కింద రాష్ట్రంలోని వివిధ బ్యాంకుల ద్వారా రూ.4.43 లక్షల కోట్ల రుణాలు అందించడం లక్ష్యం కాగా డిసెంబర్ నాటికే రూ.4,77,234 కోట్లు రుణాలు అందించి 108 శాతం లక్ష్యాన్ని సాధించామన్నారు. దీనిలో ప్రాధాన్యత రంగం కింద రూ.3.23 లక్షల కోట్లు అందించాల్సి ఉండగా రూ.2.88 లక్షల కోట్లు అందజేశామని తెలిపారు. అలాగే రూ.2.31 లక్షల కోట్ల వ్యవసాయ రుణాలు లక్ష్యం కాగా రూ.2.08 లక్షల కోట్లు అందించామన్నారు. ఎంఎస్ఎంఈ రంగంలో రూ.69 వేల కోట్లకు గాను రూ.71,113 కోట్లు అందజేశామని వెల్లడించారు. అలాగే ప్రాధాన్యేతర రంగంలో రూ.1.20 లక్షల కోట్ల రుణాలు అందించాల్సి ఉండగా రూ.1,88,557 కోట్లు ఇచ్చామన్నారు. అలాగే బ్యాంకు లింకేజ్ కింద 35 వేల స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందించాల్సి ఉండగా ఇప్పటికే 31,699 సంఘాలకు సాయం అందజేశామన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకం స్టాండ్ అప్ ఇండియా కింద 13,078 ఖాతాదారులకు సహాయం అందించాల్సి ఉండగా డిసెంబరు నెలాఖరు నాటికి 12,768 మందికి సాయమందించామని తెలిపారు. పీఎం ముద్రా యోజన కింద రూ.13 వేల కోట్ల రుణాలు అందించాల్సి ఉండగా రూ.14,860 కోట్లు ఇచ్చామని చెప్పారు. గతేడాది డిసెంబర్ వరకు వివిధ బ్యాంకులు సాధించిన ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జీఎం రవీంద్రబాబు వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్థిక మంత్రి బుగ్గన

కిసాన్ క్రెడిట్ కార్డుదారులకు రుణాల్లో మంచి ప్రగతి

నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ ఎంఆర్ గోపాల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో వివిధ రంగాల అభివృద్ధికి అనేక అవకాశాలున్నాయని తెలిపారు. బ్యాంకులు ఆయా రంగాల్లో మరింత తోడ్పాటును అందించేందుకు కృషి చేయాలన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డుదారులకు రుణాలు అందించడంలో మంచి ప్రగతిని సాధించారన్నారు. ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్ మాట్లాడుతూ ముద్రా రుణాలు, స్టాండ్ అప్ ఇండియా విభాగాల్లో మరింత ప్రగతిని సాధించాలని బ్యాంకర్లకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్బీఐ ఏపీ ఇన్‌చార్జి రాజేష్ కె.మహానా, యూబీఐ జీఎం గుణనాథ్ గమి, ఆర్థిక శాఖ కార్యదర్శి కేవీ సత్యనారాయణ, చేనేత జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి సునీత, వ్యవసాయ శాఖ ఇన్‌చార్జి కమిషనర్ శేఖర్ బాబు, ఏపీ టిడ్కో ఎండీ శ్రీధర్, మెప్మా ఎండీ విజయలక్ష్మి, వివిధ బ్యాంకుల రాష్ట్ర స్థాయి కోఆర్డినేటర్లు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

తిరుమల వలే ఆ'దర్శనీయ క్షేత్రంగా'..

అభివృద్ధికి అయోధ్య అడుగులు

- టీటీడీ సహకారం కోరిన రామమందిర ట్రస్టు
- తరలివెళ్లిన ఇంజినీరింగ్ అధికారులు, ఈఓ ధర్మారెడ్డి
- భక్తులకు సౌకర్యాల కల్పనపై దృష్టి



అయోధ్యలో టీటీడీ ఈఓ ధర్మారెడ్డి బృందం

తిరుమల: తిరుమల తరహాలో ఆదర్శనీయ క్షేత్రంగా విరాజిల్లాలని అయోధ్య అడుగులు వేస్తోంది. భక్తులకు సౌకర్యాల కల్పనపై రామమందిరం ట్రస్ట్ ప్రతినిధులు దృష్టి సారిస్తున్నారు. ఇందుకోసం వారు టీటీడీ సహకారాన్ని కోరారు. దీనికి టీటీడీ సానుకూలంగా స్పందించింది.

ఇతర ఆలయాలకు సహకారం

గత నెల 22న అయోధ్యలో బాలరాముడు కొలువుదీరాడు. దీంతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు అయోధ్యకు క్యూ కట్టారు. ఫలితంగా భక్తులకు సౌకర్యాల కల్పన కోసం టీటీడీ సహకారం తీసుకోవాలని రామమందిరం ట్రస్ట్ సభ్యులు భావించారు. గతంలోనూ వైష్ణోదేవి, షిరిడీ ఆలయ ప్రతినిధులు తిరుమలను ప్రత్యక్షంగా పరిశీలించి, టీటీడీ సహకారాన్ని తీసుకున్నారు. గత ఏడాది తిరుమల ఆలయ నిర్వహణపై వారణాసిలో నిర్వహించిన అంతర్జాతీయ ఆలయాలు, ప్రదర్శన కార్యక్రమంలో ఈఓ ధర్మారెడ్డి పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో రామమందిరం ట్రస్ట్ సభ్యులు ఈఓ ధర్మారెడ్డిని అధికారికంగా సంప్రదించారు. వెంటనే స్పందించిన ఈఓ ధర్మారెడ్డిం ఇంజినీరింగ్ అధికారుల బృందాన్ని అయోధ్యకు పంపించారు. వారు క్షేత్ర స్థాయి పరిశీలన చేసిన తరువాత ఈఓ ధర్మారెడ్డి స్వయంగా అయోధ్యకు తరలివెళ్లారు.

అధునాతన వసతులకు నెలవు తిరుమల

తిరుమలలో భక్తుల సౌకర్యాల కల్పనకు టీటీడీ అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. దేశవిదేశాల నుంచి తరలివచ్చే భక్తులకు అధునాతన వసతులు కల్పిస్తోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 ఆటు తరువాత క్యూ కాంప్లెక్స్-2ని నిర్మించింది. టీటీడీ ఈఓ ధర్మారెడ్డి హయాంలో తిరుమలలో పలు కీలక మార్పులు తీసుకువచ్చారు. పదేళ్లపాటు టీటీడీ ప్రత్యేకాధికారిగా, అడిషనల్ ఈఓగా, ఈఓగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన దర్శనం, వసతి, ప్రసాదాల విషయంలో వినూత్న మార్పులు చేశారు. ఆలయంలో మహాలఘు దర్శనం విధానం తీసుకురావడంతో లక్షలాది సామాన్యులు సులభంగా స్వామిని దర్శించుకునే ఆస్కారం కలిగింది. బూందీ పోటును ఆలయం వెలుపలికి తరలించడంతో రోజుకు 5 లక్షల లడ్డూలు తయారు చేసేలా సామర్థ్యం పెరిగింది. వసతి గదుల సంఖ్యనూ రెట్టింపు చేశారు. ఆసియాలోనే అతిపెద్ద అన్నప్రసాద సముదాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. అన్నప్రసాద వితరణను దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దారు. గతంలో అస్తవ్యస్తంగా ఉన్న మాడవీధులకు ఆధునికీకరించారు. గ్యాలరీలు నిర్మించారు.

ఆదాయ పెంపునకూ చర్యలు

తిరుపతి ఆలయ నిర్వహణలోనూ ధర్మారెడ్డి తనదైన ముద్ర వేశారు. ఆదాయాన్ని పెంచేలా చర్యలు చేపట్టారు. ఫలితంగా నగదు డిపాజిట్లు 18 వేల కోట్లకుం, బంగారం డిపాజిట్లు 1,1250 కేజీలకు చేరుకున్నాయి. కోవిడ్ సమయంలో 80 రోజులపాటు దర్శనాలు నిలిపివేసినా, అటు తరువాత పరిమితంగానే భక్తులను దర్శనానికి అనుమతించినా టీటీడీ మాత్రం మూలధనం నుంచి నిధులు వెచ్చించలేదు. డిపాజిట్లు కూడా చేసేలా ఆర్థిక క్రమశిక్షణతో టీటీడీని నడిపించారు. ఆదాయ లెక్కింపునకు నూతన పరకామణి మండపం ఏర్పాటు, నడకదారిలో భక్తులకు ఎండ నుంచి రక్షణ కల్పించేలా రూఫ్ ఏర్పాటు వంటివి లాభించాయి. అందుకే రామజన్మభూమి ట్రస్ట్ టీటీడీ సహకారం కోరింది. అయోధ్యలో దర్శనం, వసతి, అన్నప్రసాదవితరణ, ధార్మిక కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాల్లో ఈఓ ధర్మారెడ్డి రామమందిరం ట్రస్టుకు అవసరమైన సూచనలు చేయనున్నారు.

జిల్లా వార్తలు

మెరిపించే మెలకువలు

- నైపుణ్య శిక్షణతో పాటు విస్తృత ఉపాధి అవకాశాలు
- జాబ్‌మేళాల ద్వారా ఇప్పటి వరకూ 2,044 మందికి ఉద్యోగాలు
- సద్వినియోగం చేసుకుంటున్న నిరుద్యోగులు

యువతను 'స్కిల్'ఫుల్‌గా మారుస్తున్న స్కిల్ హబ్స్



స్కిల్ హబ్‌లో శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువత

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): పోటీ ప్రపంచంలో రాణించాలంటే మనకంటూ ఓ స్కిల్ ఉండాలి. డిగ్రీ పట్టాలు ఉన్నా వృత్తి నైపుణ్యాలు లేకపోతే అవి వృథాగా మారిపోతాయి. నైపుణ్యాలు లేని యువత జీవనోపాధి మార్గాల అన్వేషణలో వెనుకబడిపోతారు. ఉద్యోగావకాశాలకు దూరమవుతారు. సరిగ్గా ఇలాంటి వారి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి, శిక్షణ సంస్థ వృతి నైపుణ్యాలతో పాటు జీవన నైపుణ్యాలను పెంపొందించేందుకు స్కిల్ హబ్స్ ఏర్పాటు చేసింది. వీటి ద్వారా పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులను తీర్చిదిద్దుతోంది. కేవలం స్కిల్ పెంచడమే కాకుండా వారికి జాబ్ ప్లేస్ మెంట్స్ కూడా కల్పిస్తోంది. జిల్లాలో ఏర్పాటైన స్కిల్ హబ్స్ సత్ఫలితాలనిస్తున్నాయి. యువత కంపెనీలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకుని జీవితాన్ని తీర్చిదిద్దుకుంటోంది.

ఎన్టీఆర్ జిల్లాలో ఇలా..

ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఏడు స్కిల్ హబ్స్ ఏర్పాటు చేసింది. ఒక్కో స్కిల్ హబ్‌లో ఒక్కో కోర్సులో నిరుద్యోగ యువతకు శిక్షణనందిస్తోంది. 2022 సెప్టెంబర్‌లో మొదటి స్కిల్ హబ్ ఏర్పాటు చేయగా.. ఇప్పటి వరకూ కాలంలోనే 1,200 మందికి శిక్షణనిచ్చింది. జాబ్ మేళాలో ప్రముఖ కంపెనీలు పాల్గొని తమకు కావాల్సిన మానవ వనరులను ఎంపిక చేసుకుంటున్నాయి. నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 2022 సెప్టెంబర్ నుంచి జిల్లాలో మొత్తం 228 జాబ్ మేళాలు నిర్వహించారు. ఈ మేళాల్లో స్కిల్ హబ్‌లో శిక్షణ పొందిన వారితో పాటు ఇప్పటికే ఇంజినీరింగ్, డిగ్రీ వంటి ఇతర కోర్సులు పూర్తి చేసిన వారు మొత్తం 2,044 మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయి. స్కిల్ హబ్స్‌లో శిక్షణ పొందిన వారికి ప్రత్యేకంగా ప్లేస్‌మెంట్ అవకాశాలు కల్పిస్తుండటంతో అభ్యర్థులు స్కిల్ హబ్స్‌లో శిక్షణ పొందేందుకు ముందుకు వస్తున్నారు.

మూడు నెలల శిక్షణ..

ఒక్కో కోర్సులో బ్యాచ్‌కు 30 మందికి అవకాశం కల్పిస్తున్నారు. ఆయా కోర్సుల్లో మూడు నెలల శిక్షణ ఉంటుంది. కోర్సు పూర్తి చేసిన సర్టిఫికెట్ అందిస్తారు. ప్లేస్‌మెంట్స్ ఏర్పాటు చేసి సాఫ్ట్‌వేర్ కంపెనీలు, ఇతర కంపెనీలకు కావాల్సిన నిపుణులను పంపుతున్నారు. స్కిల్ హబ్‌లో శిక్షణ పొందిన వారికి నూరు శాతం ప్లేస్‌మెంట్స్ లభిస్తున్నాయి. కొందరు ఈ శిక్షణ తర్వాత తమ నైపుణ్యానికి తగిన ఉద్యోగం లభించగానే చేరిపోతుంటే.. మరికొందరు ఉన్నత చదువులకు వెళ్తున్నారు. ఇక్కడ శిక్షణ పొంది విప్రో వంటి సంస్థల్లోనూ ప్లేస్‌మెంట్ పొందిన వారున్నారు. సాఫ్ట్‌వేర్ కంపెనీలు, ఇన్సురెన్స్ కంపెనీలు, పరిశ్రమలు ప్లేస్ మెంట్స్‌లో పాల్గొని తమకు కావాల్సిన నిపుణులను ఎంపిక చేసుకుంటున్నాయి.

చక్కటి శిక్షణనిచ్చారు..



బీఎస్సీ కంప్యూటర్స్‌లో డిగ్రీ చేశా. స్కిల్ హబ్‌లో సీ, పైథాన్ కోర్సుల్లో 3 నెలలు శిక్షణ పొందా. కోర్సు పూర్తవగానే ప్లేస్‌మెంట్ కల్పించారు. వెంటనే జాబ్ వచ్చింది. ప్రస్తుతం భవానీపురంలోని స్మార్ట్ కిడ్స్‌లో ఆపరేటర్‌గా పనిచేస్తున్నా. నెలకు రూ. 12వేలు శాలరీ వస్తోంది. స్కిల్ హబ్‌లో ఇచ్చిన శిక్షణ ఎంతో ఉపయోగపడింది.

– నాగలక్ష్మి, తాడిగడప

సాఫ్ట్‌వేర్ జాబ్ వచ్చింది..



బీఎస్సీలో డిగ్రీ పూర్తి చేశాను. స్కిల్ హబ్‌లో జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్‌గా ఉచితంగా శిక్షణనిస్తున్నారని తెలిసింది. వెంటనే జాయిన్ అయ్యాను. సీ, జావా, హెచ్‌టీఎంఎల్‌లో మూడు నెలలు శిక్షణ తీసుకున్నా. యలమంచిలి సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్ట్‌లో జాబ్ వచ్చింది. అన్ని కటింగ్స్ పోనూ నెలకు రూ. 12వేలు చేతికి వస్తున్నాయి. డిగ్రీ కోర్సుతో స్థానికంగానే ఉద్యోగం పొందడం స్కిల్ హబ్ శిక్షణ వల్ల సాధ్యమైంది.

– ఫణీంద్ర, పటమట

ఎక్కడెక్కడ ఏయే కోర్సులు..



- తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్‌లో రిటైల్ సేల్స్ అసోసియేట్, డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సు
- జగ్గయ్యపేట ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాలలో అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ కోర్సు
- మైలవరంలోని డాక్టర్ లక్కిరెడ్డి హనిమిరెడ్డి డిగ్రీ కళాశాలలో అకౌంట్స్ కోర్సు ఎగ్జిక్యూటివ్, డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సు
- విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో కబేళా వద్ద ఎస్ఏసీ నందు అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ కోర్సు
- విజయవాడ సెంట్రల్‌లో ఎస్ఆర్ఆర్ కళాశాలలో జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సు
- నందిగామలోని జీపీటీడబ్ల్యూలో అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్ట్ కోర్సు
- విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్‌లో ఫోర్‌వీలర్ సర్వీస్ టెక్నీషియన్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సుల్లో శిక్షణనిస్తున్నారు.

అభివృద్ధిపై చర్చించేందుకు చంద్రబాబు సిద్ధపడాలి

విజయవాడ ఎంపీ కేశినేని నాని



గంపలగూడెం మండలం కొణిజెర్లలో మాట్లాడుతున్న ఎంపీ కేశినేని నాని

గంపలగూడెం: రాష్ట్రాభివృద్ధిపై చర్చించేందుకు నారా చంద్రబాబు సిద్ధపడాలని విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాసరావు(నాని) సవాల్ విసిరారు. గంపలగూడెం మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రజలను మభ్యపెట్టేందుకు పలికే అబద్ధాలను పచ్చపత్రికలు అధిక ప్రచారాన్ని కల్పిస్తున్నాయన్నారు. 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి ఉంటే చంద్రబాబు చెప్పాలని.. ఈ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి ఏమిటో తాను నిరూపిస్తానన్నారు. అమరావతి విషయమై రామోజీ ఫిలిమ్‌సిటీలో రూపొందించిన గ్రాఫిక్స్ చూపారు తప్ప చేసింది శూన్యం అన్నారు. చంద్రబాబుకు అల్జీమర్స్ వ్యాధి సోకటంతో తన ఐదేండ్ల పాలనలో ఏమీ చేయలేక పోయానన్న విషయాన్నే మరిచిపోయారన్నారు. ఇటీవల కంటికి ఆపరేషన్ చేయించుకున్నప్పటికీ చంద్రబాబుకు రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి కనిపించటం లేదని విమర్శించారు. అభివృద్ధి అంటే రాష్ట్ర సచివాలయమేనా? గ్రామ గ్రామాన సచివాలయ వ్యవస్థ అమలు కోసం నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాలు అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబు తనయుడు లోకేష్ చేపట్టిన శంఖారావానికి అర్థమే లేదన్నారు. ఆయన ఎవరిమీద శంఖారావం పూరిస్తారని ప్రశ్నించారు. పేద ప్రజల మీదా? లేక జగనన్న చేపట్టే సంక్షేమ పథకాల మీదా? అని ప్రశ్నించారు. వైఎస్సార్ సీపీ తిరువూరు నియోజకవర్గ సమన్వయ కర్త నల్లగట్ల స్వామిదాసు తదితరులు పాల్గొన్నారు.

ఏసీపీల బాధ్యతల స్వీకరణ



సీపీ టి.కె.రాణాకు మొక్క అందజేస్తున్న సౌత్ ఏసీపీ రత్నరాజు, సైబర్ క్రైం ఏసీపీ తేజేశ్వరరావు

విజయవాడస్పోర్ట్స్: ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సౌత్ జోన్ ఏసీపీగా జి. రత్నరాజు, సైబర్ క్రైం ఏసీపీగా ఎస్‌డీ తేజేశ్వరరావు సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా పోలవరం డీఎస్పీగా పని చేస్తున్న రత్నరాజును, చిత్తూరు జిల్లా ఎస్‌బీ డీఎస్పీగా పని చేస్తున్న తేజేశ్వరరావును రాష్ట్ర హోం శాఖ ఎన్టీఆర్ జిల్లాకు కేటాయించింది. బాధ్యతలు తీసుకున్న అనంతరం పోలీస్ కమిషనర్ టి.కె.రాణాను ఇరువురూ మర్యాద పూర్వకంగా కలుసుకుని మొక్కలు అందజేశారు.

ఆ ప్రచారమంతా అవాస్తవం

వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు



మాట్లాడుతున్న మండలి హనుమంతరావు పక్కన ఎమ్మెల్యే కొడాలి, జెడ్పీ చైర్ పర్సన్ హారిక

గుడ్లవల్లేరు: గుడివాడ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తన పేరిట జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు తిప్పి కొట్టారు. సోమవారం రాత్రి ఆయన డోకిపర్రులో విలేకరులతో మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్నట్లు గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే కొడాలి నానీకి నాకు అభిప్రాయ భేదాలు ఉన్నట్లు జరుగుతున్న ప్రచారం అవాస్తవమని చెప్పారు. తాను కొడాలిని దాటే ప్రసక్తే లేదన్నారు. తనకు పదవి అవసరం లేదన్నారు. కొడాలి నానితో గొడవ పడాల్సిన పరిస్థితి, అవసరం అంతకన్నా లేదన్నారు. వృత్తి రీత్యా తాను ఎంతో బిజీగా ఉన్నానని చెప్పారు. తనకు వైఎస్సార్ కుటుంబం అంటే ఎంతో మక్కువ అన్నారు. పార్టీ లైను దాటి ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లనని చెప్పారు. విలేకరుల సమావేశంలో గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని), ఉమ్మడి కృష్ణాజిల్లా చైర్ పర్సన్ ఉప్పాల హారిక, ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి, కొండలమ్మ ఆలయ మాజీ చైర్మన్ కనుమూరి రామిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శాయన రవి ఉన్నారు.

22న క్యారమ్ జట్టు ఎంపిక

చిలకలపూడి(మచిలీపట్నం): కృష్ణాజిల్లా క్యారమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీన క్యారమ్ జట్టు ఎంపిక జరుగుతుందని కృష్ణాజిల్లా క్యారమ్ అసోసియేషన్ కార్యదర్శి జైపాల్‌సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బందరు ఈడేపల్లి శక్తిగుడి సమీపంలోని 46వ వార్డు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్, కృష్ణాజిల్లా క్యారమ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గౌర శ్రీహరి కార్యాలయంలో క్రీడాకారుల ఎంపిక జరుగుతుందన్నారు. ఈ నెల 21వ తేదీ సాయంత్రం 4 గంటల్లోగా ఎంట్రీ ఫీజు రూ.200 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. వివరాల కోసం 9391491396ను సంప్రదించాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో తాపీ కూలి దుర్మరణం

కోనేరుసెంటర్: ప్రమాదవశాత్తూ బస్సు కిందపడి తాపీ కూలీ మృతి చెందాడు. ఈ సంఘటనపై చిలకలపూడి పోలీస్ స్టేషన్లో సోమవారం కేసు నమోదయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మచిలీపట్నం ఆదర్శనగర్‌కు చెందిన మన్నెం ఆంజనేయులు (65) తాపీ పని చేస్తుంటాడు. రోజువారిగానే పనులకు వెళ్లిన ఆంజనేయులు సాయంత్రం సైకిల్‌పై ఇంటికి వెళ్తుండగా మచిలీపట్నం నుంచి నరసాపురం వెళ్తున్న ఆర్టీసీ బస్సు జిల్లా కోర్టు సెంటర్‌లో ఎదురుగా వస్తున్న వ్యక్తిని తప్పించే ప్రయత్నంలో ఆంజనేయులు వైపునకు దూసుకువెళ్లింది. దీంతో ఆంజనేయులు బస్సు వెనుక చక్రాల కింద పడిపోయాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆంజనేయులును స్థానికులు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు నమోదు చేసుకున్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బందరు ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు సీఐ సతీష్ తెలిపారు.

సేవ



ట్యూషనమ్మ

విజయవాడకు చెందిన 50 ఏళ్ల జోన్స్ మానికొండ వెనుక ఏ ఆర్థిక అండాదండా లేదు. కాని ఆమె విజయవాడలో, కృష్ణాజిల్లాలో ఇంకా రాష్ట్రవ్యాప్తంగా మురికివాడల పిల్లల కోసం 60 ట్యూషన్ కేంద్రాలను వాలంటీర్లతో నడుపుతోంది. నిరక్షరాస్యులైన తల్లిదండ్రుల వల్ల స్కూల్ పాఠాల పట్ల భయం ఏర్పడకుండా, స్కూల్ మానేయకుండా ఈ ఈవెనింగ్ ట్యూషన్స్ సాయపడుతున్నాయి. మొత్తం 6 వేల మంది పిల్లలు ఇప్పటికి జోన్స్ వల్ల మేలు పొందారు.

మామూలు పిల్లల సాయంత్రాలు వేరు. తల్లి వారికి స్నానం చేయించి, తినడానికి ఏదైనా ఇచ్చి, కాసేపు ఆడుకోనిచ్చి, ఆ తర్వాత చదువుకు కూచోబెడుతుంది. చదివిస్తుంది. లేదంటే ట్యూషన్‌కు పంపుతుంది. మరి మురికివాడల్లోనో? ఆ పిల్లలు స్కూల్‌కు వెళ్లడమే కష్టం. ఇంటికొచ్చాక పాఠాలు చదివించాలంటే తల్లికి తీరిక ఉండదు. లేదా ఆమెకు చదువు రాదు. తండ్రికి అసలే పట్టదు. మరుసటి రోజు స్కూల్‌కు వెళితే హోమ్‌వర్క్ చేయలేదని టీచర్ తిడుతుందని భయం. దాని బదులు స్కూల్ ఎగ్గొట్టడమే నయం. ఇలా ఆ పిల్లలు డ్రాపవుట్స్‌గా మారితే? అందుకే జోన్స్ మానికొండ మురికివాడల్లో ట్యూషన్లు నడుపుతుంది. ఆదర్స్ ఎడ్యుకేషన్ సెంటర్స్ పేరుతో ఆమె నడుపుతున్న ట్యూషన్లు ఆంధ్రప్రదేశ్‌లో పిల్లల చదువుకు మేలు చేస్తున్నాయి.



చదువే గౌరవం

విజయవాడలోనే పుట్టి పెరిగిన జోన్స్ మానికొండ ఏడుగురు సంతానంలో రెండవది. సోషియాలజీలో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చేశాక ఎం.ఈడీ. చేసి, సైకాలజీలో మరో పీజీ చేసింది. 'మా అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లు అందరం బాగా చదువుకున్నాం. చదువు మాత్రమే మనిషికి గౌరవం, ఉపాధి ఇవ్వగలదు. కాని నేటికీ చాలా పేదవాడల్లో పిల్లలకు చదువు అందడం లేదు. మురికివాడల్లోని పిల్లల కోసం ఏదైనా చేయాలని నిశ్చయించుకున్నాను. ప్రతి ఒక్కరూ చదువుకునేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీదనే కాదు సమాజం మీద కూడా ఉంది' అంటుందామె. సమాజ సేవ కోసం అవివాహితగా ఉండాలని నిర్ణయించుకుంది జోన్స్.

వెనుకబడ్డ సమూహాలు

మురికివాడల్లో ఎక్కువగా ఉంటున్నది వెనుకబడ్డ సమూహాలు అని గమనించి ఆ సమూహాల మీద దృష్టి పెట్టింది జోన్స్. యానాది, ఎరుకల, వడ్డెర, జంగం, సుగాలి, కోయ... ఇలా 19 సమూహాలను గుర్తించి వారి నివాస ప్రాంతాల్లో ట్యూషన్ సెంటర్లను నిర్వహిస్తోంది. మొత్తం కృష్ణాజిల్లాలో 22, విజయవాడలో 13, వైజాగ్‌లో 4, హైదరాబాద్‌లో 3 సెంటర్లు ఆమె ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. 48 టీచర్లు, 13 మంది వాలంటీర్లు మురికివాడల్లో ట్యూషన్లు చెబుతూ పిల్లలు స్కూళ్లకెళ్లి బాగా చదువుకునేలా సహాయం చేస్తున్నారు.

బంధుమిత్రుల సాయంతో

జోన్స్ నిర్వహిస్తున్న ఈవెనింగ్ ట్యూషన్లకు నెలకు దాదాపు 2 లక్షల ఖర్చు అవుతుంది. ఈ ఖర్చులో దాదాపు ఎక్కువ భాగం సౌత్ ఆఫ్రికాలోని ఒక సోదరుడు, సింగపూర్‌లో ఉన్న ఒక సోదరి ఇస్తారు. మరికొంత సాయం స్నేహితుల వల్ల... దాతల వల్ల అందుతుంది. 'కేవలం చదువు మాత్రమే కాదు... ఈ పిల్లలకు పౌష్టికాహారం, పరిశుభ్రమైన బట్టలు కూడా కావాలి. ఆ దిశగా కూడా నా సేవ కొనసాగాలని కోరుకుంటున్నాను. పేదరికం వల్ల పిల్లల్ని పనుల్లో పెట్టే తల్లిదండ్రులను ఒప్పించి ఆ పిల్లలను బడికి పంపేలా చూడటం మాకున్న అతిపెద్ద సవాలు' అంటుంది జోన్స్.

లెక్చరర్‌గా ఉద్యోగం మానేసి మరీ ఆమె చేస్తున్న ఈ సేవకు సమాజం నుంచి మరింత మద్దతు దొరుకుతుందని ఆశిద్దాం.

కొత్త దారి

కోనేటి కలువలు వచ్చేనమ్మా

అందమైన రంగవల్లులై... ఎండలన్ని పూలజల్లులై

'కొలనులో కలువలు' అనే మాట వినబడగానే కళ్లముందు భావుకతతో కూడిన అందమైన దృశ్యం ఆవిష్కారం అవుతుంది. కానీ 'కాంక్రీట్ జంగిల్స్‌లాంటి నగరాల్లో కొలను ఎక్కడా? కలువ ఎక్కడా?' అని నిట్టూర్చేవారి కోసం 'మీ ఇంటిలోనే కోనేటి కలువలు' కాన్సెప్ట్‌తో ముందుకు వచ్చింది కేరళలోని త్రిసూర్‌కు చెంది విజి అభి.

'ఇంటర్నేషనల్ వాటర్‌లిల్లీ అండ్ వాటర్ గార్డెనింగ్ సొసైటీ' నుంచి నేర్చుకున్న పాఠాలతో తనదైన హైబ్రీడ్ వెరైటీని సృష్టించింది. మొక్కల అమ్మకాల ద్వారా నెలకు లక్ష రూపాయల వరకు ఆర్జిస్తోంది విజీ అభి...

కాలక్షేపంగా మొదలైన తోటపని కాస్తా విజీకి పాషన్‌గా మారింది. ఫుల్–టైమ్ గార్డెనర్ కావడానికి ముందు ఆమె అకౌంటెంట్‌గా పనిచేసింది. ఒక బిడ్డకు తల్లి అయిన తరువాత ఉద్యోగానికి రాజీనామా చేసిన విజీ తనకు అత్యంత ఇష్టమైన గార్డెనింగ్ లోకి వచ్చింది.

'గార్డెనింగ్‌లో నా శైలిలో కొత్తదనాన్ని తేవాలనే కలలు కనేదాన్ని. అయితే ఎలా, ఏమిటి అనేదానిపై మాత్రం సరియైన మార్గనిర్దేశం లేదు' అంటూ తోటపనిలో తొలిరోజులను గుర్తుతెచ్చుకుంటుంది విజీ. బోగన్ విల్లాలు, ఆర్కిడ్లు, గులాబీల పెంపకంతో ఆమె గార్డెనింగ్ జర్నీ మొదలైంది. తన తోటలోని విత్తనాలను ఇరుగు పొరుగు వారికి పంచేది.

కొత్తరకం మొక్కలు కొనడానికి జనాలు ఆసక్తి చూపుతున్నారనే విషయం ఫేస్‌బుక్ ద్వారా విజీకి అర్థమైంది. తమకు ఉన్న పరిమిత స్థలంలోనే చాలామంది వాటర్ ప్లాంట్స్‌ను పెంచుతున్న విషయం తెలుసుకుంది. అలా వాటర్ ప్లాంట్స్‌పై తనలో ఆసక్తి మొదలైంది. 'మొక్కలను ఎలా కాపాడుకోవాలి' అనేదాని గురించి తొలి రోజుల్లో విజీకి పెద్దగా ఏమీ తెలియదు. దీంతో ఇంటర్‌నెట్‌లోకి వెళ్లి ప్లాంటర్స్, గార్డెనర్‌ల సోషల్ మీడియా గ్రూప్‌లలో చేరింది.

'ఫేస్‌బుక్ గ్రూప్స్ ద్వారా దేశ విదేశాల్లో ఉన్న ఎంతోమందితో పరిచయం అయింది. ఇంటర్నేషనల్ వాటర్‌లిల్లీ అండ్ వాటర్ గార్డెనింగ్ సొసైటీలో మెంబర్ అయ్యాను. వీడియో కాల్స్ ద్వారా నీటి మొక్కల పెంపకానికి సంబంధించి రకరకాల సలహాలు తీసుకునే అవకాశం దొరికింది' అంటుంది విజీ.

వాటర్ ఫ్లవర్స్ పెంచడం ప్రారంభించిన తొలి రోజుల్లో పొరపాటున హార్డ్ వాటర్ లిల్లీస్‌ను కొన్నది విజీ. కేరళ వాతావరణ పరిస్థితులు తట్టుకోలేక ఆ మొక్కలు చనిపోయాయి. దీంతో మళ్లీ మొదటి నుంచి ప్రయత్నం ప్రారంభించింది. వాటర్ లిల్లీలను ఎలా పెంచాలి అనేదానిలో ప్రావీణ్యం సంపాదించింది.

'ప్రావీణ్యం' దగ్గరే ఆగిపోకుండా ప్రయోగాలపై దృష్టి పెట్టింది. సొంత వెరైటీని సృష్టించాలి అనే లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. హైబ్రిడైజ్ చేసి 'నింఫాయశ్రీ' అనే సొంత వెరైటీని క్రియేట్ చేసింది. దీనికి మంచి గుర్తింపు లభించింది.



విజీ అభి

హ్యాపీ పాట్ హ్యాపీ ప్లాంట్

స్థానిక వాతావరణ పరిస్థితుల ఆధారంగా సరైన రకం వాటర్ లిల్లీలను ఎంచుకోవడం చాలా ముఖ్యం. కేరళలో ఉష్ణమండల రకాలకు ప్రాధాన్యత ఇస్తారు. వాటర్ లిల్లీలకు రోజుకు కనీసం ఆరు గంటలు సూర్యరశ్మి అవసరం. పువ్వులు బాగా పెరగడానికి పెద్ద కుండీలను ఎంపిక చేసుకోవాలి. వాణిజ్య అవసరాల కోసం అయితే చిన్న కుండీలు అనువైనవి. చిన్న కుండీలలో ఆరు అంగుళాల వరకు, పెద్ద కుండీలలో పద్దెనిమిది అంగుళాల వరకు కలువలు వికసిస్తాయి. రసాయనిక ఎరువులకు దూరంగా ఉండాలి. వర్మీ కంపోస్ట్ అనేది లిల్లీలతో అద్భుతాలు చేయించగలదు. ఆవుపేడను కూడా ఉపయోగించవచ్చు. స్థానికంగా లభించే సహజ పదార్థాలకే ప్రాధాన్యత ఇవ్వాలి. సలహాల విషయంలో న్యూ గార్డెనర్స్ మొహమాటాలకు పోవద్దు. తొలిరోజుల్లో నేను ఎవరి సలహా తీసుకోకపోవడం వల్లే ఫెయిల్ అయ్యాను.

– విజీ అభి

కట్ చేస్తే...

తన ఇంటి తోటలో విజీ 100 రకాల కలువలను పెంచుతోంది.

'వాటర్ లిల్లీ మొక్కలకు మార్కెట్‌లో మంచి ధర ఉన్న విషయం మొదట్లో నాకు తెలియదు. తెలిసిన తరువాత ఫేస్‌బుక్ వేదికగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎంతోమందికి వాటర్ లిల్లీలను అమ్మడం ప్రారంభించాను' అంటుంది విజీ అభి.

బయోచార్... నల్ల బంగారం!

బయో అంటే జీవం, చార్ అంటే బొగ్గు. ఈ 'జీవవంతమైన బొగ్గు' పొడిని పంట పొలంలో వెద చల్లితే.. ఆ నేల తిరిగి జీవాన్ని సంతరించుకొని సారవంతం అవుతుంది. బయోచార్ కలిసిన భూమిలో బంగారు పంటలు పండుతాయి. ఒకటో, రెండో పంట కాలాల్లో ప్రభావాన్ని కోల్పోయే 'ఎరువు' లాంటిది కాదిది. నేలను ఎన్నో ఏళ్ల పాటు ఆరోగ్యవంతంగా ఉంచే అద్భుత సహజ వనరు ఇది.

పంట తీసుకున్నాక మిగిలే పత్తి కట్టె, కంది కట్టె వంటి వ్యర్థాలను ఆరుబయట కుప్పగా వేసి నిప్పు పెడితే కాసేపట్లో బూడిద మిగులుతుంది. అయితే, ఆ కట్టెను డ్రమ్ములో పెట్టి, పెద్దగా గాలి తగలకుండా ఓ పద్ధతి ప్రకారం కాల్చితే 'బయోచార్' అవుతుంది. కట్టె పరిమాణంలో 25-30% మేరకు బయోచార్ తయారవుతుంది. చిన్న, సన్నకారు రైతులు తమ పొలంలో పంట వ్యర్థాలతో పైసా ఖర్చు లేకుండా తయారు చేసుకొని వాడుకోగలిగినది బయోచార్. అనంతపురం వ్యవసాయ పరిశోధనా స్థానంలో శాస్త్రవేత్త డా. కే సి. నటరాజ, ప్రధాన శాస్త్రవేత్త డా. బి. సహదేవరెడ్డి బయోచార్ తయారు చేసి, వర్షాధార వ్యవసాయంలో ప్రయోగాత్మకంగా వాడి, సత్ఫలితాలు సాధించారు. వారి అనుభవాలతో కూడిన వ్యాసం 'సాక్షి సాగుబడి' పాఠకుల కోసం ప్రత్యేకం...

వ్యవసాయ రంగంలో 'బయోచార్' ఇటీవల కాలంలో ప్రాచుర్యంలోకి వస్తోంది. 'బయో' అంటే జీవం, చార్ అంటే 'బొగ్గు'. అంటే.. 'నేలకు జీవాన్నిచ్చే బొగ్గు' అని అర్థం. ఇది వట్టి బొగ్గు మాత్రమే కాదు. కర్బనంతో కూడిన సేంద్రియ పదార్థం కూడా. అలాగే, బయోచార్ అనేది ఒక పంట కాలంతో ప్రభావాన్ని కోల్పోయే ఎరువు కూడా కాదు. మరేమిటి? చాలా ఏళ్లపాటు నేలలో ఉంటూ మట్టి భౌతిక లక్షణాలను మెరుగు పరచడానికి, ఆరోగ్యవంతంగా ఉంచడానికి సూక్ష్మజీవులకు ఆవాసం కల్పించడానికి, తేమను పట్టి ఉంచి పోషకాలను అందించడానికి దోహదపడుతుంది.

మన దేశంలో ప్రతి సంవత్సరం పంట పొలాల నుంచి సుమారు 20 నుంచి 25 కోట్ల టన్నుల (మోళ్లు, గడ్డి, కట్టె వంటి) పంట అవశేషాలు రైతులకు అందుబాటులోకి వస్తున్నాయి. వీటిలో కొంత భాగాన్ని పశువులకు మేతగా వేస్తున్నారు. మరికొంత భాగాన్ని కంపోస్ట్ ఎరువు తయారీకి లేదా ఇతరత్రా పనులకు వినియోగిస్తుంటారు. పత్తి కట్టె లేదా కంది కట్టె వంటి చాలా గట్టి వ్యర్థాలతో 'బయోచార్' తయారు చేసి నేల ఆరోగ్యానికి సమర్థవంతంగా పునర్వినియోగించవచ్చు.

పత్తి / కంది కట్టెతో 'బయోచార్' తయారీ:

- బయోచార్ తయారీకి కావాల్సిన పదార్థాలు.. పంట కోసిన తర్వాత మిగిలిన వ్యర్థాలు. ఉదాహరణకు ఎండిన పత్తి కట్టె, కంది కట్టె, కంప చెట్లు, కాంగ్రెస్ కంప చెట్లు, ఆముదం కట్టె, మొక్కజొన్న గింజలు వొలిచిన తర్వాత మిగిలే కంకులు, వేరుశనగ పొట్టు, చెరకు పిప్పి, కొబ్బరి పొట్టు.. వంటి గట్టి వ్యర్థ పదార్థాలు
- 200 లీటర్ల ఇనుప డ్రమ్ము (వాడిన ఆయిల్ డ్రమ్)
- ఈ డ్రమ్ము కింద మంట పెట్టడానికి కొన్ని పంట వ్యర్థాలు లేదా కట్టెలు
- పంట కోసిన తరువాత మిగిలిన వ్యర్థాలను ముక్కలు చేసి ఇనుప డ్రమ్ములో నిండుగా పెట్టి, గాలి లోపలికి పెద్దగా వెళ్లకుండా మూత గట్టిగా పెట్టాలి. డ్రమ్ము కింద మంట రాజేసి (300 – 650 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో) కాల్చడం ద్వారా పారిశ్రామిక స్థాయిలో బయోచార్‌ను తయారు చేస్తారు
- అయితే, స్థానికంగా రైతు స్థాయిలో ఇనుప డ్రమ్ముల్లో (300 – 400 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో కాల్చుతూ) తక్కువ ఖర్చుతోనే 'బయోచార్'ను తయారు చేసుకోవచ్చు
- పంట అవశేషాలు తగు మాత్రంగా ఆక్సిజన్‌తో కాలితేనే నాణ్యమైన బయోచార్ తయారవుతుంది. పూర్తిగా కాలిపోతే బూడిది మిగులుతుంది. అలాకాకుండా, ఎక్కువ పరిమాణంలో నాణ్యమైన బయోచార్ వచ్చేలా తయారు చేసే విధంగా ప్రక్రియను నిర్వహించాలి
- 200 లీటర్ల ఇనుప డ్రమ్‌లో ఎక్కడా ఖాళీ లేకుండా పంట అవశేషాలను చక్కగా పేర్చాలి. ఇలా పేర్చినప్పుడు ఒక్కో పంట అవశేషాలను ఒక్కొక్క మోతాదులో నింపగలుగుతాం. ఉదాహరణకు, ఎండిన పత్తి కట్టె 15 నుంచి 20 కేజీలు, కంది కట్టె 18 నుంచి 25 కేజీలు, ఆముదం కట్టె 12 నుంచి 15 కేజీలు నింపవచ్చు. దానికి అనుగుణంగానే బయోచార్ ఒకటి రెండు కేజీలు ఎక్కువ తక్కువగా ఉత్పత్తి అవుతుంది
- బెజ్జాల ద్వారా పరిమితంగా ఆక్సిజన్ సరఫరా అయ్యేలా ఏర్పాటు చేసిన డ్రమ్‌లో పంట అవశేషాలను కాల్చినప్పుడు, కట్టె బరువులో దాదాపు 25 నుంచి 30 శాతం బరువైన బయోచార్ తయారవుతుంది.



పంటల కోత తర్వాత మిగిలే మోళ్లు, కట్టెను అర్థవంతంగా పునర్వినియోగించుకునే పద్ధతి ఇది




నిర్వహణ: పంతంగి రాంబాబు
సాగుబడి డెస్క్

సాగుబడి
శతభిష కార్తె: 20 నుంచి

డ్రమ్‌తో బయోచార్ తయారీ ఇలా..

1. పంట కోసిన తరువాత మిగిలిన వ్యర్థాలను ఒక చోట పెట్టుకోవాలి. తరువాత వాడిన ఒక ఇనుప డ్రమ్‌ను బయోచార్ తయారీ కోసం తీసుకోవాలి. చిత్రంలో ఉన్న మాదిరిగా వాడిన ఇనుప డ్రమ్ తీసుకొని దాని కింద భాగంలో వృత్తాకారంలో రంధ్రాలు చేసుకోవాలి. డ్రమ్ పై భాగంలోని మూతను అవసరమైనప్పుడు తీసి, పెట్టుకునే విధంగా వృత్తాకారంలో కత్తరించుకోవాలి. డ్రమ్‌పై భాగంలో మూత బలంగా కూర్చోవడం కోసం నాలుగు ఇనుప కడ్డీలను బొమ్మలో చూపిన విధంగా వెల్డింగ్ ద్వారా అతికించుకోవాలి. 2. ఇలా సిద్ధం చేసుకున్న డ్రమ్‌లో బాగా ఎండిన పంట అవశేషాలను, 8 నుంచి 10 అంగుళాల (20 – 25 సెంటిమీటర్ల) పొడువుగా కత్తిరించి, డ్రమ్ కింది నుంచి పై వరకు ఖాళీ లేకుండా నింపాలి. 3. తరువాత, డ్రమ్ పై భాగంలోని నాలుగు ఇనుప కడ్డీల మీద మూత పెట్టి, లోపలికి ఎక్కువగా గాలి వెళ్ళకుండా, దానిపై బంక మట్టి పూయాలి. 4. ఈ విధంగా కాల్చడానికి సిద్ధం చేసిన డ్రమ్‌ను పొయ్యి మీద పెట్టాలి. అనంతరం పంట అవశేషాలతోనే పొయ్యి వెలిగించాలి. ఇలా వెలిగించిన పొయ్యి ద్వారా డ్రమ్‌లో ఉన్న పంట అవశేషాలను ఒకటి, రెండు బెజ్జాల ద్వారా ఆక్సిజన్ పరిమితంగా అందేలా చూస్తూ నిదానంగా కాల్చాలి. డ్రమ్ పై భాగంలోని బంక మట్టిలో నీలం రంగు వాయువు బయటికి వచ్చేంత వరకు 20 నుండి 25 నిమిషాల పాటు పొయ్యిని వెలిగించాలి. ఈ క్రమంలో డ్రమ్ ఉష్ణోగ్రత 300 నుండి 400 డిగ్రీ సెల్షియస్ వరకు ఉంటుంది. ఈ దశలో పొయ్యిలో మంట ఆర్పేసి, డ్రమ్‌ను పొయ్యి మీద నుంచి దింపి పక్కనే ఉన్న చదునైన నేల మీద పెట్టాలి. 5. డ్రమ్ చుట్టూ ఉన్న కింద భాగానికి డ్రమ్‌లో ఉష్ణోగ్రతలు బయటికి వెళ్ళకుండా బంక మట్టిని మెత్తాలి. ఈ దశలో తక్కువ ఆక్సిజన్ సరఫరా ఉన్న డ్రమ్ లోని పంట అవశేషాలు 'డైరెక్ట్ అప్ డ్రాఫ్ట్' సూత్రం ప్రకారం బయోచార్ తయారవుతుంది. డ్రమ్‌ను దాదాపు 2 గంటల సేపు అలాగే వదిలేసి నెమ్మదిగా చల్లబరచాలి. 5. చల్లబడిన తర్వాత డ్రమ్ పై మూత తీసి, పూర్తిగా తయారైన బయోచార్‌ను బయటికి తీసుకోవాలి. కట్టెకు బాగా ఆక్సిజన్ తగిలితే పూర్తిగా కాలిపోయి బూడిద అవుతుంది. తగుమాత్రంగా ఆక్సిజన్ అందకపోతే పెద్దగా కాలకుండా మిగిలిపోతుంది. ఈ రెంటికి మధ్యస్థంగా ఉండేదే బయోచార్. ఈ నల్ల బంగారాన్ని పొడిగా చేసి పెట్టుకోవాలి. 6. బయోచార్‌ను పంట విత్తుకునే ముందు చివరి దుక్కిలో చల్లుకోవాలి.

బయోచార్ వాడితే తొలి ఏడాదే 15-20% పెరిగిన దిగుబడి



అనంతపురం వ్యవసాయ పరిశోధనా స్థానంలోని భూముల్లో బయోచార్ వాడటం వల్ల మొదటి పంటలోనే మంచి ఫలితం కనిపించింది. వర్షాధార వేరుశనగలో 15–20%, నీటిపారుదల కింద వేరుశనగలో 20% దిగుబడి పెరిగింది. బయోచార్‌ను రెండేళ్లుగా నాలుగు పంట కాలాల్లో వేసినందున మట్టికి నీటిని పట్టి ఉండే శక్తి పెరిగింది. ఏటా హెక్టారుకు 7 టన్నుల పైమట్టి కొట్టుకుపోతూ ఉంటుంది. బయోచార్ వల్ల ఇది 99% తగ్గింది. పోషకాలు కొట్టుకుపోవటం 90% తగ్గింది. ముఖ్యంగా, మట్టిలో సేంద్రియ కర్బనం 0.2% నుంచి 0.4%కు పెరటం విశేషమని డాక్టర్ నటరాజ 'సాక్షి సాగుబడి'కి తెలిపారు.

ఎకరానికి ఎంత వేయాలి?

బయోచార్‌కు ఇంతవరకు ఒక నిర్దిష్టమైన మోతాదు అనేది లేదు. పంట అవశేషాల పరిమాణం ఒక్కో పంటకు ఒక్కో విధంగా ఉంటుంది. అందువల్ల, ఆ పొలంలో ఏ పంట సాగు చేశామో ఆ పంట కోసిన తర్వాత మిగిలిన కట్టె వంటి వ్యర్థాలతో డ్రమ్ పద్ధతిలో బయోచార్‌ను తయారు చేసుకొని, ఎంత బయోచార్ వస్తే అంత బయోచార్‌ను ఆఖరి దుక్కిలో భూమిలో కలిపివేసుకోవచ్చు.మరోవిధంగా చెప్పాలంటే... ఎర్ర నేలలో ఎక్కువ మొత్తంలో నల్ల నేలలో తక్కువ మొత్తంలో బయోచార్ వేసుకోవచ్చు. ఎర్ర నేలలో ఎకరాకు 1 నుంచి 1.5 టన్ను బయోచార్ ను ఆఖరి దుక్కిలో వేసుకొని కలియదున్నాలి. అదే, నల్లరేగడి నేలలో ఎకరానికి 0.5 నుండి 1 టన్ను దుక్కిలో కలపడం ఉత్తమం. ఇలా, ప్రతి సంవత్సరం రైతు తన పొలం లోనే, పంట కోసిన తర్వాత మిగిలిన వ్యర్థాలతో తక్కువ ఖర్చుతో బయోచార్ తయారు చేసి భూమిలో వేసుకోవచ్చు. ఇలా వ్యవసాయ వ్యర్థాలను సమర్థవంతంగా వినియోగిస్తూ, నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

(బయోచార్‌పై సందేహాలుంటే సంప్రదించాల్సిన నంబర్లు: డా. నటరాజ: 76598 04499
డా. సహదేవరెడ్డి: 99896 25222)

దేశీ విత్తన పరిరక్షణకు వర్కింగ్ గ్రూప్

వేలాది ఏళ్ల నుంచి మన వ్యవసాయక సమాజం కృషి ఫలితమైన సుసంపన్న దేశీ విత్తన సంపదను ఏటేటా సాగు చేస్తూ నిలబెట్టుకోవటం ఒక్కటే ఆ అపురూప వంగడాలను పరిరక్షించుకోవడానికి మన ముందున్న ఉత్తమ మార్గం. దేశీయ వ్యవసాయ జీవవైవిధ్యాన్ని పునరుద్ధరించటం ద్వారా అన్ని రకాల పంటలకు సంబంధించి సంప్రదాయ వంగడాల సాగును పునరుద్ధరించే లక్ష్యంతో స్వచ్ఛంద సంస్థలు దేశవ్యాప్త కార్యాచరణకు కంకణం కట్టుకున్నాయి. రీవైటలైజింగ్ రెయిన్‌ఫెడ్ అగ్రికల్చర్ (ఆర్.ఆర్.ఎ.) నెట్‌వర్క్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా దేశీ వంగడాలను గుర్తించి, సేకరించి, ఎంపికచేసి, విత్తనోత్పత్తి చేపట్టి, విత్తన మార్పిడి/అమ్మకం ద్వారా ఆ అపురూప వంగడాలను రైతులకు, ఉత్పత్తులను వినియోగదారులకు తిరిగి విస్తృతంగా అందుబాటులోకి తేవడానికి ప్రత్యేక వర్కింగ్ గ్రూప్ ఏర్పాటైంది. ఈ మహా ప్రయత్నంలో భాగస్వాములు కావాలన్న ఆసక్తి గల రైతులు, వ్యక్తులు, సంస్థలు ఈ త్వరలో జరిగే 3 రోజుల కార్యశాలలో పాల్గొనాల్సి ఉంటుంది. ఈ కార్యాచరణ ప్రణాళికపై మరింత అవగాహన కల్పించడానికి ఈ నెల 21న ఉ.11 గంటలకు ఆర్.ఆర్.ఎ. నెట్‌వర్క్ ఆధ్వర్యంలో జూమ్ సమావేశం జరగనుంది. రిజిస్ట్రేషన్ ఇతర వివరాలకు.. 82007 14831, 82470 08755. seeds@rainfedindia.org

సేంద్రియ పంటల విలువ జోడింపుపై శిక్షణ

గుంటూరు జిల్లా కొర్నెపాడులో మార్చి 1,2,3 తేదీల్లో అన్ని రకాల పంటల సేంద్రియ సాగులో మెళకువలు, పంట దిగుబడులతో రైతు స్థాయిలోనే విలువ జోడింపు ద్వారా అధికాదాయం పొందే పద్ధతులపై శిక్షణ ఇవ్వనున్నట్లు రైతునేస్తం ఫౌండేషన్ చైర్మన్ వై. వెంకటేశ్వరరావు తెలిపారు. ఆసక్తి గల రైతులు ముందుగా పేర్లు నమోదు చేయించుకోవడానికి సంప్రదించాల్సిన నంబర్లు.. 97053 83666, 95538 25532.

సాక్షి
స్పోర్ట్స్
మంగళవారం
20-2-2024



టర్కిష్ కప్ మహిళల ఫుట్‌బాల్ టోర్నీకి సౌమ్య

నాలుగు దేశాల మధ్య జరిగే టర్కిష్ కప్ అంతర్జాతీయ మహిళల ఫుట్‌బాల్ టోర్నీలో పాల్గొనే భారత సీని యర్ జట్టును ప్రకటించారు. 23 మంది సభ్యులతో కూడిన భారత జట్టులో తెలంగాణకు చెందిన ఫార్వర్డ్ ప్లేయర్ సౌమ్య గుగులోత్‌కు స్థానం దక్కింది. బుధవారం టర్కీలోని అలాన్యా పట్టణంలో ఈ టోర్నీ మొదలవుతుంది. భారత్, హాంకాంగ్, ఎస్టోనియా, కొసోవో దేశాల మధ్య రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో ఈ టోర్నీ జరుగుతుంది. అగ్రస్థానంలో నిలిచిన జట్టుకు టైటిల్ లభిస్తుంది. భారత్ తమ మ్యాచ్‌లను 21న ఎస్టోనియాతో, 24న హాంకాంగ్‌తో, 27న కొసోవోతో ఆడుతుంది.

పంజాబ్ 'స్టేట్ ఐకాన్'గా గిల్ నియామకం

త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో పంజాబ్ రాష్ట్రంలో ఓటు శాతం పెంచేందుకు... ఆ రాష్ట్రానికి చెందిన భారత స్టార్ క్రికెటర్ శుబ్‌మన్ గిల్‌ను 'స్టేట్ ఐకాన్'గా నియమించారు. యువతలో ఎంతో క్రేజ్ ఉన్న గిల్ ఓటింగ్ శాతాన్ని పెంచేం దుకు కృషి చేస్తాడని పంజాబ్ చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్ సిబిన్ తెలిపారు. గత 2019 ఎన్నికల్లో 65.96 శాతం ఓటింగ్ నమోదు కాగా... ఈసారి 70 శాతానికి పైగా పెంచాలనే లక్ష్యంతో ముందుకెళ్తామని సిబిన్ చెప్పారు.




విజయం దిశగా హైదరాబాద్

తనయ్ ఖాతాలో ఐదు వికెట్లు ● మేఘాలయతో రంజీ ట్రోఫీ ప్లేట్ డివిజన్ ఫైనల్


తనయ్

సాక్షి, హైదరాబాద్: మరో 127 పరుగులు సాధిస్తే హైదరాబాద్ క్రికెట్ జట్టు 2023–2024 రంజీ ట్రోఫీ ప్లేట్ డివిజన్ చాంపియన్‌గా అవతరిస్తుంది. ఇక్కడి ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న ప్లేట్ డివిజన్ టైటిల్ పోరులో మేఘాలయ జట్టు హైదరాబాద్‌కు 198 పరుగుల విజయలక్ష్యాన్ని నిర్దేశించింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి హైదరాబాద్ రెండో ఇన్నింగ్స్‌లో 11 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 71 పరుగులు సాధించింది. తన్మయ్ అగర్వాల్ (0) ఖాతా తెరవకుండా అవుటవ్వగా... రాహుల్ సింగ్ గహ్లోత్ (29 బంతుల్లో 50 బ్యాటింగ్; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), తనయ్ త్యాగరాజన్ (35 బంతుల్లో 17 బ్యాటింగ్; 1 ఫోర్) క్రీజులో ఉన్నారు. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 0/1తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన మేఘాలయ జట్టు 71.3 ఓవర్లలో 243 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ ఆర్‌ఆర్ బిస్వా (100; 11 ఫోర్లు, 4 సిక్స్‌లు) సెంచరీ సాధించగా... జస్కీరత్ (81; 10 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ సెంచరీతో ఆకట్టుకున్నాడు. హైదరాబాద్ ఎడంచేతి వాటం స్పిన్నర్ తనయ్ త్యాగరాజన్ 86 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టి మేఘాలయను కట్టడి చేశాడు. ఈ రంజీ సీజన్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడిన తనయ్ మొత్తం 56 వికెట్లు తీసి అగ్రస్థానంలో ఉన్నాడు. తనయ్ ఏడుసార్లు ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు పడగొట్టడం విశేషం.



బుమ్రాకు విశ్రాంతి!

నాలుగో టెస్టుకు భారత స్టార్ బౌలర్ దూరం

- పూర్తి ఫిట్‌గా కేఎల్ రాహుల్
- రాంచీ టెస్టుకు స్టార్ బ్యాటర్

రాజ్‌కోట్: భారత ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు నాలుగో టెస్టులో విశ్రాంతి ఇవ్వనున్నట్లు తెలిసింది. ఐదు టెస్టుల ఈ సిరీస్‌లో సీనియర్ సీమర్ బుమ్రా రెండో టెస్టును ఒంటిచేత్తో గెలిపించాడు. మూడు మ్యాచ్‌లు ముగిసిన ఈ సిరీస్‌లో అతను 17 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ఈ మూడు మ్యాచ్‌ల్లో 80.5 ఓవర్లు వేశాడు. ఈ నేపథ్యంలో అతనికి రెస్ట్ ఇవ్వాలని బోర్డు భావిస్తోంది. బోర్డుకు ఇది కొత్తేం కాదు. ఆటగాళ్లపై పనిఒత్తిడి తగ్గించేందుకు బోర్డు కొంతకాలంగా ఇలాంటి వైఖరి అవలంబిస్తోంది. వైజాగ్‌లో జరిగిన రెండో టెస్టులో హైదరాబాద్ స్పీడ్‌స్టర్ సిరాజ్‌కు విశ్రాంతినిచ్చి తిరిగి మూడో టెస్టు ఆడించింది. 'టీమిండియా మంగళవారం రాంచీకి బయలుదేరుతుంది. ఈ మ్యాచ్ నుంచి బుమ్రా విశ్రాంతి తీసుకుంటాడు. తొడ కండరాల గాయం నుంచి కోలుకుని వంద శాతం ఫిట్‌నెస్‌తో ఉన్న కేఎల్ రాహుల్ మ్యాచ్‌కు అందుబాటులో ఉంటాడు' అని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అధికారి ఒకరు చెప్పారు. ధర్మశాలలో మార్చి 7 నుంచి జరిగే ఆఖరి టెస్టులో బుమ్రా తాజాగా బరిలోకి దిగేందుకు ఈ నిర్ణయం దోహదం చేస్తుందని బోర్డు భావిస్తోంది. స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ తొలి టెస్టులో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. కానీ ప్రత్యర్థి స్పిన్ ఉచ్చుతో భారత్ ఓడిపోయింది. పాతగాయం తిరగబెట్టడంతో రెండో టెస్టు నుంచి తప్పించారు. మూడో మ్యాచ్‌కు ఎంపిక చేసినప్పటికీ ఫిట్‌నెస్ సంతరించుకోకపోవడంతో మళ్లీ జాతీయ క్రికెట్ అకాడమీకి పంపించారు. భారత్, ఇంగ్లండ్‌ల మధ్య నాలుగో టెస్టు ఈనెల 23 నుంచి రాంచీలో జరుగుతుంది.

'డ్రా'తో గట్టెక్కిన ఆంధ్ర

రాణించిన అశ్విన్, రషీద్, షోయబ్	క్వార్టర్ ఫైనల్లో మధ్యప్రదేశ్‌తో 'ఢీ'	ముగిసిన రంజీ ట్రోఫీ లీగ్ దశ


అశ్విన్ హెబ్బర్


షోయబ్ ఖాన్

సాక్షి, విజయనగరం: రంజీ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆంధ్ర జట్టు లీగ్ దశను 'డ్రా'తో ముగించింది. ఎలైట్ గ్రూప్ 'బి'లో భాగంగా కేరళతో జరిగిన చివరిదైన ఏడో లీగ్ మ్యాచ్‌ను ఆంధ్ర జట్టు పోరాడి 'డ్రా' చేసుకుంది. చివరి రోజు ఓవర్‌నైట్ స్కోరు 19/1తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఆంధ్ర జట్టు ఆట ముగిసే సమయానికి 97 ఓవర్లలో 9 వికెట్లకు 189 పరుగులు సాధించి 'డ్రా'తో గట్టెక్కింది. 242 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సంపాదించిన కేరళ జట్టుకు 3 పాయింట్లు, ఆంధ్ర జట్టుకు ఒక పాయింట్ లభించాయి. అశ్విన్ హెబ్బర్ (165 బంతుల్లో 72; 12 ఫోర్లు, 1 సిక్స్) సంయమనంతో ఆడి అర్ధ సెంచరీ చేశాడు. కరణ్ షిండే (82 బంతుల్లో 26; 5 ఫోర్లు), షేక్ రషీద్ (93 బంతుల్లో 36; 6 ఫోర్లు), షోయబ్ ఖాన్ (93 బంతుల్లో 11; 2 ఫోర్లు) మొండి పట్టుదలతో ఆడి ఆంధ్ర జట్టుకు ఓటమి తప్పించడంలో కీలకపాత్ర పోషించారు. ఆంధ్ర తొలి ఇన్నింగ్స్‌లో 272 పరుగులకు ఆలౌట్ కాగా... కేరళ తొలి ఇన్నింగ్స్‌ను 514/7 స్కోరు వద్ద డిక్లేర్ చేసింది.

- సోమవారంతో ఈ రంజీ సీజన్ లీగ్ దశ మ్యాచ్‌లన్నీ ముగిశాయి. ఎలైట్ డివిజన్‌లో మొత్తం 32 జట్లను 4 గ్రూప్‌లుగా (ఎ, బి,సి,డి; 8 జట్ల చొప్పున) విభజించారు. గ్రూప్ 'బి'లో ముంబై జట్టు 37 పాయింట్లతో అగ్రస్థానాన్ని దక్కించుకోగా... ఆంధ్ర జట్టు 26 పాయింట్లతో (3 విజయాలు, 3 'డ్రా', 1 ఓటమి) రెండో స్థానంలో నిలిచింది. చివరి లీగ్ మ్యాచ్‌కంటే ముందే ఈ రెండు జట్లకు క్వార్టర్ ఫైనల్ బెర్త్‌లు ఖరారయ్యాయి.
- గ్రూప్ 'ఎ' నుంచి విదర్భ (33 పాయింట్లు), సౌరాష్ట్ర (28 పాయింట్లు)... గ్రూప్ 'సి' నుంచి తమిళనాడు (28 పాయింట్లు), కర్ణాటక (27 పాయింట్లు)... గ్రూప్ 'డి' నుంచి మధ్యప్రదేశ్ (32 పాయింట్లు), బరోడా (26 పాయింట్లు) తొలి రెండు స్థానాల్లో నిలిచి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాయి. 32 జట్లలో చివరి రెండు స్థానాల్లో నిలిచిన మణిపూర్, గోవా జట్లు వచ్చే సీజన్‌కు 'ప్లేట్' డివిజన్‌కు పడిపోగా... 'ప్లేట్' డివిజన్‌లో ఫైనల్ చేరిన హైదరాబాద్, మేఘాలయ ఎలైట్ డివిజన్‌కు అర్హత పొందాయి.
- ఈనెల 23 నుంచి జరిగే క్వార్టర్ ఫైనల్స్‌లో కర్ణాటకతో విదర్భ (నాగ్‌పూర్‌లో); మధ్యప్రదేశ్‌తో ఆంధ్ర (ఇండోర్‌లో); ముంబైతో బరోడా (ముంబైలో); తమిళనాడుతో సౌరాష్ట్ర (కోయంబత్తూరులో) తలపడతాయి.

'షూటౌట్'లో భారత్‌దే పైచేయి



భువనేశ్వర్: పురుషుల ప్రొ హాకీ లీగ్ టోర్నీలో భారత జట్టు నాలుగో విజయం అందుకుంది. స్పెయిన్‌తో సోమవారం జరిగిన మ్యాచ్‌లో టీమిండియా సడెన్‌డెత్ 'షూటౌట్'లో 8–7తో గెలిచింది. నిర్ణీత సమయం ముగిసేసరికి రెండు జట్లు 2–2తో సమంగా నిలిచాయి. భారత్ తరఫున జర్మన్‌ప్రీత్ సింగ్ (1వ ని.లో), అభిషేక్ (35వ ని.లో)... స్పెయిన్ తరఫున జోస్ బస్టెరా (3వ ని.లో), బొర్యా లకెలా (15వ ని.లో) ఒక్కో గోల్ చేశారు. స్కోర్లు సమమయ్యాక విజేతను నిర్ణయించడానికి 'షూటౌట్'ను నిర్వహించారు. 'షూటౌట్'లో తొలి ఐదు ప్రయత్నాల్లో ఇరు జట్ల ఆటగాళ్లు సఫలమయ్యారు. దాంతో 'సడెన్‌డెత్' షూటౌట్‌ను నిర్వహించారు. 'సడెన్‌డెత్'లో స్పెయిన్ ప్లేయర్ మిరాలెస్ తీసుకున్న మూడో షాట్‌ను భారత గోల్‌కీపర్ శ్రీజేష్ నిలువరించాడు. ఆ వెంటనే భారత్ తరఫున లలిత్ ఉపాధ్యాయ్ గోల్ చేయడంతో టీమిండియా విజయం ఖరారైంది. తొమ్మిది జట్లు పోటీపడుతున్న ఈ లీగ్‌లో భారత్ ఐదు మ్యాచ్‌ల ద్వారా 10 పాయింట్లు సాధించి నాలుగో స్థానంలో ఉంది. రేపు జరిగే మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌తో భారత్ ఆడుతుంది.

భారత మహిళల జట్టుకు రెండో విజయం


మనిక బత్రా

బుసాన్: ప్రపంచ టేబుల్ టెన్నిస్ (టీటీ) టీమ్ చాంపియన్‌షిప్‌లో భారత మహిళల జట్టుకు రెండో విజయం లభించగా... భారత పురుషుల జట్టు ఖాతాలో రెండో పరాజయం చేరింది. సోమవారం జరిగిన మూడో లీగ్ మ్యాచ్‌లో భారత మహిళల జట్టు 3–0తో ఉజ్బెకిస్తాన్ జట్టుపై గెలుపొందగా... భారత పురుషుల జట్టు 0–3తో దక్షిణ కొరియా చేతిలో ఓడిపోయింది. మహిళల విభాగం తొలి మ్యాచ్‌లో అర్చన కామత్ 11–7, 11–3, 11–6తో రిమా గఫ్రనోవాపై... రెండో మ్యాచ్‌లో భారత నంబర్‌వన్ మనిక బత్రా 11–7, 11–4, 11–1తో మర్కబో మగ్దియెవాపై... మూడో మ్యాచ్‌లో దియా చిటాలె 11–6, 10–12, 11–4, 11–6తో రోజలినా ఖద్జియెవాపై విజయం సాధించారు. ఆరు జట్లున్న గ్రూప్–1లో ప్రస్తుతం భారత మహిళల జట్టు ఐదు పాయింట్లతో రెండో స్థానంలో ఉంది.

పురుషుల విభాగం తొలి మ్యాచ్‌లో హర్మీత్ దేశాయ్ 4–11, 10–12, 8–11తో జాంగ్ వూజిన్ చేతిలో... రెండో మ్యాచ్‌లో సత్యన్ 5–11, 7–11, 7–11తో లిమ్ జాంగ్‌హూన్ చేతిలో... మూడో మ్యాచ్‌లో శరత్ కమల్ 9–11, 11–8, 6–11, 5–11తో లీ సాంగ్‌సు చేతిలో ఓటమి చవిచూశారు. ఐదు జట్లున్న గ్రూప్–3లో ప్రస్తుతం భారత్ నాలుగు పాయింట్లతో మూడో స్థానంలో ఉంది.



హైదరాబాద్ బ్లాక్ హాక్స్ బోణీ

చెన్నై: ప్రైమ్ వాలీబాల్ లీగ్‌లో హైదరాబాద్ బ్లాక్ హాక్స్ జట్టు గెలుపు బోణీ కొట్టింది. సోమవారం జరిగిన మ్యాచ్‌లో బ్లాక్ హాక్స్ 7–15, 12–15, 15–10, 15–11, 20–18తో ముంబై మెటోర్స్ జట్టును ఓడించింది. తొలి రెండు సెట్‌లు ఓడిపోయిన బ్లాక్ హాక్స్ ఆ తర్వాత అద్భుత ఆటతీరుతో పుంజుకొని వరుసగా మూడు సెట్‌లు నెగ్గి విజయాన్ని అందుకుంది. బ్లాక్ హాక్స్ విజయంలో అష్మతుల్లా, హేమంత్, లాల్ సుజన్ కీలకపాత్ర పోషించారు.



గుల్‌వీర్ సింగ్‌కు స్వర్ణం

టెహ్రాన్: ఆసియా ఇండోర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌ను భారత్ స్వర్ణ పతకంతో ముగించింది. సోమవారం జరిగిన పురుషుల 3000 మీటర్ల రేసులో భారత అథ్లెట్ గుల్‌వీర్ సింగ్ (8ని:07.48 సెకన్లు) పసిడి పతకం గెలిచాడు. మహిళల 3000 మీటర్లలో అంకిత (9ని:26.22 సెకన్లు) రజత పతకం సాధించింది. ఈ పోటీల్లో భారత్‌కు మొత్తం నాలుగు స్వర్ణాలు, ఒక రజతం లభించాయి.

సినిమా



● కాళిదాస్, ధనుష్, సందీప్ కిషన్

దుస్తులను చూస్తుంటే చెఫ్‌లు అనిపించడం సహజం. కానీ బట్టలపై రక్తపు మరకలు, చేతిలో ఆయుధాలు, తీక్షణమైన చూపులు చూస్తుంటే పేరుకే చెఫ్‌లు.. చేసేది వేరే అనే సందేహం కలగక మానదు. సోమవారం రిలీజైన 'రాయన్' పోస్టర్‌లో ధనుష్, సందీప్ కిషన్, కాళిదాస్ జయరామ్‌లు ఈ విధంగా కనిపించారు. ధనుష్ దర్శకత్వం వహిస్తూ, సందీప్ కిషన్, కాళిదాస్‌లతో కలిసి నటిస్తున్న చిత్రమిది. తమిళ్, తెలుగు, హిందీ భాషల్లో రూపొందుతున్న ఈ చిత్రానికి మూడు భాషల్లోనూ 'రాయన్' టైటిల్‌ని ఖరారు చేసి, ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. ఈ చిత్రానికి సంగీతం: ఏఆర్ రెహమాన్, కెమెరా: ఓం ప్రకాశ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: శ్రేయాస్ శ్రీనివాసన్.


● జాన్వీ కపూర్

తెలుగులో మరో సినిమా

జాన్వీ కపూర్ తెలుగులో మరో క్రేజీ ఆఫర్ అందుకున్నారు. హీరో రామ్ చరణ్‌కి ఆమె జోడీగా నటించనున్నారు. తొలి చిత్రం 'ఉప్పెన'తో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న దర్శకుడు బుచ్చిబాబు సన ద్వితీయ చిత్రంగా రామ్‌చరణ్ హీరోగా ఓ సినిమా ('ఆర్‌సీ 16' వర్కింగ్ టైటిల్) తెరకెక్కించనున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో చరణ్‌కి జోడీగా ఎవరు నటిస్తారు? అంటూ తెరపైకి వచ్చిన హీరోయిన్ల పేర్లలో జాన్వీ కపూర్ పేరు కూడా ఉంది. అయితే ఈ విషయంపై చిత్రబృందం అధికారికంగా ప్రకటించలేదు. కానీ, జాన్వీ కపూర్ తండ్రి, నిర్మాత బోనీకపూర్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ– ''రామ్ చరణ్‌తో జాన్వీ కపూర్ చేసే చిత్రం త్వరలో ఆరంభం కానుంది'' అని స్పష్టం చేశారు. దీంతో రామ్‌చరణ్‌కి జోడీగా నటించే హీరోయిన్ ఎవరనే ప్రశ్నకు జవాబు దొరికింది. ఇక గ్రామీణ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ డ్రామాగా రూపొందనున్న 'ఆర్‌సీ 16' ఏప్రిల్‌లో సెట్స్‌పైకి వెళ్లనుందని టాక్.

తెలుగులోనూ...


● మమ్ముట్టి

మమ్ముట్టి లీడ్ రోల్‌లో బ్లాక్ అండ్ వైట్‌లో రూపొందిన చిత్రం 'భ్రమయుగం'. రాహుల్ సదాశివన్ దర్శకత్వం వహించిన ఈ సైకలాజికల్ హారర్, థ్రిల్లర్ చిత్రం ఇటీవల మలయాళంలో విడుదలైంది. ఈ నెల 23న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై సూర్యదేవర నాగవంశీ తెలుగులో విడుదల చేస్తున్నారు. కాగా మలయాళంలో సూపర్ హిట్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రంలోని మమ్ముట్టి నటనకు కూడా ప్రత్యేకంగా ప్రశంసలు లభిస్తున్నాయి. అర్జున్ అశోకన్, సిద్ధార్థ్ భరతన్, అమల్దా లిజ్ తదితరులు కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి సంగీతం: క్రిస్టో జేవియర్, కెమెరా: షెహనాద్ జలాల్.

కాలం సూపుల గాలంరా...

చైతన్యా రావు, భూమి శెట్టి జంటగా కుమారస్వామి (అక్షర) దర్శకత్వం వహించిన చిత్రం 'షరతులు వర్తిస్తాయి'. నాగార్జున సామల, శ్రీష్ కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించిన ఈ సినిమా త్వరలో విడుదల కానుంది. ఈ మూవీ నుంచి 'కాలం సూపుల గాలం రా..' అంటూ సాగే లిరికల్ సాంగ్‌ను ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి రిలీజ్ చేసి, ''ఈ సినిమాని ప్రేక్షకులు విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను'' అన్నారు. అరుణ్ చిలువేరు స్వరపరచిన ఈ పాటకు గోరేటి వెంకన్న సాహిత్యం అందించగా, రామ్ మిర్యాల పాడారు. ఈ చిత్రానికి కెమెరా: ప్రవీణ్ వనమాలి, శేఖర్ పోచంపల్లి, సంగీతం: అరుణ్ చిలువేరు, సరేష్ బొబ్బిలి (పన్నెండు గుంజల), నేపథ్య సంగీతం: ప్రిన్స్ హెన్రీ .



● ఎంఎం కీరవాణి

బాఫ్టాలో మెరిసిన దీపికా పదుకోన్

ఒప్పెన్ హైమర్‌కి అవార్డుల పంట


● దీపికా పదుకోన్

ప్రముఖ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ తెరకెక్కించిన బయోగ్రాఫికల్ థ్రిల్లర్ 'ఒప్పెన్ హైమర్' చిత్రానికి అవార్డుల పంట పండింది. లండన్‌లోని రాయల్ ఫెస్టివల్ హాల్‌లో 77వ బ్రిటిష్ అకాడమీ ఫిల్మ్ అవార్డుల (బాఫ్టా) ప్రదానోత్సవం ఆదివారం రాత్రి జరిగింది. దేశం నుంచి దీపికా పదుకోన్ ఈ వేడుకల్లో పాల్గొని, 'నాన్ ఇంగ్లిష్' విభాగంలో ఉత్తమ చిత్రానికి (ది జోన్ ఆఫ్ ఇంట్రెస్ట్) అవార్డు అందజేశారు. ఇక 'బాఫ్టా'లో 'ఒప్పెన్ హైమర్' చిత్రం ఏడు విభాగాల్లో పురస్కారాలు అందుకుని సత్తా చాటింది. ఉత్తమ చిత్రం, దర్శకుడు, నటుడు, సహాయ నటుడు, సినిమాటోగ్రఫీ, బ్యాగ్రౌండ్ స్కోర్, ఎడిటింగ్ విభాగాల్లో 'ఒప్పెన్ హైమర్'కి అవార్డులు దక్కాయి. క్రిస్టోఫర్ నోలన్‌కు దర్శకుడిగా దక్కిన తొలి బాఫ్టా అవార్డు ఇది.


● అవార్డులతో 'ఒప్పెన్ హైమర్' టీమ్

ఇప్పటికే అత్యధిక గోల్డెన్ గ్లోబ్ అవార్డులు గెలుచుకున్న 'ఒప్పెన్ హైమర్' చిత్రం తాజాగా బాఫ్టాలో ఏడు పురస్కారాలు దక్కించుకుని, వచ్చే నెలలో జరిగే ఆస్కార్ రేసులో 13 విభాగాల్లో పోటీలో ఉంది. ఇక 'బాఫ్టా'లో 'ఒప్పెన్ హైమర్' తర్వాత 'పూర్ థింగ్స్' మూవీ అధికంగా ఐదు (కాస్ట్యూమ్, మేకప్, హెయిర్–స్టైలింగ్, ప్రొడక్షన్, స్పెషల్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగాల్లో) అవార్డులను పొందింది. ఆ తర్వాత 'ది జోన్ ఆఫ్ ఇంట్రెస్ట్' సినిమాకి మూడు పురస్కారాలు దక్కాయి.

భారతీయత ఉట్టిపడేలా... 'బాఫ్టా' అవార్డుల ప్రదానోత్సవంలో ప్రజెంటర్‌గా వ్యవహరించిన దీపికా పదుకోన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తొలి భారతీయ నటి దీపికా కావడం విశేషం. ఈ వేదికపై భారతీయత ఉట్టిపడేలా చీరలో మెరిశారు దీపికా పదుకోన్. 'చూపు తిప్పుకోలేనంత అందంగా ఉంది' అనే ప్రశంసలు ఈ బ్యూటీ సొంతమయ్యాయి. ఈ వేడుకలో బ్యాక్ స్టేజీలో దీపికా దిగిన ఫొటోలు వైరల్ అయ్యాయి. ఇదిలా ఉంటే అంతర్జాతీయ సినీ వేడుకల్లో దీపికా పదుకోన్ పాల్గొనడం ఇది రెండోసారి. గతేడాది జరిగిన ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవంలో దీపిక ప్రజెంటర్‌గా వ్యవహరించారు. 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రంలోని 'నాటు నాటు..' పాటను ఆమె ఆస్కార్ వేదికపై పరిచయం చేశారు.

రాజా శివాజీ

● ఛత్రపతి శివాజీ బయోపిక్‌కి శ్రీకారం


● రితేష్ దేశ్‌ముఖ్

మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ బయోపిక్‌కి శ్రీకారం జరిగింది. ఈ మహా రాజ్ జయంతి (ఫిబ్రవరి 19) సందర్భంగా 'రాజా శివాజీ' టైటిల్‌తో బయోపిక్ రూపొందించనున్నట్లు రితేష్ దేశ్‌ముఖ్ ప్రకటించారు. ఈ జీవిత చరిత్రలో టైటిల్ రోల్ చేయడంతో పాటు రితేష్ దర్శకత్వం కూడా వహించనున్నారు. ''ఛత్రపతి శివాజీ మహారాజ్ అనేది పేరు మాత్రమే కాదు ఒక భావోద్వేగం. ఈ మట్టిలో పుట్టిన ఈ మాణిక్యానికి నా నివాళులు. ఆయన వారసత్వం రాబోయే తరా లకు స్ఫూర్తిగా నిలుస్తుంది. మా ఈ నూతన ప్రయాణానికి అందరి ఆశీర్వాదాలు కావాలి.. జై శివ రాయ్'' అని పేర్కొన్నారు రితేష్. కాగా, రెండేళ్ల క్రితం దర్శకుడిగా తొలి చిత్రం 'వేద్' (మరాఠీ)ని తెరకెక్కించి విజయం సాధించారు రితేష్. మలి ప్రయత్నంగా ఛత్రపతి శివాజీ వంటి భారీ బయోపిక్‌ను రూపొందించనున్నారు. మరాఠీ, హిందీ భాషల్లో జియో స్టూడియోస్ సమర్పణలో ముంబై ఫిల్మ్ కంపెనీ బేనర్ నిర్మించనున్న ఈ చిత్రానికి రితేష్ భార్య, నటి జెనీలియా ఓ నిర్మాత. వచ్చే ఏడాది ఈ చిత్రం విడుదల కానుంది.

రీల్స్

కె. విశ్వనాథ్ పేరిట అవార్డు


● ప్రణవ్, లక్ష్మి, కె. నాగేంద్రనాథ్, నాగార్జున, అమల

దివంగత దర్శకులు కళాతపస్వి కాశీనాధుని విశ్వనాథ్ పేరిట ఆయన తనయుడు కె. నాగేంద్రనాథ్ 'కాశీనాధుని విశ్వనాథ్ అవార్డు'ను ప్రకటించారు. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిలిం అండ్ మీడియాకి చెందిన యంగ్ ఫిల్మ్ మేకర్స్‌కు ఈ అవార్డు అందించనున్నట్లు నాగేంద్రనాథ్ తెలిపారు. ఈ మేరకు అన్నపూర్ణ స్టూడియోలోని అక్కినేని నాగేశ్వరరావు విగ్రహం వద్ద హీరో అక్కినేని నాగార్జున, అమలను నాగేంద్రనాథ్‌తో పాటు ఆయన సతీమణి లక్ష్మి, కొడుకు ప్రణవ్ సోమవారం కలిశారు. ఏయన్నార్‌తో కె. విశ్వనాథ్‌కి ఉన్న అనుబంధాన్ని వారు గుర్తు చేసుకున్నారు. ''అర్థవంతమైన సినిమాని రూపొందించడానికి స్ఫూర్తినిచ్చే లక్ష్యంతో ఉన్న అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ అండ్ మీడియాకు చెందిన ఇద్దరు విద్యార్థులకు 'కాశీనాధుని విశ్వనాథ్ అవార్డు'ను అందిస్తాం. సౌండ్ డిజైన్, డైరెక్షన్ రంగాల్లో నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్న ఇద్దరు విద్యార్థులను సత్కరించి, అవార్డుతో పాటు ఒక్కొక్కరికి రూ. 25,000 చొప్పున యాభై వేలు నగదు అందజేస్తాం'' అన్నారు నాగేంద్రనాథ్.

ఒక పథకం రెడీ


● అశీమా, సాయిరామ్

సాయిరామ్ శంకర్, అశీమా నర్వాల్, శ్రుతీ సోధీ హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం 'ఒక పథకం ప్రకారం'. స్వీయ దర్శకత్వంలో వినోద్ విజయన్ ఈ చిత్రాన్ని నిర్మించారు. గార్లపాటి రమేశ్ ఓ నిర్మాత. ఈ చిత్రం రిలీజ్‌కు రెడీ అయింది. దర్శక–నిర్మాత వినోద్ విజయన్ మాట్లాడుతూ– ''విభిన్నమైన కథాంశంతో రూపొందించిన థ్రిల్లర్ మూవీ ఇది. ఇందులో సాయిరామ్ శంకర్ పవర్‌ఫుల్ అడ్వొకేట్ పాత్రలో కనిపిస్తారు. గోపీసుందర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ హైలైట్‌గా నిలుస్తుంది. సంగీత దర్శకుడు రాహుల్ రాజ్ అద్భుతమైన రెండు పాటలు అందించారు. మార్చిలో ఈ చిత్రాన్ని విడుదల చేయాలనుకుంటున్నాం'' అన్నారు.

స్నేహానికి హద్దు లేదురా


● హ్రితిక, ఆశిష్ గాంధీ

ఆశిష్ గాంధీ, అశోక్ హీరోలుగా వర్ష, హ్రితిక హీరోయిన్లుగా రాజశేఖర్ రావి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'హద్దు లేదురా'. వీరేష్ గాజుల బళ్లారి నిర్మించారు. ఈ మూవీ టీజర్ విడుదల వేడుకలో ఆశిష్ గాంధీ మాట్లాడుతూ– ''నేను నటించిన 'నాటకం' మంచి హిట్ అయ్యింది. ఈ మూవీ తర్వాత నేను విన్న కథ 'హద్దు లేదురా'. అప్పటి నుంచి దర్శకుడు, నేను స్నేహితుల్లా ఈ సినిమా కోసం ప్రయాణిస్తున్నాం'' అన్నారు. ''నేటి తరంలోని ఇద్దరు స్నేహితులు కృష్ణార్జునులైతే వారికి వచ్చిన సమస్యల్ని ఎలా పరిష్కరిస్తారో ఇప్పటి యూత్‌కి కనెక్ట్ అయ్యేలా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. సురేశ్ ప్రొడక్షన్‌లాంటి సంస్థకి మా సినిమా నచ్చడం ఆనందాన్నిచ్చింది'' అన్నారు రాజశేఖర్ రావి. ''స్నేహంతో ముడిపడిన చిత్రమిది'' అన్నారు రోహిత్.

కలియుగం పట్టణంలో...


● ఆయూషి, విశ్వ కార్తీక్

విశ్వ కార్తీక్, ఆయూషి పటేల్ జంటగా నూతన దర్శకుడు రమాకాంత్ రెడ్డి తెరకెక్కించిన చిత్రం 'కలియుగం పట్టణంలో'. నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో కందుల గ్రూప్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, జి. మహేశ్వర రెడ్డి, కాటం రమేశ్ నిర్మించారు. ఈ సినిమాని మార్చి 22న రిలీజ్ చేయాలనుకుంటున్నారు. ''సరికొత్త పాయింట్‌తో మంచి సందేశాన్ని ఇస్తూ కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రంగా 'కలియుగం పట్టణంలో' రూపొందింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉన్నాయి'' అన్నారు నిర్మాతలు. చిత్రా శుక్లా ప్రధాన పాత్ర పోషించిన ఈ చిత్రానికి సంగీతం: అజయ్ అరసాడ, కెమెరా: చరణ్ మాధవనేని.

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▲	నిఫ్టీ ▲
282	82
72,708	22,122

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు శుక్రవారం ముగింపు)

నాస్‌డాక్	15,776	▼	131
డోజోన్స్	38,628	▼	145
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,729	▲	17
డాక్స్	17,029	▼	25
షాంఘై	2,911	▲	45
నికాయ్	38,470	▼	17

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ రూ.లలో

ముంబై

బంగారం (99.9 స్వచ్ఛత)	62,017
బంగారం (99.5 స్వచ్ఛత)	61,769
వెండి (కేజీ)	71,210

ఫారెక్స్ రేట్లు రూ.లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్		81.19	84.67
£	బ్రిటన్ పౌండ్		102.34	107.34
€	యూరో		87.28	91.79
¥	జపాన్ ఎన్ (100)		43.00	68.00
AUS	ఆస్ట్రేలియా డాలర్		51.91	56.74
S$	సింగపూర్ డాలర్		59.37	64.06
SAR	సౌదీ రియాల్		21.22	22.81
UAE D	యూఏఈ దిర్హామ్		21.70	23.50
¥	చైనా యువాన్		10.41	12.48

జీపీటీ హెల్త్‌కేర్ @ రూ.177-186

ఈ నెల 22-26 మధ్య ఐపీవో



న్యూఢిల్లీ: ఆరోగ్య పరిరక్షణ రంగ కంపెనీ జీపీటీ హెల్త్‌కేర్ పబ్లిక్ ఇష్యూ ఈ నెల 22న మొదలు కానుంది. 26న ముగియనున్న ఇష్యూకి తాజాగా రూ. 177–186 ధరల శ్రేణిని ప్రకటించింది. తద్వారా రూ. 525 కోట్లకుపైగా సమీకరించే యోచనలో ఉంది. బుధవారం(21న) యాంకర్ ఇన్వెస్టర్లకు షేర్లను కేటాయించనుంది. ఇష్యూలో భాగంగా రూ. 40 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయనుంది. వీటికి జతగా మరో 2.6 కోట్ల ఈక్విటీ షేర్లను పీఈ దిగ్గజం బన్యన్‌ట్రీ గ్రోత్ క్యాపిటల్–2 విక్రయానికి ఉంచనుంది. బన్యన్‌ట్రీ కి ప్రస్తుతం కంపెనీలో 32.64% వాటా (2.6 కోట్ల షేర్లు) ఉంది. వెరసి జీపీటీలో పూర్తి వాటాను విక్రయించనుంది. రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం 80 షేర్లకు (ఒక లాట్) దరఖాస్తు చేసుకోవాలి. ఐఎల్ఎస్ హాస్పిటల్స్ బ్రాండుతో జీపీటీ హెల్త్‌కేర్ ఆరోగ్య పరిరక్షణ సేవలను అందిస్తోంది.

సరికొత్త శిఖరంపై నిఫ్టీ

- అయిదో రోజూ లాభాల పరుగు
- సెన్సెక్స్ లాభం 282 పాయింట్లు
- ఫైనాన్షియల్, ఎఫ్‌ఎంసీజీ షేర్లకు డిమాండ్
- ఆల్‌టైం హైకి ఇన్వెస్టర్ల సంపద



ముంబై: స్టాక్ మార్కెట్లో వరుసగా అయిదో రోజూ లాభాలు కొనసాగడంతో నిఫ్టీ సూచీ సోమవారం సరికొత్త రికార్డు సృష్టించింది. ఫైనాన్స్, ఇంధన, ఆటో, ఎఫ్‌ఎంసీజీ షేర్లు రాణించడంతో ఇంట్రాడేలో 146 పాయింట్లు ఎగసి 22,187 స్థాయి వద్ద జీవితకాల గరిష్టాన్ని నమోదు చేసింది. చివరికి 82 పాయింట్ల లాభంతో రికార్డు ముగింపు 22,122 వద్ద స్థిరపడింది. ఆసియా ఈక్విటీ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు అందుకున్న స్టాక్ సూచీలు ఉదయం స్వల్ప లాభాలతో మొదలయ్యాయి. ట్రేడింగ్ ప్రారంభంలో కొంత అమ్మకాల ఒత్తిడికి లోనై సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. అయితే దేశీయంగా నెలకొన్న సానుకూల సంకేతాల ప్రభావంతో వెంటనే తేరుకొని లాభాల బాటపట్టాయి. నిఫ్టీ ఆల్‌టైం హై(22,187)ని నమోదు చేయగా.. సెన్సెక్స్ 455 పాయింట్లు పెరిగి 72,882 వద్ద ఇంట్రాడే గరిష్టాన్ని తాకింది. చివర్లో ప్రభుత్వరంగ బ్యాంకులు, ఐటీ, రియల్టీ షేర్లలో స్వల్ప లాభాల స్వీకరణ చోటు చేసుకుంది. ఫలితంగా సెన్సెక్స్ 282 పాయింట్లు లాభపడి 72,708 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం సరికొత్త శిఖరం(22,122) వద్ద స్థిరపడింది. బీఎస్ఈలో మిడ్, స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 1.52 %, 1.29% చొప్పున లాభపడ్డాయి. విదేశీ ఇన్వెస్టర్లు రూ.755 కోట్ల షేర్లను విక్రయించగా, సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.453 కోట్ల షేర్లు కొన్నారు. ఆసియాలో హాంగ్‌కాంగ్, జపాన్, ఇండోనేసియా స్టాక్ సూచీలు మాత్రమే నష్టపోయాయి. యూరప్‌లో ఫ్రాన్స్, జర్మనీ ఎక్స్ఛేంజీలు లాభాల్లో ట్రేడవుతున్నాయి. కాగా ప్రెసిడెంట్స్ హాలిడే కావడంతో అమెరికా మార్కెట్లు సోమవారం పని చేయలేదు.

ఇన్వెస్టర్ల సంపద.. ఆల్‌టైమ్ గరిష్టం

మార్కెట్ జోరుతో ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈలోని కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.2.20 లక్షల కోట్లు పెరిగి జీవితకాల గరిష్టం రూ.391.69 లక్షల కోట్ల వద్ద స్థిరపడింది.

మార్కెట్లు మరిన్ని సంగతులు

- తమ నోడల్ ఖాతాను పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ నుంచి యాక్సిస్ బ్యాంకుకు మార్చడంతో పేటీఎం షేరు 5% లాభపడి రూ.359 వద్ద అప్పర్ సర్క్యూట్ తాకింది.
- క్యూ3లో నికర లాభం 33% వృద్ధి నమోదుతో క్రిసిల్ షేరు కొనుగోళ్ల మద్దతు లభించింది. బీఎస్ఈలో 9.50% ర్యాలీ చేసి రూ.5,039 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో 13% ర్యాలీ చేసి రూ.5196 వద్ద ఏడాది గరిష్టాన్ని తాకింది.
- తన అనుబంధ సంస్థ పాలసీబజార్ ఇన్సూరెన్స్ బ్రోకర్స్ ప్రైవేట్ లిమిటెడ్ లైసెన్స్‌ను ఐఆర్‌డీఏఐ 'డైరెక్ట్ ఇన్సూరెన్స్ బ్రోకర్' నుంచి 'కాంపోసైట్ ఇన్సూరెన్స్ బ్రోకర్'గా అప్‌గ్రేడ్ చేయడంతో పీబీ ఫిన్‌టెక్ షేరు 8% ఎగబాకి రూ.1,004 వద్ద నిలిచింది.

ట్యాక్స్ డిమాండ్ ఉపసంహరణకు రూ. లక్ష పరిమితి: సీబీడీటీ



న్యూఢిల్లీ: ఒక్కో పన్ను చెల్లింపుదారునకు సంబంధించి పన్ను డిమాండ్ రూ.లక్ష వరకు ఉంటే, వాటిని ఆదాయపన్ను శాఖ ఉపసంహరించుకోనుంది. ఇటీవల కేంద్ర బడ్జెట్లో ఇందుకు సంబంధించి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పథకాన్ని ప్రకటించడం తెలిసిందే. దీనికి సంబంధించి ఆదాయపన్ను శాఖ అత్యున్నత నిర్ణయాల మండలి సీబీడీటీ ఆదేశాలు జారీ చేసింది. 2015–16 అసెస్‌మెంట్ సంవత్సరం వరకు పన్ను చెల్లింపుదారులకు సంబంధించి మొత్తం పన్ను బకాయి రూ.లక్ష వరకు ఉంటే వారికి వెసులుబాటు లభించినట్టయింది. అసెస్‌మెంట్ సంవత్సరం 2010–11కు సంబంధించి పన్ను డిమాండ్ రూ.25,000, అసెస్‌మెంట్ సంవత్సరం 2011–12 నుంచి 2015–16 వరకు రూ.10,000 చొప్పున ఉంటే వాటిని ఉపసంహరించుకోనున్నట్టు సీబీడీటీ తెలిపింది. ఈ ప్రకటనతో మొత్తం రూ.3,500 కోట్ల విలువ చేసే పన్ను డిమాండ్‌లను కేంద్రం వెనక్కి తీసుకోనుంది. అసలు చెల్లించాల్సిన పన్ను, దానిపై వడ్డీ, పెనాల్టీ, సెస్, సర్‌చార్జీ అన్నీ కలిపిన తర్వాతే రూ.లక్ష పరిమితి అమలు కానున్నట్టు సీబీడీటీ స్పష్టం చేసింది.

టాప్ బ్రాండ్లుగా మలబార్ గోల్డ్, టైటాన్

జాబితాలో కల్యాణ్ జ్యుయలర్స్, జాయ్ అలుక్కాస్

MALABAR | Joyalukkas World's favourite jeweller | KALYAN JEWELLERS | TITAN

ముంబై: అంతర్జాతీయంగా టాప్–100 లగ్జరీ బ్రాండ్లలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, టైటాన్, కల్యాణ్ జ్యుయలర్స్, జాయ్ అలుక్కాస్, సెంకో గోల్డ్, తంగమాయిల్ జ్యుయలరీ స్థానం సంపాదించాయి. ఫ్రాన్స్‌కు చెందిన ఎల్‌వీఎంహెచ్ ఈ జాబితాలో మొదటి స్థానంలో నిలిచింది. భారత్‌కు చెందిన ప్రముఖ అంతర్జాతీయ జ్యుయలరీ బ్రాండ్‌గా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ముందుంది. జాబితాలో 19వ ర్యాంక్‌ను సొంతం చేసుకుంది. ఆ తర్వాత టాటా గ్రూప్‌నకు చెందిన టైటాన్‌కు 24వ ర్యాంక్ దక్కింది. కల్యాణ్ జ్యుయలర్స్ 46వ స్థానం, జాయ్ అలుక్కాస్ 47వ స్థానంలో ఉన్నాయి. ఇక సెంకో గోల్డ్ అండ్ డైమండ్స్‌కు 78, తంగమాయిల్ జ్యుయలరీకి 98వ స్థానం దక్కాయి. ఈ వివరాలతో డెలాయిట్ గ్లోబల్ లగ్జరీ గూడ్స్ జాబితా 2023 విడుదలైంది. 2023 సంవత్సరంలో మలబార్ గోల్డ్ ఆదాయం 4 బిలియన్ డాలర్లుగా ఉంటే, టైటాన్ టర్నోవర్ 3.67 బిలియన్ డాలర్లుగా ఉంది. 2023 సంవత్సరానికి టాప్–100 అంతర్జాతీయ లగ్జరీ బ్రాండ్ల విక్రయాల విలువ 347 బిలియన్ డాలర్లు. 2022తో పోల్చి చూస్తే 13.4% పెరిగింది.

మలబార్ గోల్డ్ సేవలకు గుర్తింపు

'ప్రపంచ వేదికపై డెలాయిట్ ద్వారా గుర్తింపు పొందడం మాకు ఎంతో గౌరవంగా ఉంది. నాణ్యత, పారదర్శకత, కస్టమర్ల సంతృప్తి పట్ల మా అచంచలమైన నిబద్ధతకు ఇది నిదర్శనం. ఆభరణాల పరిశ్రమలో సరికొత్త ప్రమాణాలను ఏర్పాటు చేయడానికి అంకిత భావంతో పనిచేస్తాం' అని మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహ్మద్ ప్రకటించారు.

నిధుల సమీకరణలో ప్యూర్ ఈవీ

PURE ELECTRIC VEHICLE

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఎలక్ట్రిక్ టూ వీలర్ల సంస్థ ప్యూర్ ఈవీ 8 మిలియన్ డాలర్ల నిధులను సమీకరించింది. బెన్నెట్ కోల్‌మ్యాన్ అండ్ కంపెనీ, హిందుస్తాన్ టైమ్స్ మీడియా వెంచర్స్ తదితర సంస్థలు ఇన్వెస్ట్ చేసినట్లు కంపెనీ వెల్లడించింది. సిరీస్ ఏ1 కింద మరో 25 మిలియన్ డాలర్ల నిధుల సమీకరణ తుది దశలో ఉన్నట్లు వివరించింది. అలాగే సిరీస్ ఏ2 ఫండింగ్ కింద 15 మిలియన్ డాలర్ల కోసం దుబాయ్, హాంకాంగ్, సింగపూర్ తదితర దేశాల్లోని ఇన్వెస్టర్లతో చర్చలు జరుపుతున్నట్లు కంపెనీ పేర్కొంది. వచ్చే 6 నెలల్లో దేశవ్యాప్తంగా తమ నెట్‌వర్క్‌ను 140 నుంచి 300 డీలర్ల స్థాయికి పెంచుకోనున్నట్లు ప్యూర్ ఈవీ సహ వ్యవస్థాపకుడు రోహిత్ వదేరా తెలిపారు.

ఆతిథ్య రంగం జోరు..

- 2024–25లో 13 శాతం వరకు ఆదాయ వృద్ధి
- దేశీ టూరిజంతో పాటు విదేశీ పర్యాటకుల దన్ను
- క్రిసిల్ రేటింగ్స్ అంచనాలు



ముంబై: ఆతిథ్య రంగం ఆదాయం వచ్చే ఆర్థిక సంవత్సరంలో (2024–25) 11–13 శాతం మేర వృద్ధి చెందనుంది. దేశీయంగా పర్యాటకానికి డిమాండ్ స్థిరంగా కొనసాగనుండటంతో పాటు విదేశీ పర్యాటకుల సంఖ్య కూడా పెరగనుండటం ఇందుకు తోడ్పడనుంది. క్రిసిల్ రేటింగ్స్ ఒక నివేదికలో ఈ విషయాలు వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పరిశ్రమ ఆదాయ వృద్ధి 15–17 శాతం స్థాయిలో ఉండగలదని పేర్కొంది. డిమాండ్ పటిష్టంగా ఉండటం, కొత్తగా హోటల్స్ లభ్యత ఒక మోస్తరుగానే పెరుగుతుండటంతో సమీపకాలంలో పరిశ్రమ లాభదాయకత ప్రస్తుత, వచ్చే ఆర్థిక సంవత్సరాల్లో మెరుగ్గా ఉండనుందని నివేదిక వివరించింది. గదుల అద్దె రేట్లు (ఏఆర్ఆర్) సగటున ఈ ఆర్థిక సంవత్సరం 10–12 శాతం మేర, వచ్చే ఆర్థిక సంవత్సరం 5–7 శాతం మేర పెరగవచ్చని క్రిసిల్ రేటింగ్స్ డైరెక్టర్ ఆనంద్ కులకర్ణి తెలిపారు. ఆక్యుపెన్సీ ఆరోగ్యకరంగా 73–74 శాతం స్థాయిలో కొనసాగవచ్చని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, విదేశీ టూరిస్టుల రాక ఈ ఆర్థిక సంవత్సరమూ పెరగనున్నప్పటికీ కోవిడ్ పూర్వ స్థాయితో పోలిస్తే 10 శాతం తక్కువగానే నమోదు కావచ్చని చెప్పారు. అయితే, వచ్చే ఏడాది ఇది పుంజుకోగలదన్నారు.

ఆచితూచి పెట్టుబడులు..

డిమాండ్ పుంజుకోవడం పరిశ్రమ సెంటిమెంటు మెరుగుపడేందుకు ఊతమిస్తున్నప్పటికీ కొత్తగా పెట్టుబడులు పెట్టేటప్పుడు పరిశ్రమ ఆచితూచి వ్యవహరిస్తోందని క్రిసిల్ రేటింగ్స్ డైరెక్టర్ నితిన్ కన్సల్ తెలిపారు. 'స్థల సేకరణ వ్యయాలు అధికంగా ఉండటం, నిర్మాణ వ్యయాలు పెరిగిపోవడం, పరిశ్రమ సైక్లికల్ స్వభావం కారణంగా లాభాలకు మళ్లాలంటే సుదీర్ఘ సమయం పట్టనుండటం వంటి అంశాల వల్ల కొత్తగా పెట్టుబడి వ్యయాలు చేయాలంటే ఆచి తూచి వ్యవహరిస్తున్నారు. కాబట్టి బ్రాండ్లు తమ ముందస్తు పెట్టుబడి వ్యయాలను తగ్గించుకునేందుకు మేనేజ్‌మెంట్ కాంట్రాక్టుల ద్వారా గదులను పెంచుకోవడాన్ని కొనసాగించే అవకాశం ఉంది' అని కన్సల్ పేర్కొన్నారు. ఏఆర్ఆర్‌పరమైన ఆదాయ వృద్ధితో సమానంగా నిర్వహణ వ్యయాలు పెరగకపోవడం వల్ల లాభదాయకత మెరుగుపడగలదని ఆయన చెప్పారు. హోటళ్లు ఖర్చులను తగ్గించుకునే క్రమంలో గత రెండేళ్లుగా సిబ్బందిని, ఫుడ్.. బెవరేజీల వ్యయాలను క్రమబద్ధీకరించుకుంటూ పలు చర్యలు తీసుకోవడం కూడా పరిశ్రమకు సానుకూలాంశమని కన్సల్ వివరించారు.

భవిత

- గ్రూప్1, గ్రూప్2 ప్రత్యేకం- కరెంట్ అఫైర్స్ కోసం

ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన ఈ- మెయిల్ sakshieducation@gmail.com

విద్య, ఉద్యోగ సమాచారం

జర్నలిజం కోర్సుల్లో అడ్మిషన్లు

హైదరాబాద్‌లోని ఏపీ కాలేజ్ ఆఫ్ జర్నలిజం.. ప్రభుత్వ గుర్తింపు పొందిన జర్నలిజం కోర్సుల్లో 2024–25 సంవత్సరానికి అడ్మిషన్లు నిర్వహిస్తోంది. ఆన్‌లైన్ ద్వారా ప్రవేశాలు జరుగుతున్నాయి.

కోర్సుల వివరాలు

- **పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం (పిజిడిజె):** ఈ కోర్సు కాల వ్యవధి 12 నెలలు. ఇందులో ప్రవేశం పొందేందుకు కనీస విద్యార్హత డిగ్రీ.
- **డిప్లొమా ఇన్ జర్నలిజం (డిజె):** ఈ కోర్సు కాల వ్యవధి ఆరు నెలలు. ఇందులో ప్రవేశం పొందేందుకు కనీస విద్యార్హత డిగ్రీ.
- **డిప్లొమా ఇన్ టీవీ జర్నలిజం (డిటివిజె):** ఈ కోర్సు కాల వ్యవధి ఆరు నెలలు. ఇందులో ప్రవేశం పొందేందుకు కనీస విద్యార్హత డిగ్రీ.
- **సర్టిఫికెట్ కోర్స్ ఆఫ్ జర్నలిజం(సిజె):** ఈ కోర్సు కాల వ్యవధి 3 నెలలు. ఇందులో ప్రవేశం పొందేందుకు కనీస విద్యార్హత పదో తరగతి.
- ఈ కోర్సులను రెగ్యులర్‌గాను, దూర విద్య విధానంలోనూ చేయొచ్చు. ఆన్‌లైన్ తరగతుల సౌకర్యం ఉంది. ఇంటి దగ్గర నుంచే పాఠ్యాంశాలను లైవ్‌లో వినవచ్చు.తెలుగు లేదా ఇంగ్లిష్‌ను బోధనా మాధ్యమంగా ఎంపిక చేసుకోవచ్చు.

ముఖ్య సమాచారం

- ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారం పొందటానికి చివరి తేది: 2024 ఫిబ్రవరి 29
- అడ్మిషన్లు పొందటానికి చివరి తేది: 2024 మార్చి 5
- పూర్తి వివరాలకు వెబ్‌సైట్: www.apcj.in

వైఎస్సార్ జిల్లా రోడ్లు, భవనాల శాఖలో 24 పోస్టులు

వైఎస్సార్ జిల్లా కడప రోడ్లు, భవనాల శాఖలో.. ఒప్పంద ప్రాతిపదికన వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 24
- **పోస్టుల వివరాలు:** వాచ్‌మెన్–06, శానిటరీ వర్కర్–08, అటెండర్–10.
- **అర్హత:** పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.**వయసు:** 42ఏళ్లు మించకూడదు
- **వేతనం:** నెలకు రూ.15,000.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తును సూపరింటెండెంట్ ఇంజనీర్(ఆర్ అండ్ బి) కార్యాలయం, సర్కిల్ ఆఫీస్, మారుతి నగర్, కడప చిరునామకు పంపించాలి.
- **దరఖాస్తులకు చివరితేది:** 22.02.2024.
- **దరఖాస్తు పరిశీలన తేదీలు:** 23.02.2024 నుంచి 26.02.2024 వరకు
- **వెబ్‌సైట్:** https://kadapa.ap.gov.in

టార్గెట్.. ఐఏఎస్

సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్.. ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి 21 ఉన్నత సర్వీసుల్లో..నియామకాల కోసం జాతీయ స్థాయిలో ప్రతి ఏటా నిర్వహించే పరీక్ష! యూపీఎస్సీ తాజాగా 1056 పోస్టుల భర్తీకి సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ -2024కు నోటిఫికేషన్ విడుదల చేసింది. మూడంచెల్లో ఎంపిక ప్రక్రియ నిర్వహించనుంది. ఏదైనా డిగ్రీతో పోటీపడొచ్చు. ఈ నేపథ్యంలో సివిల్స్-2024 నోటిఫికేషన్ సమాచారం, ఎంపిక ప్రక్రియ, పరీక్ష విధానం, సిలబస్ విశ్లేషణ, ప్రిపరేషన్ తదితర వివరాలు..

- సివిల్స్-2024 నోటిఫికేషన్ విడుదల
- 21 సర్వీసుల్లో 1,056 పోస్టులతో నోటిఫికేషన్
- మే 26న తొలి దశ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్



సివిల్స్-2024

21 సర్వీసులు.. 1,056 పోస్టులు

యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్–2024 ద్వారా... ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ సహా మొత్తం 21 ఉన్నత స్థాయి సర్వీసుల్లో 1,056 పోస్టుల భర్తీకి ఎంపిక ప్రక్రియ చేపట్టనుంది.

అర్హత

గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత లేదా తత్సమాన అర్హత ఉండాలి. 2024లో చివరి సంవత్సరం పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. వారు మెయిన్స్ పరీక్షలకు దరఖాస్తు చేసుకునే సమయానికి ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది.

వయసు

ఆగస్ట్ 1, 2024 నాటికి 21 నుంచి 32 ఏళ్ల మధ్యలో ఉండాలి. గరిష్ట వయోపరిమితిలో ఎస్సీ/ఎస్టీ వర్గాలకు అయిదేళ్లు, ఓబీసీ వర్గాలకు మూడేళ్ల వరకు సడలింపు లభిస్తుంది. జనరల్ కేటగిరీ అభ్యర్థులకు గరిష్టంగా ఆరుసార్లు మాత్రమే పరీక్షకు హాజరయ్యేందుకు అవకాశం ఉంటుంది. ఓబీసీలు తొమ్మిదిసార్లు, ఎస్సీ/ఎస్టీలు గరిష్ట వయోపరిమితికి లోబడి ఎన్నిసార్లయినా పరీక్షకు హాజరుకావచ్చు.

మూడు దశల ఎంపిక ప్రక్రియ

సివిల్ సర్వీసెస్ పోస్టుల భర్తీకి మూడంచెల ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తారు. అవి.. ప్రిలిమినరీ పరీక్ష, మెయిన్ ఎగ్జామినేషన్, పర్సనాలిటీ టెస్ట్ (పర్సనల్ ఇంటర్వ్యూ).

ప్రిలిమినరీ పరీక్ష

సివిల్ సర్వీసెస్ ఎంపిక ప్రక్రియలోని మొదటి దశ ప్రిలిమినరీ పరీక్ష. ఈ పరీక్ష రెండు పేపర్లుగా 400 మార్కులకు ఉంటుంది. పేపర్–1 జనరల్ స్టడీస్ 200 మార్కులు, పేపర్–2 జనరల్ స్టడీస్ 200 మార్కులకు ఉంటాయి. ప్రిలిమినరీ పరీక్ష పూర్తిగా ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. నెగెటివ్ మార్కింగ్ నిబంధన ఉంది. ప్రతి తప్పు సమాధానానికి 1/3వంతు మార్కులను తగ్గిస్తారు. పేపర్–2లో 33 శాతం మార్కులను కనీస అర్హత మార్కులుగా పేర్కొన్నారు.

రెండో దశ మెయిన్ ఎగ్జామినేషన్

సివిల్ సర్వీసెస్ ఎంపిక ప్రక్రియలో రెండో దశ మెయిన్ ఎగ్జామినేషన్. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన వారిని ఒక్కో పోస్టుకు 12 లేదా 13 మంది చొప్పున మెయిన్‌కు ఎంపిక చేస్తారు.

మెయిన్ ఎగ్జామ్.. ఇలా

- సివిల్స్ రెండో దశ పరీక్ష మెయిన్ ఎగ్జామినేషన్.. రెండు లాంగ్వేజ్ పేపర్లు, ఒక జనరల్ ఎస్సే పేపర్, నాలుగు జనరల్ స్టడీస్ పేపర్లు, రెండు ఆప్షనల్ పేపర్లతో నిర్వహిస్తారు. మెయిన్స్ పరీక్షలోని రెండు లాంగ్వేజ్ పేపర్లు 300 మార్కులకు చొప్పున ఉంటాయి. అవి..పేపర్–ఎ ఇండియన్ లాంగ్వేజ్–300 మార్కులు, పేపర్–బి ఇంగ్లిష్ -300 మార్కులు. ఈ రెండు పేపర్లలో కనీస మార్కులు పొందితేనే మిగతా పేపర్ల మూల్యాంకన చేసి.. మెరిట్ జాబితా రూపొందిస్తారు.
- పేపర్–1 జనరల్ ఎస్సే–250 మార్కులకు; పేపర్–2 జనరల్ స్టడీస్–1 (ఇండియన్ హెరిటేజ్, కల్చర్, హిస్టరీ అండ్ జాగ్రఫీ, సొసైటీ) 250 మార్కులకు; పేపర్–3 జనరల్ స్టడీస్–2 (గవర్నెన్స్, కాన్‌స్టిట్యూషన్, పాలిటీ, సోషల్ జస్టిస్, అండ్ ఇంటర్నేషనల్ రిలేషన్స్) 250 మార్కులకు; పేపర్–4 జనరల్ స్టడీస్–3 (టెక్నాలజీ, ఎకనామిక్ డెవలప్‌మెంట్, బయో డైవర్సిటీ, ఎన్విరాన్‌మెంట్, సెక్యూరిటీ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్) 250 మార్కులకు; పేపర్–5 జనరల్ స్టడీస్–4 (ఎథిక్స్, ఇంటెగ్రిటీ, ఆప్టిట్యూడ్) 250 మార్కులకు; పేపర్–6 ఆప్షనల్ సబ్జెక్ట్ పేపర్–1, 250 మార్కులకు; పేపర్–7 ఆప్షనల్ సబ్జెక్ట్ పేపర్–2, 250 మార్కులకు ఉంటాయి. ఇలా మెయిన్ ఎగ్జామినేషన్‌ను ఏడు పేపర్లలో మొత్తం 1,750 మార్కులకు పూర్తి డిస్క్రిప్టివ్ విధానంలో నిర్వహిస్తారు.

చివరగా పర్సనల్ ఇంటర్వ్యూ

సివిల్ సర్వీసెస్ ఎంపిక ప్రక్రియలో చివరి దశ పర్సనాలిటీ టెస్ట్. దీనినే ఇంటర్వ్యూ అని కూడా పిలుస్తారు. మెయిన్‌లో చూపిన ప్రతిభ ఆధారంగా ఒక్కో పోస్ట్‌కు ఇద్దరిని చొప్పున ఎంపిక చేసి పర్సనాలిటీ టెస్ట్ నిర్వహిస్తారు. దీనికి కేటాయించిన మార్కులు 275. మెయిన్స్+ పర్సనాలిటీ టెస్ట్‌లోనూ చూపిన ప్రతిభ ఆధారంగా తుది విజేతలను ప్రకటిస్తారు.

ప్రిలిమ్స్‌లో.. విజయం సాధించేలా

తొలి దశ ప్రిలిమినరీ పరీక్షలో.. జనరల్ స్టడీస్ పేపర్–1లో హిస్టరీ, జాగ్రఫీ, పాలిటీ, ఎకానమీ, సైన్స్ అండ్ టెక్నాలజీ, కరెంట్ అఫైర్స్, ఇంటర్నేషనల్ ఈవెంట్స్‌కు సంబంధించిన ప్రశ్నలు ఉంటాయి. పేపర్ 2లో.. రీడింగ్ కాంప్రహెన్షన్, న్యూమరికల్ ఎబిలిటీ, డెసిషన్ మేకింగ్ తదితర అంశాల నుంచి ప్రశ్నలు అడుగుతారు.

సిలబస్‌పై అవగాహన

సివిల్స్ అభ్యర్థులు ముందుగా.. సిలబస్‌ను ఆసాంతం పరిశీలించాలి. సిలబస్‌లో పేర్కొన్న అంశాలు, సదరు అంశాల్లో తమ వ్యక్తిగత సామర్థ్య స్థాయి తెలుసుకోవాలి. ఫలితంగా ప్రిపరేషన్‌లో తాము ఎక్కువగా దృష్టి సారించాల్సిన అంశాలపై అవగాహన ఏర్పడుతుంది. దీని ద్వారా ఏ అంశాలకు ఎంత సమయం కేటాయించాలి.. ఏ పుస్తకాలు చదవాలో స్పష్టత వస్తుంది. దీంతోపాటు గత ప్రశ్న పత్రాల పరిశీలన, విశ్లేషణ ద్వారా ప్రశ్నలు అడుగుతున్న శైలి.. ఏఏ అంశాలకు ఎంత ప్రాధాన్యం ఉంటుంది? వంటి వాటిపై అవగాహన కలుగుతుంది.

ప్రామాణిక పుస్తకాలు

సిలబస్‌పై అవగాహన పొందాక.. వాటికి సంబంధించిన ప్రామాణిక పుస్తకాలను సేకరించుకోవాలి. సిలబస్‌లో పేర్కొన్న అన్ని అంశాలు పొందుపర్చిన పుస్తకాల్ని ఎంపిక చేసుకోవాలి. ఆయా సబ్జెక్టులకు ప్రామాణికంగా భావించే ఒకట్రెండు పుస్తకాలకు పరిమితమవడం మేలు. సిలబస్, మెటీరియల్ సేకరణలో స్పష్టత లభించిన అభ్యర్థులు.. పూర్తి స్థాయి ప్రిపరేషన్‌కు ఉపక్రమించాలి.

సమకాలీనంపై పట్టు

అభ్యర్థులు ప్రిపరేషన్‌లో కరెంట్ అఫైర్స్‌కు ప్రాధాన్యం ఇవ్వడం ఉపయుక్తంగా ఉంటుంది. కారణం.. గత మూడు, నాలుగేళ్లుగా కరెంట్ అఫైర్స్‌కు సంబంధించిన ప్రశ్నల సంఖ్య పెరుగుతోంది. కాబట్టి కరెంట్ అఫైర్స్ టాపిక్స్‌ను కోర్ అంశాలతో అనుసంధానం చేసుకుంటూ ప్రిపరేషన్ సాగించాలి. దీంతోపాటు అభ్యర్థులు ఒక సబ్జెక్ట్‌ను మరో సబ్జెక్ట్‌తో అనుసంధానం చేసుకుంటూ అధ్యయనం చేయడం ఉపయుక్తంగా ఉంటుంది. ఉదాహరణకు.. జాగ్రఫీని చదివేటప్పుడు అందులో ఉండే జనాభా, పంటలు, సహజ వనరులు–ఉత్పాదకత తదితర అంశాలను ఎకనామిక్స్‌తో సమన్వయం చేసుకుంటూ చదవాలి. ఫలితంగా ఒకే సమయంలో రెండు అంశాలపైనా పట్టు లభిస్తుంది. ఇదే తరహాలో పాలిటీ–ఎకానమీ ప్రిపరేషన్ సాగించొచ్చు.

డిస్క్రిప్టివ్ అప్రోచ్

ప్రిలిమినరీ పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. కాని అభ్యర్థులు డిస్క్రిప్టివ్ పద్ధతిలో ప్రిపరేషన్ సాగించడం మేలు చేస్తుంది. దీనివల్ల ఆయా అంశాలపై అన్ని కోణాల్లో అవగాహన లభిస్తుంది. ఇది మెయిన్స్ ప్రిపరేషన్‌ను సులభం చేస్తుంది.

ఇవెంతో ముఖ్యం

ప్రిలిమ్స్ ప్రిపరేషన్ సమయంలో అభ్యర్థులు ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అంశాలు.. జాగ్రఫీ, ఎకాలజీ–ఎన్విరాన్‌మెంట్, సైన్స్ అండ్ టెక్నాలజీ! ఎందుకంటే.. ఇటీవల కాలంలో చర్చనీయాంశంగా మారిన పర్యావరణ కాలుష్యం, అందుకు సంబంధించి అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో చేపడుతున్న చర్యలు వంటి అంశాలపై ప్రశ్నలు అడుగుతున్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీకి సంబంధించి తాజాగా మన దేశం ప్రయోగించిన ఉపగ్రహాలు, వాటి లక్ష్యాలు వంటి అంశాలు తెలుసుకోవాలి.

పేపర్-2కు ఇలా

అర్హత పేపర్‌గానే పేర్కొంటున్నప్పటికీ.. పేపర్-2 పైనా అభ్యర్థులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఎందుకంటే..ఈ పేపర్‌లో కనీసం 33 శాతం మార్కులు సాధిస్తేనే పేపర్–1ను మూల్యాంకన చేస్తారు. దాని ఆధారంగా మెయిన్స్‌కు అభ్యర్థుల ఎంపిక జరుగుతుంది. పేపర్ 2 కోసం బేసిక్ ఇంగ్లిష్ గ్రామర్, రీడింగ్ కాంప్రహెన్షన్‌లపై పట్టు సాధించాలి. ఇంగ్లిష్ దినపత్రికలను చదవడం అలవాటు చేసుకోవాలి. న్యూమరికల్ ఎబిలిటీకి సంబంధించి పదో తరగతి స్థాయిలో మ్యాథమెటిక్స్, ప్రధానంగా అర్థమెటిక్‌కు సంబంధించిన అంశాలపై పట్టు సాధించాలి.

మెయిన్స్‌తో అనుసంధానం

ప్రిలిమ్స్ ప్రిపరేషన్ సమయంలోనే.. మెయిన్స్‌తో అనుసంధానం చేసుకుంటూ చదవాలి. మెయిన్స్‌లో ఆప్షనల్ సబ్జెక్ట్ పేపర్లు, ఎథిక్స్ పేపర్ మినహా.. మిగతా అన్ని పేపర్లు ప్రిలిమ్స్ జనరల్ స్టడీస్‌లో నిర్దేశించిన విభాగాలకు సంబంధించినవే. ఆయా సబ్జెక్ట్‌లను డిస్క్రిప్టివ్ అప్రోచ్‌తో చదివితే మెయిన్స్‌కు కూడా ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. ఆయా సిలబస్ అంశం నేపథ్యంతోపాటు సమకాలీన పరిణామాలతో అనుసంధానం చేసుకుంటూ చదివితే..ప్రిలిమ్స్‌లో అడుగుతున్న విభిన్న శైలి ప్రశ్నలకు సమాధానం ఇచ్చే సంసిద్ధత లభిస్తుంది.

టైమ్ మేనేజ్‌మెంట్-రివిజన్

అభ్యర్థులు సమయ పాలన పాటించాలి. ప్రతి రోజు కనీసం ఎనిమిది గంటలు ప్రిపరేషన్ సాగించే విధంగా సమయ ప్రణాళిక రూపొందించుకోవాలి. ప్రతి రోజు అన్ని సబ్జెక్ట్‌లను చదివే విధంగా వ్యవహరించాలి. దీంతోపాటు ప్రిపరేషన్‌లో భాగంగా రివిజన్‌ను అత్యంత కీలకమని గుర్తించాలి. పరీక్షకు నెల రోజుల ముందు నుంచి పూర్తిగా రివిజన్‌కే సమయం కేటాయించే విధంగా టైమ్ ప్లాన్ రూపొందించుకోవాలి. రివిజన్‌తోపాటు మాక్ టెస్ట్‌లు, మోడల్ టెస్ట్‌లకు హాజరు కావడం కూడా మేలు చేస్తుంది.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తు చివరి తేదీ:** 2024, మార్చి 5
- **ఆన్‌లైన్ దరఖాస్తు సవరణ అవకాశం:** 2024 మార్చి 6 – 12 వరకు
- **ప్రిలిమినరీ పరీక్ష తేదీ:** 2024, మే 26
- **మెయిన్ ఎగ్జామ్:** సెప్టెంబర్ 20 నుంచి అయిదు రోజులు
- **వెబ్‌సైట్:** https://www.upsc.gov.in

క్లుప్తంగా...

రఘువీర్‌కు ఐఏఆర్‌ఐ వినూత్న రైతు అవార్డు



సాక్షి, అమరావతి: భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఐఏఆర్‌ఐ) జాతీయ స్థాయిలో ఏటా ప్రతిష్టాత్మకంగా ప్రదానం చేసే వినూత్న రైతు అవార్డు–2024కు కృష్ణా జిల్లా పెనమలూరుకు చెందిన అభ్యుదయ యువ రైతు నందం రఘువీర్ ఎంపికయ్యారు. అంతరించిపోతున్న పురాతన ధాన్యపు సిరులను సంరక్షించి భవిష్యత్ తరాలకు అందించాలన్న సంకల్పంతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదిలి దేశ వ్యాప్తంగా పర్యటించి 257 రకాల పురాతన వరి విత్తనాలను రఘువీర్ సేకరించారు. వీటిలో 10కి పైగా జీఐ ట్యాగ్ కలిగిన వంగడాలు ఉన్నాయి. పెనమలూరులో తనకున్న కొద్దిపాటి వ్యవసాయ భూమిలో తాను సేకరించిన పురాతన విత్తనాలతో విత్తన సంరక్షణ చేస్తున్నారు. అరుదైన పురాతనమైన వరి విత్తనాల సేకరణ, సంరక్షణ కోసం రఘువీర్ చేస్తోన్న కృషికి గుర్తింపుగా గతేడాది రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా జాతీయ మొక్కల జన్యురక్షకుని అవార్డు, 2023లో మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు చేతుల మీదుగా జాతీయ ఉత్తమ రైతు అవార్డులతో పాటు మిజోరం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల నుంచి 2022లో ఉత్తమ రైతు అవార్డును అందుకున్నారు. ఐఏఆర్‌ఐ ప్రకటించిన వినూత్న రైతు అవార్డు–2024ను మార్చి 1న న్యూఢిల్లీలో జరుగనున్న పశు కృషి విజ్ఞాన్ మేళాలో రఘువీర్ అందుకోనున్నారు.

గిరిజనులకు ఇళ్ల దరఖాస్తులకు మరో అవకాశమివ్వండి

ప్రభుత్వానికి రాష్ట్ర ఎస్టీ కమిషన్ వినతి

సాక్షి, అమరావతి: హౌసింగ్ స్కీమ్ (పీఎంజేవై)పై అత్యంత బలహీన గిరిజన సమూహాలకు (పీవీటీజీ) సరైన అవగాహన లేకపోవడంతో సకాలంలో దరఖాస్తులు చేయలేకపోయారని, వారికి ఇళ్ల దరఖాస్తులు చేసుకునేలా మరో అవకాశమివ్వాలని ఏపీ ఎస్టీ కమిషన్ సభ్యురాలు కొర్రా రామలక్ష్మి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీలో గిరిజనులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై విజయవాడలో రాష్ట్ర గిరిజన సంక్షేమ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండేకు సోమవారం రామలక్ష్మి వినతిపత్రమిచ్చారు. కోనాపురం, గేటువలస–తెడక రోడ్డు (అనంతగిరి, అరకులోయ రెండు మండలాలకు అనుసంధానమైన రోడ్డు) సమస్యను పరిష్కరించాలని, గిరిజన సంక్షేమ శాఖలో డైలీవేజ్ వర్కర్స్‌గా చేస్తూ చనిపోయిన వారి కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.

అభ్యంతరాల స్వీకరణకు నేడు ఆఖరు

సాక్షి, అమరావతి: డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(డీఎంఈ) పరిధిలోని ప్రభుత్వ వైద్య కళాశాలలు, బోధనాస్పత్రుల్లో 20 స్పెషాలిటీల్లో 255 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేస్తోంది. ఈ ప్రక్రియలో భాగంగా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, వాటి పరిశీలన అనంతరం ప్రాథమిక జాబితాలను ఏపీ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ విడుదల చేసింది. అభ్యర్థులు తమ అభ్యంతరాలను సంబంధిత ధ్రువీకరణపత్రాలను జతచేసి msrb.grievance@gmail.comకు మంగళవారం సాయంత్రం ఐదు గంటల్లోపు మెయిల్ చేయాలని ఏపీ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ మెంబర్ సెక్రటరీ ఎం.శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. కాగా, వైద్య, ఆరోగ్య శాఖలో ఒక్క పోస్టు ఖాళీగా ఉండటానికి వీల్లేకుండా సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇప్పటి వరకు 53వేల కుపైగా పోస్టులను ఒక్క వైద్య శాఖలోనే భర్తీ చేశారు.

సాలూరులో నేడు 1,056 టిడ్కో గృహ ప్రవేశాలు

ఉచితంగానే లబ్ధిదారులకు అందజేత

సాక్షి, పార్వతీపురం మన్యం: పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు నియోజకవర్గ పరిధిలోని గుమడాం సమీపంలో నిర్మాణం పూర్తయిన 1,056 టిడ్కో గృహాలను ఈ నెల 20న ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, మంత్రి బొత్స సత్యనారాయణ లబ్ధిదారులకు అప్పగించనున్నారు. 2006లో రాజన్నదొర ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే ఇక్కడి ప్రజల నివాస అవసరాల కోసం గుమడాం సమీపంలో కొంత స్థలాన్ని గుర్తించారు. టీడీపీ హయాంలో పునాదుల స్థాయి కంటే తక్కువగానే నిర్మాణాలు చేపట్టి వదిలేశారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం జగన్ సూచనలతో రాజన్నదొర ప్రత్యేక కృషితో వీటిపై కదలిక వచ్చింది. రివర్స్ టెండరింగ్ ద్వారా రూ.1,700కే టెండర్లు పిలిచి నిర్మాణం ప్రారంభించారు. టీడీపీ హయాంలో ఒక చదరపు అడుగు శ్లాబ్‌కు రూ.2,200 చొప్పున టెండర్లు పిలవడం గమనార్హం. ఈ ప్రాజెక్ట్ విలువ మొత్తం రూ.80 కోట్లు. ఇంటి నిర్మాణం రూ.6 లక్షలు, స్థలం,రూ.60 వేల విలువజేసే రిజిస్ట్రేషన్ చార్జీలను ఉచితంగానే జరిపిస్తూ..మొత్తంగా రూ.12 లక్షల విలువ గల ఇంటిని లబ్ధిదారులకు రూ.1కే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందిస్తోంది. గృహ సముదాయాల వద్ద మౌలిక సదుపాయాలన్నీ కల్పించింది. కాగా, సాలూరులో 1,056 మంది గృహ లబ్ధిదారులకు ఇంటి రిజిస్టర్డ్ డాక్యుమెంట్లను అందిస్తున్నామని, పార్వతీపురంలో కూడా నిర్మాణాలు చివరి దశకు వచ్చాయని టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ చెప్పారు.

మిలాన్ విన్యాసాలు ప్రారంభం

విశాఖ వేదికగా ప్రతిష్టాత్మక మిలాన్–2024 నిర్వహణ

- తొలిరోజు వివిధ దేశాల నౌకాదళాల మధ్య చర్చలు
- ఆర్కే బీచ్‌లో అలరించిన సిటీ పరేడ్ రిహార్సల్స్
- నేటి నుంచి హార్బర్ ఫేజ్ విన్యాసాలు



సాగర్ ఉపరితలంపై యుద్ధ విన్యాసాలు చేస్తున్న నేవీ హెలికాప్టర్లు

సాక్షి, విశాఖపట్నం: యుద్ధ నౌకల సమాహారం.. ప్రపంచ నౌకాదళాల సమన్వయం 'మిలాన్–2024' విశాఖ వేదికగా సోమవారం లాంఛనంగా ప్రారంభమైంది. ప్రతిష్టాత్మక నౌకాదళ యుద్ధ విన్యాసాల ప్రదర్శన 'మిలాన్–2024'లో 58 దేశాలు పాల్గొంటున్నాయి. ఇప్పటికే చాలా దేశాలకు చెందిన నౌకాదళాలు, కోస్ట్‌గార్డ్ బృందాలు, యుద్ధనౌకలు, విమానాలు, హెలికాప్టర్లు, సబ్‌మెరైన్లు విశాఖకు చేరుకున్నాయి. ఈ నెల 27వ తేదీ వరకు జరిగే మిలాన్–2024లో భాగంగా తొలి రోజు మధ్యాహ్నం మారీటైమ్ వార్‌ఫేర్ సెంటర్‌లో వివిధ దేశాల మధ్య ప్రీ సెయిల్ డిస్కషన్స్ జరిగాయి. హార్బర్ ఫేజ్ విన్యాసాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. అదేరోజు రాత్రికి ఐస్ బ్రేకర్ డిన్నర్ ఏర్పాటు చేసి అన్ని దేశాల అధికారులు, సిబ్బందికి భారత నౌకాదళం ఆతిథ్య విందు ఇవ్వనుంది. కాగా, 22వ తేదీన జరిగే ప్రతిష్టాత్మక సిటీ పరేడ్‌కు సంబంధించిన రిహార్సల్స్ సోమవారం సాయంత్రం ఆర్కే బీచ్‌లో అద్భుతంగా జరిగాయి. మంగళవారం సాయంత్రం జరిగే తుది రిహార్సల్స్‌కు నౌకాదళ అధికారులు, జిల్లా అధికారులు హాజరుకానున్నారు.

ఇప్పటి వరకూ విశాఖ చేరుకున్న యుద్ధ నౌకల వివరాలు

సీ షెల్ నుంచి కోస్ట్‌గార్డ్‌కు చెందిన పీఎస్ జోరాస్టర్ డిస్ట్రాయర్, శ్రీలంక నుంచి ఎస్ఎల్ఎన్ఎస్ సయురాలా యుద్ధనౌక, మయన్మార్ నుంచి యూఎంఎస్ కింగ్‌సిన్‌పీసిన్ యుద్ధ నౌక, ఇండొనేషియా నుంచి కేఆర్ఐ సుల్తాన్ ఇస్కందర్ ముదా యుద్ధ నౌక, రాయల్ ఆస్ట్రేలియా నేవీ నుంచి హెచ్ఎంఏఎస్ వార్మూంగా వెసల్, జపాన్ మేరీటైమ్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్ నుంచి జేఎస్ సజనామీ యుద్ధ నౌక వచ్చాయి. వీటితోపాటు రాయల్ థాయ్ నేవీ నుంచి హెచ్‌టీఎంఎస్ ప్రచువాప్ ఖిర్కీఖాన్ వార్‌ఫేర్, వియత్నాం పీపుల్స్ నేవీ నుంచి కార్వెట్టీ 20 డిస్ట్రాయర్, యూఎస్ నేవీ నుంచి యూఎస్ఎస్ హాల్సే యుద్ధ నౌక, బంగ్లాదేశ్‌కు చెందిన బీఎన్ఎస్ ధలేశ్వరి యుద్ధ నౌక, రాయల్ మలేషియా నుంచి కేడీ లేకిర్ యుద్ధ నౌక, రష్యన్ నేవీ నుంచి మార్షల్ షాపోష్నికోవ్ వార్ షిప్, వర్యాగ్ గైడెడ్ మిస్సైల్ షిప్ కూడా విశాఖ చేరుకున్నాయి.

వివాదాల పరిష్కారంలో లోకాయుక్త గణనీయమైన ప్రగతి

- 2023లో 3,026 కేసుల పరిష్కారం, 2,813 ఫిర్యాదుల స్వీకరణ
- 2023 వార్షిక నివేదికను గవర్నర్‌కు సమర్పించిన లోకాయుక్త



వార్షిక నివేదికను విడుదల చేస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్, లోకాయుక్త చైర్మన్ జస్టిస్ పి.లక్ష్మణ్‌రెడ్డి

కర్నూలు(సెంట్రల్): వివాదాలు, కేసుల పరిష్కారంలో లోకాయుక్త గణనీయమైన ప్రగతి సాధించింది. 2023లో ఏకంగా 3,026 కేసులకు పరిష్కారం చూపింది. కొత్తగా 2,813 కేసులు విచారణకు స్వీకరించింది. 2023 సంవత్సర వార్షిక నివేదికను ఇటీవల లోకాయుక్త చైర్మన్ జస్టిస్ పి.లక్ష్మణ్‌రెడ్డి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు సమర్పించారు. నివేదికను ప్రశంసిస్తూ సోమవారం గవర్నర్ కార్యాలయం నోట్ విడుదల చేసింది. లోకాయుక్త పనితీరుపై తాము సంతృప్తిగా ఉన్నామని, భవిష్యత్తులోనూ ఇదే నిబద్ధతతో పనిచేయాలని గవర్నర్ కోరారు.

పారదర్శకతకు పెద్దపీట

లోకాయుక్త వివాదాలు, కేసుల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనం, నైతిక విలువలకు కట్టుబడి పనిచేస్తోంది. 2023 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు ఏకంగా 3,026 కేసులను సహజ న్యాయ సూత్రాలకు కట్టుబడి పరిష్కరించింది. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో తొలగించిన పారిశుద్ధ్య కార్మికులకు ఉద్యోగాలు ఇప్పించడం, ఏపీఈఆర్‌సీ నుంచి విద్యుత్ ప్రమాద బాధితులకు పరిహారం మంజూరు వంటి కీలక వివాదాలను పరిష్కరించింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అరికట్టేందుకు, ప్రభుత్వ భూములు, నీటి వనరుల సంరక్షణకు ముందస్తు చర్యలు చేపట్టింది. నిధుల దుర్వినియోగానికి సంబంధించిన కేసుల్లో రికవరీకి ఆదేశించడం ద్వారా రూ.41.13 కోట్లు ఖజానాకు ఆదాయంగా వచ్చింది. ఏపీ విభజన తరువాత లోకాయుక్తను 2022 సెప్టెంబర్ 1న కర్నూలులో ఏర్పాటు చేశారు. దూరంగా ఉన్న జిల్లాల ప్రజల సౌకర్యార్థం లోకాయుక్త ప్రత్యేక వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. ఫిర్యాదులను పోస్టు కార్డుపై రాసి పంపించినా కేసు నమోదు చేసి విచారణ జరుపుతోంది.

టీడీపీ మాజీ ఎమ్మెల్సీ గెస్ట్‌హౌస్ వద్ద అక్రమ మద్యం పట్టివేత

రూ.2.52 లక్షల విలువైన మద్యం నిల్వలు సీజ్



మాజీ ఎమ్మెల్సీ ఇంటి వద్ద దొరికిన తెలంగాణ మద్యం బాటిళ్లు

పాలకొల్లు సెంట్రల్: పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలం కాపవరంలో టీడీపీ మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్‌కు చెందిన రొయ్యల చెరువుల వద్ద గెస్ట్‌హౌస్‌లో రూ.2.52 లక్షల విలువైన తెలంగాణ మద్యాన్ని ఎస్ఈబీ అధికారులు సీజ్ చేశారు. ఆదివారం రాత్రి ఎస్ఈబీ ఇంటెలిజెన్స్ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు ఆ గ్రామంలోని రొయ్యల చెరువుల వద్ద తనిఖీ చేశారు. తనిఖీల్లో 110 ఫుల్ బాటిళ్లు, 72 టిన్ బీర్లు దొరికాయని అధికారులు తెలిపారు. వాటి విలువ సుమారు రూ.2.52 లక్షలు ఉంటుందని చెప్పారు. చెరువుకు కాపలాదారుగా ఉన్న అంగర అప్పల నర్సయ్య, అంగర సుబ్బారావు (వాచ్‌మన్)లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. పూర్తిస్థాయి విచారణ అనంతరం వీటి వెనుక ఎవరున్నారనే విషయాన్ని వెల్లడిస్తామని ఎస్ఈబీ అడిషనల్ ఎస్పీ రవికుమార్ తెలిపారు.

బార్ అండ్ రెస్టారెంట్ నిర్వహిస్తూ..

మాజీ ఎమ్మెల్సీ పాలకొల్లులో బార్ అండ్ రెస్టారెంట్‌లో భాగస్వామిగా ఉన్నారు. తెలంగాణ నుంచి మద్యం తీసుకొచ్చి వ్యాపారం చేస్తున్నట్టు సమాచారం. ఎస్ఈబీ అధికారుల తనిఖీ సందర్భంలో పట్టుబడిన అప్పల నర్సయ్య, సుబ్బారావు ఇంటి పేర్లు టీడీపీ మాజీ ఎమ్మెల్సీ ఇంటి పేరే కావడం, అందులో ఒక వ్యక్తిని వాచ్‌మన్‌గా గుర్తించి కేసు నమోదు చేయడం వల్ల దొరికిన మద్యం బాటిళ్లు ఆ ప్రజాప్రతినిధివేనని అనుమానం కలుగుతోంది. వాచ్‌మన్ ఇంత పెద్దఎత్తున తెలంగాణ మద్యం తీసుకురావడం, వాటిని నేరుగా గెస్ట్‌హౌస్ వద్దే నిల్వ చేయడం సాధ్యం కాదని చెబుతున్నారు. ఎన్నికల కోసమే ఈ మద్యాన్ని డంప్ చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

చనిపోతూ 35 మందికి.. చనిపోయాక పలువురికి ప్రాణదానం

- ప్రైవేటు ట్రావెల్ బస్సు డ్రైవర్‌కు బ్రెయిన్ స్ట్రోక్
- నడుపుతున్న బస్సును ఆపేసి స్టీరింగ్‌పైనే కుప్పకూలిన రామాంజనేయులరెడ్డి
- ఆస్పత్రికి తీసుకెళ్లడంతో బ్రెయిన్ డెడ్‌గా వైద్యుల నిర్ధారణ
- పుట్టెడు దుఃఖంలోనూ అవయవాలు దానం చేసిన కుటుంబ సభ్యులు



ప్రొద్దుటూరు క్రైం: ప్రాణం పోసిన వారినే కాదు.. ప్రాణాలను కాపాడిన వారిని కూడా దైవంగా భావిస్తారు. బస్సులో కూర్చున్న వారిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం డ్రైవర్ బాధ్యత. తన ప్రాణాలు పోతున్నా ఆ బాధ్యతను మాత్రం ఆయన విస్మరించలేదు. డ్రైవింగ్ చేస్తున్న బస్సును ఆపేసి ఒక్కసారిగా స్టీరింగ్‌పైనే కుప్ప కూలిపోయాడు. చనిపోతూ 35 మంది ప్రయాణికులను కాపాడటంతో పాటు అవయవదానం చేసి పలువురికి పునర్జన్మను ప్రసాదించాడు. వివరాల్లోకి వెళితే... వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు మండలంలోని గోపవరం గ్రామానికి చెందిన మల్లేల రామాంజనేయులరెడ్డి (43) డ్రైవర్‌గా 20 ఏళ్ల నుంచి పని చేస్తున్నాడు. ఆయనకు భార్య లక్ష్మీదేవితో పాటు పూజిత, సౌమ్య అనే ఇద్దరు కుమార్తెలున్నారు. పూజిత ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతుండగా, సౌమ్య 9వ తరగతి చదువుతోంది. భార్య కూలి పనికి వెళ్తుంటుంది. రామాంజనేయులరెడ్డి పట్టణంలోని ఒక ప్రైవేట్ ట్రావెల్స్‌కు డ్రైవర్‌గా వెళ్తున్నాడు. ఈ నేపథ్యంలో ఈ నెల 14న రాత్రి 35 మంది ప్రయాణికులతో ఆయన హైదరాబాద్ నుంచి ప్రొద్దుటూరుకు బయలుదేరాడు. 15న ఉదయం నంద్యాల జిల్లాలోని చాగలమర్రి వద్ద ఉన్న టోల్ గేట్ సమీపంలోకి రాగానే డ్రైవర్ రామాంజనేయులరెడ్డి బస్సును ఆపాడు. కొద్ది సేపటి తర్వాత బస్సులోని సిబ్బంది, ప్రయాణికులు క్యాబిన్‌లోకి వెళ్లి చూడగా అతను స్టీరింగ్‌పైనే పడిపోయి ఉన్నాడు. ఎంత పిలిచినా పలకకపోవడంతో చాగలమర్రిలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్యుల సూచన మేరకు అక్కడి నుంచి వెంటనే నంద్యాల ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడ కూడా రామాంజనేయులరెడ్డి ఆరోగ్య పరిస్థితి ఎంతమాత్రం మెరుగుపడలేదు. దీంతో బెంగళూరులోని జేపీ నగర్‌లో ఉన్న ఆస్టర్ ఆర్‌వీ ఆస్పత్రికి తరలించారు. పూర్తిస్థాయిలో పరీక్షించిన వైద్యులు బ్రెయిన్ డెడ్ అయినట్లు చెప్పడంతో కుటుంబ సభ్యులు తల్లడిల్లిపోయారు. జీవన్‌దాన్ వైద్య బృందం సలహా మేరకు పుట్టెడు దుఃఖంలోనూ భార్య లక్ష్మీదేవి భర్త అవయవాలను దానం చేయడానికి అంగీకరించారు. ఆదివారం రామాంజనేయులరెడ్డి కిడ్నీలు, కాలేయం, ఊపిరి తిత్తులను ఆస్పత్రి వైద్యులు సేకరించారు. వైద్య బృందం రామాంజనేయులరెడ్డి మృతదేహానికి సెల్యూట్ చేశారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. సోమవారం ఉదయం గోపవరం గ్రామ శివారు ప్రాంతంలో అంత్యక్రియలు నిర్వహించారు.

నేడు వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా అమలు

2023 అక్టోబర్– డిసెంబర్ త్రైమాసికంలో వివాహం చేసుకున్న జంటలకు సీఎం జగన్ కానుక

- అర్హులైన 10,132 జంటలకు రూ.78.53 కోట్లు సాయం
- నేడు బటన్ నొక్కి వధూవరుల తల్లుల ఖాతాల్లో జమ చేయనున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి
- ఇప్పటివరకు 56,194 లబ్ధిదారుల ఖాతాల్లో రూ.427.27 కోట్లు జమ



సాక్షి, అమరావతి: పేద తల్లిదండ్రులు వారి పిల్లలను ఉన్నత చదువులు చదివించేలా అన్ని విధాలుగా సాయ పడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. పేదల పిల్లల వివాహాన్ని గౌరవప్రదంగా జరిపించేలా వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా సాయాన్ని అందిస్తున్నారు. పథకం ప్రారంభమైనప్పటి నుంచి క్రమం తప్పకుండా ప్రతి త్రైమాసికానికి అందిస్తున్న ఈ సాయాన్ని మంగళవారం మరోసారి అమలు చేయనున్నారు. గత ఏడాది (2023) అక్టోబర్– డిసెంబర్ త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 10,132 జంటలకు వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా కింద రూ.78.53 కోట్ల ఆర్థిక సాయాన్ని సీఎం వైఎస్ జగన్ మంగళవారం తన క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి వధువుల తల్లుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడ పిల్లలకు వైఎస్సార్ కళ్యాణమస్తు ద్వారా, మైనార్టీ వర్గాల ఆడ పిల్లలకు వైఎస్సార్ షాదీ తోఫా ద్వారా సీఎం జగన్ ఆర్థిక సాయం అందిస్తున్నారు.

- పిల్లలు పెద్ద చదువులు చదవాలన్న తపనతో ఈ పథకానికి పదో తరగతి ఉత్తీర్ణత, వధువుకు కనీస వయోపరిమితి 18 ఏళ్ళు, వరునికి 21 ఏళ్ళుగా నిర్దేశించారు. చిన్నారులు పదో తరగతికి వచ్చే సరికి వారికి 15 ఏళ్ళ వయసు వస్తుంది. సీఎం జగన్ ప్రభుత్వం 1వ తరగతి నుండి ఏటా అందిస్తున్న రూ. 15,000 జగనన్న అమ్మ ఒడి సాయం ఇంటర్ వరకు ఇస్తున్నారు. ఈ సాయంతో 17 ఏళ్ళ వయస్సు వచ్చేసరికి వారి ఇంటర్ చదువు కూడా పూర్తవుతుంది.
- జగనన్న విద్యా దీవెన ద్వారా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్, జగనన్న వసతి దీవెన ద్వారా ఏటా రూ. 20 వేల వరకు ఆర్థిక సాయం కూడా అందిస్తుండడంతో పాటు కళ్యాణమస్తు, షాదీ తోఫా ప్రోత్సాహకాలు కూడా ఉండడంతో పిల్లలు గ్రాడ్యుయేషన్‌లో చేరతారు. దీని ద్వారా వారు చదువు పూర్తి చేయడంతోపాటు బాల్య వివాహాలకు కూడా అడ్డుకట్ట పడుతుంది.
- ఈ పథకం ప్రారంభించినప్పటి నుంచి ఏటా త్రైమాసికం పూర్తయిన వెంటనే సీఎం జగన్ ప్రోత్సాహకాలు అందిస్తున్నారు. ఇప్పుడు అందిస్తున్న సాయంతో కలిపి ఇప్పటివరకు 56,194 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.427.27 కోట్లు జమ చేశారు. గత చంద్రబాబు పాలనలో 17,709 మంది అర్హులకు రూ.68.68 కోట్లు ఇవ్వకుండా ఎగ్గొట్టారు.
- ఇప్పుడు సీఎం జగన్ ప్రభుత్వం ఈ సాయాన్ని దాదాపు రెండింతలు పెంచి క్రమం తప్పకుండా అందిస్తోంది.
- ఎస్సీలకు గత ప్రభుత్వం ఇస్తామన్న సాయం రూ.40 వేలే. ఇప్పుడు సీఎం జగన్ అందిస్తున్న సాయం రూ.1,00,000
- ఎస్సీల్లో కులాంతర వివాహం చేసుకున్న వారికి చంద్రబాబు ప్రభుత్వం ఇస్తామన్న సాయం రూ.75 వేలే కాగా, ఇప్పుడు సీఎం జగన్ అందిస్తున్న సాయం రూ.1,20,000
- ఎస్టీలకు గత ప్రభుత్వం ఇస్తామన్న సాయం రూ.50 వేలు కాగా, సీఎం జగన్ అందిస్తున్న సాయం రూ.1,00,000
- ఎస్టీ కులాంతర వివాహాలకు గత ప్రభుత్వం ఇస్తామన్న సాయం రూ.75 వేలే కాగా, సీఎం జగన్ అందిస్తున్న సాయం రూ.1,20,000
- బీసీలకు గత ప్రభుత్వం ఇస్తామన్న సాయం రూ.35 వేలు మాత్రమే. సీఎం జగన్ అందిస్తున్న సాయం రూ.50,000
- బీసీల కులాంతర వివాహానికి గత ప్రభుత్వం ఇస్తామన్న సాయం రూ.50 వేలే కాగా, ఇప్పుడు సీఎం జగన్ అందిస్తున్న సాయం రూ. 75,000
- మైనార్టీలు, దూదేకులు, నూర్ బాషాల పిల్లల వివాహాలకు గత ప్రభుత్వం ఇస్తామన్న సాయం రూ.50 వేలు మాత్రమే. ఇప్పుడు సీఎం వైఎస్ జగన్ దానిని రూ.1,00,000కు పెంచి అందిస్తున్నారు.
- విభిన్న ప్రతిభావంతులకు గత ప్రభుత్వం ఇస్తామన్న సాయం రూ.1,00,000 కాగా, సీఎం జగన్ అందిస్తున్న సాయం రూ.1,50,000
- భవన, ఇతర నిర్మాణ కార్మికులకు గత ప్రభుత్వం ఇస్తామన్న సాయం రూ.20,000 కాగా, సీఎం జగన్ అందిస్తున్న సాయం రూ.40,000.

రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేవు

- వినియోగదారులకు నాణ్యమైన కరెంటు సరఫరా చేస్తున్నాం
- విద్యుత్ డిమాండ్ పెరిగినా.. సరిపడా ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం
- లైన్ల నిర్వహణ పనుల వల్ల కొన్నిచోట్ల సరఫరాకు అంతరాయం సహజం
- 'ఈనాడు' కథనాన్ని తీవ్రంగా ఖండించిన రాష్ట్ర విద్యుత్ సంస్థలు

సాక్షి, అమరావతి: వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని, ఎటువంటి కోతలు విధించడం లేదని రాష్ట్ర విద్యుత్ సంస్థలు స్పష్టంచేశాయి. సబ్ స్టేషన్లు, లైన్ల నిర్వహణ పనుల వల్ల కొన్నిచోట్ల సరఫరాలో అంతరాయం ఏర్పడటం సహజమని, దానిని కూడా ఈనాడు పత్రిక కోతలుగా పేర్కొంటూ ప్రజలను మభ్యపెడుతోందని పేర్కొన్నాయి. 'రైతులకు గుండె కోత' శీర్షికతో ఆదివారం ఈనాడులో ప్రచురితమైన కథనాన్ని విద్యుత్ సంస్థలు తీవ్రంగా ఖండించాయి. ఈ మేరకు విద్యుత్ సంస్థలు సోమవారం 'సాక్షి'కి వెల్లడించాయి. 'రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చేస్తున్నాం. గ్రామాలు, పట్టణాలు, నగరాల పరిధిలో ఎటువంటి కోతలు విధించడం లేదు. విద్యుత్ డిమాండ్ గరిష్ట స్థాయికి చేరుకున్నా, అందుకు తగ్గట్టుగా సరఫరా చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేశాం. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేయడమే ధ్యేయంగా విద్యుత్ సంస్థల అధికారులు, సిబ్బంది ప్రతి క్షణం శ్రమిస్తున్నారు.' అని విద్యుత్ సంస్థలు వివరించాయి. అలాగే విద్యుత్ సంస్థలు తమ పరిధిలో రైతులకు పగటిపూట తొమ్మిది గంటలు విద్యుత్‌ను సరఫరా చేస్తున్నాయని స్పష్టంచేశాయి. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో రైతుల విజ్ఞప్తి మేరకు 9 గంటల విద్యుత్‌ను రెండు విడతల్లో సరఫరా చేస్తున్నామని వివరించాయి. అంతేగాని ఈనాడు పత్రికలో పేర్కొన్న విధంగా రైతులకు 9 గంటల విద్యుత్‌లో కోత పెడుతున్నారనడం అవాస్తవమని స్పష్టంచేశాయి. అదేవిధంగా రాయలసీమలో చీనీ, అరటి, మిరప పంటలకు విద్యుత్ కోతల కారణంగా సరిపడా నీరు అందక కాయలు రాలిపోతున్నాయని పేర్కొనడం పూర్తిగా సత్యదూరమని తెలిపాయి. ఈనాడు దినపత్రిక తరచూ విద్యుత్ సంబంధిత అంశాలపై అవాస్తవ కథనాలను ప్రచురిస్తూ పాఠకులను తప్పుదోవ పట్టిస్తోందని, ఈ విధానానికి స్వస్తి పలకాలని రాష్ట్ర విద్యుత్ సంస్థలు హెచ్చరించాయి. మరోవైపు సౌర విద్యుత్‌ను ప్రోత్సహించేందుకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆదేశాల ప్రకారం వ్యవసాయానికి ప్రత్యేకంగా సౌర విద్యుత్‌ను సరఫరా చేసేందుకు సెకీతో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని, ఈ ఏడాది రబీ సీజన్ నుంచి ఆ విద్యుత్ అందుబాటులోకి వస్తుందని వెల్లడించాయి.

'ఎక్సలెన్స్' అవార్డులకు దరఖాస్తుల స్వీకరణ

- మార్చి 15వ తేదీ వరకు విద్యార్థులకు గడువు
- క్విజ్ చాంపియన్ షిప్‌నకు మార్చి 5 వరకు దరఖాస్తులు

సాక్షి, అమరావతి: రాష్ట్రస్థాయి ఎక్సలెన్స్ అవార్డులు, క్విజ్ చాంపియన్‌షిప్–2024 పోటీలకు ఉన్నత విద్యామండలి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. విద్యార్థులు మంగళవారం నుంచి వచ్చే నెల 15వ తేదీలోగా ఆన్‌లైన్‌లో అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలని ఉన్నత విద్యామండలి కార్యదర్శి నజీర్ అహ్మద్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అవార్డులకు 24 ఏళ్లలోపు వయసు కలిగిన విద్యార్థులు మాత్రమే అర్హులని, ఒక్క విద్యార్థి ఒక అవార్డుకే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కమ్యూనిటీ సర్వీస్ అవార్డు, స్టూడెంట్ ఆఫ్ ద ఇయర్, ఇన్‌ఫ్లుయెన్షియల్ స్టూడెంట్ పేరిట నాలుగు అవార్డుల కింద ప్రథమ రూ.లక్ష, ద్వితీయ రూ.75 వేలు, తృతీయ రూ.50 వేల చొప్పున నగదు బహుమతులు అందజేస్తామన్నారు. స్టూడెంట్ ఇన్నోవేషన్ అవార్డును మూడు కేటగిరీల్లో ఇస్తున్నామన్నారు. ఇన్నోవేటివ్ స్టార్టప్‌కు రూ.లక్ష, ఐడియేషన్–ఇన్నోవేషన్‌కు రూ.75 వేలు, బెస్ట్ బిజినెస్ ఐడియాకు రూ.50 వేలు నగదు బహుమతి ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు తగిన ధ్రువీకరణ పత్రాలతో apsche.ap.gov.in/excellenceaward.php వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

నాలుగు దశల్లో క్విజ్ పోటీలు..

క్విజ్ చాంపియన్‌షిప్‌లో భాగంగా ఎలిమినేషన్, క్వాలిఫైయర్స్, సెమీ ఫైనల్స్, ఫైనల్స్‌లో కలిపి నాలుగు దశల్లో పోటీలు నిర్వహిస్తున్నట్టు వివరించారు. ఎలిమినేషన్ దశలో విద్యార్థికి ఆన్‌లైన్ పరీక్ష ఉంటుందన్నారు. అనంతరం క్వాలిఫైయర్ రౌండ్లను మార్చి 26, 27,ఏప్రిల్ 1, 2, 4, 5 తేదీల్లో రాష్ట్రంలోని ఎంపిక చేసిన ప్రాంతాల్లో పరీక్ష నిర్వహిస్తామన్నారు. క్విజ్ చాంపియన్‌షిప్‌నకు విద్యార్థులు మార్చి 5వ తేదీలోగా apsche.ap.gov.in/quiz.php వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. టాప్–3 విజేత బృందాలకు వరుసగా రూ.లక్ష, రూ.75 వేలు, రూ.50 వేల చొప్పున నగదు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. పూర్తి వివరాలకు ఏపీఎస్‌సీహెచ్‌ఈ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

మారిషస్ షిప్‌నకు 3 నెలల్లో మరమ్మతుల పూర్తి



అనిల్‌కుమార్‌కు విక్టర్ షిప్‌ని అందజేస్తున్న పెందార్కర్

సాక్షి, విశాఖపట్నం: మారిషస్‌కి చెందిన ఎంసీజీఎస్ విక్టర్ కోస్ట్‌గార్డ్ షిప్‌నకు విశాఖలోని నేవల్ డాక్‌యార్డు రికార్డు స్థాయిలో 3 నెలల్లోనే మరమ్మతులు పూర్తి చేసింది. గతేడాది అక్టోబర్ 15న డాక్‌యార్డుకు మరమ్మతుల కోసం విక్టర్‌ని తీసుకువచ్చారు. గత నెల 31న రీఫిట్ పనులు పూర్తి చేసి హార్బర్, సముద్రంలో టెస్టింగ్ నిర్వహించారు. మిలాన్–2024లో మారిషస్ తరఫున పాల్గొనేందుకు వచ్చిన మారిషస్ పోలీస్ ఫోర్స్ కమిషనర్ అనిల్‌కుమార్ దీప్ డాక్‌యార్డుని సోమవారం సందర్శించారు. అనిల్‌కుమార్‌కు తూర్పు నౌకాదళం 50 మందితో సెరిమోనియల్ గార్డ్ అందించారు. అనంతరం విక్టర్ షిప్ ఆన్‌బోర్డులో వాక్ రౌండ్ చేసి.. నౌక రీఫిట్ పనుల తీరుని పరిశీలించారు. తూర్పు నౌకాదళాధిపతి వైస్ అడ్మిరల్ రాజేష్ పెందార్కర్ విక్టర్ షిప్‌ని అనిల్‌కుమార్‌కు అందజేశారు. మిలాన్–2024 విన్యాసాల్లో విక్టర్ భాగస్వామ్యం కానున్నట్లు మారిషస్ పోలీస్ ఫోర్స్ అధికారులు ప్రకటించారు. మారిషస్‌కు చెందిన షిప్‌ని రీఫిట్ చెయ్యడం డాక్‌యార్డులో ఇదే తొలిసారని.. భవిష్యత్తులో ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతమయ్యే దిశగా అడుగులు పడుతున్నాయని భారత నౌకాదళ వర్గాలు వెల్లడించాయి.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794.
Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.